

ఆంధ్రసచిత్ర
పత్రిక
ప్రత్యేకాకర్షణ
12-8-59
25 న.పై.
ANDHRA



కొలంబోలోని ఒక వీథి దృశ్యం.

—ఫొటో: జి. ఎన్. భూషణ్.



మీకున్నూ
-సినీమా తారవంటి ప్రకాశమాన చర్మసౌందర్యము
వైజయంతిమాల ఇలా చెప్పుచున్నది:
"నా చర్మము లక్స్ టాయ్‌లెట్ సబ్బు వల్ల శుభ్రము
గాను నునుపుగాను వుంటున్నది. దాని మీగడ
వంటి నురగ నా చర్మమునకు మంచిది
మరియు దాని పరిమళము రోజల్లా నన్ను
హాయిగా నుంచుచున్నది."
మీరున్నూ వైజయంతిమాలకున్నట్టి మనో
హరమైన చర్మ సౌందర్యమును పొంద
వచ్చును. మీకు ప్రతి దినమూ సౌందర్యము
నిచ్చే సబ్బుగా లక్స్‌ను వాడండి. జ్ఞాపక
ముంచుకోండి, లక్స్‌తో స్నానము
ఎంతో ఆనందదాయకము!
శుద్ధమైన,తెల్లని,
లక్స్
టాయ్‌లెట్ సబ్బు
సినీమా తారలకు సౌందర్యమునిచ్చే సబ్బు
LUX
LUX
TOILET SOAP
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి
LTS. 9-352 TE

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 53
సంచిక 45

12-8-59

వికారి శ్రావణ శుద్ధ అష్టమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
పద్మశ్రీవారి 'జగన్నాటకం'లో
సూర్యకళ

ఉత్తరాలు

విమర్శ "ప్రావీణ్యం"

ఆర్యా,

రాజధాని నగరం లో వినోదకలను వెల్లడిచేస్తూ, చక్కటి విమర్శతో నగరవాసులకు మహోపకారం చేస్తున్న "ప్రవీణ్" గారికి నా ధన్యవాదాలు.

పూసర్ల రాధాకృష్ణ—
హైద్రాబాదు.

* * *

చదరంగం

చదరంగం శీర్షిక ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషం. మా ఎసోసియేషన్ తరఫున ధన్యవాదాలర్పిస్తున్నాను. ఇతర దేశభాషాపత్రికలుకూడా మీ వలెనే చదరంగాన్ని ప్రోత్సహించగలవని ఆశిస్తున్నాను.

ఎల్. ఎస్. సుబ్బరాయన్.
(జాయింట్ సెక్రటరీ - మద్రాస్ స్టేట్ చెస్ ఎసోసియేషన్)

* * *

కొన్ని సంవత్సరాలుగా ఆగిపోయిన "చదరంగం" శీర్షికను పునఃప్రారంభించడం ముదావహం. కాని మొదటి రెండు మూడు వారములు ఆట ఎలా ఆడవలెనో కూడా నేర్పిస్తే ఆటరానివారు కూడా నేర్చుకోడానికి వీలుకలుగుతుందని నా సలహా.

అడిదం ప్రసాదరావు,
—మచిలీపట్టణం

ఆటవచ్చినవారి ఉపయోగంకోసమే ఈ శీర్షిక ప్రారంభింపబడినది. —సం॥

* * *

న్యూఢిల్లీ లేఖ

న్యూఢిల్లీ ప్రతినిధి శ్రీకృష్ణగారు యూరప్ దేశాల పర్యటనకై వెళ్ళారు. వారు వచ్చినతర్వాతయథాప్రకారం "న్యూఢిల్లీ లేఖ" ప్రచురింపబడునని తెలిపారు. కాని వారు వచ్చిన తర్వాత "న్యూఢిల్లీ లేఖ"కు బదులు "యూరప్ యాత్రానుభవాలు" ప్రచురించుటవలన 'న్యూఢిల్లీ లేఖ' పాఠకులకు ఆశాభంగము కల్గినది. కాబట్టి "యూరప్ యాత్రానుభవాలు"కు బదులు మళ్ళీ "న్యూఢిల్లీ లేఖ" యిప్పట్లో ప్రచురించుట చాలా అవసరమని కోరుచున్నాను.

కె. కోటయ్య—ఆదోని.

* * *

[శ్రీకృష్ణ ఇంకా యూరప్ పర్యటనలోనే ఉన్నారు. వారు తిరిగి రాగానే "న్యూఢిల్లీ లేఖ" యథాప్రకారం ప్రచురింపబడుతుంది.

—సం॥]

* * *

హాస్యనటులు


"హాస్యనటులు" సచిత్రవ్యాసము చదువుటకు బాగుగా ఉన్నది.

కె. కాశీశెట్టి-పలమనేరు.

"హాస్యనటులు" అనే సచిత్రవ్యాసము ప్రశంసనీయము. ఇటువంటి వ్యాసములు ఇంకా ముందుగు ప్రకటించవలయునని కోరుచున్నాను.

ఉప్పాల్రి సూర్యప్రకాశ్.
—నిజామాబాద్.

(53-వ పేజీ చూడండి)



రాజధాని కబుర్లు

ప్రవీణ్

"దైవాధీనం బస్ సర్వీస్"

మనుషుల్ని అనేక రకాలుగా విభజించవచ్చు. తెల్లవాళ్ళు, నల్లవాళ్ళు అనవచ్చు. మగవాళ్ళు, ఆడవాళ్ళు అనవచ్చు. పెళ్ళైనవాళ్ళు, కానివాళ్ళు అనవచ్చు. అదీ ఇదీ ఏదీ కాకపోతే—హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు ఎట్సెటరా అనో, తెలుగువాళ్ళు, అరవ్వాళ్ళు, ఎట్ సెటరా అనో అనేసి పండిట్జీ కోపానికి బానిసలం కావచ్చు.

మనుష్యుల్ని రకరకాలుగా ఎన్నో జాతులుగా విభజించవచ్చు. ఏజాతి చరిత్ర చూసినా ఏముంది గర్వకారణం చెప్పండి—నరపీడన పరాయణత్వం తప్ప? అందులో ముఖ్యంగా 'పరాయి నరపీడన పరాయణత్వం!

పూర్వం నన్ను మనుష్యులెన్నిరకాలు, అవి ఏవి, అని ప్రశ్నిస్తే—మనుష్యులు రెండు రకాలు: ఆర్. టి. డి. మనుష్యులు, కానివాళ్ళు అని సమాధానం చెప్పేవాణ్ణి. అప్పట్లో ఆర్. టి. డి, ప్రభుత్వంలో ఒక శాఖగా ఉండేది. తరువాత ఆర్. టి. డి. కి ప్రమోషన్ వచ్చి ఆర్. టి. సి. ఐంది. ఇప్పుడు నన్ను మనుష్యులెన్నిరకాలు, అవి ఏవి, అని ప్రశ్నిస్తే—మనుష్యులు రెండు రకాలు: ఆర్. టి. సి. మనుష్యులు, కానివాళ్ళు అని సమాధానం చెప్తాను. లోకంతో ముందుకు కదలాలికదా? ఆర్. టి. సి. ఇప్పుడు భయభక్తులు, నీతినియమాలు కట్టుబాట్లులేని సర్వస్వతంత్ర సంస్థ.

'పెళ్ళి కుదిరితేగాని, పిచ్చికుదరదు; అది కుదిరితేగాని ఇది కుదరదు'—అన్న సామెత మీరు వినేఉంటారు. పరిష్కారసాధ్యం కాని సమస్యలనుగురించి ప్రస్తావించేటప్పుడు మనవాళ్లు ఈ సామెతను ఉదాహరణగా ఉపయోగించుకుంటారు. ఆర్. టి. సి. మనుష్యులందరికీ ఈ సామెత ఒక జీవన సత్యం. మీరే సమస్య తెచ్చి, వారికి నివేదించండి. దాన్ని వాళ్ళు ఈ సామెతకి సరిపోయేటట్లు పరిదిద్దేసి, పెదలి విరిచేస్తారు. వాళ్ళు యూనిఫారం వేసుకున్నా, వేసుకోకపోయినా, ఆర్. టి. సి. మనుష్యుల్ని గుర్తించడానికి ఇదో సాధనం.

గత మొహరం పండుగదినంనాడు రాత్రి పదిగంటల ప్రాంతాన మూడు '7-బి' బస్సులు ఒకదాన్ని ఒకటి తరుముకొంటూ అఫ్జల్ గంజ్ ఒకేసారి చేరుకున్నాయి. ఈ విషయం బహుశః ఆర్. టి. సి. రికార్డులు వెతికితే తెలియదు. ఆర్. టి. సి. రికార్డుల్లో బస్సులన్నీ దాదాపు అన్నీ అనుకున్న వేళకి బయలుదేరి అనుకున్న వేళకి గమ్యస్థానాలకు చేరినట్లుగా రాసి ఉంటుంది. అంతా కండక్టర్లు డ్రైవర్లు, క్లీనర్లు సరదాగా కూడబలుక్కొని రాసే విషయం.

సిటీలోను బెజవాడలోను బస్సు స్టాండుల్లోను నోటీసుబోర్డుల్లో కనపడే ప్రకటనలు, హెచ్చరికలు చదవండి. ఆర్. టి. సి. బస్సులు నూటికి తొంభై తొమ్మిది పాళ్ళు సమయానికి రాకపోకలు చేస్తాయని ఈ 'పంచ్యువాలిటీ' ప్రమాణాలను రక్షించడానికి ప్రయాణీకులు తోడ్పడాలని, ప్రధాన నిర్వహణాధికారి శ్రీ గురుప్రసాద్ దస్కతుతో హెచ్చరిక ఉంటుంది. అది చదివిన అమాయకులు ఆర్. టి. సి. బస్సులకు రావడానికి వెళ్ళడానికి నిర్ణీత సమయాలున్నాయని, అని తుచ తప్పకుండా ఆర్. టి. సి. బస్సులు పాటిస్తాయని నమ్మేస్తారు. ఆర్. టి. సి. అధికారులను నిందించి, లాభం లేదు.

ఆర్ టి సి బస్సులు సమయానికి వస్తాయో లేదో—నాంపల్లి వద్ద, లక్డీకాపుల్ వద్ద, కవాడీగూడా వద్ద, పాట్నీ బస్సుస్టాండు వద్ద, అబీద్ కార్నర్ వద్ద, చిక్కడపల్లి, దీపక్ మహల్, కాచిగూడా చౌరస్తా బస్సు స్టాపులవద్ద గోళ్ళు గిల్లుకుంటూ గంటల తరబడి నిలబడి వేచియుండే ప్రయాణీకులను ప్రశ్నించండి. వారిని మీరే ప్రశ్నించాలి. ఆర్ టి. సి. అధికారులకి ప్రశ్నించడానికి తీరికగాని, కోరికగాని లేదు.

జూలై 27 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలు ప్రాంతానికి మూడు సింగిల్ డెక్కర్ బస్సులు కబుర్లు చెప్పుకుంటూ సికిందరాబాదునుంచి కోఠీకి పయనించాయి. అంతకు ముందు కనీసం ఇరవై ఐదు నిముషాలు ఆ మార్గంలో ఆ దిశలో బస్సులు లేవు. బస్సులు నంబర్లు APZ 1458,1219, 1418. ఇందులో మొదటి రెండు బస్సులు 7 సి మార్గాన పయనించేవి. మూడోది 7-బి. మార్గాన పయనించేది. బస్సుల్లో ఒకదానిలో నిండుగా ప్రయాణీకులున్నారు. మిగిలిన రెండు ఖాళీగా ఉన్నాయి-సహజంగా!

అదేరాత్రి పదిగంటల ప్రాంతాని నాలుగు బస్సులు-APZ 1404, 1412, 1452. 1219—ఒకదాన్నొకటి త్రోసుకుంటు కోఠీనుంచి చిక్కడపల్లివద్ద ఆగాయి. గమనించండి APZ 1219బస్సు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతాన్నుంచి రాత్రి పది గంటల వరకు అవిశ్రాంతంగా నడుస్తుందన్నమాట. ఈ బస్సులు నడవడానికి నిర్ణీత కాలాలున్నాయా? ఉండొండాలి. బండ్లునడిచే సమయాలను బహిరంగంగా ప్రకటించని సంస్థ బహుశః ఆర్. టి. సి. ఇది ప్రపంచ రికార్డువక్కి సంతోషించండి. ఈ బస్సులు సరిగా నడుస్తున్నాయో లేదో చూసే క్లెంకీపర్లు ఉన్నారా? ఉన్నారు. కాని... ఉన్నాయి కాని అయినా లేదు అన్న పద్ధతి ఆర్ టియిది.

మొహరంనాటి రాత్రి బస్సులు ఎందుకు ఆలస్యంగా ఎందుకు నడిచాయి? ఊరేగింపులూ అవీ ఉంటుంటాయి—అని సమాధానం! ఆనాటి బస్సుల్లో ఒక బస్సులో నేను

వచ్చేవారంనుంచి

కొత్తశీర్షిక

చిత్రకారులకు మహదవకాశం

కార్టూన్ పోటీ

★ రాజధాని కబుర్లు ★

పూర్తిగా ఈ చివరినుండి ఆ చివరి వరకూ ప్రయాణం చేశాను ఆ బస్సు ఏ ఊరేగింపులను ఎదుర్కోలేదు. రాత్రి పది గంటలకు రద్దీ లేకుండా, కాలయాపన చేయడానికి అవకాశం లేకుండా ఉన్నాయి. బస్సులు సెలవు దినాల్లో తక్కువగా ప్రయాణం చేస్తాయి. మూడు బస్సులు ఒకసారి వచ్చాయంటే - అవి రాకముందు కాని, వెళ్ళిపోయిన తర్వాత గాని ప్రయాణీకులు ఒక గంటవరకు చూస్తూ నిలబడి ఉన్నారన్న మాట!

బస్సులకు ఆలస్యంగా రావటం అలవాటైపోయింది. శాసనసభ్యుల సౌకర్యం కోసం నాలుగు బస్సులు ఉదయం నుంచి మధ్యాహ్నంవరకు సాయంత్రం నాలుగు నుంచి రాత్రి ఎనిమిది వరకు పని లేకుండా నిలిచి ఉంటాయి. బయట బస్సులు రాక, వచ్చినవి ఆగక, ఆగినవాటిలో చోటు లేక, నిర(శ్ర)న దీక్ష పట్టి నిలిచి ఉంటారు ప్రయాణీకులు. వీరిగోడు శాసనసభ్యులకు అవసరం ఉన్నట్లు కనపడదు; ఆర్. టి. సి. కండక్టర్లకు, డ్రైవర్లకు రాజకీయాలలో ఉన్న అభినివేశం కార్యనిర్వహణలో కనపడదు. ఆర్. టి. సి. అధికారులకు 'బాధ్యత' అన్న మూడక్షరాల పదానికి అర్థం తెలియదు.

దీనికితోడు - ఆర్. టి. సి. సంస్థ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి. ఉపాధ్యక్షులు మరో ప్రభుత్వ కార్యదర్శి. ఆర్. టి. సి. ప్రధాన నిర్వహణాధికారి శ్రీ గురుప్రసాద్. వీరు ముగ్గురికీ, రాజధానిలో బస్సుల రాకపోకలపై అధికారం (?) కల ఆర్. టి. సి. ఉద్యోగికీ తెలుగుభాష రాదు. తెలుగు పత్రికల్లో పడినవి వారికి చదివి వినిపించడానికి సాహసం ఉన్న ఉద్యోగులు రవాణా సంస్థలో కనపడ్డం లేదు. ఈ విధంగా భావించడమే మేలు. లేకుంటే - విమర్శలు చదివి ఉచితమైన చర్య తీసుకోని, తీసుకోజాలని, తీసుకోవడానికి ఇచ్ఛలేని అధికారులుగా చిత్రించుకోమంటారా వారిని?

నగరంలో ఆర్. టి. సి. బస్సులు సమయానికి ఎందుకు రావు, పోవు? ఈ ప్రశ్నను ఈ అమాయకుడొకసారి ఒక ఆర్. టి. సి. ఉన్నతాధికారిని అడగటం జరిగింది. అడగడం పొరపాటయింది. తప్పని వచ్చింది సమాధానం. సిటీల్లో బస్సులు సమయానికి నడపటం కష్టం. ట్రాఫిక్ సమస్య ఒకటి ఉంది కదా మరి? అందులో ఈ రిక్షాలు ఉన్నాయి, చూశారా? హు!... ఏనా ప్రయత్నం చేస్తున్నాం... "బస్సుల్లో సీట్లు సరిపోవడం లేదుకదండీ-ఎక్కువ బస్సు వేస్తే?"... బస్సులెక్కువ వేస్తే, ట్రాఫిక్ ఇంకా ఎక్కువవుతుంది కదా? బస్సులు ఇంకా ఆలస్యంగా వస్తాయి! బస్సులు తక్కువచేస్తే ఎలాగా ఆలస్యం ఔతుంది. బస్సులు ఇప్పట్లాగే నడిపిస్తే - ఆలస్యంగానే నడుస్తున్నాయి కదా?

పెళ్ళి కుదరలేదు. పిచ్చికూడా కుదరలేదు. ఇది కుదిరితేగాని, అది కుదరదు మరి—అది కుదరాలి: ఇది కుదరాలంటే!

* * *

ఆర్. టి. సి. ని సాధ్యమైనంత "అసమర్థంగా" నిర్వహించడానికి ఆర్. టి. సి. అధికారులు ముఖ్యంగా ఉన్నతాధికారులు యత్నిస్తూంటారు. (i) బస్సులు బాడీలు నిర్మించడానికి ఇతర రాష్ట్రాలవారు మన అల్విన్ కంపెనీని అర్థిస్తూంటే—మన రవాణాసంస్థకి బొంబాయి సంస్థలను ప్రతిమాలుకోడం మొదటినుంచీ వస్తూన్న ఆచారం. రాజధాని చూడవచ్చే పౌరులు చార్మినార్, గోల్కొండతోపాటు డబుల్ డెక్కర్ బస్సులనుకూడా చూడాలని ఇచ్ఛగిస్తారంటే అతిశయోక్తి కాదు. డబుల్ డెక్కర్ బస్సులు ఇక కొనం అని అధికారయుతంగా ప్రకటించిన ఆర్. టి. సి. ఈ మధ్యనే ఒకటో రెండో బస్సులుకొన్నది. (ii) ఉన్న బస్సులను సరిగా ఉపయోగించుకోవడం గాని, నిశ్చితమైన రూట్లవెంబడి బస్సులను నడపడం గాని ఆర్ టి సి ఉద్యోగులకు కాని పని. 7-B బస్సులు మొదట్లో అఫ్జల్ గంజ్ వరకు నడిచేవి. అది కాదని కోఠీవరకే నడిపించారు. బాగానే ఉందనుకున్నాం. కొంతకాలం పోయినతర్వాత. తుగ్లక్ జ్ఞాపకార్థం, మళ్ళీ అఫ్జల్ గంజ్ వరకూ పోనిచ్చారు. తుగ్లక్ ఇంకొస్త జ్ఞాపకార్థం, ఈ బస్సులను చార్మినార్ వరకూ పొడిగించారు ఒకటి రెండు నెలల క్రితం. ఇప్పుడు అలా బాగులేదని కోఠీ వరకే పోనిస్తున్నారు మళ్ళీ. ఈ మార్పులు ప్రయాణీకులకు ముందుగా తెలియచేయబడవు! ఈ విధంగానే బస్సుస్టాపులు మార్చడాలు: అబీడురోడ్డు బస్సుస్టాపు పేలెస్ టాకీస్ నుంచి సాగర్ టాకీస్ వరకూ నృత్యం చేసిన సంగతి పౌరులలో చాలమందికి గుర్తుంటుంది. కాని బషీర బాగ్ బస్ స్టాప్ 'ఫాక్స్ ట్రాట్' సంగతి ఎంతమందికి తెలుసు? (iii) తెలుగులో విమర్శలను అవగాహన చేసుకోగలిగినంత తెలుగు ఆర్. టి. సి. ఉన్నతాధికారులకు రాదు. ఆంధ్ర సచిత్ర వారపత్రికలో రెండు నెలల క్రితం "ప్రదక్షిణాలో పరమానందం" అన్న శీర్షిక క్రింద ప్రచురించిన విషయాలు ఇంకా సరిచేయబడలేదు. 7-బి, 7-సి బస్సులు ఇంకా సున్నాలు ఎనిమిదులు చుట్టుకుని తిరుగుతూనే ఉన్నాయి. ఈ సరికి కొన్ని వేల గేలన్ల డీసెల్ ఆయిల్ ఖర్చయివుండాలి. ఎవరుబాధపడుతున్నారో కనుక్కుంటే తమాషాగా ఉంటుంది. ఒకటి రెండు, మూడు అని ఇలా ప్రారంభిస్తే రాయడానికి చాలా ఉంటాయి ఇంకా! మరెప్పుడైనా పరిశీలిద్దాం.

'పెళ్ళి కుదరాలి అంటే పిచ్చి కుదరాలి; అది కుదిరాలంటే ఇది కుదరాలి'—అనే దృక్పథం ఆర్ టి సి అధికారులు వదలనంత వరకు, సమస్యలన్నీ సాధారణంగా మానవ ప్రయత్నంవల్ల పరిష్కార సాధ్యాలని గమనించనంతవరకు, రాజధానిలోను రాష్ట్రంలోను బస్సులు నడవడం దైవాధీనమే!

ముష్టియుద్ధాలు-సమస్యలు

హైదరాబాదువంటి పెద్ద నగరం రాజధాని కావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంకా అలవాటుకాలే

★ రాజధాని కబుర్లు ★

దేమో అనడానికి తార్కాణాలు ఉన్నాయి. దాదాపు మూడు సంవత్సరాల పరిపాలన తర్వాత - ఇంకా నగర పరిపాలన స్థాయి పెరగలేదు. నగరవాసుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించలేదు. రాజధాని అభివృద్ధికి - కాదు! ఉద్ధరణకి - మంత్రివర్గోప సంఘం ఒకటి నియమించబడలేదు.

రాజధాని నగరంలో మీ ఇష్టం వచ్చిన బస్సుస్టాపు వద్ద నిలబడండి. ఆహారం ప్రకారం అరగంటవరకు బస్సు రాదుకదా? ఈలోగా మీ వెంటపడి, పోలీసు పరిశీలన సమాజ స్థాపనకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో, మిమ్మల్ని వేధించే ముష్టివాళ్ళ విషయం ఆలోచించండి.

ఈ ముష్టివాళ్ళ గాథలు విషాదగాథలు కావచ్చు— వినబడి వినడానికి అవకాశం కల్పించే సోదరాత్మలయ్యేవి. బాలుడు గా ఉన్నప్పుడే తినడానికి తిండిలేదని ప్రతీ రోజూ సంవత్సరాల తరబడి ముష్టి ఎత్తుకున్న చిన్నారిని మీరు అబీద్ బస్ స్టాప్ దగ్గర చూసే ఉంటారు. రోడ్డు మీద హఠాత్తుగా కనపడి, కల్వాయిట్ చేసి, షేక్ హాండ్ ఇచ్చి, చేతి నిమ్ములు అడిగే మూర్ఖ సినిమాల్ని చూశారా? టీ షాప్ లో మీకు ఎదురుగా కూచోని, పక్కబల్ల వాళ్ళకు వినబడకుండా కమ్మగా స్పష్టాస్పష్టంగా టీ ఇప్పించమని అడిగే వ్యక్తుల్ని చూశారా?

ఈ ముష్టివాళ్ళ సమస్యను పరిష్కరించడానికి హైదరాబాదు ప్రభుత్వం తీవ్ర యత్నం చేసినట్టు వినికిడి. రాజధాని నగరంలో అన్నిచోట్లా కనపడే ముష్టివాళ్ళే ఈ ప్రయత్నం విఫలమైందనడానికి తార్కాణం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సమస్యా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రివర్గానికి తట్టలేదనడం ఆశ్చర్యం. [కొంచెం ఆలోచిస్తే ఆశ్చర్యం కాదేమో లెండి!]

శ్రీకృష్ణజన్మస్థానం చెప్పినకథలు

"హరిప్రసాద్ తుల్జా ప్రసాద్ ఉరఫ్ హీరాలాల్ తేజాజీ కథ వింటావా?" అంది శ్రీకృష్ణజన్మస్థానం, తనలోతనే ఆశ్చర్యపడుతూ. ఎంతో మంది దొంగల్ని, దోపిడీలను, మోసగాళ్ళను, హంతకులను చూసింది శ్రీ. కృ. జ. అది ఆశ్చర్యపడ్డం సామాన్యంకాదు. ఆ ఆశ్చర్యంచూసి ఆశ్చర్యపోయింది నృసింహ జన్మస్థానం.

"మరి ఏడు బేంకుల్ని మోసగించినవాడి కథ చెబుతానన్నావుగా?" అంది నృ. జ. స్థా.

"వాడే, వాడే!" అంది శ్రీ కృ. జ. స్థా. అని, చెప్పడం ప్రారంభించింది.

మూడో కథ

"హరిప్రసాద్ ది అసలు అహమ్మదాబాదు. 1957 లో హైదరాబాదు వచ్చాడు. చాలా చలాకీమనిషి. కుర్రాళ్ళలో డబ్బు కుప్పయుక్తి కలవాడు. నాంపల్లిలో ముత్యాల కంపౌండులో 'ఏవన్ (ట్రేడింగ్ కార్పొరేషన్' పేరిట ఒక రంగుల దుకాణం స్థాపించాడు. ఒక్క పైసా, ఒక్క పాలసీ— అన్నీ హంగామాలు ఉన్నాయి. ఇంపీరియల్ కెమికల్స్ వాళ్ళకి ఉత్తరాలకి తన్ను ప్రతినిధిగా నియమించుకోమని లేఖలు రాశాడు. 'మాకు ఇదివరకే ప్రతినిధి హైదరాబాదులో ఉన్నారు; కనక, రంగులు కావాలంటే వాళ్ళదగ్గర కొనుక్కో'— అని వాళ్ళు జవాబు రాశారు.

"అతనికి వచ్చిన మంచి కోరు ఉంది. ఇది ఇన్సూరెన్సు చేశాడు; ఇన్సూరెన్సు ఏజంటు ద్వారా బరోడా బేంకు హైదరాబాదు బ్రాంచి మేనేజర్ తో పరిచయం సంపాదించుకున్నాడు. బేంకులో కొన్ని వేల రూపాయలుంచి 'హరిప్రసాద్ తుల్జా ప్రసాద్ ఖారావాలా' అనే పేర ఎకౌంటు తెరిచాడు. అతనిదగ్గర ఇద్దరు గుమస్తాలు ఉండే వాళ్ళను 'ఉంచుకున్నాడు.' వాళ్ళతో సికిందరాబాద్ కెమికల్ రాం బట్టల దుకాణానికివెళ్లి ఖరీదైన బట్టలు ఖరీదుచేస్తూండేవాడు. అక్కడ యజమానితో స్నేహంచేసి, అతనిద్వారా సికిందరాబాద్ బరోడా బేంకులో ఎకౌంట్ తెరిచాడు. హైదరాబాద్ బరోడా బేంకు పేరుచెప్పి, సుల్తాన్ బజార్ లోని ఒకస్పెస్ బేంక్ లో ఎకౌంట్ తెరిచాడు. చెప్పడం మరిచిపోయాను— సికిందరాబాదులో అతనిపేరు హీరాలాల్ తేజాజీ. ఇతివిధంగా మరి ఏడు బేంకుల్లో ఎకౌంట్లు తెరిచాడు.

"అతడు మోసంచేసే విధం చెబుతాను. జాగ్రత్తగావిను. ఎ. సి. ఎ. వాళ్ళ ఖాళీ డిమాండ్లు బజారులోకొని, పోడా ఏన్ లో నింపి, బయటవాళ్ళలో— చెంగు నూరు, మద్రాసు, అహమ్మదాబాద్, బొంబాయి నగరాల్లోకొన్ని చిరునామాలకు పంపేవాడు. క్లియరెన్సుకు తీసుకొచ్చి, బేంకులో ఇచ్చి డబ్బు తీసుకునేవాడు. కొన్ని వేల రూపాయలు. ఉదాహరణకి: బొంబాయి గ్రాండ్ సేట్ హోటల్లో పనిచేస్తున్న శ్రీ ఆర్. ఎమ్. పటేల్. ఆ పటేల్ ఎవరో తెలుసా? ఏడో వాడు. అక్కడ ఆ రసీదు తీసుకుని, బేంకులో ఈ పటేల్ పేర డబ్బు చెల్లించేసేవాడు. డ్రాఫ్టులతోటుకు హైదరాబాదు వచ్చేవాడు. అన్ని ఊళ్ళలోను అన్ని బేంకులోను ఇతనంటే నమ్మకం కలిగింది. ఇతనితో వ్యాపారం చేసేవాళ్ళు— అంటే పటేల్ మళ్ళీ— అంటే నమ్మకం కలిగింది. ఖారావాలా కావాలని కోరు ఇష్టపడేవాళ్ళు బేంకులవాళ్ళు. లక్షలరూపాయలు వ్యాపారం చేసేవాడాయె మరి!

"అన్ని బేంకుల్లోనూ నమ్మకం కలిగిన తర్వాత, తనడబ్బంతా తీసేసుకుని, ఇంకో ఓవర్ డ్రాఫ్టులడిగి తీసుకుని ఒకరోజు రాత్రి ఉడాయించాడు. మాయమయ్యేముందు విదేశయాత్రకి పోవడానికి పాస్ పోర్టు సంపాదించుకున్నాడు. వళ్ళేనుంచి రూపేరి బ్రదర్స్ అనే వ్యాపారస్తులవద్ద నుండి ఏభై తులాల బంగారం మాయంచేశాడు. విమానం ఎక్కి మద్రాసు చేరాడు. అక్కడ వుడ్ లాండ్స్ లోను అక్కడా ఇక్కడా మకాంచేస్తూ, మరికొన్ని మోసంచేసి, దేశం విడిచి పోవడానికి విమానం ఎక్కుతూంటే పోలీసులు పట్టుకున్నారు. మన పోలీసులు మద్రాసు పోలీసులకి టెలిగ్రాం ఇచ్చారులే!

"తీరా పట్టుకున్న తర్వాత, బొంబాయి

(55 వ పేజీ చూడండి)



ఏడు బేంకుల్ని మోసగించిన ఖారావాలా

ఋ ణా నం ద ల హ రి

(గతవారం తరువాయి)

ఒకటో తారీఖు సాయంకాలం ఆఫీసు సీఢి తూముమీద కాబూలీ వాలాలా తెల్లవారింది గుర్నాథం ప్రాణానికి. బిక్క మొహం పెట్టి తంబ్రుడిగురుగా కూర్చున్నాడు.

ఉదయం ఏడింటికల్లా శివాలయం దగ్గర విరహగీతాలూ ఋణగీతాలూ పాడుతూ కూచుంటానని అతన్ని అప్పడిగిన స్నేహితుడు క్రితం రాత్రి బెదిరించాడు. దానికి తోడు, గుర్నాథం అతనితో మాట్లాడుతూ ఉండగా, ఒక మొహమాటస్తుడికి పాతిక రూపాయలు సర్దాల్సి వచ్చేవరకూ ఆ స్నేహితుడే ఇతనికి అమాంతం ఆ పాతికా ఇచ్చాడు. పెద్ద మనిషిని పంపేశాక, గుర్నాథం తీరుబాటుగా ఆశ్చర్యపడిపోయాడు. "బదర్ నీ దగ్గర డబ్బుండగా నన్నెందుకు అప్పడుగుతున్నావూ" అని అడిగాడు. స్నేహితుడు ఋణతిరుణహాసం చేసి, ఆదీ క్షేత్రంగారే. నీ కోసం రెండు సాయంకాలాలు ఇక్కడ పడిగాపులుపడి ఉండగా, ఊబుసుపోకకి దారే పోయేవాళ్ళని పలకరిస్తూ ఉంటే దానంతటదే జమపడిందిలే అన్నాడు. ఏ విద్య అయినా—ముఖ్యంగా ఋణగ్రహణ విద్య, సాధనచేస్తూ ఉంటే నేతప్ప. పని కాకపోదని ఉపదేశించాడు. అయినా మన సామ్యంపాయో తెలిసినవాడు మన వాత పడితే ఓమాటు కులాసా? అని చూసేది. ఓసంటే అయిదో పదో అగో పావలావో అడిగి జేబులో వేసుకునేది. కాదంటే అగే పాయె. ఇంకోసారి దొరుకుతాడు. కాకపోయినా, అప్పేగదా. మళ్ళీ ఎప్పుడో అప్పడుగు వాడిడబ్బు వాడి మొహాన ఎలాగా విసిరి కొట్టేసేవారు. ఇంతకీ తీరిక వేళల్లో అలా రెండూ మూడూ అయిదూ పదీ వడేసి పుచ్చుగోమన్నేగదా ఈ క్షణాన గుర్నాథం పరువు శివాలయందగ్గర నిలబడింది. అపాటి గుర్నాథం దగ్గర లేకనా. ఒక్కడుగు ఇంటికెళ్తే కొల్లలు ఇనప్పెట్లో. అయితేనేం ఆ వొక్కడుగూ వేసేలోగానే పరువులు పోవచ్చు. కొంపలు కూలిపోవచ్చు. కులగిరులు తలక్రిందులై పోవచ్చు. ముష్టి పాతిక రూపాయలకోసం పరువులూ, కొంపలూ కులగిరులూపోయి కూలిపోయి తలక్రిందులై పోవడం సబబేనా. వాటివల్ల గెల్ల రాక పోకలు దెబ్బతింటాయి. దానివల్ల మెడ్రాసులో, వైజాగులో చదువుతున్న వాళ్ళకి మనియార్డర్లు సకాలంలో చేరవు. దానివల్ల సరోజలూ, భానుమతులూ, సీతలూ కాలేజీలకూ హైస్కూళ్ళకీ వెళ్ళివచ్చేవేళ గుర్నాథాలూ సంగుమొగలో బస్టాండు దగ్గర బీటుకొయడం వీలుపడదు. దానివల్ల సరోజకళ్లలోకి లోతుగా చూసి బోల్డు ఫీలవుతూ సిగరెట్లు కాల్చుకోడానికి (దానికీ అప్పు దొరకదుగదా) వీలుండదు. అలాగే అప్పడు అప్పులిచ్చేవాళ్ళెవ్వరేరు. పుచ్చుకునేవాళ్ళు పుచ్చుకోలేరు. చివరికి ఈ విధంగా దేశంలో ఆర్థిక వ్యవస్థ అంతా స్తంభించి పోతుంది. ఇదంతా దేనివల్లటా! గుర్నాథం ఒక మొహమాటస్తుడికి పాతిక సర్దడంకోసమని ఒక్కడుగు—ఒక్కటంటే ఒక్కటే అడుగు—ఆ ఒక్కడుగూ వెయ్యవలసి రావడంచేత. ఆ అడుగు వేసి ఇంట్లో ఇనప్పెట్లోంచి డబ్బు తెచ్చేగాకా అప్పారావు వదల ఆ పాతికా గుర్నాథానికి నే—తన జేబులో ఉన్న పాతికా ఒక్క నిముషంలో గుర్నాథం అర్జంయిపోయింది, అంతా ఇలా కాలో ఉంచితేనే? . ఏమీలేదు లోకం అంతా ప్రశాంతంగా ఉంటుంది. కోకిలలు కూస్తాయి. పువ్వులు పూస్తాయి. అప్పులిచ్చేవాళ్ళు అడుగుతారు. ఇచ్చేవాళ్లు సాగు. ఇవ్వని వాళ్లూ ఇస్తారు. పరువులు ఎక్కడికీ

ముళ్లపూడి వెంకటరమణ

పోవు. ఉన్నచోటే తిష్ట వేసుక్కూచుని, సత్యాగ్రహంచేసే వాళ్ళలా భయ్యే కదలం అంటాయి. కొంపలు కూలవే కూలవు సరి కదా కాలదన్నకు వాటి నిలబడతాయి పొగరుగా. కులగిరులూ అంతే అప్పారావుకి వెయ్యి రూ. లు. అప్పిస్తానన్న గుర్నాథం ప్రతిజ్ఞలా చలనం లేకుండా అలా నిలబడతాయి. ఇదంతా దేనివల్ల? అప్పారావు జేబులో పాతిక రూపాయల్ని పిలకందుకు ఇవతలికిలాగి. ఇదిగో మిన్నకేన్నా నీకు గుర్నాథంగారు ఒక ఐదు నిముషాలసేపు నీకు నేస్తంలో కల్పి నాకు చెప్పినందుకు వెయ్యండి. ఎక్కడికి పోమ్మంటే అక్కడికి పోండి తరవాత ఆయన మళ్ళీ పంపించేస్తారు. నా దగ్గరే వుండగగాని బెంగలు కోకండి. మరేం ఫరవాలేదు. ధైర్యమే జయము. సత్యము జయించును ధర్మరాజు శాంతము గి. వరులుగా సహదేవుడు. అర్జునుడు మహోద్భుత్యుడు. పోండి. అంటూ వాటికి నీతి చెప్పి గుర్నాథానికి ఒప్పగించడం వల్ల ఇంత లోకకల్యాణమూ ఫెళ్లుమంటూ జరుగుతుంది కాదనడానికి మధ్యన అప్పారావెవడు? బోడి అప్పారావు. అందుచేత అప్పారావు సాహసించి, త్యాగం చేసి నిస్వార్థంగా ఆ డబ్బుని గుర్నాథానికిచ్చాడన్నమాట. ఏమిటిచ్చాడు? అప్పు. అప్పనగా నేమి? మన చేతిలో పాతిక రూపాయిల్ని

కాసేపు గుర్నాథాన్ని పట్టుకోనియ్యడం అంతే. రేపు గుర్నాథం పెట్లో వెయ్యి రూపాయల్ని (వాళ్ల నాన్నతో చెప్పి కాసేపు—మహా అయితే ఓ రెణ్ణెల్లు—డబ్బు చేతికందితే ఒకపూట చాలు—అప్పారావుని పట్టుకోనివ్వడం అంతే. అప్పనగా ఇది. అప్పారావనగా నెవరు? దేశ సేవచేసి ఇందాకటి పరువూ, కొంప, కులగిరులూ వగైరాలను కాపాడే మహానకాశమ్ మారు వేషంలో అప్పారావై వచ్చి గుర్నాథం ఎదట నిలబడింది. హిందూ థింకర్సు అన్నదదే. హిందూ ఫిలాసఫీ, హాల్ హిందూ థాట్, ఒక హిందూ థాటే ఏమిటి హోల్ వరల్డు థాట్ అంతా కూడా గొంతు చించుకుని అన్ని భాషల్లోను ఘోష పెడుతున్నది ఇదే. అబ్బీ అప్పారావు నిన్ను గనక అప్పడిగితే వాణ్ణి ఉద్ధరించడం అనుకోకు. అప్పిచ్చే ధన్యను అవకాశాన్ని, అదృష్టాన్ని ఇంత మంది సామాన్య జనులలోనూ నీకే ఇవ్వాలని నిశ్చయించి ఎన్నిక చేసి ఎగ్రడను కనుక్కుని వెతుక్కుని వచ్చిన మహనీయుడు అని తెలుసుకో. వాడని చూసి ఆనందపడి పొంగిపో. స్వామీ తమరు ఎంత అప్పు ఇచ్చే మహదవకాశాన్ని నాకు ప్రసాదిస్తున్నారు. నేను బహుయోగ్యుణ్ణి అని అప్పిచ్చి మళ్ళీ ఎవాళ్ళకీ అడగననీ లోకం కోడై కూస్తోంది. కాని కటాక్షించి నాకు కొంచెం పెద్ద కోటాయిచ్చి అప్పు ఎక్కువ తీసుకోవలసిందని వేడుకుంటున్నాను. అని ప్రాధేయపడి మరీ ఇవ్వాలి. అయితే గుర్నాథం అలా అన్నప్పటికీ అప్పారావు పుచ్చుకుంటాడా? కోడు. గుర్నాథం మీద ఎంత ప్రేమ, అభిమానం ఉన్నా అప్పారావుకు పక్షపాతం లేదు నీకోటా వెయ్యి రూ.లు. దాటనివ్వను. ఇంకోసారి చూదాం అని కరెక్టుగా వెయ్యి రూపాయలే, (చిల్లర ఖర్చుకి ఐదు రూపాయలు కాక) పుచ్చుకొని పొమ్మంటాడు: మళ్లా ఎప్పుడిస్తాడు? ఏమో. గుర్నాథం ఇట్నించి నోట్లు లెక్క పెట్టి వంద, రెండొందలూ, మూడూ, నాలుగూ అంటూ ఉండగానే. మరోపక్కనించి అప్పారావు ఆ అప్పును తీర్చి పారేస్తూ ఉండచ్చు లేదా రావలసిన డబ్బు సకాలంలో రాకపోతే వారం పదిరోజుల్లో నెలా రెణ్ణెల్లో పట్టచ్చు. తరవాత ఆడబ్బు తిరిగిచ్చి నాయనా దీన్ని ఇంకోడికి అప్పిచ్చి సద్వినియోగం చెయ్యాలని దీవించవచ్చు. అందువల్ల గుర్నాథం ఈ అపూర్వావకాశాన్ని చేజారనివ్వకూడదు తప్పకుండా వాళ్ళ నాన్న నడిగివెయ్యా సర్దేసే రక్షించినవాడవుతాడు. అప్పారావు గుర్నాథం

(54-వ పేజీ చూడండి)



అల్లుని

"హరి భగవంతుడా! ఈ గడ్డమనేది ఎందుకు పెట్టేవయ్యా, మూడు మూణ్ణాళ్ళకి ఓ మూణ్ణాలు దండుగకి కాకపోతే" అనుకున్నాడు శివకామయ్య, భగవంతుని సృష్టిలో ఇదొక తప్పైనట్లు.

"అయ్యో! కామయ్య చేతిలో కానీ లేదే, అని ఏమన్నా పెరుగుదల ఆగిందా, యీ పెనుకష్టం! ఒకటే పెరిగిపోవటం సూపర్ వేసిన మొక్కలాగా" విసుక్కున్నాడు శివకామయ్య. శివకామయ్య ఎలాంటి మనిషంటే అతగాడు ఏదైనా కావాలనుకుంటే తటాలున అది తన చేతిలో పడవలసిందే. లేకపోతే చిందులు, గంతులు వెయ్యటం అతని ఆచారం. ఇబ్బంది వచ్చినప్పుడు ఆమాత్రం ఓర్పు లేకపోతే ఎలా, అని ఎవరైనా హితం గరపినా ఆగేది లేదు. అసలు మానవజీవితమే కష్టసుఖాల కలగలుపు అన్నారు 'కలిమిలేములకు పుట్టినిల్లు' అని కూడా ఇంకోచోట వుంది.

ఇంతకూ శివకామయ్య కొచ్చిన పెద్దకష్ట మేమీ లేదు. తినా కుడవా వుండి, జీవితాన్ని క్రొత్త సిమెంటురోడ్డుమీద సరిక్రొత్త డన్‌లప్ టైర్ల బండిలా, సాఫీగా లాగేస్తున్న అతగాడికి వచ్చిన శాంపిల్ పేకెట్ లాంటి చిన్న సైజు కష్ట మేమిటయ్యా అంటే, ఆరోజు సమయానికి చేతిలో చిల్లిగవ్వ అయినా లేకపోవటం. మీకు నాకు కాకపోవచ్చు కాని, శివకామయ్య దృష్టిలో ఆరోజు, ఎలిజబెత్ మహారాణి పట్టాభిషేక మహోత్సవ శుభదినంలాంటిది. కాని అనుకోకుండా ఒక నిష్ట దరిద్రపుగొట్టుదిగా తయారయి ఊరుకుంది. కామయ్య ఆలోచిస్తూ పడక్కుర్చీలో కూర్చున్నాడు. డబ్బులు కావాలిప్పుడాయనకి. ఎలా వస్తాయి? మరీ అప్పుడప్పుడే కావాలంటే ఎలా వస్తాయి. అదే ఆలోచిస్తున్నాడు. ఏమీ పాలుపోయింది కాదు.

"ఒసే, అమ్మీ! డికాక్షన్ మరీ ఎక్కువేసి, పాలు చిక్కనివిపోసి, స్ట్రాంగ్‌గా, మన పెద్ద మరచెంబు గ్లాసునిండా కాఫీ పట్రావే ముందు", అని వంటయింట్లోకి పురమాయించేడు. ఆరోజు ప్రొద్దున్న ఆరు గంటలకే తొందరపడిపోయాడు కాఫీకి.

'ప్రభువాజ్ఞ' అన్నట్లుగా చిక్కగా, స్ట్రాంగ్‌గా కాఫీ యేర్పాట్లు జరుగుతున్నాయి రుక్మిణమ్మ చేతిమీదుగా.

కుర్చీలో కూర్చున్న కామయ్య లాల్చీ

ఓగిరాల కృష్ణ

జేబులోకి చెయ్యిపోనిచ్చి, అల్లుడు వ్రాసిన ఉత్తరం మరొక్కసారి చూసుకున్నాడు. ఎన్నిసార్లు చూసినా ఒకటే ముక్క. అర్థం కాని ముక్క. "నేను రేపు ఉదయం బయల్దేరి నర్సాపురం వస్తున్నాను," అని. ఉత్తరం చూస్తే చిరాకేసుకొచ్చిందతనికి. "ఏమి రాతలంట ఈ రాతలు; అక్కడేమయిందో ఇక్కడేమయిందో తెలుసుకు చావటానికి, ఉభయకుశలోపరి తాలూకువాక్యమే కనబడదాయె. పిల్లదాని సంగతే లేదాయె. పనిమాలి యిప్పుడెందు కొచ్చేదీ కారణమన్నా వ్రాసుకోడూ? ఎం. ఎస్‌సి. చదివేడుగదా అని, విజ్ఞానమంతా వీడి బుర్రలోనే ఉండగలదని పిల్లనిస్తే ఉత్తరంముక్కలో, నాలుగు పైసల స్థలం దండుగ చేసుకుంటూ, ఏమి కుర్రాడమ్మా వీడు!" కామయ్యకి కొత్తల్లుడిమీద కోపమొచ్చింది.

"కాఫీ... కాఫీ... ఎక్కడ? ... ఏదీ?" ఆలస్యమైపోతోందని కామయ్య కాఫీకి లోపలి కురకపోయాడు.

"అబ్బబ్బ, ఏమిటండీ, ఆ ఖంగారూ! మీకేదొచ్చినా హడావిడే; మరీ అంత చిన్నపిల్లాడిలా చేసారేమిటండీ" అంటూ రుక్మిణమ్మ ఎదురొచ్చింది కాఫీతో. వేడిగ్లాసు మెల్లిగా అందిచ్చింది.

గబుక్కున లాక్కున్నాడాయన. అతని కావేశ మణినట్లులేదు. గ్లాసుని అమాంతం కొట్టొచ్చిన కొబ్బరిబోండాం ఎత్తినట్లు ఎత్తి లోపలి సగపాయాన్ని ఊది అవతల పారేశాడు.

"అమ్మయ్య ఒక పని అయిపోయింది. తరువాత ఏం చెయ్యాలో తోచడం లేదు. అయినా ఏముంది చెయ్యడానికి" తన పనులు బాధ్యతలు తీరినట్లు తృప్తి నటించేడు.

"అయ్యో అదేమిటండీ! అల్లుడొస్తాంటేను. అవి యివీ త్వరగా తీసుకురండి. మరి ఖుషుగ్గాచేసి పంపద్దూ. లేకపోతే బాగుంటుందా" రుక్మిణమ్మ ఆరాటం.

"బాగుండకపోతే ఏంచేసేది? నా ఖర్మ! నా రాత! ఇలా రాసి పెట్టి ఉంది. మాటదక్క యోగ్యత లేదు కాబోలు."

"మీది మరీ విడ్డూరమండీ! చీమంత కష్టమైనా రావడానికి వీల్లేదు అయ్యగారికి. చీముడి దగ్గర నుంచి రాతలవరకు నిందించడ

ఆగమనం

మేనా?"

"చీమంతకష్టమేమి లే నీకడుపు బంగారం గాను. కొండంత కష్టమొచ్చిపడ్డేను."

"ఇంకానయం, యింకేదయినా, అన్నారు కాదు, ఇబ్బందులు ఎవరికైనా రావుటండి. దాంతో నానా శాపనార్థాలు పెట్టుకోవటం దేనికి? ఎదురింటి ప్లీడరుగారి నడిగి ఒక పది రూపాయలు బదులుతీసుకోండి. ఇంతలో పోయిందేముంది."

"వినున్నావ్! వినున్నావే! అప్పుటే! ఓసి వెర్రివప్పినుగా, శివకామయ్యని అప్పు చెయ్యమంటావుటే. ఈ హస్తం ఎప్పుడైనా అప్పు చేసిందా! అప్పు కెప్పుడైనా చెయ్యి చాచిందా అంటు ఒక పట్టాన్ని? అదేం కుదరదు."

"అయితే అల్లుడికి పచ్చడి మెతుకులు పెట్టి పంపమన్నారుటండి?"

"మరి పాలండబ్బు రానప్పుడు ఏం చేస్తాం? పెట్టు, పెత్తేనేం? వాళ్ళింట్లో తినడా ఏ?"

"వాళ్ళింట్లో తింటాడేమో, మనింట్లో తినడు. బాగుంది ఘట్టుదల. ఎవరైనా వింటే నవ్విపోతారు. అతనయినా ఏమనుకుంటాడు, పెళ్ళయి రెండేళ్ళయినా పూర్తికాలేదు అప్పుడే పాతపడ్డానట్లే ఉంది, అనుకోడూ."

"మరి లేకపోతే యిప్పుడీమన్ని ఎవరు రమ్మన్నారు?"

"అయితే రమ్మని పిలిస్తే నేనా, లేకపోతే, ఎందుకొచ్చావ్ పొమ్మంటారా?"

"పొమ్మని ఎవరన్నారే! పిలవని పేరంటం గనుక ముట్టినంతవరకు సంతోషించాలన్నాను గాని."

"అత నేమీ గతిలేక వస్తున్నాడుటండీ, మీ యింట్లో పచ్చడిమెతుకులు తినిపోవడానికి?"

"మరి లేనప్పుడు ఏం చేస్తాం!"

"ఏం లేక పోవడమండి మీరు మరీని; ఎక్కడైనా ఒక పదిరూపాయలు తీసుకునే కాడికి ఏం ఎగేసి పోతామనుకుంటారా. మన్ని చూస్తే అలా ఎవరూ అనుకోరు లెండి," శివకామయ్య ఆలోచనలోపడ్డాడు. తను కూపస్థమండూకంలాంటి వాడు. ఎప్పుడూ తన గొడవేదో తను చూసుకోవటం తప్ప; ఒకళ్ళ జోలికి పోంటికి ఒక పట్టాన్న పోడు. తనకున్న పరిచయమే కొద్దిమందితో. అందులోనూ తన నిజాయితీనిపూర్ణంగా తెలిసినవారు బహుకొద్ది. ఎప్పుడైనా ఒకడికిచ్చేవాడే కాని పుచ్చుకునే అలవాటు లేదు. చేతకాదు కూడా. లేదనిపించుకుంటే పరాభవాన్ని తట్టుకోలేడు. రుక్మిణమ్మ అందుకుంది: "మన కుంది ఆ ఒక్క పిల్లది, దాని మొగుడే కదా. ఇక మనం కని బోయామా పెంచి పెళ్ళి చెయ్యబోయామా. అన్ని హంగులూ చెయ్యకపోతే, అతనికి కోపం రాదుటండి. అమ్మాయి మాత్రం విషయం తెలిస్తే ఏమనుకుంటుంది. పెట్టినా, చేసినా, దానికి దాని మొగుడికే గా, మీరింత మొండికేస్తే ఎలా చెప్పండి."

నీకడుపు బంగారం కాను; ఉన్నదంతా దానికి కాకపోతే మరెవరికి పెట్టేసే, నీకు సానుభూతి లేకపోయింది గాని; పదివేలు కట్నమిచ్చి పిల్లనిచ్చేనుగదా. ఆపైన లోటు రాకుండా చూశానుగదా. ఏదో యిబ్బందయి యీనాడూరుకుంటే నువ్విట్లా మాట్లాడితే ఎట్లా చెప్పు." జాలిగా అన్నాడు కామయ్య.

"అవన్నీ కాదని ఎవరన్నారండి, యిప్పుడెక్కడోక్కడ తెచ్చి యివాళ్టికి జరపమంటుంటేనూ."

"ఇవాళేనో లేక ఎన్నాళ్లు కూర్చుంటాడో?"

"అట్టే లేదండి! ఇక మనింట్లోనే ఉండిపోతాడు."

"బాగానే ఉంది నీ పరిహాసం; ఎవర్ని బెదిరించడా అని నేచస్తొంటే; ఇంకా నయం పెళ్ళాన్నికూడా లాక్కురావటం లేదు, చీరలుగట్టా అని ఉగులుడు నేదానిని, వస్తుంటే సంధినుంత్రంలాగ."

"నాకు నీ ఊహకి తట్టడం లేదు. ఒక్కడే ఎందుకొస్తున్నాడా, అసలెందుకొస్తున్నాడా అని, బహుశా ఆఫీసు పనులేమైనా ఉన్నాయేమోలెండి."

"ఆ, సంగతేదో ఆ కార్డు ముక్కలో గీకేసిపోనా, అదిలేకుండా బోడిఉత్తరం ముక్కటి తోసేశాడు, మహానుభావుడు."

"ఇక్కడికొచ్చాక చెప్పుదామనుకున్నాడు కాబోలునండి విషయాలన్నీను."

"ఆఁ, ఆఁ, ఇక్కడికొచ్చాక చెప్పుతాడు, మామయ్యని యిబ్బందిపెట్టడానికొచ్చి



అల్లుని ఆగమనం

కూర్చున్నానని......అసలు రావేమో లే, ఏదన్నా ఆటంకమొచ్చి......రైలందకొ, సెలవుదొరకకొ..."

"బాగానే ఉంది మీ ఊహాలు మీరూను. అవేం మాటలండి, శుభంపలకరా మంకెన్నా అంటే. పెళ్ళికూతురుముండ" ఎదురొచ్చిందన్నాడుట వెనకటికొకడు. అలా విసుక్కుంటారెంగుకండి. నా బంగారుతల్లిని, అల్లుణ్ణి, ఏమన్నా అంటే నేనూరుకోను."

"ఊరుకోకపోతే నెత్తినెట్టుకో, నేను వాళ్ళనేమీ దుయ్యబట్టడం లేదు.

"సరే! మీరు కబుర్లతో కాదు, రైలొచ్చే వేళయింది, బయల్దేరండి తొందరగా..."

"మన అల్లుడేం బుచ్చిపాపాయిటే మారు బడ్డానికి. హాయిగా, నేరుగా యింటికొచ్చి వాల్తాడు."

"అతనికి యిల్లు తెలియదని కాదండో మహాప్రభో! మీరు నేషన్ కెళితే అతనెంతో ఆనందపడతాడు. మీరు ఆలస్యం చేస్తేకాదు. ముందువెళ్ళాలి."

"ఉండవే యీ గడ్డమేసుకుని ఎలా పొమ్మంటావు?"

"పెద్దవారు, మీకేం ఫరవాలేదులెండి. అన్నిటికీ యిప్పుడే తెచ్చిపెట్టుకుంటే ఎలా?"

"ఎర్రగా బుర్రగా ఉంటేనా? గడ్డం గీసుకుని శుభ్రంగా ఉండొద్దూ."

"మీ ముఖానికేమండి బ్రహ్మవర్చస్సు ఉట్టిపడుతుంటేనూ."

"అయితే యిప్పుడు నీకోసంటే, గడ్డం గీస్తానంటూంట? నీకు నచ్చితే సరిపోతుందా? అల్లుడికి నచ్చద్దూ? నేనిగడ్డంతో వెళితే, 'నాన్సెన్స్, నువ్వు నామామవి కాదంటాడు;' పోనీ పదిరూపాయిలు ఎక్కడైనా తెమ్మన్నావుగదా. ఎవడిదగ్గరకైనా వెళ్ళాలా? వాడికోసమైనా మరి నేను గడ్డం గీసుకోవాలంట్నావా."

"మీరు గడ్డాలు గిడ్డాలు, గీక్కుంటూ, గీసుకుంటూ కూర్చుంటే రైళ్ళు ఆగుతాయిటండి. అబ్బబ్బ అంతా నాకే కావాలి. మీకొమాత్రం పట్టకపోతే నేనెంతకని చస్తాను."

"ఛో, ఛో, ఛొమ్మంటమేనా వేరే ఆలోచనేమైనా ఉందా. ఎప్పుడో తొమ్మిదిన్నర గంటలకు బండీ అయితే యిప్పటినుంచి ఎందుకొ ప్లాట్ ఫారంమీద నేను, ఉత్సవ విగ్రహంలా."

"అప్పుడే అయింది, మీరు దోవలో ఆ కబుర్లుచెప్పి, యీ కబుర్లుచెప్పి పైకంతీసుకుని స్టేషనుచేరేసరికి ఆ వేళ అవనే అవుతుంది."

"అయితే యింతకు అల్లుడొస్తున్నాడంటే నాకే ఆతురా లేదంటావు. అతనంటే నాకే మాత్రం ప్రేమ లేదంటావు. అంతేనా నీ సారాంశం. ఏదీ! చూదాంరమ్మను మన బజార్లో ఏ మామగారు అలాచేశాడో? చాలాగా అల్లుణ్ణి నెత్తిన పెట్టుకున్న మామ ఎవడే యీ టౌన్‌లో. దానెత్తేదాగుతుందా ఏమిటి? ఎవరో అనను కూడా అన్నారట మన అల్లుడితో 'ఒరేయ్! నువ్వు భలేమామను సంపాదించేవు లేరా, అదృష్టవంతుడివి ఫో' అని."

"ఇలాగే అల్లుడిమీద ప్రేమ ప్రేమంటూ, ఇంట్లోనే కూర్చోండి; సరిపోతుంది. వస్తానని వ్రాసినా కూడా స్టేషనుకు రాలేదే మామగారని అతను అనుకుంటాడు. నేనూ పోతున్నా" అంటూ చరచరా వాకౌట్ చేసింది సుందరమ్మ వంటింటివైపు.

"ఒసేవ్ నువు పోతే ఎలాగే ఆపన్నాం గనీ! ముందు చిల్లర డబ్బులుంటే ఓ మూడణాలు ఇలా నా ముఖాన్న పారేసిపో. ఈ గడ్డం తీసేయించి అలా స్టేషను కెడతాను."

"నాదగ్గర పైసా కూడా లేదు" రుక్మిణమ్మ అశ్రద్ధగా అన్నది వంటిట్లోకి పోబోతూ ఆగి.

"ఇంట్లో దమ్మిడీ లేదు గాని. అమ్మగారు, అల్లుణ్ణి తీసుకొచ్చి కూర్చోబెట్టమంటుంది. అంతలవాళ్ళు ఎలా వచ్చినాసరే ముందు, రావుబహద్దూర్ గారి మర్యాదలన్నీ జరగవలసిందే. ఇంట్లో అందుకు నన్ను పీకేస్తుంది ఇది. అకేషన్ కనక అప్పు చెయ్యమంటుంది. మొత్తంమీద నువ్వా హక్కులు సాధిస్తున్నావే రుక్కూ."

"నాతో మాటలేనా మీకేమైనా కదిలేదుందా చెప్పండి ముందు."

"ఈ తొంటిచేత్తో ఎక్కడికి పొమ్మంటావే మాసిన గడ్డం ముందేసుకుని! ఈ దివాలా ముఖంతో ఏ పనీ కాదు గాని, నా మాట విని, ఆ పోపుల పెట్టెలో చిల్లర డబ్బులేమైనా ఉంటే యిలా పట్రా చెప్తా."

"ఇంకెక్కడున్నాయండీ; అన్నీ ఖర్చయి పోయాయిగా"

"అడుగు బొడుగు ఏమన్నా ఉన్నాయేమో చూడవే, వెతికితే రూపాయిదాకా చిక్కక పోదూ."

"సరే. మాట చెపితే నమ్మకం లేదేమండీ; అదేదో మీముందే వేస్తాను చూసుకోండి" అంటూ లోపలికెళ్ళింది ఇల్లాలు.

"మళ్ళీ తనేమీ కష్టపడానికి వీల్లేదు మహారాణిలాగా. పురమాయింపులయితే జోరుగా సాగిస్తుంది. మాటకి ముందు ఏదైనా అడిగితే లేదని ఫిరాయించడం" అని భార్య తత్వం మీద ఓ చిన్నసాలిలక్వీ చెప్పుకున్నాడు భర్త.

"ఏమండోయ్! మీమాటే నెగ్గిందండీ... ఇవిగో సరిగ్గా మూడణాలే ఉన్నాయి" అని కామయ్య చేతిలో పెట్టింది రుక్మిణమ్మ.

"నే చెప్పలేదటే ఉంటాయని, అందులోనా, సరిగ్గా మూడణాలే కూడా ఉంటాయి నాక్కావలసింది ముందు మూడణాలని నీకు తెలుసుగా. అందుకని అంతకంటే బహుశ ఎక్కువుండవు," అన్నాడు కామయ్య ఎంతో వ్యంగ్యంగా, పోనీ మిగతావి నువ్వే ఉంచుకోలే అనే అర్థం స్ఫురించేటట్లు.

"లేకపోతే వందలు దాస్తారేమిటండీ పోపుల పెట్టెల్లో."

"సరేగాని నేను వెళుతున్నాను. వచ్చేటప్పటికి వేడినీళ్ళు పెట్టి వుంచు, మా ఇద్దరికీ" అని కామయ్య గడ్డుమీదికి బయల్దేరేడు—

గడ్డమయిపోయాక షాపులోని అద్దంలో నిలువునా తనొక్కసారి చూసుకున్నాడు. "నాకేమంత నిండయిన విగ్రహమయితేనూ, మహారాజ ఠీవితో" అనుకుని బయటికొచ్చి టైము చూసుకున్నాడు. రైలు రావడానికి ఇంకా ఒక్క అరగంట వ్యవధి మాత్రమే ఉన్నది. మెల్లగా స్టేషనువైపు బయల్దేరేడు. చిన్నగా నడక సాగుతోంది. అల్లుడొస్తాడు. కృష్ణమూర్తి వస్తాడు. ఎంతో మర్యాద చేసి పంపాలనే తన ఉత్సాహం కూడా. అల్లుడిమీద తనకేమీ కోపం లేదు. కాని పరిస్థితి పరిగట్టినట్లు, సమయానికొచ్చి పడుతున్నాడే అనుకున్నాడు. తనకేదో ఇబ్బంది వచ్చిందని అతన్ని విసుక్కోవడం తగదనుకున్నాడు. అతని సరదా పాడు చేయరాదని పశ్చాత్తాప ధోరణిలో విచారించుకున్నాడు. ఏమయినా సరే, ఎవర్నయినా అడిగి ఒకపది రూపాయలు తీసుకువెళ్దామని నిశ్చయించుకున్నాడు. ఒకడు కాకపోతే ఒకడన్నా యివ్వడా అని అతని ఆశ. తనసొమ్ము ఎంతమంది తిన్నారు కాదు. అయినా తనెప్పుడూ చెయిచాచి

★ అల్లుని ఆగమనం ★

యాచించలేదు. అవసరంగూడా లేకపోయింది.

నిజం మాట్లాడితే, శివకామయ్య నోరు తెరిచి అడిగితే ఎవరైనా యివ్వవలసిందే. మనిషి ఎంతో మంచివాడని అప్పుదాగుల కెరుక. చాలా సరదా అయినవాడు. వసంతాలు దాదాపు ఏభైదాకా చూసినా వంట్లో జవసత్వాలు నిలబడి ఉన్న మనిషి.

ఓ యబ్బ! వసుదేవుడంతటి వాడు గాడిద కాళ్ళు పట్టుకున్నాట్ట. మరేం ఫరవాలేదనే దృఢనిశ్చయంతో తనూ పట్టుకున్నాడు. కాని యీ గాడిదలు తనను యీడ్చి తన్నినట్లయింది. ఒకళ్ళనికాదు, యిద్దర్నికాదు, ముగ్గుర్ని సవరించి చూశాడు. అప్పు పుట్టలేదు. వారంతా పాపం, ఎంతో సానుభూతి చూపుతూ డబ్బుమాత్రం తనవద్ద లేదంటే లేదన్నారు. లేనందుకు విచారిస్తున్నామన్నారొకరు. కామయ్యకి మొదటిదెబ్బకే తలకొట్టేసినట్లయింది. కాని, అవసరంకొద్దీ, అభిమానం చంపుకుని నిష్ప్రయోజనంతో మూడు గుమ్మాలు దాటవలసి వచ్చింది. ఎంతో పరిచయస్తులైనా కాదన్నారు. వారు చెప్పేదాంట్లో సత్యాసత్యాలు నిర్ణయించవలసి ఉంటుందనే ఆలోచన శివకామయ్యకు కలగడానికి అవకాశం లేకపోయింది.

లోకాన్ని ఏకంగా నిందించి ఊరుకున్నాడు. ఏర్పడిన పరిస్థితికి తనమీద తనకే విసుగేసుకొచ్చింది. తనిప్పుడు డబ్బులేనివాడయ్యాడు. నిజం చెప్పినా యివ్వలేదు. సొత్యంగా బొంకినా యివ్వలేదు. ఇక తనేం చేస్తాడు: 'అంతే లే, ఖర్మ నేడ కాలితే అన్నీ యిలాంటి దే బిరిగొట్టు ముఖాలే ఎదురవుతాయి' అనుకున్నాడు. అడుగులు నీరసంగా వేస్తున్నాడు. ముందుకు పోలేకపోతున్నాడు. వెనకనుంచి ఏదో కర్తవ్యం తనని ముందుకు తోసుకెడుతోంది.

బండిరావడానికి టైమింకెంతో లేదు. స్టేషను చేరుకున్నాడు. సిగ్నలు యిచ్చేరు రైలుకి. బరువుగా నడుస్తున్నాడు ప్లాట్ ఫారంమీద. జేబులు తేలిగ్గానే ఉన్నాయి. శరీరం తూకానికి పెడితే పది పౌనులు మాత్రమే తగ్గి ఉండవచ్చు. అక్కడున్న బెంచీమీద కూర్చున్నాడు వెళ్ళి. చేతులు రెండూ ఒక్కసారి రెండు లాల్చీ జేబుల్లోకి పోయి, గోదసినంతా ఒకసారి వెతికి మళ్ళా బయటకొచ్చి పడ్డాయి. దూరంగా రైలు కూత వినపడింది. కామయ్య ఉలిక్కిపడి లేచేడు. తనెందుకొచ్చినట్లు యిప్పుడిక్కడికి. పైగా తన ముఖం చూడగానే అల్లుడేమీ అనుకోడు గదా, సుస్తీ, ప్రమాదాలు వగైరాలలో చిక్కుకున్నట్లు.

"బాబూ కృష్ణమూర్తి! నీ మామయ్య మర్యాద మంటగలిపేవు గదయ్యా. లేకపోతే ఏమిటీ ప్రయాణం? యిప్పుడెందుకొస్తున్నావు. నాదగ్గర డబ్బులు లేవు. నీ ఖర్మ ఏడు!' ఇది శివకామయ్య స్వగతం.

రైలు ప్లాట్ ఫారంమీద కొచ్చి ఆగింది. కామయ్యవళ్లు ఒక్కసారి ఝల్లుమని తిరిగి సర్దుకుంది. ఆపైన ఎలాటి పరిస్థితినైనా ఎదుర్కొందామనే మొండి ధైర్యం పుట్టుకొచ్చింది. ఎంతో సంతోషం తెచ్చిపెట్టుకున్నాడు. ముఖమంతా చిరునవ్వుతో తాండవింప చేయబోయాడు. పంచపకడ్బందిగా సరిచేశాడు. ఉత్తరీయం మెడమీదుగా వేసి రెండుచేతులతో లాగి పట్టుకున్నాడు.

రైలునుంచి దిగిన ప్రయాణీకులంతా తనకు అటుప్రక్కనుంచి యిటుప్రక్కనుంచి రాసుకు పోతున్నారు. ముఖాలు బాగా పరికించి చూస్తున్నాడు కామయ్య. అహఁ! అతను కనపడ్డంలేదు. దిగివచ్చిన జనం పల్చబడ్డారు. పదిఅడుగులు ముందుకేశాడు కామయ్య. ఒక సెకండుకాసు పెట్టెదగ్గర ఆగేడు. ఇతను ఆగడమేమిటి, అదె పెట్టెలోంచి ఫుల్ సూటులో ఒక దొరలా కృష్ణమూర్తి దిగడమేమిటి ఒకేసారి జరిగేయి. మామగారు ఆనందంతోపాటు ఆశ్చర్యమూ పడ్డారు. నవ్వుతూ ఎదురుగా నుంచున్నారు. అల్లుడు దిగుతూనే మామగారి కుశలమడిగేడు. అత్తగారి ఆరోగ్యం అడిగేటు. 'ఆల్ ఆర్ సేఫ్ హియర్, అండ్ హోప్ దిసేమ్ విత్ యూ' ప్రసంగం అయిపోయింది.

కంపెనీ యజమాని బంట్రోతుతో.

"కాషియర్ ఏడీ?"

'గుర్రప్పందాలకు వెళ్లారండీ-గిండీ-'

"ఆఫీసు టైంలో గుర్రప్పందాలా నాన్సెన్స్.'

'మరి ఎకౌంటులో వాడుకున్నది సర్దటానికి ఇదే ఆఖరు ఛాన్సుట సార్.'

"పదండి వెడదాం" అన్నాడు కృష్ణమూర్తి. వెంట ట్రంకులు గట్రా లేవు గాని, చిన్న పద్దే అనుకున్నాడు కామయ్య. ఇద్దరు మౌనంగా గేటువైపుకు అడుగులు వేశారు. కామయ్య చిక్కులో పడ్డాడు. గాబరాగా అనుకుంటున్నాడు. 'ఓరి పిడి తప్పదియ్యా చూడబోతే ప్రిన్సుఫిలిప్ దిగినట్లు దిగేడు. కనీసం టాక్సీఅయినా తేవాలి గావును యింటికి పట్టించుకుపోయేందుకు. పోని ఎంత సింపిల్ గాపోయినా, కనిసం సైకిల్ రిక్షా...పిల్లేది అదిగూడా యిప్పుడు' అని.

స్టేషనువదిలి యిద్దరూ రోడ్డెక్కేరు. రిక్షా స్టాండు దాటిపోయాక కృష్ణమూర్తితో కామయ్యగారే అన్నారు. "పోని రిక్షా ఎక్కుతావేమిటి?" అని, పదాలు మెల్లగా జారవిడుస్తూ.

"అబ్బే ఎందుకండి యింతలోనే రిక్షా! నడిచేవెడదాం మాట్లాడుతూ."

"మా నాయనే యింకో పది కాలాలపాటు ఎక్కువగా బ్రతుకు," అని దీవించేరు లోలోపల కామయ్య. ఇద్దరూ కలిసి యింటికొచ్చేరు. అల్లుడు రావడం రుక్మిణమ్మకి ఆనందం కలిగించింది. గుమ్మంలో కాలుపెట్టగానే, ఆవిడ నేనేసింది, తనహోదా ప్రకటించుకునేందుకు కాబోలు. 'అదేమిటి నడిచేవచ్చేరు రిక్షాలోఅన్నా రాకుండా" అని

"అఁ...అఁ రావచ్చు. ఏ బొంకన్నా దోచుకురా," అందామన్నంత కోపమొచ్చింది కామయ్యకి.

"మావయ్య అలా, అనే అన్నారు, కాని నేనే వద్దన్నాను." అన్నాడు కృష్ణమూర్తి సమాధానంగా. రుక్మిణమ్మ, శివకామయ్య, వాళ్లమ్మాయినిగురించి తిరిగి తిరిగి, మరీ మరీ ప్రశ్నలువేసి క్షేమవార్తలు సమాధానంగా రాబట్టుకున్నారు.

అల్లుడొచ్చినందుకు సంతోషమే అయినా. తామెక్కడ వెలితిపడిపోతామోనని భయపడుతున్నారు యింటికైన వారిద్దరు. ఈ దంపతులకి వారి అల్లుడెందుకొచ్చేడో అప్పటికి తెలియదు ఎన్నాళ్లుంటాడో అన్నది అంతకన్నా తెలియదు. ఎంత అప్పు చెయ్యాలో అన్న అంచనాకూడ లేదు. ప్రథమ కర్తవ్యంగా అత్తగారే అందుకుని అన్నది "బాబూ స్నానానికి లేస్తావా? నీళ్లు సిద్ధం చేశాను. వేడినీళ్లు పోసుకుని కాస్త కాఫీ త్రాగుదువుగాని," అని.

తను తెచ్చుకున్న హిందూ పేపరు, చదువుతూ చదువుతూ, మూసేసి అవతలపెట్టి "వస్తున్నానండి స్నానానికి లేస్తాను" అంటూ స్నానానికని దొడ్లోకి వెళ్లేడు మూర్తి. దంపతులిద్దరూ లోపలికెళ్ళి

మాట్లాడుకుంటున్నారు తరువాత కార్యక్రమం విషయమై.

"ఏమండి, మరి అతను రానే వచ్చేడు. మంచి మంచివి నాలుగు కూరలు, నేనిక్కడేమీ స్పెషల్స్ చెయ్యలేనుగనుక ఆ నైజాం హోటలునుంచి రెండు మూడు రకాల స్వీట్లు పట్రండి...ఆఁ...మర్చిపోయాను. ఒక డజను చక్రకేళీలు కూడా పెద్ద సైజువి కావాలి. మిగిలినవేవో యింట్లో ఉన్నాయి."

ఈ మాటలువిన్న శివకామయ్యకి, తన్నెవరో యిస్సిరి పుచ్చుకుని గోతిలోకి నెట్టినట్లయింది.

"ఇంతేనా. యింకేమీ అఖ్ఖరలేదూ," అని మాత్రమే అన్నాడు విసుగ్గా అసమర్థుని అవస్థలో యిరుక్కుని.

"అయితే ఏమంటారు?"

"ఏమనేదేముంది, నా దగ్గర యిప్పుడు, చక్రకేళీ తొడిమకూడా డబ్బులేదు."

"అయ్యొ రత! మరి ప్రొద్దున్నించి చెవిలో గూడుకట్టుకుని చెప్పేదంతా యీ చెవితోవిని ఆ చెవితో వదిలేసి వచ్చేరా?"

"వదిలేసి రాలేదు. ఇంకోళ్ల చెవిలో కూడా వేసి డబ్బులేదనిపించుకుని మరీ వచ్చేను. ఏం చేయమంటావు రోజు అలాంటిది. అమావాస్య మంగళవారంకంటే దరిద్రగొట్టుది. అందుకే ఏమీ ప్రయోజనం లేకపోయింది. కనుక నావంతేదో పూర్తయింది. ఆ ఏడుకొండలవాడి దయవల్ల నువ్వేదైనా ప్రయత్నంచేసి నెగ్గాలి. అయినా అడిగి చూడు పక్కింటావిడని."

"అయ్యొరామా! నాకే పెట్టేరు, ఎసరు. సరే నే నెలాగో లాగు ఆవిడ నడిగి పట్టుకొస్తాను. కాని యింతకు ఎంత తెమ్మంటారు ఖర్చుకు."

"అయితే ఉండు, అల్లుడిగారి మకాం ఎన్నాళ్ళో కాస్త ఆరా తియ్యనియ్. ఆ పైన బడ్జట్టు ముసాయిదా అంచనా వేస్తాను."

"మూడు నాయనా కృష్ణమూర్తి భోజనానికి పెద్ద ఆలస్యమేమీ ఉండదు. నువ్వు మళ్లా ఎక్కడికీ వెళ్ళకు. పదకొండు కొట్టగానే యిద్దరం లేద్దాం," అని కామయ్య అల్లుణ్ణి కోరేరు అర్ధాంగి ఓప్రక్కన సపోర్టు యిస్తూండగా.

"ఆఁ మీకు చెప్పడం మర్చిపోయాను, నాకోసం భోజన సదుపాయాలేమీ పెట్టుకోకండి." అంటూ కృష్ణమూర్తి సమాధానమిచ్చేడు, తినవచ్చినపని వేరన్నట్లుగా.

అతనేదో చెప్పబోతున్నాడు కాని, అత్తయ్య మామయ్య కలసికట్టుగా "అదేమిటి?" అంటూ అడ్డుతగిలేరు. కామయ్య చెవుల కేదో మంగళవాయిద్యాలు వినిపిస్తున్నట్లుగా ఉంది. తనకెవరో ఒకదోవ చూపిస్తున్నట్లుగానే ఉంది.

ఇవాళ మా క్లాస్ మేట్ కృష్ణమూర్తి పెళ్ళికొడుకు. పెళ్ళికూతురుకూడా ఎవరో కాదు, మా సత్యనారాయణ మామయ్య కూతురే; నేనందుకేవచ్చేను. అసలు రాగలనని అనుకోలేదు. వాడు నిన్న వైరిచ్చిన మీదట రాకతప్పిందికాదు అది బ్రహ్మ ప్రయత్నంమీద సెలవు గ్రాంటు చేయించుకుని అందుకని నేనక్కడికి వెడతాను. మావయ్య మీరుకూడా రారండి. బంధుమిత్ర సపరివార సమేతంగా అన్నారుగా శుభలేఖలో" అన్నాడు కృష్ణమూర్తి నవ్వుతూ.

శివకామయ్యకి తన నెత్తిమీదున్న భోషాణం, క్రిందకి దించినట్లయింది. ఎంత విషయాని కెంతహంగామా జరిగింది. ఎంత అల్లరయిపోయింది. "మచ్ యాడో ఎబౌట్ నథింగ్" అనుకున్నాడు.

"నేరావటం సరేలే...దానికేం తప్పకుండా నువ్వు వెళ్లువుగాని. ఈ పూటకి యిక్కడుండి, రాత్రి డిన్నరుకి పోవచ్చును గదా" అన్నారు అతను ఎటుతిరిగి మాట తప్పనిమనిషని ఎరిగుండి.

"అలాకాదులెండి, నాకు సెలవుకూడా లేదు, రాత్రికల్లా నేను తిరిగివెళ్ళిపోవాలి. అక్కడ మీ అమ్మాయి కూడా భయపడుతుంటుంది. మళ్ళీవస్తాంగా పండుగకి," నవ్వుతూ అన్నాడు మూర్తి.

"అదా విశేషం...నువ్వొంటావని మీ మామయ్య ఏవేవో చాలాచాలా తెచ్చేరు, అల్లుడికల్లుడికంటూ" అనేసింది రుక్మిణమ్మ భర్తమర్యాదను కమ్ముకొస్తూ.

"అబ్బే, యివాళమటుకు నాకోసమేమీ చెయ్యొద్దు" అన్నాడు మూర్తి.

"సరే యికనువ్వలా అంటే, మేమేమంటాం చెప్పు," అంటోంది అత్తగారు, తెచ్చిన విలువగల సరుకంతా దండుగయిపోతోందేనన్న బాధ ఒక్కటే తన కున్నట్లు.

"నా సామిరంగా, కోయ్, కోయ్, అనుకున్నారు శివకామయ్య నేపథ్య రహస్యం వెల్లడికానందుకు. ★

మేష్టారు: ఒకే రామూ పంచదార ఎక్కడ దొరుకుతుందిరా?

గోపీ: ఇరుగుపొరుగు ఇళ్లల్లో సార్ బదులుగా.

* * *

'ఏమ-డీ వాళ్ల అమ్మ ఆస్తి నంతా ఇచ్చిందని మీరు ఆమెను చేసుకున్నారుకదూ అప్పట్లో'

'ఛాఛా - వాళ్ల అమ్మ ఆస్తి ఇచ్చిందని కాదు, ఎవరిచ్చినా చేసుకునే వాణ్ణే.'

మా వా డి ప రి ణా మం

నేను హోటలునుంచి బయటపడేసరికి నన్ను బిచ్చగాళ్లు చుట్టుముట్టారు. వాళ్ళను వదిలించుకొని ఇవతల పడేసరికి నా తలప్రాణము తోకకువచ్చింది. ఇంతలో నన్ను వెనుకనుంచి ఎవరో పిలిచినట్లయింది. వెనుదిరిగి చూసేగా శర్మ! చాలా ఆశ్చర్యపడ్డాను వాణ్ణిచూసి. ఇంతలో శర్మ నా దగ్గరకు వచ్చేశాడు. చాలా రోజుల తర్వాత ఒకర్నొకరు కలుసుకున్నందుకు ఇద్దరమూ సంతోషించాము.

మేము ఇద్దరం చిన్ననాటి స్నేహితులము. ఇద్దరం కాలేజి విద్య పూర్తిచేసుకొని బయటపడింది గూడా ఒకేసారి. కొన్నాళ్ళకు నాకు ఉద్యోగము వచ్చినందువల్ల నేను వేరొక ఊరికి వెళ్ళిపోయాను. ఆ తరువాత వాణ్ణి ఇక్కడ (నేను ఉద్యోగం చేసే ఊరిలో) కలుసుకోవడం ఇదే ప్రథమం.

వాడిదొక విచిత్ర మనస్తత్వం. అల్పకోపి. వాడు ఎట్లాఉన్నా ఇద్దరం కలిసి మెలిసి ఉండేవాళ్ళం. వాడు తొందరగా ఒకరిని దూషించి, తెలుసుకొని తిరిగి భూషిస్తాడు. అప్పుడప్పుడు తను అందగాడినని గర్వపడుతుంటాడు. ఎప్పుడైనా తమాషాకు "ఏరా! నలకూబరా! నీ వ్యవహారం ఇప్పుడు ఎట్లా ఉంది" అంటే వాడు ఖుస్సుమంటాడు. కాలర్ సర్దుకొని హీరో ఎన్. టి. ఆర్. లా పోజుపెట్టి (అప్పుడప్పుడు ఇలాంటి పోజుల కొరకు గంటలతరబడి అద్దంముందు కూర్చోవడము గూడా కద్దు) నలుదిక్కులా పరికించి "పోరా! నీకన్నా ఫర్వాలేదులే. నన్ను లెక్క చేయని అమ్మాయి లేదురా! మనమంటే ఏమనుకొన్నావు. నీమొహం ఎవరు చూస్తార్రా నల్లగా," అని అంటూంటాడు.

ఆమాటా ఈమాటా మాట్లాడుతూ నేను వాణ్ణి "ఎక్కడపడితే అక్కడ కృష్ణుడిలాగా సాక్షాత్కరిస్తావు. ఏమిట్రా ఇక్కడకి రావడంలోని మర్మం" అన్నాను నవ్వుతూ. వాడు నవ్వుతూ "మనకది అలవాటేగా. నీకు తెలీదుట్రా. మాది కృష్ణాంశము," అని "నాకు ఇక్కడ కొద్దిగా పని ఉందిరా," అని అన్నాడు.

తర్వాత రెండురోజులు నా రూములో ఉండి పని చూసుకొని వెళ్ళిపోయాడు. పోతూ తనవూరికి రమ్మని మరీమరీ చెప్పి వెళ్లిపోయాడు.

అటు తర్వాత నెలకు నేను ఉద్యోగరీత్యా వాడుండే ఊరికి పోవడం తటస్థించింది. పెట్టి బేడా సర్దుకుంటూ ఆ ఊరిలో ఎక్కడ బస చేయడమా అని ఆలోచించుకుంటూ ఉండగా వాడు జ్ఞాపకం వచ్చాడు. వాణ్ణి మరల కలుసుకునేందుకు అవకాశం దొరికిందని చాలా సంతోషించాను. నేను వాడికి ఉత్తరమైనా రాయకుండా బయలుదేరాను.

వాడి ఇంటికి పోగానే వాడు వరండాలో కూర్చొని ఎవరో అమ్మాయికి ప్రయివేటు చెప్తున్నాడు. ఆ అమ్మాయినిచూచి ఆశ్చర్యపడ్డాను. నాకు తెలిసినంతవరకూ వాడియింట్లో ఎవరూ పదిహేడేళ్ళ అమ్మాయి లేదు. నన్ను చూడగానే ఆ అమ్మాయి లేచివెళ్లింది. వాడు తలెత్తి నన్ను చూచి నిర్ఘాంతపోయాడు. "ఉరుము లేకుండా పిడుగుపడ్డట్టు ఉత్తరంముక్కయినా లేకుండా ఊడిపడ్డావేమిట్రా, జాబు రాయాలనీ తెలీదూ" అని అన్నాడు. నేను నవ్వి "తీరిక దొరకలేదురా" అని అన్నాను. కుశలప్రశ్నలయాక నన్ను యింట్లో అందరికీ పరిచయం చేశాడు. ఇంట్లోఅందరూ నన్ను బాగా గౌరవించారు.

సాయంకాలం వాడూ, నేను సినిమా ప్రోగ్రాం వేసుకున్నాం. సినిమా థియేటరుకు పోతూ, దారిలోవున్న హోటలులో జొరబడ్డాం. తీరిగ్గా కూచొని తింటూ ఆమాటా ఈమాటా మాట్లాడుతూ నేను వాణ్ణి "ఆ అమ్మాయి, అదే నీవు ప్రయివేటు చెప్పే అమ్మాయి, ఎవర్రా" అని కదిలించేను. వాడు "ఆ అమ్మాయా!" అంటూ "మా పక్కింటి వాళ్ళురా, మాకుకొంచెం దూరపు బంధువులు. మేమూ, వాళ్ళు కలిసిమెలిసి ఉంటున్నాం. ఆ అమ్మాయి ఎస్సెల్సీ చదువుతున్నది. ఏదన్నా తెలియకపోతే చెప్పించుకునేందుకు నాదగ్గరికి వస్తుంది" అని అన్నాడు.

ఆ అమ్మాయి కొంచెము నల్లగా ఉంటుంది. పిరుదులవరకు వేళ్లాడే నాగుపాములాంటి జడ. కొంచెము సన్నగావుండి, అప్సరస కాకపోయినా ఆకర్షణీయంగా ఉంటుంది.

కాఫీ చప్పరిస్తూ స్నేహధోరణిలో తమాషాగా "ఏంరా! ఆ అమ్మాయికి ఏమైనా

ఆమంచర్ల కృపానిధి

పేటువేసున్నావా? కొంపదీసి ప్రేమిస్తున్నావా? పెళ్ళిచేసుకోడానికేనా ఈ భగీరథయత్నం? ముహూర్తం ఎప్పుడు?" అని ప్రశ్నలవర్షం కురిపించాను. వెంటనే వాడు ఖుస్సుమన్నాడు. "చెప్పమంటే చెప్తాను గాని, ఆ అమ్మాయినట్లా చేసుకోనేరా. ఆ అమ్మాయి నాకు శిష్యురాలు. అటువంటి పిచ్చిఅభిప్రాయం నాకు లేదు. అసలు నేను సామాన్యంగా, ఎక్కువగా, ఆమెతో మాట్లాడను. ఎప్పుడో రెండు, మూడుసార్లు ప్రయివేటు చెప్పమంటే చెప్పానేగాని వేరే ఉద్దేశ్యంతో గాదురా! చేసుకోక, చేసుకోక ఆ అమ్మాయినట్లా చేసుకోనేదీ నల్లగాఅదీ, ఏం పర్మనాలిటీ ఉందని" అని వాడు నన్ను మెత్తగా చీవాట్లువేశాడు. నేను విచారపడ్డాను వాడిమనస్సు నొప్పించినందుకు. "అదిగాదురా! ఈమధ్య నేను రెండు, మూడు పెళ్ళిసంబంధాలు వస్తున్నాయని కర్ణాకర్ణి వినబట్టి అడిగానేగాని ఇంకేం లేదురా. క్షమించు" అన్నాను నేను. "ఏం ఫర్వాలే"దంటూ నవ్వి భుజంమీద చెయ్యివేసి, హోటలులోనుంచి బయటికి తీసుకొచ్చాడు నన్ను. తర్వాత ఇద్దరం థియేటరువైపుదారితీశాం.

మరుసటిరోజు సాయంత్రం వాడొక సీసాపట్టుకొని, నన్నుకూడా రమ్మన్నాడు బయటికి. "ఎక్కడికిరా" అన్నాను. వాడు "హాస్పిటలుకు మందుకురా" అన్నాడు. "ఎవరికిరామందు" అన్నాను ఆశ్చర్యపోతూ. (వాళ్లింట్లో అందరూ బాగుగా ఆరోగ్యంగా ఉండేవాళ్ళే.) వాడు మాట్లాడకుండా చెయ్యిపట్టుకొని బయటికి తీసుకపోతూ దారిలో "నాక్కాదురా, పక్కింటి అమ్మాయికి జ్వరంగా ఉందట. వాళ్లింట్లో ఎవరూ మొగపురుగు లేనందున ఈపని నాకు పురమాయించారు" అన్నాడు.

తర్వాత వరుసగా వాడు మూడురోజులు మందు శ్రద్ధగా తెచ్చేవాడు. నాపని ఈమూడు రోజులలో పూర్తయినందువల్ల నేను ఇంతలోనే మాఊరికి వెళ్ళవలసివచ్చింది. నేను మామూలుగానే పనిలో జేయినయినాను.

ఒకనాడు నేను ఆఫీసుఫైళ్ళతో ఫైట్ చేస్తుండగా నా భుజముమీద ఒక చెయ్యి పడింది. హఠాత్తుగా తలెత్తి వెనక్కుతిరిగి చూడగా నవ్వుతూ, శర్మ మేనమామ హనుమంతరావుగారు కన్పించారు. నేను ఆశ్చర్యపోయి "ఏంపనిమీద వచ్చారు" అని అన్నాను కుర్చీ చూపుతూ, ఆయన



"మావాణ్ణి కొంచెం మీరు జాగ్రత్తగా కనిపెట్టండమ్మా!"

కుర్చీలో కూర్చొంటూ "మా అమ్మాయి సంబంధంకోసం ఇంతదూరము రావలసి వచ్చింది" అన్నాడు నుదుటిమీద చెమటను పై పంచతో తుడుచుకొంటూ. "మా వూరికి తిరిగిపోతూ మీరు ఆఫీసులో పనిచేస్తున్నారని తెలిసి మిమ్ములను చూచిపోదామని వచ్చాను." అని అన్నాడు కళ్ళద్దాలు సవరించుకొంటూ. నేను ఫైల్సుమూసి "ఇప్పుడే అలా వెళ్దాంరండి" అంటూ దగ్గరిలో వున్న హోటలు వైపు దారితీశాను. దారిలో పోతూ "అయితే మీరు ఇన్నిరోజులుగా మీ అమ్మాయిని శర్మకు అని అనుకొంటున్నారు. ఆ సంబంధం కుదరలేదా?" అని ప్రశ్నించాను ఇంతలో హోటలు సమీపించాము. "రండి లోపల స్థిమితంగా మాటాడుకో వచ్చనని. ఆయనలోపల అడుగుపెట్టాడు. ఇద్దరమూ లోపల స్థిమితంగా కూర్చొన్న తిరువాత ఆయన ఇలా మొదలుపెట్టారు.

"నిజమే నాయినా శర్మమీద ఇన్నాళ్లు ఆశలు పెంచుకొనివున్నాను. అయిన సంబంధం గదా అని, కాని మా ఆశలన్నీ నేల మట్టం చేశాడు మీవాడు. ఆశ్చర్యంతో ఏం చేశాడండీ మావాడు అని అన్నాను నేను. "మీవాడే! వాడు ఆ పక్కింటమ్మాయితో లేచిపోయాడండీ, పోయి కూడా పదిహేను రోజులైంది, మీకు తెలీదూ. అయినా వాడు ఇట్లా చేస్తాడని ఎవ్వరమూ అనుకోలేదు" అని ముగించారు కాఫీగ్లాసు బల్లమీద పెట్టూ తర్వాత ఆయనా, నేను బయటికి వచ్చి కొంసేపు ఆమాటా ఈమాటా మాట్లాడిన వెనుక ఆయన నాదగ్గర సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు బస్సుకు టైం అయిందంటూ.

ఆయన శర్మనుగురించి చెప్పిన సంగతికి నాకు మూర్ఛపోయినంత పని అయింది. ఆశ్చర్యపడ్డాను ఇన్నాళ్ళు నెగళ, ఆ ముసలి మేనమామకు లేనిపోని ఆశలు కల్పించి తుదకు ఇట్లా చేస్తాడా? అదిగాక ఆపక్కింటమ్మాయి బాగాలేదంటూ ఖచ్చితంగా పెళ్ళిచేసుకోనంటూ ప్రగల్భాలు పలికి నన్నుతిట్టి, ఆమెతోనే లేచిపోయాడే చివరికి. ఎంత పని చేశావురా", అని ముక్కుమీద వేలు వేసుకొన్నాను.

తర్వాత రెండు నెలలకు శర్మ దగ్గరనుంచి (వాళ్ళఊరినుంచే) నాకు ఒక శుభలేక, శర్మకు, ప్రక్కింటమ్మాయికి వివాహము జరుగుతున్నట్లు ఒక పెద్ద జాబు వచ్చినాయి. వాడికి రావలసిన ఉద్యోగం వాళ్ళవూరిలోనే వచ్చినట్లూ, పెద్దలందరి ఇష్టానుసారముగానే వారిద్దరు (ఆ పక్కింటమ్మాయి వాడు) వివాహం చేసుకుంటున్నట్లూ, నన్ను వివాహానికి తప్పక మరీమరీ రమ్మనీ, లేకుంటే నా మొహం ఇకమీదనుంచీ చూడననీ ఇంకా తననుగురించి ఏవేవో ఇతర సంగతులు వ్రాశాడు, జాబంతా చదివిన తరువాత నుదుటిమీద చెమటను తుడుచుకున్నాను.

వాడిపెళ్ళికి వెళ్ళాను. పెళ్ళి చాలా వైభవంగా జరిగింది. పెళ్ళితంతు అంతా ముగిసిన తిరువాత ఇద్దరమూ ఏకాంతంగా పిచ్చాపాటీ మాట్లాడుకోడానికి వీలు దొరికింది. అప్పుడు నేను వాణ్ణినిలదీసి "ఏంరా! ఆ ముసలాయనకు—మీ మేనమామకు, లేనిపోని ఆశలు కల్పించి నట్టేట ముంచుతావా? పక్కింటమ్మాయి బాగాలేదనీ, నీ శిష్యురాలనీ, ఖచ్చితంగా పెళ్ళి చేసుకోననీ, పైగా తమాషాగా నేనంటే నన్ను దుమ్మెత్తిపోసి చివరకు నీవుచేసిన ఘనకార్యమిదిరా" అని అడిగాను, వాడునవ్వి "ముసలాయన్ను అసలు ఆశలు పెంచుకోమని ఎవర్రా చెప్పింది? నేను ఎప్పుడు ఆయన కూతుర్ని చేసుకుంటానని మాట ఇవ్వలేదు. పైగా ఆయనే నన్ను వేధించుకతినేవాడు. ఇక పోతే అసలు కథ ఏమిటంటే నాకు ఆపక్కింటమ్మాయిమీద నీవు వచ్చి నన్ను చూచిపోయినంతవరకూ, ఎలాంటి అభిప్రాయం లేదు. నీకు తెలుసుకదట్రా, వాళ్ళింట్లో ఎవ్వరూ మొగపురుగు లేరని జ్వరం వచ్చిన తర్వాత ఆమెకు తప్పని సరిగా సేవ చేసే భారం నామీదే పడింది. చెప్పొద్దూ, అప్పుడే మాయిద్దరి మనసులూ ఏకమయినాయి. ఇద్దరమూ ఒకటయినాము. అదే ఇంతవరకూ దారితీసింది. అయినా గాని నీవు చెప్పరా. మనిషికి అందమా ప్రధానం, అది అశాశ్వతం. మనసులు బాగుండాలే కాని మిగతా వన్నీ లెక్కలోకి వస్తాయా?" అని వాడు నాకు గీత బోధించాడు అపర గీతాచార్యుడిలాగా. ఇంక నేను ఏమీ బదులుచెప్పలేక చిత్తం అని తలవంచాను అర్జునుడిలాగా.

తర్వాత వాడు గదిలోకి వెళ్ళి వాడి ప్రేమాయణం తాలూకు నడిచినవ్యవహారం, తతంగం అంతా నాకు చూపించి నవ్వాడు. అవి ఒక కట్ట ప్రేమ లేఖలు, ఒక డైరీ, ఒక ఫోటో స్టాండు (ఎదురు ఎదురుగా వాళ్ళిద్దరి ఫోటోలు) ఇంకా ఏమో ఉన్నాయి.

అప్పుడు నేను వాణ్ణిచూచి "నీలీలలన్ని చాలించవోయీ" అని నవ్వుతూ రాగం ఆలాపించాను. వాడు నన్ను చూచి నవ్వాడు నేనూ నవ్వాను. ఇంతలో మావాడి శ్రీమతి ట్రేలో కాఫీ గ్లాసులు పట్టుకొని వచ్చి మమ్ములను చూస్తూ నవ్వుకొంది. నా భుజం మీద చేయివేస్తూ నన్ను ఆమెకు పరిచయం చేశాడు. నేను "మావాణ్ణి కొంచెం మీరు జాగ్రత్తగా కనిపెట్టండమ్మా. లేకుంటే మాయమవుతుంటాడు శ్రీకృష్ణుడిలాగా," అన్నాను. ఆమె సన్నగా నవ్వుతూ "ఆ భయమక్కరలేదు లెండి. మీ ఫ్రెండుగారిని నాకొంగుకు ముడివేసుకుంటాను" అన్నది. "అగ్గా" అన్నాడు మావాడు. అందరమూ సరదాగా నవ్వాము. ★

కథ కాని కథ

"పిల్ల కొంచెం, మాట ఘనం"

[మొదటి బహుమతి రూ. 10]

మా అక్కయ్య కూతురు గడుసుతనానికి పెట్టింది పేరు. ముద్దు పేరు పాప్లి. దానికి నాలుగో ఏడు నడుస్తోంది. వాళ్ళ పెదనాన్న కొడుకు అనిల్ కు అయిదో ఏడు. ఇద్దరినీ ఒకేసారి బళ్ళో చేర్పించారు. ఇద్దరూ కలిసే బడికి వెళ్ళేవారు. అక్కయ్య మా యింటికి వచ్చినప్పుడల్లా బడి ఎగ్గొట్టి వచ్చు గదా అని తనూ బయలేరి వచ్చేది. "మీ నాన్నగారిదగ్గిర ఉండవే. చదువుపోదూ?" అంటే ససేమిరా వినేదికాదు. అనిల్ చక్కగా పాఠాలు చదివేవాడు. కాని పాప్లికి ఒక్క ముక్క వచ్చేదికాదు, ఒకసారి వాళ్ళమ్మ "అనిల్ అంత బాగా చదువుతాడు. నీ కెందుకు రాదే?" అని అడిగింది. "అవును. మాటి మాటికీ నువ్వు మీ అమ్మగారింటికి వెళ్ళి కూర్చుంటే నాకు చదువొచ్చేదెట్లా?" అని టక్కున ఎదురు ప్రశ్న వేసింది. నాలుగేళ్ళ ఆ పిల్ల మాటకారితనానికి ఆశ్చర్యంతో ముక్కున వేలేసుకున్నాం.

(కె. నళిని—సికిందరాబాదు)★

కండక్టరు బావ

[రెండవబహుమతి—రూ. 5]

ఒకనాడు ఒక పల్లెటూరు నడిబజారులో బస్సు కదలబోతుండగా 'బావా! వస్తా'...అని కండక్టరుతో చెప్పి వెళ్ళిపోయాడు ఒక బావమరది. బస్సు బజారు దాటి బంజరు భూముల్లో నడుస్తోంది. కొత్తకోట సమీపిస్తుండగా, జంగమయ్య బావి దగ్గరకు రాగానే, బస్సు పెద్దపులిని చూసి బెదురుతున్న యెద్దులబండిమాదిరిగా నడవసాగింది. ఆఖరికి బస్సుఆపి, రానేవచ్చాడు కండక్టరుపాలిటి 'పెద్దపులి', టికెట్ యిన్స్పెక్టరు, అందర్నీ అడుగుతున్నాడు టికెట్లు. అప్పటికి వనపర్తిరోడ్డులో యెక్కిన నేను, యింకా టిక్కెట్టు తీసుకోలేదు. [illegible] దినపత్రిక చూస్తున్నా.

ఈ లోపల ఆడవాళ్ళ సీటుముందు నించోని ఒకమ్మాయిని 'నీ టిక్కెట్టేదమ్మాయ్!' అని గర్జించాడు యిన్స్పెక్టరు. అకస్మాత్తుగా అస్త్రసన్యాసం చేయబడ్డ కండక్టరు నీళ్ళు నములుతున్నాడు. 'మీ మొగాళ్ళదగ్గరుందా' అన్నాడు, అమ్మాయికి సిగ్గనుకొని. కండక్టరు ముఖంలో నెత్తురుచుక్క లేదు. ముఖం నిండా దట్టంగా చెమటమాత్రం పట్టింది.

పరిస్థితి అర్థంచేసుకొని, ఒకవైపు నవ్వు ఆపుకుంటూ "సారీ! యిదిగోనండి. రెండు టిక్కెట్లు కొల్లాపురానికి" అని, అయిదు రూపాయల నోటిచ్చా. ఇదిచూసి నన్నెరిగిన మా వూరివాళ్ళు చెవులు కొరుక్కున్నారు. నేను దిగిపోతుండగా అభిమానంతో ఉక్కిరిబిక్కిరౌతూ "ఉద్యోగం కాపాడారు. థ్యాంక్స్" అన్నాడు కండక్టరు వాళ్ళావిడవైపు కోపంతో చూస్తూ. మొన్న మళ్ళీ నన్ను కలిసి "స్నేహితుల దగ్గరకూడా 'చార్జీ' పుచ్చుకుంటున్నానండీ" అన్నాడు అతను.

వి. ఎ. బసవయ్య—జయపూర్
(రాజస్థాన్.)

మరవలేని సంఘటన

[రెండవ బహుమతి రూ. 5]

క్రిందటి సంవత్సరం మేము ఫారెస్టు కాలేజీకి వచ్చిన కొత్తల్లో జరిగిన సంగతిది. ఆనమలై కొండల్లో 'టాప్ స్లిప్' అనేచోట క్యాంప్ చేశాము. ఆరోజున 'తేరి కాల్ టిక్ ప్రిజర్వేషన్ ప్లాట్'కి వెళ్లామని, ఫారెస్టు రేంజరు ఏర్పాటుచేసిన లారీమీద పొద్దున్నే 8 గంటలకి బయలేరాం. 'సుంగం' అనే చిన్న పల్లె దాటినతర్వాత రోడ్డు ఏమీ బాగులేదు. దారినిండా వెదురుగుబ్బలు అడ్డువస్తూ లారి పోవటానికి కష్టంగా ఉంది.

ఆనమలై కొండలు దట్టమైన పచ్చని అడవులతో నిండిఉన్నాయి. అరవంలో ఆనె అంటే ఏనుగు అని అర్థం. మలై అంటే కొండలు. ఈ అడవులనిండా ఏనుగులు చాలా ఉన్నాయి కాబట్టి 'ఆనమలై కొండలు' అని పేరువచ్చింది.

'సుంగం' నుంచి దారి బాగాలేదని చెప్పాను. ఎలాగో 8 మైళ్ళుదాటి ఒక మలుపు తిరుగుతూండగా 30 గజాల దూరంలో రోడ్డుకి మధ్యగా నిలబడి, మా లారీకేసి చూస్తూన్న ఒంటి దంతమున్న ఏనుగు ఒకటి కనిపించింది. ఒంటరిగాఉన్న ఏనుగులు సాధారణంగా ప్రమాదకరమైనవి. దాన్ని చూడగానే డ్రైవరు నెమ్మదిగా లారీని ఆపుచేశాడు. ఇంతలో హఠాత్తుగా ఆ ఏనుగువచ్చి మా లారీని ఢీకొట్టింది. మేమంతా లోపల కూర్చుండబట్టి ఏం జరిగిందీ తెలియలేదు, ఆ కుదుపుకి అంతా ఒకళ్ళమీద ఒకళ్ళు పడ్డాము. మా నెత్తిమీదఉన్న టోపీలు కిందపడ్డాయి. లారీ ఏ చెట్టుకేనా ఢీకొట్టిందనుకుని కొందరు నిలబడి ముందుకు చూస్తే, 9 అడుగులు ఎత్తుఉన్న ఒంటి దంతపు యేనుగు ఒకటి లారీ బోనెట్ ను తన దంతంతోనూ నుదుటితోనూ ఢీకొట్టూంది. ఆ కుదుపుకి లారీవెనకాల నిలబడిఉన్న సత్యనారాయణ లారీలోంచి కిందపడ్డాడు. లారీ క్లీనరు రాబోతున్న ప్రమాదం కనిపెట్టికిందకి దూకి పలాయనం చిత్తగించాడు. డ్రైవరు మాత్రం చాలా జాగ్రత్తగా ఏమాత్రం ఖంగారుపడకుండా బ్రేక్ వేసి, ఫస్ట్ గేర్ లో పెట్టిఉంచాడు. మేమంతా కలిసి కేకలు వేయటం మొదలుపెట్టిం. తర్వాత అదివచ్చిన దారినే వెళ్ళిపోయింది.

ఆ ఏనుగుకికనక రెండుదంతాలు ఉండి ఉంటే ముందు సీటులో కూర్చున్న మా ఇన్స్ట్రక్టర్లిద్దరిలో ఒకరుమాత్రం మిగిలేవారనుకుంటాను. ఎందుకంటే ఆ ఏనుగు ఢీకొట్టినప్రక్క దాని ఎడమవైపు దంతం మాత్రంలేదు. దేముడి దయవల్లా, లారీ డ్రైవరు ధైర్యంవల్లా ఏ ప్రమాదంలేకుండా వెనక్కి తిరిగి రాగలిగాం. వెనక్కి తిరిగి వస్తూంటే పారిపోయిన లారీక్లీనర్ వచ్చి మమ్మల్ని కలుసుకున్నాడు.

అడవుల్లో క్యాంప్ చేసి ఉన్నప్పుడు మరపురాని సంఘటనలెన్నో జరుగుతాయి. ఈ ఒంటిదంతపు ఏనుగుగురించి తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్ళు గగుర్పాటు చెందుతుంది.

పి. రామచంద్రరావు—
కోయంబత్తూరు]

పెళ్ళి ప్రయాణం



యద్దనపూడి సులోచనారాణి

[గత వారం తరువాయి]

పసందయిన పేకాటలో మూడుగంటలు యిట్టే అయింది. పెళ్ళికొడుకు స్నేహితులు పేకాట చాలించి కబుర్లలో పడ్డారు. ఆడవాళ్ళు అప్పుడే మొహాలు కడిగి మళ్ళా ముస్తాబవుతున్నారు.

ఈ పెళ్ళికి శేఖరం యెలా వచ్చాడో, యేవిధంగా ఆఫీసరుకి మస్కా కొట్టాడో అందరికీ చెబుతున్నాడు ప్రభాకరం.

"అవిగో! ఫలహారా లొచ్చేశాయి," అన్నాడు చంద్రం.

"ఆగరా! వెధవగోడవా నువ్వూను. అవి మనకోసమేగా తెచ్చింది. మళ్ళీ పట్టుకుపోరులే" ఎవరో విసుక్కున్నారు.

చెప్పేది తన విషయం అవటంవల్ల అంతా మధ్య మధ్య నవ్వుతూ శేఖరంవైపు చూస్తున్నారు. ఇంత కథకీ కథానాయకుణ్ణి నేనే గదా అని శేఖరం కాలర్ సవరించుకుని నిటారుగా కూర్చోబోయాడు. హఠాత్తుగా అతని దృష్టి అక్కడికి కొద్ది దూరంలో ఆడవాళ్ళ మధ్య ఒక స్తంభానానుకుని ప్రభాకరం చెప్పే కథని కన్నార్పకుండా వింటున్న ఓ అమ్మాయిమీద పడింది. అతని కళ్ళు చెదిరినట్లయింది. ఎవరూ ఆ అమ్మాయి ఇంకెవరూ మంజులతే! నిజమేనా! కళ్ళు ఒకసారి గట్టిగా మూసుకుని మళ్ళా తెరిచి చూశాడు. మువ్వైన పదాల్తో ప్రభాకరం చెప్పేది వినసొంపుగా వుండటంవల్ల గాబోలు చాలమంది వింటున్నారు. శేఖరం మొహంలోకి నెత్తుటి ఆవిరి వచ్చింది. తను చూస్తున్నది కలో నిజమో అర్థం గావటం లేదు. అసలీ పెళ్ళికి తను వచ్చాడా యెక్కడయినా కూర్చుని కలగంటున్నాడా! అంతా అయోమయంగా అనిపించసాగింది.

ఆడపెళ్ళివారిలో పెద్ద పెద్ద కళ్ళుగల ఒక చక్కటి అమ్మాయి అనుకున్న సంభాని కంటుకుపోయి అప్పటాల్నుండా తనవైపు చూస్తూ, చెవులు నిక్కబొడుచుకుని తను చెప్పేది వింటోందని గ్రహించిన ప్రభాకరం-యింకా పొంగిపోయి వున్నవి లేనివి కలిపి మరింత జోరుగా చెబుతున్నాడు. వెధవగొంతూ వీడూను! కొత్త నెమ్మదిగా నయినా చెప్పడేం! మైక్ లేకపోయినా మూడు మైళ్ళు వినిపిస్తుంది. ఇప్పుడు తను వస్తుంటే అంతా తనవైపు చూస్తారు. మంజులతకూడా చూస్తుంది. అప్పుడు తనెందుకు వచ్చాడో అర్థం చేసుకుంటుంది. పోనీ ఊరుకుంటాడా అంటే వీడు లేనిపోని విషయాలు కూడా కలిపి చెబుతున్నాడే. శేఖరానికి చాపక్రింద పెద్ద పెద్ద ముళ్ళున్నట్లు, చిన్న చిన్న జెర్రిపిల్లలు వర్ట్లోపలికి పాకుతున్నట్లు అనిపించింది. వెధవది చాపక్రిందనుంచి ప్రభాకరంగాడిని ఓ తేలయినా కుట్టే బాగుండు. ఇంకోటి వెధకి అందరూ తనవేపు చూడటం కూడాను. నవ్వకపోతే బాగుండదు. ఏమీ తోచక ఇకిలించేశాడు శేఖరం.

"అక్కడిట్రా. అలా ఒక్కసారి నీరసపడి పోయావు. ఒంట్లో బాగాలేదా"-హాల్లో ఒక మూల బెడ్డింగ్ పరుచుకుని కళ్ళమీద చేతు లుంచుకుని పడుకున్న శేఖరాన్ని కదిలించిపట్టి తట్టిచూస్తూ అడిగాడు సూర్యం.

"విపరీతమైన తలపోటుగా వుందిరా!" కళ్ళ మీదనుంచి చేతులు తీయకుండానే జవాబిచ్చాడు శేఖరం.

"అదేమిటి? ఇందాకటి వరకూ బాగానే వున్నావుగా! డాక్టర్నెవర్నయినా పిలిపించమంటావా?" పక్కన కూర్చుంటూ అన్నాడు సూర్యం.

"ఆ! అయిందిలే! వెడ్డింగు పరిచాడూ! వద్దురా నాయినా అంటే వింటేనా. ప్రతి పనిలోనూ వీడే! పెళ్ళి పందిట్లో ఏ మూల చూసినా వీడే! అందరికళ్ళూ వీడిమీదనే! రామ రామ—సూర్యం, నీ కోపం వస్తే వచ్చిందిగాని, ఆ అమ్మాయిల కళ్ళు వీడిని వదలేటంటే నమ్ము. అక్కడికీ-ఎందుకయినా మంచిదని, రెండు మూడుసార్లు తెలియనట్లు వీడి కడ్డంగా కూడా నిలబడ్డాను. ఎవర్గాని పిడుగులాంటి పిల్ల! 'పౌర్ణమినాటి చంద్రుడికి అడ్డంగా వచ్చిన రాకాసిమబ్బులా ఈయనెవరూ మధ్య' అంది. ఆ అమ్మాయిని గుర్తించుకున్నావనుకో! వీడికి దిష్టేగా! ముహూర్తానికి దిష్టి"-శేఖరానికి మరో పక్క వచ్చి కూలబడ్డ చంద్రం శేఖరం చేతుల్ని ఆప్యాయంగా రాస్తూ అన్నాడు.

ఆ తర్వాత ముగ్గురు నలుగురు మిత్రులుగూడా వచ్చి చూసి జ్వరం లేదని, ఇది దిష్టేనని చెప్పి ఆడపెళ్ళివారి నడిగి-ఇంత వుప్పు-మిరపకాయలు తీసేశారు.

"ముష్టి ఈ వెధవగోల ఏమిటి? అసలే తొందరగా నుంటే"- శేఖరం అందర్నీ తిట్టాడు.

ఇష్టం లేకపోయినా తప్పనిసరిగా, అందరి బలవంతంమీద ముఖ్యంగా శేఖరం పట్టుదల మీద సూర్యం వూరేగింపుకు వెళ్ళాల్సి వచ్చింది. మొత్తానికి అంతా వూరేగింపుకు వెళ్ళిపోయారు. ఎవరో వంటవాళ్ళు, రాత్రిపూట అంతగా చూపు కనబడని నాగమ్మగారు మిగిలిపోయారు. ఆలోచనలతో శేఖరం కణతలు పగిలిపోతున్నాయి. సెలవు దొరకగానే కోటలో పాగావేశానని పొంగిపోయాడు. పోనీ అలాగని వుండగలుగుతున్నాడా? న్యాయంగా డబ్బాకట్టుకుని మోగిస్తూ అందరికీ చెప్పాడు. ఇది మామ మంతరావుగారు తెలుసుకుని యెంతనుండి పడతాడు! పోనీ ఆయనొక్కడయినా అంత బాధలేదు. అంతగా అయితే, ఉద్యోగం తీసేస్తాడు అంతేగా! పోతేపోతుంది ఉద్యోగం. ఉద్యోగం కోసం గాదు, తనెలాగూ ఇక అక్కడ వుండడు. పెళ్ళి అక్కడ ఆ అవమానం అంతా సహించేకంటే హోస్టల్లో గాజీ నాదూ [illegible]యటం మంచిది. అదేలాగూ ఖాళీ మేనని మంజులత! ఆవిడదగ్గర తను పెళ్ళిబహుమానం అంటూ సోప్ బాక్సుగూడ తీసుకున్నాడే! తీసుకున్నవాడు అన్ని బహుమానాలతో పాటు అదికూడ సూర్యంభార్యకు [illegible] ఇవ్వొద్దా లేదు? మంజు యేమనుకుంటుంది! ఇంటిలో అసలు తన మాటమీదా లేదని, అసలీమార్గం చూపించింది వాళ్ళ నాన్నగారే అని మంజు కెలా చెప్పటం? తన ఆఫీసరుగారమ్మాయి మంజు అని తెలుస్తే అందరిలో యెంతయినా గా వుంటుంది! ప్రభాకరం కల్పించి చెప్పినవికూడా నిజమేనని, వాళ్ళ నాన్నగార్ని అలా అంటున్నందుకు బాధపడుతుందేమో! అయినా బాధపడేందుకు యేంమిట్టలేదుగా. ఆయన [illegible] కొన్ని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇప్పుడేం చెయ్యాలి! పోనీ మంజుని పిలిపించి వున్న విషయం చెప్తే! యేమంటుంది! అప్పుడు [illegible] అసలు కొంచెం కాఫీ కావాలని కబురు పంపితేసరి. వచ్చినమనిషి ద్వారా మంజు వుందో లేక, సూర్యం వాళ్ళతో బాటు వూరేగింపుకి వెళ్ళిందో తెలుసుకోవచ్చు. ఒకవేళ వుంటే ఇక్కడికి వస్తే సరి, లేకపోతే రానంటే తనే వెళ్ళొచ్చు. అయినా తనకి కాఫీకావాలని పెళ్లివారింటి

★ పెళ్ళి ప్రయాణం ★

కబురు పట్టుకెళ్ళేవారుమాటకు యేరి? తనే చూడవచ్చు. శేఖరం లేచి పెళ్ళివారింటి వైపు నడక ప్రారంభించాడు.

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. వరండా ముందున్న సన్నజాజి వాసనల్ని గుమ్మరిస్తోంది. గ్యాస్ లైట్లు అక్కడక్కడా వున్నాయి. చాల లైట్లు పెళ్ళివాళ్ళతో వూరేగింపుకు వెళ్ళినట్లున్నాయి. వరండా మెట్లెక్కి హాలులోపలికి వచ్చాడు. అక్కడెవరూ లేరు. గోడదగ్గరగా వున్న కుర్చీలో కూర్చున్నాడు శేఖరం. పచ్చిమామిడాకుల వాసన మనసులో మధుర భావాల్ని రేపుతోంది. ఇల్లంతా పెళ్ళివాసనలో నిండివుంది. ఇంతలో అటేవరో పనిమనిషిలావుంది, జుట్టు ముడేసుకుంటూ వచ్చి శేఖరాన్ని చూసి ఆగిపోయింది.

"కొంచెం కాఫీ కావాలి. యింట్లో యెవరయినా వున్నారా?" మంజులతని గురించి అడిగే సాహసం లేకపోయింది శేఖరానికి. వచ్చినమనిషి కంగారుగా లోపలకు వెళ్ళిపోయింది. ఇంట్లో లోపలగా యెవరిదో కంఠం విన్పిస్తోంది. అదిమటుకు మంజులతది కాదు. శేఖరానికి నిశ్చయంగా తెలుసు.

"యెవరొచ్చింది. సరిగ్గా చెప్పవేం? యిప్పుడు కాఫీయేమిటి?" పైటచెంగుతో చేతిని తుడుచుకుంటూ హాల్లోకివచ్చింది. శేఖరం వెంటనే లేచి నిలబడ్డాడు. వచ్చింది మంజులత!

"ఆ! మీరా!" శేఖరాన్ని గుర్తించగానే వెనకడుగువేస్తూ ఆశ్చర్యంగా అంది!

"అవునండీ! నేనే! ఒక్కమాట చెప్పిపోదామని వచ్చాను. సూర్యానికి నాకు గల స్నేహం మీరు యెరుగుదురుగా! వాడికోసమే యింతఅబద్ధం ఆడవలసి వచ్చింది. అంతకు తప్ప నా కేదురుద్దేశం లేదు. రైలులో అంతసేపు ప్రయాణం చేశాంగాని, మీరెక్కడకు వెడుతున్నారో యెందుకు వెడుతున్నారో అడగలేదు. అడిగివుంటే యింతఅనర్థం జరిగేది కాదేమో! నన్ను క్షమించండి. ఇదుగో! మీ సోప్ బాక్సు!" గబగబా అంటూ, శేఖరం జేబులోనుంచి తీయబోయాడు. కొయ్యబారిపోయి వింటూవున్న మంజు ఒక్కసారి తెప్పరిల్లినట్లుగా, "యేమిటి మీరనేది? అసలు మీరిక్కడకు యెందుకురావాలి? ఇప్పుడెవరయినా మీరు నాతో మాట్లాడటం వినిఅడిగితే నేనేం జవాబు చెప్పను! ఒంట్లో బాగాలేదని వంక పెట్టి ఒక్కరూ వుండి చేసేపనియిదా! అదుగో మా బామ్మవస్తోంది. మీకు కాఫీపట్టుకొస్తాను" మరోమాటకి అవకాశం యివ్వకుండా గిరుక్కున వెనక్కు తిరిగింది. మంజు సాంతం లోపలకు పోకముందే బామ్మగారు యివతలకువచ్చారు. ఆవిడని చూడగానే శేఖరం చటుక్కున సోప్ బాక్సు జేబులో పెట్టేసుకున్నాడు.

"యెవరే మంజూ!" ఆవిడకు దూరదృష్టి ఆనదులావుంది. శేఖరం కుర్చీలో కూర్చున్నాడు.

"పెళ్ళికొడుకు స్నేహితుడికి జ్వరం వచ్చిందని యిందాక బాబాయి చెప్పలా. వారు. తలనొప్పిగావుందట, కాఫీ కావాలట" మంజు అంటూనే లోపలకు వెళ్ళిపోయింది. బామ్మగారు శేఖరం దగ్గరగా వచ్చారు. "యేం నాయనా! విడిదిలో ఒక్కడవే వున్నావా?"

"ఊ!... శేఖరం నీరసంగా మూలిగాడు. ఆతర్వాత మంజు రాలేదు. మరోమనిషి కిచ్చి కాఫీ పంపింది. పొద్దుట్నుంచి పెళ్ళిపందిట్లో మెరుపులా తిరిగింది శేఖరమేనని తెలుసుకున్న బామ్మగారు కుతూహలంతో చాలవిషయాలు మాట్లాడింది.

పెళ్ళయిపోయింది. మూడు నిద్దర్లు అక్కడా యిక్కడా గూడ అయిపోయినాయి. పెళ్ళికి వచ్చిన బంధువులంతా వెళ్ళిపోయారు. దగ్గర దగ్గర పదహారు రోజుల పండగకూడా వెళ్ళిపోతోంది. పెళ్ళయింతర్వాత ఒక్కక్షణంగూడ వుండనన్న శేఖరం మెదలకుండా వూరుకోవడం, యెప్పుడూ సరదాగా తిరుగుతూ తను నవ్వి యెదుటవాళ్ళని నవ్విస్తూండే మనిషి పరధ్యానంగా యేదోవిధంగా వుండటం సూర్యానికి అనుమానం వేసింది.

ఒకరోజు మధ్యాహ్నం కాఫీలు తాగుతుండగా సూర్యం అడిగాడు:

"ఆఫీసుకు యెన్నిరోజులు శెలవు పెట్టావురా?"

"యేం కష్టంగావుందా? అయితే చెప్పు. ఈ సాయంత్రమే వెళ్ళిపోతాను."

స్నేహితుడు అలవాటుచొప్పున నవ్వుతూ అంటున్నాడనుకుని తనుకూడ నవ్వుతూ తలెత్తిన సూర్యం తెల్లబోయాడు. శేఖరం తాగుతున్న కాఫీకప్పు సగంలోనే క్రింద పెట్టేశాడు. మొహం చాల సీరియస్‌గా వుంది. అదేమిటి? ఆ కళ్లు అలావున్నాయేం? సూర్యం లేచి శేఖరం పక్కకువచ్చి కూర్చున్నాడు.

"అదేమిట్రా! అలా అంటావు. నువ్వుండటం నాకు కష్టం అవుతుందా? నువ్వేనా అనేది ఆమాట! యెన్నిరోజులు శెలవు పెట్టావో చెప్పమంటే అంత కోపం దేనికి? అయినా వూరికే వున్నావన్న మాటగాని, అదోలా వున్నావెందుకని? నిన్న రా

పెళ్లి ప్రయాణం

కృష్ణ దగ్గరికెందుకు వెళ్ళావుట ?"

"అతని ఆఫీసులో యేవో ఖాళీలున్నాయంటే వెళ్లాను ?"

శేఖరం చెప్పేదేమిటో సూర్యానికి అర్థం గావటంలేదు. "యేమిట్రా నువ్వనేది ?"

ఎంతో బలవంతంమీద లాలించగా, ప్రేమతో కోప్పడగా చివరకు శేఖరం జరిగిందంతా చెప్పాడు.

"దానికి నువ్వింత అనుమానపడటం దేనికి? మన చంద్రం వున్నాడుగా అతన్ని తీసుకు వెళ్లు. కాదంటే నేనూ వస్తాను."

"లేదు. ఇంకెందుకు. రిజైన్ చేసి అప్పుడే వారంరోజులవుతోంది. ఈపాటికి యింకెవరికయినా యిచ్చెయటంకూడ జరిగిపోయివుంటుంది."

సూర్యం చేతుల్తో తలపట్టుక్కూర్చున్నాడు. అతనికేం చెయ్యాల్లో తోచటంలేదు చివరికి కోపంగా లేస్తూ "అసలు పెళ్లికి రాకపోతేమటుకు యేమయింది ? దీనికోసం బంగారంలాటి వుద్యోగం పోగొట్టుకున్నావా. పోనీ రిజైన్ చేసే ముందు నాకు చెప్పావా ? నేను చంద్రంతో యేదయినా మాట్లాడేవాణ్ణిగా ! ఛీఛీ ! మొదట్నుంచి నీతత్వమే అంత. యెవరయినావింటే మళ్ళా నన్ను తిట్టిపొయ్యేరూ. లే ! లేచి బట్టలు వేసుకో."

"యెందుకు ?" యెప్పుడూ లేంది సూర్యం తనంటే కోపపడటం చూచి తెల్లబోతూ అడిగాడు శేఖర్.

"నన్ను తీసుకువెళ్ళి కృష్ణలో గిరాటు వేద్దుగాని_"

సూర్యం కోపంగా వెళ్ళిపోయాడు.

అలాగే కూర్చుండిపోయిన శేఖర్ దగ్గరకి సూర్యం మళ్ళా తిరిగివచ్చాడు. "లేవరా! నాయనా! అయిగున్నర అయింది. బందరుకి యిప్పుడు రైలు వుంది. లేకపోతే బస్సులో పోదాం. వెళ్ళి చంద్రాన్ని అవసరమయితే కాళ్లు పట్టుకుని వాళ్ల పెదనాన్నగారికి వుత్తరం వ్రాయమందాం."

"నాకోసం నువ్వు..." శేఖరం మాట పూర్తి చేయలేదు. మధ్యలోనే ఆపుజేస్తూ "యింక చెప్పినా నీ మాట ఒక్కటిగూడ వినను. పద. వళ్లి పది నిమిషాల్లో తయారైరా!"

"టెలిగ్రాం సార్!" వాకిట్లోనుంచి పోస్టుమన్ కేక విన్పించడంతో యిద్దరూ లేచి బైటకొచ్చారు.

"క. శేఖర్ గారు యెవరండీ! కేరాఫ్ మీ అడ్రస్‌కు వచ్చింది."

"శేఖరు. యితనే—" సూర్యం టెలిగ్రాం

అందుకుని చించాడు. సూర్యం భుజాలమీదనుంచి శేఖరం చూస్తున్నాడు. అందులో యింగ్లీషులో యిలా వుంది. "నీ రాజీనామా అంగీకరించబడలేదు. వెంటనే బయలుదేరిరా!" అది హనుమంతరావుగారు వ్యయంగా యిచ్చింది "యింకేంరా!" సూర్యం వికసించిన మొహంతో శేఖరం మొహంలోకి చూచాడు.

"లేదురా! వుహు! నే నసలు అక్కడికి వెళ్ళదల్చుకోలేదు. ఆయనకసలు విషయం తెలిసవుండదు. బహుశా మంజు యింకా బందరులోనే వుందేమో!" ముడుచుకున్న మొహంతో దూరంగా వెళ్ళిపోయాడు శేఖర్.

"నీ కసలు మతి సరిగ్గావుందా పద— ముందు డాక్టరుగారి దగ్గరకు వెళ్దాం." కాగితాన్ని మడిచి కవరులో పెడ్తూ అన్నాడు సూర్యం.

"నీ దయవల్ల యిప్పటివరకూ సరీగానే వుంది, ఇకముందేమో చెప్పలేను గాని." మరో సమయంలో అయితే సూర్యం శేఖరం అంత చక్కటి చిరునవ్వు నవ్వినందుకు ఆనందంతో అభినందించేవాడే! ప్రస్తుతం అతనికి శేఖరం ప్రవర్తన తల్లో గంటలు పెడ్తోంది.

"యేమండోయ్, బావగారు! నాకీ ట్రిప్లో నే ధన్మనం యిచ్చారు. అయితే వచ్చిన పని శుభాంతమే ననుకోవచ్చా?" ప్రసాదు నవ్వుతూ వరండా మెట్లెక్కి వస్తున్నాడు. స్నేహితు లిద్దరూ తెల్లబోయారు.

"యేమిటి విశేషం?" ప్రసాద్ అకారణంగా యెందుకు నవ్వాడో అర్థంగాక తెల్లబోతూ అడిగాడు సూర్యం

"ముందు లోపలకు వచ్చి కొంచెం మంచినీళ్ళు తాగనీ ఇదివరకులా ఒక్క స్నేహితుడే గాదు. బావమరది కూడాను" శేఖరం నవ్వుతూ అన్నాడు.

లోపలికివచ్చి కూర్చున్నతర్వాత "మా పెదనాన్నగారి దగ్గర్నుంచి వుత్తరం వచ్చిందండీ! వుదయమే వదామనుకుంటే తీరుబడికాలేదు." జేబులోనుంచి వుత్తరం తీసియిస్తూ అన్నాడు ప్రసాదు. వుత్తరం అందుకున్న సూర్యం ఒకసారి శేఖర్ మొహంలోకి చూచి చదువుకోవటం మొదలు పెట్టాడు. అసలు ప్రసాదు పెదనాన్నవరో తనకు తెలిసునట్లు మొహంపెట్టి అదేదో వాళ్ళ వ్యవహారంగా శేఖర్ గోడకున్న క్యాలెండర్ చూడసాగాడు.

"ఊ! మొత్తానికి మా వాడు యీ పెళ్లి ప్రయాణంలో చక్కనితొక్కి బయలుదేరాడన్నమాట." వుత్తరాన్ని శేఖర్ కిస్తూ నవ్వుతూ అన్నాడు సూర్యం. తన కివ్వబడిన వుత్తరాన్ని యాంత్రికంగా చదువుకున్నాడు శేఖర్. చదువుతూంటే క్రమంగా అతని మొహంలో భావాలు మారడం మొదలు పెట్టాయి.

"చిరంజీవి ప్రసాదుకి."

నువ్వు వ్రాసినవుత్తరం చి॥ సౌ॥ మంజు వ్రాసినవుత్తరం రెండూ అందినాయి. శేఖరం పెళ్లి ప్రయాణంలో యింత గొడవ వుందని నాకు తెలీదు. మొన్న అతని దగ్గరనుంచి హఠాత్తుగా రాజీనామా వస్తే ఆశ్చర్యపోయాను. యెంత ఆలోచించినా కారణం తెలియలేదు. మంజు వుత్తరం చూశాక గాని అసలువిషయం పూర్తిగా అర్థంగాలేదు. పో నీ పొరపాటున నేను యేదో అన్నాననుకో! దాన్నతను సర్ది వేయకూడదూ! అయినా అంతా మన మంచికే నన్నట్లు ఆనాడు నేనీ పొరపాటు చేయకపోతే శేఖర్ యీ నాటకం ఆడేవాడుకాదు. ఇంతకీ అన్నింటికంటే నేను ఆనందిస్తున్న విషయం. శేఖర్ పట్ల అమ్మాయికిగల అభిమానం! వుత్తరం జాగ్రత్తగా వుంచాను. నువ్వొచ్చినప్పుడు చూపిస్తాను. అమ్మ యేమంటోంది! శేఖరానికీ మంజుకీ యీడు జోడూ బాగుందంటుందా? ఇది నీ సలహాయే అనుకుంటాను. ఏమిటవ, యీ మధ్య పిల్లలిద్దరికీ పెళ్లి చేసెయ్యాలని కంకణం కట్టుకున్నా వేమిటి? కుర్రాడు నాకు బాగానే తెలుసు. అన్ని విషయాలు నువ్వు తెలుసుకుని అమ్మకి చెప్పి మీరంతా బాగుంది అంటే నా అభ్యంతరం యేం లేదు. మంజు అక్కడే వుందిగదా! బహుశా అడగక్కర్లేదనుకుంటాను. ఈ రోజే శేఖరంపేర వచ్చెయ్యమని టెలిగ్రాం యిస్తున్నాను. ఎందుకయినా గంగిది అతను అక్కడుండగానే ఒకసారి వెళ్ళి సూర్యం సమక్షంలో అన్నీ మాట్లాడితే బాగుంటుందేమో! మంజు వచ్చేప్పుడు అమ్మనుకూడ పంపు మీ అమ్మ ప్రకాశం బాబాయిగారింట్లో అందరూ క్షేమంగా వున్నారని తలుస్తాను. సాధ్యమైనంత త్వరలో మంజుని పంపు. నాకిక్కడేం తోచటంలేదు. ఇదంతా జరగటానికి నా పరధ్యాస కారణం గాబట్టి శేఖరాన్ని క్షమిస్తున్నానని వెంటనే బయలుదేరి రమ్మనమన్నానని చెప్పు.

ఇట్లు,
ఆశీర్వచనములతో
హనుమంతరావు.

* * *

"అదేమిటోయ్! మొన్ననేగా పెళ్లంటూ వెళ్లావు? మళ్ళీ పెళ్ళి అంటావేమిటి?" తన పెళ్లి శుభలేఖ లిస్తున్న శేఖర్ వంక ఆశ్చర్యంగా చూసారు తోటి గుమాస్తాలు శేఖర్ చిరునవ్వు నవ్వి వూరుకున్నాడు.

"మన హనుమంతరావుగారమ్మాయి మంజులతేటగదూ!" యెవరో అన్నారు.

"అయితే మాకు పప్పన్నం వుందన్నమాట ఈసారి బహుమానాలు తీసుకుని మరీవస్తాం లేవోయ్ శేఖర్!" అన్నారు మాటకారి నవ్వుతూ.

"యేం ఈసారి అనుమానం లేదా నీకు?" అన్నాడు మాటకారి మాటలన్నీ యెప్పుడూ ఖండించే ఒక వ్యతిరేకవాది.

"ఛీఛీ! అపశకునం మాటలు." విసుక్కున్నారు శేఖరం

"ఓహో! స్వంతం పెళ్ళికదూ!" యెవరో దీర్ఘం తీశారు

* * *

వెంకువెన్నెల పిండారబోసినట్టుగావుంది. దొడ్లో వున్న కొబ్బరి ఆకులు వెన్నెల్లో మిలమిలలాడుతున్నాయి. హనుమంతరావుగారింట్లో పైభాగంలో వున్న వరండాలో స్తంభానానుకుని మంజులత నిలబడి వుంది. పాలనురుగులాంటి చీర వెన్నెలతో పోటీపడ్తోంది. తలలోవున్న సన్నజాజులు నిండుగా నవ్వుతున్నాయి. చందమామకేసి తదేకంగా చూస్తున్న కోమల కళ్ళు మాత్రం యెవరికోసమో నిరీక్షిస్తున్నట్టున్నాయి. మంజులతకొక క్షణం యుగంలావుంది. అలాంటి యుగాలు పది గడచిన తర్వాత శేఖరం పైకి వచ్చాడు. అతని పాదాల చప్పుడు అల్లంత దూరాన్నే పసిగట్టిన మంజులత గబగబా వెళ్ళి పిట్టగోడ కానుకొని నిలబడింది.

"మంజూ!" బలంగల రెండు చేతులు మృదువుగా తల్లో సన్నజాజుల్ని గుంపుతున్నట్టు గ్రహించిన మంజు వివశురాల్లా, తనసలు యీలోకంలో లేనట్లు వూరుకుంది.

"మంజూ! నిజంగా ఆనాడు నేను పిలవు

మాను : ఏరా చలం - మీ ఆవిడ చాలా నిమ్మళమైనది సుమా నీవు సినిమాలు తెగ చూస్తుంటే ఇబ్బందిగా ఉందనీ, మాన్పించిందటగా ?

చలం : నెమ్మదని నెమ్మదిగా అంటావేం మామయ్యా- ఇద్దరం సినిమాలు చూస్తుంటే కొంప గుల్లవుతుందని నన్ను మాన్పించింది-నిజం.

పెళ్ళి ప్రయాణం

అడగటానికి వచ్చినప్పుడు నువ్వు ఆ గదిలో వుండకపోతే నేనసలు అలా తడబడేవాడిని గాదేమో! ఆ తడబాటులోనే నన్ను నా అదృష్టదేవత వరిస్తోందని నాకేం తెలుసు—" కన్నార్పకుండా చందమామని తిలకిస్తున్న మంజు కనీసం 'ఊ' అని అయినా అనలేదు.

"మన ప్రయాణం యెంత సరదాగా గడిచింది. అ సరగాని, ఆ రోజు అంటే—పెళ్ళి రోజున నేను కాఫీకని నీదగ్గరకు వచ్చానే అప్పుడలా కోప్పడ్డావేం? అప్పుడెంత బాగున్నావు యేదీ యిటు చూడవేం?"

భుజంమీదపడ్డ చేతిని లాగేసింది మంజు.

"ఓ! కోపం వచ్చిందా యేమిటి? ఆలస్యమైనందుకేనా! మరేం చెయ్యను చెప్పు. క్రింద సూర్యం, చంద్రం వదల్లేగ. వాళ్ళు రేపు వెళ్ళిపోతున్నారు గదా! నిజంగానే సూర్యానికి వాడి భార్యకి నేను యెంత కృతజ్ఞుణ్ణో! లేవగానే ఆదంపతులకి చేయెత్తి నమస్కారం చేయవచ్చు. అదేమిటి నేనింతగా మాట్లాడుతుంటే, ఒక్క మాట గూడ మాట్లాడటం లేదు. మూగనోం యేమయినా పట్టలేదు కదా!" మంజునిబలవంతంగా తన వైపుకు తిప్పుకుంటూ అన్నాడు శేఖర్. మంజు అప్పటికీ మాట్లాడలేదు. కొంచెం సేపు ఆలోచించిన శేఖరం ప్రేమగా మంజు జుట్టుని సవరిస్తూ,

"ఆ! ఒక్క సంగతి చెప్పటం మర్చిపోయాను. నేను సూర్యం పెళ్ళికి వెళ్తుంటే ట్రెయిన్‌లో ఒకమ్మాయి కలిసింది తీరా నేను బెజవాడలో దిగేయబోతుంటే ఆ అమ్మాయి నన్నాపి చటుక్కున పెట్టెలోంచి ఒక వెండి సోప్ బాక్సు తీసియిస్తూ..."

"ఆపెయ్యండి—యింక ఆపైన మాట్లాడితే ఒట్టే—" తన చేత్తో శేఖర్ నోటిని గట్టిగా మూసేస్తూ గబుక్కున అంది మంజు.

ఆ రాత్రి పడుకోబోతూ మంజు డైరీలో యిలా వ్రాసుకుంది. 'తెల్లటి బట్టల్తో, మెడ చుట్టూ నల్లటి మఫ్లర్‌తో, చెదరిన జుట్టుతో అలసిన మొహంతో అందంగా నాలో చిత్రించుకుపోయిన వ్యక్తి అనుకోకుండా యిలా హఠాత్తుగా వచ్చి నాహృదయ కవాటం తెరిచి అంగుల్లో కూర్చోగలడని అనుకోలేదు. జీవితంలో యింత కంటె ఆనందించవలసింది యేముంది!' మెత్తటి సిల్కు లాల్చీ లోంచి అందంగా కన్పిస్తున్న కంఠంతో పక్కకు తిరిగి పడుకున్న శేఖరాన్ని చూచి తృప్తిగా నిట్టూర్చింది మంజులత. ★



సుఖమయి



భావి పురోభివృద్ధికి నేడే పునాదులు వేయా
లంటారు. ఇది ఆమె విషయంలో అక్షరాలా
నిజమైంది బీమా ఏజెంటైన ఒక మిత్రుని సలహాపై
దూరపాలోచనతో తల్లిదండ్రులు ఆమె చిన్ననాటి నుండి
ఆమె భావి జీవిత సౌభాగ్యమునకై పునాదులు వేయసాగారు


వారు తీసుకున్న వివాహ ఎండోమెంటు పాలసీ (Marriage Endowment policy) యీనాడు యెంతో సహాయపడింది. అందువల్లనే యీనాడు— ఆమె వివాహ శుభ సమయంలో — అంతా ఆనందమయమే. తమ బాధ్యతలను తాము నిర్వహించితి మనే సంతృప్తిని పొందారు తల్లిదండ్రులు ఆనందమ్ము, ఆశ, అపేక్షలు ముప్పిరిగొనే నిమాత్న ప్రపంచం ఆమె కళ్లముందు విప్పారింది.

మీ కుమార్తె విషయంలో కూడా యీ విధంగానే యెందుకు చేయకూడదు? ఈ విషయంలో జీవిత బీమా ఏజెంటు మీ కెంతో సహాయకారి.

జీవిత భీమా

-మీరు బీమా చేసిననాడే మీకు
రక్షణ కలుగుతుంది

EP/LIC/SZ/3



"మళ్ళీ నిన్న గోడలమీద నానాఖండాలం రాశారు నాన్నా" అంటూ రేడియో వింటూన్న మా నాన్న దగ్గరకు పోయాను.

మా నాన్న నా మాటలు వినిపించుకోలేదు. ఆ రేడియోలో ఎవరో తెలుగులో ఏదో కావ్యాన్ని గురించి మాట్లాడుతున్నారు. ఆ సమానం దగ్గుతూ ఆ ప్రసంగం చెయ్యకపోతే యేమనిపించింది. ఆ దగ్గులో ఆయన మాటలు వినిపించకపోయినా మా నాన్న అతి శ్రద్ధగా వింటున్నాడు పాపం.

"విన్నేనా నాన్నా, మళ్ళీ నిన్న కాలేజీ గోడమీద ఏమిటేమిటో రాశారు."

'అంటే'

"అంటే ఏమిటి. కాలేజీకి పోవడంఅంటే నానా అవమానంగా ఉంది నాన్నా, రోజూ ఏదోటి రాస్తూంటారు ఎవరో ఆడపిల్ల మీద."

"రాస్తే రాశారు లేవమ్మా. వాళ్ళ చేతులే నెప్పెడుతాయి రాసిరాసి."

"అదేమిటి నాన్నా. మొఖం పైకెత్తుకుని కాలేజీలో ఎలాతిరగడం?"

"అల్లా సిగ్గుపడుతూంటేనూ, కోపం తెచ్చుకుంటేనూ మరీమరీ రాస్తారు వాళ్ళు."

"అయితే ఏం చెయ్యమన్నావు?"

"ఏమీ చెయ్యొద్దు. మాట్లాడకుండా టైమ్ టేబిల్ ప్రకారం పుస్తకాలు తీసుకొని, క్లాసుకుపోయి సాయంత్రం గంటకొట్టగానే యింటికి వచ్చేయమంటాను. ఇంతే"

"క్లాసులో మా మొఖాలు చూచి నవ్వుతూంటారు వాళ్ళు."

"వాళ్ళ మొఖం మీరు చూడడం దేనికీ, తలవంచుకొని పాఠాలు వింటూండక."

"అయితే చెప్పేప్పుడు మాస్టరు ముఖమైనా చూడకుండా ఎల్లా ఉండడం నాన్నా?"

"అచంచలత, ఏకాగ్రత, మహామహా యోగులు ఆ యేకాగ్రతతో నే ముక్తిపొందారమ్మా."

"నువ్వేదో వేదాంతం మాట్లాడుతావు. దినదినగండం నూర్యేళ్ళ ఆయుస్సులా ఉంది మాకు కాలేజీకి పోవడమంటే"

"అయితే మానెయ్యమ్మా. అందరూ బి. ఏ. లు పాసయ్యే బతుకుతున్నారా? అయినా నువ్వాడపిల్లవు. రేపో మాపో ఓయింటికి పోవాల్సినదానవు. అయినా ఎవరి మీదా గోడలమీద రాసింది. నీపేరేనా?"

"ఇంకా నాదాకా రాలేదులే. అదుగో ఆ కమల ఉందే, దాని పేరు."

"ఓస్ అదా. పరిపర్లే. అలా చెప్పు. వాళ్ళూ చూచే రాస్తూంటారు. మీ ప్రిన్సిపాల్ ఏం జేస్తున్నాడు?"

"ఆయన పాపం పొద్దుటే ఓ బక్కెటు నిండా సున్నం నీళ్ళుంచి, రోజూ ఓ సారి గోడలమీద ఉన్నవన్నీ తుడిచేయమని తోటీకి చెప్పాడు. వాడు కూడా అన్నీ తుడవడు నాన్నా. ఏదో ఓమూల అట్టె పెడతాడు. పైగా వాడికి మగపిల్లలంతా బీడీలకు డబ్బిచ్చి, అన్నీ తుడవద్దని చెబుతారట కూడా."

"వాడూ ఒట్టి కూలిగా మరి! పిల్లా జెల్లా ఉన్నారేమో. అయినా ఇటు కాలేజీలోనూ అటు ప్రిన్సిపాలు ఇంట్లోనూ రెండు చోట్ల నౌకరీ చేయాలంటే వాడికీ కష్టమే."

"నేను పేపర్లో రాస్తాను నాన్నా! యిల్లా మగపిల్లలంతా గోడమీదా ఆడపిల్లలు కూచునే బెంచీలమీదా నిక్ నేమ్సు పెట్టి నానాగోడవా చేస్తున్నారనీ."

"రాయమ్మా రాయి. ఆ పేపరువాళ్ళు అన్ని కాలేజీలనుంచీ యిల్లాంటి వార్తలే వస్తున్నాయి. దీన్ని దేవుడే ఆపు చెయ్యాలి అని సమాధానం ఇస్తారు. నిన్ను రేపట్నుంచీ ఆ మగపిల్లలంతా దుయ్యబడతారు. సరేనా?"

ఇంతలోకే మా అమ్మ భోజనానికి పిలిచింది. వాకిట్లో రిక్షావాడు కాచుక్కూచున్నాడు. అయినా మా నాన్న దదో ధోరణి. ఎంత ఎమ్మే చదివినా పూర్వకాలపు చాదస్తం ఆయనలో జీర్ణించుకుని పోయింది. ఇల్లాగే ఆలోచించుకుంటూ గబగబా రెండు మెతుకులు కొరికి టిఫిన్ కారియర్లో కాస్త పెట్టుకొని "ఏం రాస్తారో మళ్ళీ గోడలమీద ఇవ్వేళ" అని బిక్కుబిక్కుమనుకుంటూ రిక్షా యెక్కాను.

అసలీ మగపిల్లలంతా పాఠాలు వినరు. ఏ మేష్టారొస్తే ఆయన్ను ఏడిపిస్తారు. పిల్లికూతలు. ఈలలు క్లాసులో వినేవాళ్ళను కూడ విననీయరు ఇక తెలుగు క్లాసు వచ్చిందంటే చావాలిసిందే. మరీ మా మేడం క్లాసువచ్చిందంటే రామరామ ఇక చెప్పక్కర్లే. ఆవిడంటే మరీ చులకన మా పిలలకు. అసలు ఆమె ఎత్తైన యేళ్ళొచ్చిన మనిషైనా, సినిమా పాటలా బొట్లు దిద్దుతుంది. గడ్డం క్రింద నల్లటి మచ్చ కాటుకతో పెట్టుకుంటుంది. ఆ తెల్లజుట్టు చెవుల మధ్యనించీ దూగుతుంది ఇక యేమన్నా శృంగారం కాస్త వచ్చిందంటే అగ్గో పచ్చి బూతుకింద చేసి. ముందుగా తానే సిగ్గుపడి, పైటా అదీ సరుకుని ఆ పద్యం చెప్పడం దాటేస్తుంది. దీంతో మగపిల్లలంతా బెంచీలు కొట్టడం, అరవడం, ప్రిన్సిపాలు రావడం—యిల్లా కిష్కింధా కాండలా వుంటుందావిడ క్లాసు.

మా కమలమాత్రం ఏం చేసింది పాపం. అది కొంచ ముందడుగు వేస్తుంది. ఏదైనా ఫంక్షన్ వచ్చిందంటే డాన్సు చేస్తానంటుంది. పాడతానంటుంది. పైగా మగపిల్లలతో మాట్లాడ్డానికీ, మేష్టర్లతో మాట్లాడ్డానికీ, దానికి వనుకూ బెనుకూ లేదు. ఇంతే పాపం. అయితే దానిమీద చిలవలూ, పలవలూ కథలు అల్లుతారు. దానికి పెట్టిన మారు పేర్లు విష్ణుసహస్రనామాలకంటే కూడా ఎక్కువ. అయినా యీ మగపిల్లలకు ఎల్లా తోస్తాయో ఆ పేర్లు. 'పెనలప్ పిల్లో' ఏమిటో వాళ్ళ పిండాకూడు. ఎక్కడైనా మనిషికీ మోటారుబైకుకీ పోలిక వుంటుందీ? ఏ కాళిదాసైనా ఇలాంటి ఉపమానాలు చెప్పాడూ? అది కాఫీ హోటలుకి ఒక్కతే పోతుందట. వాళ్ళ కారుమీద ఎక్కడికి పడితే అక్కడికి దాని యిష్టం వచ్చినట్లు పోతుందట. రాత్రిళ్ళు బస్సుల దగ్గర తిరుగుతూండట. సెకండ్ షో సినిమాకు అది ఒక్కతే పోతుందట. యివి దాన్ని గురించి కథలూ ఉపకథలూను

మా క్లాసులో బాబు అని ఓ పిల్లాడున్నాడు. వాడు అస్తమానం దీన్నీ మిగిలిన ఆడపిల్లలనీ కాస్త ఎక్కువగా ఏడిపిస్తూంటాడు. అయితే పైకి కన్పించడు. కాస్త డబ్బున్నవాడు పోకిలా. మా ఫ్రెండ్సు పాపం బాగా నే వి స్తవి. కాఫీ కొడతారంటారు. అసలా గోడలమీద రాయించేవన్నీ వీడే చేశాడనీ కూడా మా అనుమానం.

అయినా మా ఆడపిల్లల్లోకూడా కాస్త ఉంది నిజం చెప్పాలంటే. వాతావరణానికి తగినట్లు నడుచుకోరు. తమున్నబు గారి పిల్లలు బుర్ఖాల్లాంటి డ్రెస్సులు వేసుకుంటారు. మణికట్లదాకా చేతులున్న జాకెట్లూ పంజాబీవాళ్ళలా అకట్లూ మహా వికారంగా ఉంటుంది. ఐశ్వర్యం అధికారం ఉంటే ఉండగాని, చీకటి పడేదాకా ఏ మగపిల్లాడితోనో గేమ్సురూములో ఏదోటి ఆడుతూంటారు ఇలా ఆడపిల్లలు ఉంటేనే మగపిల్లలు చులకన చేసి మరింత ఆడిస్తూంటారు. అందరికంటే మా కమలను మరీ వేళాకోళం చేస్తుంటారు. దానింటికీ మా కాలేజీకి అయిదు మైళ్ళ దూరం. మరి కాఫీహోటలుకు పోక మానుతుందా బస్సులదగ్గరా అక్కడా రాత్రిళ్ళు తిరిగితే వాళ్ళ నాన్నా వాళ్ళూ ఊరుకుంటారా. వయసొచ్చిన పిల్లను ఏతల్లీ తండ్రీ అలా వదిలేస్తారు? అందులో కాస్త డబ్బూ అదీ ఉన్న కుటుంబంలోది కమల.

ఇలా ఆలోచించుకుంటూ రిక్షాలో కాలేజీకి పోతున్నాను. నాముందు జట్కాలో రాజమ్మ, సూర్యకాంతం వాళ్ళు పోతున్నారు. వనకానుంచీ సైకిళ్ళమీద నవ్వు రివ్వున స్టూడెంట్లు, లెక్చరర్లూ వస్తున్నారు. కొంతమంది నా రిక్షాను ఆనుకునీ, దానికంటె ముందుగా నూ సైకిళ్ళు తొక్కుతున్నారు 'డీకొంటారేమో భగవంతుడా, పట్టపగలు రోడ్డుమీద పడిపోతానేమో' అని ప్రాణాలు అరచేతులో పెట్టుకొని పోతున్నాను. అయినా ఊరికీ కాలేజీకి మూడు మైళ్ళేమిటి? ఎక్కడో అడవిలో ఉన్నట్లు ఉంది మా ఊళ్ళో కాలేజీ.

వచ్చేసింది కాలేజీ యింతట్లోకే. సరిగ్గా ప్రిన్సిపాలు కారు ముందుఆగింది రిక్షా. ప్రిన్సిపాలు వచ్చేశాడు అప్పుడే ఆయన కారుమీద. ఆయనేమయ్యా ఓ ఫోర్డుహోండు కారు కొన్నాడులెండి మహా చవగ్గా. అది కదిలిందా ఆ పేండుకు నరమానవుడు తరం గాదు. కదలకుంటే మా కాలేజీ బంట్రోతుల పటాలం ఆయనా, ఆయన పిల్లలూ, ఇంతమంది తోసినా కదలదు. పాపం ఆయన ఆ డొక్కునే నమ్ముకొని వస్తూంటాడు కాలేజీకి. అయితే ఇవ్వేళ ముందుగా నే వచ్చాడంటే అది బాధపెట్టకుండా కదిలిందన్న మాట.

రిక్షాదిగి పోర్టికోలోకి పోయ్యాను. గుంపులు గుంపులుగా కాలేజీ పిల్లలంతా ఏవో కార్డులు యిటూ అటూ తిప్పి చూస్తున్నారు. మా ప్రిన్సిపాలూ, మేమం అంటూ

ఉన్నారు. ఈ హడావుడిచూసి అల్లాగే మళ్ళీ వెనక్కి మా రిక్షా వాడి దగ్గరకు పొయ్యాను. ఓ పిల్లాడు పరుగెత్తుకుంటూ వచ్చి 'ఇదుగోనండీ గమాగణి గారూ! మీ యిన్విటేషన్' అని ఓ కార్డు నా చేతులో ఉండే పుస్తకాలమీద పెట్టాడు జంకూ గొంకూ లేకుండా. ఇల్లాగే మిగిలిన ఆడపిల్లలకూ కార్డులిచ్చాడు తలోరూ.

నేనిక రిక్షాలో కూచుని ఒళ్ళు చెమటలు పోస్తుంటే ఇంటిముఖం పట్టాను. ఆ కార్డు చదవడానికి కళ్ళు చీకట్లుకమ్మి, మొదట అక్షరాలేమీ కన్పించలేదు. మెల్లిగా త్రోవలో చదువుకున్నాను.

అహ్వానం! కమలా బాబూరావుల వివాహం. 'తిరుపతి కొండమీద' అని ఏదో తేదీ వేసిఉంది. కింద ఎవ్వరిపేరూ లేదు.

మా క్లాసు పిల్లాడు బాబు ఎంతపని చేశాడు. తన కూ కమలకూ పెళ్ళని యిల్లా కార్డులు కొట్టించి దాని పేరు పాడు చేశాడు. అయినా యివ్వేళ కమల కన్పించనే లేదు కాలేజీకి రాలేదెందుకనో, దానికి విషయం ముందే తెలిసి మానేసి ఉంటుంది, అనుకుంటూ మధ్య మధ్య వచ్చే కన్నీళ్ళను తుడుచుకుంటూ ఇల్లు చేరుకున్నాను. గుమ్మంలోనే మా అమ్మ కూచునిఉంది. "ఏమమ్మా, ఇవ్వేళ కాలేజీ సెలవా? ఏం మొఖం అల్లా ఉందేమే, అని అంటున్నది మా అమ్మ. ఒట్టి వెర్రిబాగులది. తెల్లవన్నీ పాలు నల్లనివన్నీ నీళ్ళూ అనుకునేరకం మా అమ్మ. నేనేమీ సమాధానం చెప్పకుండా నా గదిలోకిపోయి అల్లాగే కుర్చీలో కూలబడ్డాను.

మా అమ్మ నా వెనకాలే వచ్చి "ఏమే మాట్లాడవు. ఒంట్లో బాగులేదా. ఉండు కాస్త ఎర్రనీళ్ళు తీస్తాను," అని లోపలికి పోయింది. తల్లిప్రేమ అల్లాంటిదే. మరి పిల్లలు ఇల్లా గోడలమీద పేర్లు వ్రాయించుకుంటూ అప్రతిష్ఠ పాలవుతున్నారు, అని వెంట వెంటనే ఏవేవో ఆలోచనలు తోసుకొస్తున్నవి నాకు. మరి కమలనుమాత్రం వాళ్ళమ్మ యింత ప్రేమతోటే చూసుకోదూ. అది మరి మా అందరితోటి బాగానే ఉంటుంది. ఎందుకో అందరికంటే దాని పేరు మరీ విధికెక్కుతున్నది. అయినా దాన్ని గురించి అనుకునేవన్నీ గాలికబుర్లే అని ఒకొక్కప్పుడనిపిస్తుంది.

మా నాన్న వచ్చాడింతలోనే. మా అమ్మ ఎదురువచ్చి "పిల్లకేమీ ఒంట్లో బాగుండడం లేదు. కాస్త తింధయ్యగారి దగ్గర మందు తీసుకురండీ" అంటూ ఎఱ్ఱనీళ్ళు పట్టుకొచ్చి నా చుట్టూ తిప్పి మెటికలు విరిచి, గోడ మధ్యగా అందరూ నడిచేచోట పారబోసి వచ్చింది.

మా నాన్న నా దగ్గరకు వచ్చి "ఏం, ఎల్లా ఉందమ్మా. పొద్దుట చెప్పావుకాదే," అన్నాడు.

"నాకు రోగమూ లేదు. రొప్పూ లేదు



★ ఆపోహ

నాన్నా. నేనా కాలేజీకి పోను రేపట్నుంచీ"

"పోనీలే మానేయమ్మా. ఒంట్లో బాగు లేకపోతే. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనం' అన్నారుగదా పెద్దలు."

"మీరేవో శాస్త్రాలు చదువుతారు కొంప మునుగుతూంటే."

"ఏం అంత ప్రమాద మేమిటమ్మా"

"ఇదుగో చూడు నాన్నా" అని నా పుస్తకంలో దాచిన వివాహపత్రిక మా నాన్న కిచ్చాను.

ఆయన చదివి "ఓస్ ఇంతేనా. ఆడపిల్లకు పెళ్ళికాదుటమ్మా? నే నాలోచిస్తూన్న సంబంధం కుదిరితే నీకుమాత్రం వివాహం కాదూ."

"అయ్యో అదికాదు నాన్నా, మా కాలేజీలో రౌడీపిల్లాడు బాబు అని ఉన్నాడే వాడు నాన్నా యిదంతా చేసింది. వాడు బహుతుంటరి. ఆ కమలను ముప్పతిప్పలుపెట్టి మూడుచెరువుల నీళ్ళు త్రాగిస్తున్నాడు రోజూ. అసలు గోడలమీదంతా రాయించేది వాడే నాన్నా."

"అయితే వాడే, యీ కార్డులు సృష్టించాడంటావు."

"కాకపోతే. మరి కమల తనకు పెళ్ళిని ఒక్కసారికూడా మాతో చెప్పలేదు."

"ముందుగానే చెప్పతారేమిటమ్మా నాకు పెళ్లి నాకు పెళ్ళని. అందులో ఆడపిల్లలు. నీ వివాహంకోసం మేం చేసే ప్రయత్నాలన్నీ నీవు నీ క్లాసుమేట్సుతో చెప్తున్నావా. ఆడపిల్లలకు ఇల్లాంటి వాటిల్లో సహజంగా సిగ్గు ఉంటుంది. నే చెప్పాలా మగాణ్ణి."

"అది కాదు నాన్నా. అంత త్వరగా యీ కార్డు లేమిటికి?"

"మరి కల్యాణంఘడియ ఆగుతుందటమ్మా"

"కాదు నాన్నా ఆ బాబే చేశాడు. పాపం కమల కాలేజీకే రాలేదు ఇవ్వేళ."

"ఎందుకొస్తుందే దాని పెళ్ళయితే. మీ కంతా ఒట్టి అపోహ గాని."

ఇంతలో రాజమ్మ వాళ్ళంతా వచ్చారు-మా యింటికి. "ఏమిటోయ్ అంత భయపడి ఆ రిక్షామీదే యింటికి పారిపోయొచ్చా" వంటూ నాచుటూ మూగారు.

"ఏమిటో ఆడదానికి అప్రతిష వచ్చాక యింకేముందే. అసలీకాలం కాలేజీలే యిల్లా ఉన్నవి. ఏం జరిగిందోయి తరవాత కాలేజీలో."

"ప్రిన్సిపాలుకి చాలాకోపం వచ్చింది. ఆ బాబూని పిలిచి లెక్చరర్లముందు నానా తిట్లూ తిట్టాడు. వాడు నేనేం యెరగను సార్, అని ధీమాగా అన్నాడు. సస్పెండు

(47వ పేజీ చూడండి)

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతభాగం తరువాయి)

"భార్యాభర్తల తగవులు...ఎప్పుడూ ఇంతే.. మళ్ళీ వస్తాడు......ఎక్కడికి పోతాడు!" సరదాగా రాణివైపు నవ్వింది మరియమ్మ.

చక్కటి అందమైన నీలం వులెన్ సూట్ తొడుక్కుని సిగరెట్టు కాలుస్తూ, ఒంటికి రాసుకున్న సెంటు ఘుమఘుమలు పరిసరాలంతా నింపుతూ కులుకుతూ, హేట్ తోపు కుంటూ రావు ప్రవేశించాడు. ఆ యింటి పెద్దకు తగు మర్యాద యివ్వాలని మరియమ్మకు అతివినయంగా నమస్కరించాడు రావు. రాణి నవ్వుతూ స్వాగతమిచ్చింది.

'రాణీ! యీ వేళ మా ఆఫీసుకు సెలవు పెట్టాను!'

రావు మాటల్లోని అంతరార్థం పూర్తిగా అవగాహన కాకపోయినా, కొంత మాచాయగా మాత్రం గ్రహించుకుంది రాణి.

'బహుశ! నా ఉద్యోగం గురించి ఏమైనా ప్రయత్నం...!' ఆమె మాటలను అర్థోక్తిలో ఆపేశాడు రావు.

"సరిగ్గా! నా మనస్సులోని ఊహ యిట్టె తెలుసుకున్నావు...అందుకే నాకు నీలాంటి వాళ్ళంటే సరదా!" రావు చలాకీగా నవ్వేడు.

"మరి ముందు కార్యక్రమం గురించి మీ సలహా?"

'ఏముంది...నువ్వు శుభ్రంగా ముస్తాబయి నీ చదువు పత్రాలు సేకరించుకుని నా వెనక రా......సాయంత్రానికి నీకు ఉద్యోగం!"

'రావుగారిని నేను చాలా రోజులనుంచి ఎరుగుదును. ఆయన హృదయం వెన్న. ఏసు ప్రభువులా ఎంతదయ!" మరియమ్మ అతి మృదువుగా మాట్లాడింది.

ఆమె మాటలకు ప్రతివాదంగా నవ్వడం తనబాధ్యతగా ఎంచాడు రావు

రాణి గదిలోకివెళ్ళి ముస్తాబై వచ్చింది. గులాబిరంగు జార్జెట్ సిల్కు చీర... మోచేతులవరకూ పసుపురంగు సిల్కు జాకెట్టు మ్యాచింగ్‌తో బర్మాకొప్పు...ఎత్తుమడమల చెప్పుల్లో నవనాగరిక నాజూకు వనితలా ప్రత్యక్షమయింది. "నిన్ను చూస్తే ఎవరికి ఉద్యోగం యివ్వబుద్ధిపుట్టదు... నేనే ఒక కంపెని పెడితే నీలాంటి ఆడవాళ్ళకే నా ఆఫీసులో ఉద్యోగాలు యిచ్చేవాడిని!" నీ అందానికి నా అభివందనలన్నట్లు శిరస్సు వంచి, హేట్ తీసి, అతిగౌరవంగా ఒక సలాము చేశాడు రావు.

రాణి నవ్వింది. సమ్మోహనపరిచేలా నవ్వింది. రావు ఒక్క నిముషం ఉద్రేకంతో స్తంభించి వీధివైపు నడిచాడు దారి చూపిస్తూ.

ఒక చిన్న బేబీ కారు వీధిలో నిలుచుంది.

'మనదేనా యీ కారు?'

'మనవశంలో ఉన్నంతసేపు యీ కారు మనదే!'

ఇద్దరూ నవ్వుకున్నారు.

కారు ఆబిడ్ రోడ్డులో ఒక పెద్దబంగాళా దగ్గర ఆగింది. ఇద్దరూ మెట్లెక్కారు.

రావు తనపేరు వ్రాసి ఒకచీటి బంట్రోతుకు అందిచ్చాడు. గదిపైన ఉన్న బోర్డులో "రామనరసు" పేరు కనిపించింది. ఉద్యోగం లభ్యమౌతుందో లేదో అనే అనుమానం పీకుతున్నా, క్రొత్త వాతావరణం కలుసుకోబోయే వింతవ్యక్తుల గురించి ఊహాలు భయంగొలుపుతున్నా, తన అందంలోని శక్తిమీద ఆధారపడి, మనస్సు నిబ్బరపరచుకుని, వేనిటీబేగ్ చేతిలో ఆడిస్తూ నిలుచుంది రాణి

లోపలికి వెళ్ళమని బంట్రోతు సంజ్ఞ చేశాడు.

అట్టహాసంగా 'హల్లో!' అంటూ అరుస్తూ అతిచనువుగా వెళ్ళి ఒక కుర్చీలో కూర్చున్నాడు రావు.

ఒక పెద్ద టేబిలు ఎదురుగా కుర్చీలో నిటారుగా కూర్చుని తీవ్రంగా ఆఫీసు కాగితాలు సంతకం చేస్తూ, రావు ప్రవేశించగానే మందస్మితంగా తలఎత్తి, ఎలక్ట్రిక్ ఫేన్ విసిరేగాలిలో ఎగురుతున్న జుట్టు, ఎర్ర చారల టై సరిచేసుకుంటూ, కళ్ళజోడు లోంచి కళ్ళు చికిలించి, రాణివైపు ఒక్క నిముషం తదేకధ్యానంగా చూసి, తన్మయత పారవశ్యంలో నే చూపవలసిన మర్యాద చూపిస్తూ కూర్చోమన్నాడు ఆమెను రామనరసు.

హాయిలుగా సోయగంగా కూర్చుని, సునిశితంగా నవ్వింది రాణి.

"మీ గురించి రావు చెప్పాడు!" రామనరసు మొట్టమొదట ప్రారంభించాడు సంభాషణ.

"ఏం చదువుకున్నారు?"

"స్కూలు ఫైనలు!" చేతిలోని సర్టిఫికేటు అందించింది రాణి రామనరసుకు.

కళ్ళజోడులోంచి పరీక్షగా చూశాడు రామనరసు ఆ పత్రాలు. సంతృప్తిగా నవ్వాడు.

"ఆఫీసుపనికి, యీ సర్టిఫికెట్లకు సహస్ర వ్యత్యాసం ఉంది. అయినా ఇది ఒక మామూలు అయిపోయింది!"

రావు పకపక నవ్వాడు రామనరసుతో. రాణి ప్రతిధ్వనించింది ఆ నవ్వులో.

రామనరసు ఆజ్ఞతో బంట్రోతు మూడు టీ కప్పులు తెచ్చి టేబిలుమీద పెట్టాడు.

"ఈయన నాకు మంచివాడు అనుకున్నట్లుగా చెప్పిన పని చేస్తే వీరిలాంటి సహాయకులు జీవితంలో మరొకరు దొరకరు!" రావు.

ఒక ప్రత్యేక రీతితో మాటలు విసిరాడు.

"నన్ను గురించి అనవసరంగా ఏదో చెప్పి ఇప్పుడే భయపెట్టకు అమ్మాయిని!" నవ్వేడు రామనరసు.

"మరి...ఎప్పుడు ఉద్యోగంలో చేరడం?" రాణికి ప్రతినిధిగా తన విధ్యుక్తధర్మం నిర్వహించాడు రావు.

"సోమవారంనుంచి ... ఒక గుమాస్తా ఉద్యోగం... ఏమీ కష్టంగా ఉండదు... నెలకు వందరూపాయిలు ..." ఖులాసగా పలికించాడు రామనరసు.

సెలవుతీసికుని రామనరసుకు నమస్కరిస్తూ, రాణి రావు బేబీకారులో గృహోన్ముఖులై పోయారు. రాణిని యింటిదగ్గర విడిచి రావు నగరంలోకి వెళ్ళిపోయాడు మళ్ళీ కలుసుకుంటానంటూ.

మధ్యాహ్నం భోంచేసి విరామంగా కూర్చింది రాణి. విజయ యింకా యింటికి రాలేదు. మరియమ్మ మనస్సు పరిపరివిధాల మనస్సులో ఏదో ఆగ్రహిత పడుతున్నా బాహ్యంగా రాణిముందు ఏమీ చెప్పలేకపోతోంది. రాణిమాత్రం విజయప్రవర్తనలో కొంత రహస్యజీవితం స్ఫుటమౌతున్నట్లు పసికట్టింది. నరసింగం మాటలు మరియమ్మ బాహ్య జీవితం వెనకాల యింకా ఏదో నిగూఢమయిన భూతకాలం దాగున్నదనే సూచనలు వెలిగక్కాయి.

★ అన్వేషణ ★

పైకి అమాయకత్వం నటిస్తున్నా, జాగ్రత్తగా చుట్టుప్రక్కల వాతావరణంలోని ప్రతి వ్యక్తిమీద ఒక కన్ను ఉంచి, ప్రతి మనిషిని తన ఆశల, ఆశయాల సాఫల్యానికే వినియోగించుకోవాలని రాణి అంతర్గతంగా తన కార్యక్రమాలు నిర్దేశించుకోవ నిశ్చయించింది.

రెడ్డి నమస్కరిస్తూ యింట్లో అడుగు పెట్టాడు. ఆలోచనల్లో అతనిరాక గమనించని రాణిని చూసి, మరియమ్మ," పెద్దవాళ్లొస్తే మర్యాదగా ఆహ్వానించవద్దూ!" అంటూ కృత్రిమంగా కసిరింది. ఖర్చులేని నవ్వులు పెదాలమీద జిమ్మి ప్రతి నమస్కారం చేసింది రాణి రెడ్డికి.

షేర్వాణీ సరిచేసుకుంటూ కూర్చున్నాడు రెడ్డి.

'నీ ఉద్యోగంగురించి ఆలోచించాను రాణీ!'

రాణి ముసిముసిగా నవ్వింది.

"రెండు రోజులు తర్వాత కనిపించమని ఒక ఆఫీసరు చెప్పాడు ... ఆయనా నా స్నేహితుడేలే!" గర్వంగా నవ్వాడు రెడ్డి.

"బహుశ తప్పకుండా నీకు ఉద్యోగం దొరుకుతుంది...ఆ బాధ్యత నాకు వదిలేయి!"

సాలోచనగా ముఖం చిట్లించాడు రెడ్డి.

"మీకు ఎక్కువ శ్రమ యివ్వదల్చుకోలేదు!" నవ్వింది రాణి వినయంగా.

"ఆ...ఎంతమాట...ఇదేం శ్రమ!"

"ప్రొద్దున్నే రావుగారు వచ్చి ఆబిడ్‌లో ఓ ఇన్సూరెన్సు కంపెనీలో గుమాస్తా ఉద్యోగం యిప్పించారు ... రేపటినుంచి ఉద్యోగంలో చేరుతున్నాను...!" రెడ్డి మనస్సు నొవ్వకుండా అమాయకంగా ముఖం పెట్టింద రాణి.

'అలాగా ... ఆ సంగతి నాకు తెలియదే ...పోనీ ఏదోవిధంగా నీకు ఉద్యోగం దొరకాలి ... బాగుంది... !' కంగారుగా రెడ్డి ముఖాన్ని ఆశాభంగంవల్ల పోసిన చెమటలు తుడుచుకున్నాడు తొట్రుపాటు సర్దుకుంటూ.

"మంచినీళ్లు యిమ్మన్నారా!" అమాయకంగా అంతర్గత హేళనతో ప్రశ్నించింది రాణి.

"ఆ...అక్కర్లేదు!"

"ఒక ఆరెంజ్ డ్రింకు తెప్పించవే రెడ్డిగారికి ... నరసవ్వా!" మరియమ్మ రివిగా కేక పెట్టింది. ఒంగిపోయిన నడుంతో ఏదో సణుగుకొంటూ నరసవ్వ ప్రత్యక్షమైంది దొడ్లోంచి వచ్చి మరియమ్మ దగ్గర రెండణాలు తీసుకొని వీధిలోకి నడిచింది.

అయిదు నిమిషాలలో ఒక ఎర్రరంగు పానీయం సీసాతో ప్రవేశించింది.

రెడ్డి కులుకుతూ సరదాగా త్రాగేడు ఆ పానీయం.

'చాలా రుచిగా ఉంది...రాణి చేతులతో ఇవ్వడంవల్ల కాబోలు!' ఓరగా నవ్వాడు రెడ్డి.

"ఏమండీ!...అంత అందంగా ఆడవాళ్లకు పోటీగా ముఖం సింగరించుకుంటే ఎలాగండీ!" రాణి హేళన చేసింది.

"ఏం...ముఖానికి పౌడరైనా ఎప్పుడూ రాసుకోను!" జేబు రుమాలుతో ముఖం తుడుచుకున్నాడు రెడ్డి.

"పౌడరు కాదు... పెదాలకు ఎర్రరంగు వేసుకున్నారు..." పకపక నవ్వింది రాణి.

జేబురుమాలుతో పెదాలు తుడుచుకున్నాడు రెడ్డి సిగ్గుపడుతూ. పెదాలకు అంటుకున్న ఆ ఎర్రరంగు జేబు రుమాలుమీద రక్తపు చారల్లా వ్యాపించింది. ఎంత తుడుచుకున్నా పెదాల ఎర్రరంగు పోలేగు.

"ఆ ముసలిదానితో ఏ పనిచెప్పినా ఇంతే! చౌకరకం తెస్తుంది! మరియమ్మ దానిపైన కోపం చూపించింది రెడ్డి ఈ సంఘటన అవమానంగా భావించకుండా ప్రస్తావన మార్చాడు 'విజయ ఏది!'

"ఎవరో స్నేహితుల ఇంటికి వెళ్లింది!" మరియమ్మ తక్షణం సమాధానం ఇచ్చింది రాణి ఏమీ మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా.

ఆ రోజు తనకు శుభంగా లేదని నిర్ణయించుకున్నాడు రెడ్డి. మళ్ళీ కలుసుకుంటానంటూ లేచి వీధిలోకి నిష్క్రమించాడు.

మరియమ్మ బైబిలు గ్రంథం తీసి కళ్ళజోడు సవరించుకుంటూ ఉచ్ఛ్వాస నిశ్వాసాలలో ఆ గ్రంథం సారాంశం మనస్సుకు పడుతున్నట్లు కనిపిస్తూ తీవ్రంగా చదువసాగింది. అలమరలో ఉన్న డిటెక్టివ్ నవల "పార్కులో హత్య" తీసి చదవడం మొదలెట్టింది రాణి.

కథాసంవిధానంలో పాత్రల నడకలో నవల బిగువుగా నడిచింది. చదివేటప్పటికి సాయంత్రమయ్యింది. ఆ పుస్తకం చదివేక ఒంటరిగా షికారుకు పార్కుకు నడిచే అంగులోని భయంకర సంఘటనలే జ్ఞప్తికి వస్తూంటాయి. నవ్వుకుంది రాణి పచ్చటి మైదానాలలో సుందరమైన విరామ స్థలాలను హత్యల గృహంగా మార్చిన రచయిత పోకడగురించి.

మరియమ్మ వంటప్రయత్నం చేయాలని లేచింది. బైబిలు చదువుతూ గుమ్మంలో ఏదైనా అలికిడైతే విజయ వచ్చిందేమో అని ఆసక్తిగా ఓ నిమిషం చూసేది. సాయంకాలమైనా విజయజాడ తెలియకపోవడం మరియమ్మ గుండెలో ఏదో భయం కలిగించింది. నెత్తురులేని కమిలిన వదనంతో దిగాలుగా తలవంచుకుని వంటింట్లోకి నడిచింది. ముభావంగా ఉన్న మరియమ్మ, రాణులను చూసి, నరసవ్వ తన వృత్తి నిర్వర్తించి నిష్క్రమించింది.

రాణి మేడమీదకు వెళ్ళింది. నరసింగం ఉండే గది గొళ్ళెం ఊడదీసింది. ఒక పాత కుర్చీ, నులకమంచం, చెదిరిన చిత్తుకాగితాలు, మూలల్లో బూజులు, నేలమీద దుమ్ము-ఆగది అసహ్యంగా ఉంది. ఆ గదికి అనుకుని ఉన్న మరొక చీకటగది గోడల మసితో వికృతంగా భయంకరంగా హత్యల గృహంలా గోచరించింది. డిటెక్టివ్ నవల మనసులో తిరిగి కదిలింది. ఎవరో పిస్టలు పుచ్చుకొని వెనుక నుంచుని చేతు లెత్తమని అరచినట్లు భయపడింది. వెనక్కి తిరిగి తన భ్రాంతికి తానే నవ్వుకుంది రాణి. గది గొళ్ళెం వేసి క్రింది వరండాలోకి వచ్చింది.

వంటింట్లోంచి కూర మసాలా వేపుడు గమ్మన నాసికారంధ్రాల్లోకి వాసనలు చొనిపింది. నోరూగ్చుకుంటూ చంటి పిల్లలా వంటింట్లోకి వెళ్ళి కూర్చుంది రాణి. మరియమ్మ మౌనంగా నవ్వింది. ఆనవ్వు వెనకాల విషాదరేఖలు దాగొన్నట్లు కొంతవరకు స్పష్టంగా తెలుస్తోంది.

"విజయ యింకా రాలేదే!"

"ఏ స్నేహితురాలింట్లోనో యిష్టమొచ్చినట్లు యిలాగే గడుపుతుంటుంది. ఇంటిదగ్గర తల్లి ఒకర్తే ఉందని జ్ఞానమైనా పట్టించుకోదు. ఏంచేసేది...వస్తుంది...ఈ రాత్రో! రేపో!" చికాకుపడింది మరియమ్మ.

"పైన గదిలో గలీజుగా ఉంది!"

"రేపు నరసవ్వచేత, శుభ్రం చేయించు... ఆయన రాజాలా వస్తాడు...పోతాడు... అద్దె మనం యిచ్చుకోవాలి!" నరసింగంపైన దాడిచేసింది మరియమ్మ.

బైబిలులో మధ్యాహ్నం తాను చదివిన నీతివాక్యాలు రాణిముందు పునరుద్ఘాటించింది మరియమ్మ. ప్రతీ మనిషికి తల్లిప్రేమ, మంచి హృదయం చాల అవసరమని వక్కాణించింది ఆమె గంభీరంగా.

ఎక్కువ మరేమీ సంభాషణలు లేకుండా మరియమ్మ, రాణి, మంచాలమీద ఒరిగారు భోజనం పూర్తిచేసి. రాణికి త్వరలో నిద్ర పట్టింది. మరియమ్మ అర్ధరాత్రివరకు విజయ వస్తుందనే ఆశతో మేల్కొని, మంచంమీద దొర్లుతూ చివరకు చికాకుగా అలసటతో కన్ను మూసింది.

మరియమ్మ ప్రాతఃకాలంకాగానే లేచి బద్ధకంగా యింకా నిద్రలో కమ్మనికలలు

కంటున్న రాణిని లేపింది. రక్షణ చూపిన మరియమ్మ అజ్ఞలు కొంతకాలం అణుకువతో పాలించవలసిన అగత్యం ఎంతో ఉంది అని నమ్మింది రాణి.

చర్చికి వెళ్ళాలి...త్వరగా తయారవ్వు!

రాణి కొంచెం ఆశ్చర్యపోయినా పరిసరాలకనుగుణ్యంగా ప్రవర్తన మార్చుకోవడం ముఖ్యమనుకుంది. కాలకృత్యాలను తీర్చుకుని, ఒక చిన్న నల్లపూసల హారం మెళ్ళో వేసుకుని, తెల్లచీర, తెల్లజాకెట్టు తొడుక్కొని, నిరాడంబరంగా తయారయింది. బైబిలు గ్రంథం హస్తంలో పదిలపరచుకొని అరుపగ్గు ముల్కు చీర ధరించి కళ్ళజోడు పెట్టుకుని గాంభీర్యం అభినయిస్తూ వక్రంగా నవ్వింది మరియమ్మ తన్ను అనుసరించమని. ఇద్దరూ రిక్షా ఎక్కారు. అబిడ్ రోడ్డులోని క్రైస్తవ ఆలయంముందు ఆగింది రిక్షా. చర్చి ప్రాకారంలోని మొక్కలతో ప్రమద్య బాట మానవుడి పరిసరాలలోని పాపభూయిష్ట వాతావరణాన్ని ఛేదిస్తూ దైవసన్నిధికి ఆహ్వానించే మార్గంలా అగుపించింది. దగ్గరిని కోణాకార గోపురాలు ఆకాశంనుంచి దైవశక్తిని అందుకుంటున్నట్లున్నాయి.

దైవాన్ని నమ్మి ఆయన రక్షణపొందమనే సూక్తులు చర్చిగోడలమీద వ్రాయబడియున్నాయి. ఏసుక్రీస్తు వధ్యశిల చిహ్నం నిగనిగలాడుతూ దక్షిణాన గోడకు వ్రేలాడుతోంది. హాలుఎదురుగా ఉన్న వేదికమీద ఎర్రరంగు కర్టెను గాలికి కొద్దిగా ఊగుతూ అందమైన బెల్ గ్రౌండు ఏర్పడింది.

ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఒక తెల్లటి ఆజానుబాహుడైన వ్యక్తి పొడుగాటి గడ్డంతో, కళ్ళజోడుతో తెల్లటి పొడుగుగౌనులో చేతిలో బైబిలు గ్రంథం పుచ్చుకొని వేదిక ఎక్కాడు. అతన్ని మరోయిద్దరు అనుసరించారు. బైబిలు తీసి వ్యక్తి శీలాన్ని పటుత్వంగా నిర్మించుకోవలసిన అగత్యం గురించి ఇంగ్లీషులో ఉపన్యసించాడు. మరొకతను తెలుగులో అనువాదం చేశాడు. ఇంకొకరు హార్మోనియం వాయిస్తూ ఏసుప్రభువుమీద గీతాలు ఆలపించారు. ప్రార్థనామందిరంలోని ప్రేక్షకులంతా మోకాళ్ళమీద ఒరిగి ఏసుప్రభువుకు జీవితాలు అంకితంచేస్తున్నట్లు వినమ్రశిరస్కులయ్యారు.

ప్రార్థనల అనంతరం మరియమ్మను కొందరు నవనాగరిక స్త్రీలు పలకరించారు. తను దూరపుబంధువని రాణిని పరిచయము చేసింది వారందరికీ.

ప్రార్థనలపద్ధతి అంతా విచిత్రంగా ఉంది రాణికి. అలవాటులేని ఆ పద్ధతులను ఇతరులు తన్ను అనుమానించకుండా జాగ్రత్తగా అవలంబించి మరియమ్మతో కలిసి చర్చిబైటకు వచ్చేసింది రాణి.

మధ్యాహ్నం మరియమ్మ ఒంటరిగా నగరంలోకి వెళ్ళి సాయంత్రం నాలుగంటలకు తిరిగి వచ్చేసింది మనస్సులో ఏదో నిగూఢంగా దాచుకుని బాధపడుతున్నట్లు ఆమె వదనంలో స్పష్టంగా అగుపించింది రాణికి. విజయ ఆనాడుకూడ యింటికి రాకపోవడం రాణికికూడ చాల ఆశ్చర్యం కలిగించింది.

సాయంత్రం రావు ఒక్కడే ఖులాసాగా వచ్చాడు. విజయను గురించి ముందు ప్రస్తావించి తర్వాత రాణితో ఖులాసాగా కబుర్లు చెప్పి, చివరకు మరియమ్మను ఒప్పించి రాణితో సినిమాకు బయలుదేరాడు రావు. ఉద్యోగం ఇప్పించిన రావుతో కొంత స్నేహంచేసి కృతజ్ఞత చూపడం తన విద్యుక్తధర్మం అనుకుంది రాణి.

నాలుగుఫర్లాంగులు నడిచి సినిమాలో ప్రవేశించారు. వదిలివేసిన భర్తను అన్వేషించుకుంటూ గ్రామం విడిచి గ్రామంలో అగుడుపెట్టి బాధలు అనుభవించి, సంఘం గుప్పిన రసలు ఎదుర్కొని చివరకు సుఖాంతమైన ఒక యువతి గాథ. మధురమైన పాటలతో, అందమైన దృశ్యాలతో, అలరించే హాస్యంతో సినిమా రక్తిమంతంగానే ఉంది. సినిమా మధ్యలో యథోచితమైన మర్యాదలు, కాఫీ అందిస్తూ రాణికి జరిపాడు రావు. పట్టలేని నవ్వు వచ్చే పరిస్థితులు నెపంగా రాణి శరీరానికి సన్నిహితంగా జరిగిన రావును ప్రవర్తనద్వారానే రాణి మందలించింది. సినిమా పూర్తయాక విడిపోయి మౌనంగానే, ఎవరి యిళ్ళకు వాళ్ళువెళ్ళిపోయారు రాణి, రావు.

మర్నాడు ఆఫీసులోని, గుమస్తా ఉద్యోగంలో ప్రవేశించింది రాణి. ఆఫీసులోని గుమస్తాలంతా ఒక నిమిషం కలం కాగితాలు మేజామీద ఒడిలేసి ఆమెను చూస్తూ తన్మయతలో, పనిమానేసి సమ్మచేసినట్లు కనిపించారు. తిరిగి తేరుకొని, పనులు ప్రారంభించారు. అలసిపోయినప్పుడు ఏదో నెపం పెట్టుకుని రాణిని పలకరించడం మొదలు పెట్టారు గుమస్తాలంతా.

ఆఫీసులోని హెడ్ గుమస్తా రాఘవరావు అతి మర్యాదగా రాణిని పిలిచి ఆమె చెయ్యవలసిన పనులు విపులీకరించి చెప్పాడు. పురుషవాతావరణం మధ్య ఒక అందమైన స్త్రీ పనిచేసేటప్పుడు వచ్చే ఆకస్మిక సాధకబాధకాలు ఒక సినిమాలా చిత్రించి, ఏ కష్టంలోనైనా సరే తన్ను అన్నగారిలా నమ్ముకుని తగిన సహాయం పొంది బాగుపడమని హితబోధచేశాడు రాఘవరావు. ఎత్తుపళ్ళతో, నల్లని సన్నని ముఖంతో, మాసిన బట్టలతో, పీల్చే సిగరెట్టు వాసనతో అసహ్యాకరంగా కనిపించినా రాఘవరావు హృదయంలో స్త్రీలపట్ల సానుభూతి, దయ నిండి ఉన్నట్లు తెలుసుకొని రాణి సంతోషించింది.

> **తెలివి**
>
> 'రామూ చాలా తెలివైన వాడు' అన్నాడొకడు.
>
> 'నీ మొహం ఉత్త దద్దమ్మరా బయటికి కలా కనిపిస్తాడంతే —' అన్నాడు మరొకడు.
>
> 'నీ బొంద. మరి తెలివంటే అదేగా' అని తిరిగి అన్నాడు మొదటి అతను.

మధ్యాహ్నం ఫలహారసమయానికి ఆఫీసులోని ఉద్యోగులందరి దగ్గర నుంచి తనతో కలిసి భోజనం చెయ్యవలసిందని ఒకేసారి ఆహ్వానాలు వచ్చాయి అందరి ఆహ్వానాలు ఒక్కేసారి స్వీకరించడం అసంభవం కనుక ఒంటరిగానే తాను ఫలహారం చెయ్యడం సముచితమని నిర్ణయించుకుంది రాణి. మధ్యలో రావు నరుసు ఏదో పనియిస్తూ పలుకుతూ నవ్వినా, అమాయకంగా, పని తెలుసుకుని ఆసక్తి ముఖంతో ముభావంగా మాటాడి, తన పనిలో నిమగ్నమైపోయేది రాణి.


సాయంత్రం గుమస్తాలందరూ ఆఫీసు బయటికి వచ్చేస్తూ ఆమె ఎక్కడ నివసిస్తున్నది ఏ విధంగా ఆఫీసుకు రాగలుగుతున్నదీ మొదలైన విషయాలు సమగ్రంగా తెలుసుకొని అప్పుల్లా అభినయించారు. రాఘవరావు ఆమెకు ఏ విధమైన అపాయం గుమస్తాల ద్వారా రాకుండా చెయ్యాలని ఆమెను అనుసరించి బస్సు ఎక్కించి, సంతృప్తితో తలవంచుకుని గృహోన్ముఖుడయాడు.

రాణి సాయంత్రం యింటికి రాగానే మరియమ్మ శోకంతో ఏకాంతంగా మంచంమీద పడుకొని ఉంది. రాణిని చూసి మరీ వెక్కి వెక్కి ఏడ్చింది. ఆఫీసులోని తన అనుభవాలు సరదాగా మరియమ్మకు చెబుదామని తహతహలాడుతూ వచ్చిన రాణికి ఆపరిస్థితి నిరాశ కలిగించినా, నిజం తెలుసుకోవాలనే ఆసక్తితో మరియమ్మను పలకరించింది.

"విజయ నన్ను విడిచి వెళ్ళిపోయింది!" పాలిపోయిన ముఖాన్ని తలగడలో దాచుకుంది మరియమ్మ ఏడుస్తూ.

రాణి ఆశ్చర్యంతో నిశ్చబ్దురాలైంది ఒక నిముషం కారణ మడిగింది.

"ఏమో....ఎందుకు వెళ్ళిపోయిందో.... ఎవరితోనో విజయ నిన్న బొంబాయి రైలు ఎక్కడం ఆమె స్నేహితులు చూసి చెప్పారు. ఎంతో కాలంనుంచి ఆప్యాయంగా పెంచి పెద్ద చేసినందుకు చివరకు ఈవిధంగా కృతజ్ఞత చూపింది...వాడున్న మమకారం



అన్వేషణ

దానికెలా ఉంటుంది?" మరియమ్మ మరిచంటి పిల్లలా ఏడ్పు హెచ్చించింది.

మరియమ్మ మాటల్లో విజయ కన్న కూతురు కాదేమోనని అనుమానం స్ఫురించింది రాణికి. అయినా తానంతట తాను ఆ విషయంలోని రహస్యం అడగడం అనుచితమని ఊరుకుంది రాణి.

'ఇంతకాలం యీ ముసలిదాని జీవితం ఎలాగో గడిచిపోయింది...ఇంక నాకు దిక్కెవరు...?" జుట్టు విరబోసుకొని తలమీద చెయ్యి వేసికొని శోకం దీర్ఘాలుగా మార్చింది మరియమ్మ.

మరియమ్మ పరిస్థితి ఒక విధంగా సానుభూతి కలిగిస్తూన్నా మరొక విధంగా హాస్యాస్పదంగా కూడా ఉంది. వచ్చే నవ్వు ఆపుకుంటూ, వదనం తీవ్రంగా మార్చింది రాణి.

'నేను ఉన్నాకదమ్మా...ఏదో ఉద్యోగం దొరికింది. ఇద్దరం బ్రతకలేకపోతామా...!" రాణి ఊరడించింది.

"అవుననుకో...నువ్వు మంచిదానవుకనుక అలా అన్నావు...లేకపోతే యీ ముసలితనంలో నాగతి ఏమయ్యేది?...ముక్కు కళ్లు కొంగుతో తుడుచుకుని మరియమ్మ శోకాన్ని బలవంతంగా స్తంభింపచేసుకొని రాణిని దగ్గరకు తీసుకొని ఆప్యాయంగా ఒళ్ళు నిమిరి "ఇక నుంచి నిన్నే నాకూతురుగా నమ్ముకుంటున్నాను!" అంటూ అనుమానంతో, బాధతో కృత్రిమ నవ్వుతో విచిత్రంగా రాణివైపు చూసింది మరియమ్మ.


ఆ సన్నివేశానికి మించి మరే విషయం విజయగురించి రాణికి చెప్పలేదు మరియమ్మ. కాని ఏదో నిజం తనదగ్గరనుంచి దాస్తోందని మాత్రం రాణి గ్రహించ కలిగింది.

కుర్చీలో వార్తాపత్రిక పడి ఉంది. ఆఫీసు దుస్తులు మార్చుకొని, విరామంగా కుర్చీలో కూర్చొని వార్తాపత్రిక చదివింది రాణి... "పార్కులో హత్య!" వార్త రాణిని ఆశ్చర్యంలో ముంచింది...చదివింది...ఏదో స్త్రీ శవం మూసీనది పార్కుఒడ్డు చెట్లతోపులో కనిపించిందనీ, ఆశవం ఎవరిదో నిర్ణయించలేక పోలీసులు విచారణ జరుపుతున్నారని...వార్తాపత్రిక చదువుతున్న రాణివైపు భయంగా మరియమ్మ ఒకనిమిషం చూసి, వార్తాపత్రిక చేతుల్లోంచి లాక్కొని ఆఫీసు విషయాల ప్రసక్తి కదిపింది మరియమ్మ.

భోజనానంతరం మౌనంగా మరియమ్మ, రాణి విడివిడిగా మంచాలమీద పడుకున్నారు.

(47- వ పేజీ చూడండి)

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!



ఎందు చేతననగా: ఒకసారి తోముకుంటేనే
కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి, దుర్వాసన పోగొడుతుంది.

భోజనం చెయ్యగానే కాల్గేటును ఉపయోగించి బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగిపోతుందనీ, దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమనీ, శాస్త్రీయ పరిశోధన వల్ల ఋజువైంది. అంతేకాదు. నోటినుంచి దుర్వాసన వచ్చేవారు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణమిస్తుందనికూడా ఋజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇవి ఋజువైనవి.


కాల్గేట్‌నుంచి నురనురమంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి లోపలికంటా చొచ్చుకువెళ్ళి, అక్కడ కుళ్ళి పోయి ఉండే ఆహార పదార్థాల నలుసులను బయటికి గిలా వేస్తుంది పళ్ళు చాలా చెడి పోడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ నలుసులే.

కాల్గేట్‌తో పళ్ళు తోముకోవడమంటే పిల్లలకు చాలా సరదా; ఎందుకంటే దానినుంచి వచ్చి చాలా సేపు ఉండే పిప్పరమెంటు వాసనంటే వాళ్ళు చెవి కోసుకుంటారు.

మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి ....ఒక డబ్బా కొన్ని నెలలు వస్తుంది.

కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే.

- ✓ దంతక్షయం కాదు
- ✓ దుర్వాసన ఉండదు
- ✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి



తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం....ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

DCG. 29OT T



నల్లతోలు

సి. రామచంద్రరావు

బోయ్ విశాలమయిన డ్రాయింగ్ రూమ్‌లో ప్రవేశించి అణకువగా ఒక పక్కన నుంచున్నాడు. టీ ముగించి మెత్తని సోఫాలో మునిగిపోయి బి. బి. సి. రేడియో ప్రసారం వింటున్న పేట్ రావ్ "ఏం కావాలి?" అన్నట్టు అతనివైపు చూశాడు. ఆక్స్‌ఫర్డ్‌లో గడువుకునే రోజుల్లో స్నేహితులు ప్రతాపరావుని పేట్ అని ఇంగ్లీషు సంప్రదాయంలో పిలిచేవారు. ఇండియా వచ్చింతరవాత అది పేట్ రావ్ అయింది.

"మాస్టర్, బాత్ రెడీ," అన్నాడు బోయ్. పడకగదికి అన్చికటిన స్నానాలగదికి వెళ్ళడానికి పేట్ రావ్ లేచాడు. అప్పుడే ఇస్త్రీ చేసిన డిన్నర్ జాకెట్ పక్కమీద పరిచి ఉంది. డ్రెస్సింగ్ టేబిల్ పక్కనున్న సోఫాకి ముందు పాలిష్ చేసిన నల్లజోళ్ళు, వాటిమీద నలుపురంగు సాక్సు ఉన్నాయి. సోఫా చేతిమీద డ్రెస్ సూటుతో వేసుకునే చొక్కా చేతులకి బంగారపు కఫ్ లింక్స్ తగిలించి వేళ్ళాడుతూంది. టేబిల్ మీద నల్లటి 'బౌ టై' ఉంది.

"బోయ్," రౌద్రంగా అరిచాడు పేట్ రావ్.

బోయ్ పరిగెత్తుకుని వచ్చాడు.

"తెల్ల షార్క్‌స్కిన్ కోటు ఎందుకు తీశావ్?" అన్నాడు పేట్ రావ్.

ఒక్క నిముషం బోయ్ తటపటాయించాడు.

"మాస్టర్ పోయినసారి నల్ల డి. జె. వేసుకున్నారు," అన్నాడు.

"పరవాలేదు. ఇప్పుడూ అదే వేసుకుంటాను," పేట్ రావ్ అన్నాడు.

"నిజానికి బోయ్ తప్పుకాదు," అనుకున్నాడు మనసులో ఒకపార్టీకి నల్ల డిన్నర్ జాకెట్ వేసుకుంటే, తరవాత దానికి తెల్ల డి. జె. తీసి ఉంచమని తనే ఆదేశించాడు. అయితే ఈ పార్టీ ప్రత్యేకమైంది. బోయ్‌కి చెప్పడం మర్చిపోయాడు. అయినా అప్పుడప్పుడు ఆ మాత్రం కోప్పడ్డంలో తప్పులేదు. లేకపోతే వాడు మితిమీరి పోతాడు.

బోయ్‌కీ. పేట్ రావ్‌కీ మధ్యఉన్న అనుబంధాన్ని నిర్వచించడం కష్టం పేట్ రావ్‌కి బోయ్ అంటే అపరిమితమైన అభిమానం. బోయ్ తెలుగువాడే, పేరు లోవరాజు ఎన్నో ఏళ్ళు దొరలకింద పనిచేసి బోయ్ అన్న పేరు గడించుకున్నాడు. పదిహేనేళ్ళక్రితం హంటర్ దొర రిటైరై ఇండియానుంచి ఇంగ్లండు వెళ్ళిపోతూ పేట్ రావ్‌కి బోయ్‌ని సిఫార్సు చేశాడు.

"పరవాలేదు, పనికొస్తాడు. ఇంగ్లీషు బాగా అర్థం అవుతుంది. కొంచెం మాట్లాడగలడు కూడా. అయితే, నీ విస్కీ ఒక కంట కనిపెడుతుండు, పేట్" అని నవ్వాడు హంటర్.

ఇంగ్లీషు మాట్లాడగలిగి విస్కీమీద మక్కువ ఉండి దొరల ప్రశంస పొందగలిగిన బోయ్‌కి వెంటనే ఉద్యోగం ఇవ్వడానికి నిశ్చయించుకున్నాడు పేట్ రావ్. తను చూపించిన ఆదరణకీ, నమ్మకానికీ అనుగుణంగా బోయ్ ప్రతి విషయంలోనూ సమర్థుడనిపించుకొన్నాడు. మాస్టర్ పొద్దున్న మేడమీగది విడిచి, తన గదిలోకి వచ్చినప్పటినుంచి. ఆఫీసుకి పోయే వరకూ అన్ని అవసరాలూ బోయ్ చూస్తాడు. మాస్టరు నైట్ గౌన్, పైజమాలు విప్పడం దగ్గరనుంచి, తలకి నూనె, ఆఫీసుబట్టలు వేసుకోడం వరకూ, ప్రతి విషయంలోనూ సాయపడతాడు. మాస్టర్ బ్రేక్‌ఫాస్ట్‌కి ఏం తింటాడో వంటవాడికి చెబుతాడు. మాస్టర్‌కి ఎన్ని గంటలకి కారు తయారుగా ఉండాలో డ్రైవరికి చెబుతాడు. బోయ్ లేకుండా ఒక్క రోజు కూడా తనకి గడవదేమోననిపిస్తుంది పేట్ రావ్‌కి అప్పుడప్పుడు. కాని ఆ తలపుని ఆట్టేసేపు నిలవనిచ్చేవాడు కాదు. లేక ఏమైపోతాడు? తనేంలోటు చేస్తున్నాడనీ? ఎప్పుడైనా పరుషంగా మాట్లాడినా, మనసులో కోపం ఉండదు. పైకి కఠినంగా కనుపించకపోతే చనువుతీసుకోవడానికి ప్రయత్నిస్తాడు.

బోయ్‌కి కూడా మాస్టర్ అంటే భయమూ, భక్తీ. ఇంకా దొరలకింద పని చేస్తున్నట్టే అనిపిస్తుంది అంటాడు స్నేహితుల్తో. మాస్టరుకి దొరల అలవాట్లన్నీ ఉన్నాయి డబ్బుకి వెనకా ముందూ చూసుకోడు. అడపా తడపా గసురుతూ ఉంటాడు. గసరకుండా మాస్టరేమిటి? కోపం లేని మాస్టరుకి శీవీ, ఈవి కూడా ఉండదనే వాడు మెకెంజీ దొరదగ్గిర పనిచేసిన వీరయ్య. మెకెంజీ దొరది మెత్తని స్వభావం. పల్లెత్తు మాట ఎవర్నీ అనడు. అన్నీ లెక్క ప్రకారం చూసుకునేవాడు. పనివాళ్ళకి పైన ఏమీ దొరికేది కాదు. తక్కిన దొరల్లాగ ఈయనకూడా తాగి రెండు చివాట్లు పెట్టి తరువాత రెండు బుడ్లూ, డబ్బూ పారెయ్యడా అని తన దగ్గర వాపోయేవాడు ఆయన బేరర్.

"నేనుతప్ప ఈవాళ పార్టీకి వచ్చే వాళ్ళంతా తెల్లవాళ్ళే."

నల్ల డి. జే. వేసుకోడానికి ప్రత్యేక కారణం వివరించడానికి ప్రయత్నించాడు పేట్ రావ్. ఇటువంటి విషయాలు చెప్పేటప్పుడు బోయ్ ఎంతో సన్నిహితుడనిపించేది. పేరుపెట్టి పిలవాలనిపించేది. ఏళ్ళతరబడి అలవాటుపడ్డ సంస్కారం—ఇండియాలో పనిచేసిన ఇంగ్లీషువాళ్ళ సంస్కారం—అడ్డు వచ్చేది. అప్పుడు బోయ్ అని పిలిచినా, గొంతు మెత్తబడేది, మార్దవం ఆవరించేది.

"ఇప్పుడిప్పుడు కొందరు తెల్లకోటూ, నల్లలాగూ వేసుకుని డాన్సులకీ, ఈవినింగ్ పార్టీలకీ వెడుతున్నారుకాని స్వచ్ఛమైన బ్రిటిషర్ దాన్ని డి. జె. కిందలెక్క కట్టడు," అన్నాడు.

బోయ్ ముగ్ధుడై వింటున్నాడు. ఇది కొత్త విజ్ఞానం. రేపు స్నేహితుల్తో కబుర్లలో దొర్లించవచ్చు.

"ఇక్కడ ఉక్క భరించడానికి కొంత తేలిగ్గా ఉంటుందనీ, ఇండియన్ పార్టీలకి వేసుకుని వెళ్ళినా పరవాలేదనీ తెల్లదిక్కూడా

పుట్టించాను," తప్పును సమర్థించుకొంటున్న వాడిలాగా చెప్పాడు పేట్ రావ్.

బోయ్ షార్క్‌స్కిన్ కోటుతీసి వార్డ్ రోబ్‌లో తగిలించి వికూనాగుడ్డతో కుట్టిన నల్ల డి. జె. కోటు బయటికి తీశాడు. దాని బరువుకింద ఈ వేసంగిలో నాలుగయిదు గంటలు మగ్గవలసిందే. మనసుని అదుపులో పెట్టుకుని పేట్ రావ్ స్నానానికి వెళ్ళాడు.

తొట్టిలో మూడువంతులు వేడినీళ్ళు పట్టి ఉంచాడు బోయ్. నీళ్ళల్లో చెయ్యిముంచి వేడిచూసుకొని తృప్తిగా తొట్టిలోకి దిగాడు పేట్ రావ్. కాళ్ళ కదలికవల్ల నీళ్లు చేసే చిన్న శబ్దం తప్ప అంతా ప్రశాంతంగా ఉంది. లేత ఆకు పచ్చ చలువరాయితో కట్టిన స్నానాలగది తెల్లని నీళ్ళ తొట్టిలో మనోహరంగా ప్రతిబింబిస్తూంది. సబ్బూ, స్పాంజ్ పెట్టడానికి ఒక చివర తొట్టికే అడ్డంగా వేసిన బల్ల మీదనుంచి సిగరెట్ తీసుకుని వెలిగించాడు. శరీరం బయటా, లోపలా వెచ్చగా సుఖంగా ఉంది. అతని ఆలోచనలు రాత్రి కాక్ టైల్ పార్టీ మీదికి పోయాయి.


మిస్టర్ అండ్ మిసెస్ సూవర్, రగ్గర్ ఫుట్ బాల్ పోటీల్లో గెలిచిన క్లబ్బుజట్టుకి రాత్రి ఏడూ, పదకొండు గంటలమధ్య క్లబ్ బ్రిడ్జిరూమ్‌లో కాక్ టైల్ పార్టీ ఇస్తున్నారు. అతిథుల్లో తనొక్కడే ఇండియన్. రగ్గర్ జట్టులో ఇండియన్ లేనేలేడు. క్లబ్బులో ఇండియన్ మెంబర్లకి ఇది అసంతృప్తి కలిగించింది. తెల్లవాళ్ళంతా కలిసి ఇండియన్లకి చోటులేకుండా చేసేరన్నారు. "చేతకాని కబుర్లు," అనుకున్నాడు పేట్ రావ్. ఈ మధ్య వ్యాపారంలోపడి తనురగ్గర్ విషయం అట్టే పట్టించుకోపోడంవల్ల ఇందులో నిజానిజాలు చెప్పలేడు. కాని, పదహేనేళ్ళ క్రితం-క్లబ్బులో నలుగురైదుగురు ఇండియన్ మెంబర్లకి నిజంగా వ్యక్తిత్వం లేనిరోజుల్లో-తను రగ్గర్ జట్టులో ఉన్నాడు. అప్పటికీ ఇప్పటికీ తెల్లవాళ్ళు మనతో మంచిగా ఉండడానికి ఎంతైనా ప్రయత్నిస్తున్నారు. ఆడే సత్తువ లేకుండా సెలక్షను కమిటీ అంతా బ్రిటిషర్ల పుట్ట అని నిందించడం దేనికి!

"వాళ్ళంటే మనకి అసూయ," అనుకున్నాడు అతను.

వాళ్ళతో మనం తూగలేం. ఎంత అనుకరించినా మనకీ వాళ్ళకీ సామాన్యఅభిరుచులు లేవు పూర్వం, తన కాలంలో, బ్రిటిష్ పరిపాలనలో, విస్కీ బుడ్డిదగ్గరయినా బ్రిటిషరూ, ఇండియనూ ప్రాణమిత్రులయ్యే అవకాశం ఉండేది. ప్రొహిబిషన్ తరువాత అది కూడా లేదు. అయినా, బ్రిటిషర్ మనల్ని దూరంగా ఉంచాలని చూస్తున్నాడనడం నిజం కాదు. సమాజంలో సరయిన స్థానం ఉన్న ఇండియన్‌కి బ్రిటిషరు ప్రాణం పెట్టగలడు. వచ్చిన చిక్కల్లా సంస్కారం సరిపోకుండా పెద్ద ఎత్తుమీద మనసు పెట్టుకుని కూచున్న వాళ్ళకే. అదృష్టవశాత్తూ మంచి ఉద్యోగం సంపాదించి క్లబ్బు మెంబరై కూచున్న ప్రతివాడితోనూ తెల్లవాళ్లు భుజాలు రాసుకుని తిరగాలనడం అన్యాయం.

పేట్ రావ్ సిగరెట్టు అయిపోయి పెదిమలు చుర్రుమన్నాయి. మిగిలిన ముక్కని తొట్టెపక్క గోడలో అతికిఉన్న ఏష్‌ట్రేలో పడేసి, ఎదురుగా కప్‌బోర్డులో ఉన్న టైంపీస్ వైపు చూశాడు. గుడ్ గ్రేషస్! ఏడు అవుతూంది. తొట్టిలో నీళ్లు బయటికి వదిలి, పైన ఉన్న షవర్ విప్పి తొందరగా ఒళ్ళు తుడుచుకుని బయటపడ్డాడు.





పేట్ రావ్ డిన్నర్ జాకెట్ వేసుకుని, నిలువుటద్దంలో చూసుకుని మురిసిపోయాడు. కోటు ఫేసింగ్ తళతళ మెరుస్తోంది. పాంట్ బ్రెయిడింగ్ సున్నితంగా ఉంది. షర్టు కాలరూ, బౌటై, తీర్చిదిద్దినట్టు అమరాయి. గోల్డు ఎలక్ట్రిక్ దీపం వెలుగులో జిగేల్ మంటున్నాయి. తక్కువయిందల్లా, కోటు కాలరుకున్న బటన్ హోల్ లో కార్నేషన్ పువ్వు. ఈ వేడిదేశంలో కార్నేషన్ మొక్కలు మొలవవు. ఏం చెయ్యడం? దానికి బదులు ఎర్ర గులాబీని అలంకరించుకున్నాడు పేట్ రావ్. ఇంకొకసారి అద్దంలో చూసుకుని, తృప్తిగా నవ్వుకుని, పోర్చిలోకి దారి తీశాడు. యూనిఫారంలో డ్రైవరు, జాగ్వార్ కారు వెనకతలుపు తీసి పక్కగా నుంచున్నాడు. పేట్ రావ్ లోపలికి ఎక్కి కూచుని "పోదాం" అన్నాడు. డ్రైవరు తలుపుమూసి తన సీటులో కూచున్నాడు. నల్లని, విలువైన జాగ్వార్ మార్క్ VII తళతళ మెరుస్తూ నిశ్శబ్దంగా చీకటిలోకి జారిపోయింది.

* * *

పేట్ రావ్ వెళ్ళేసరికే బ్రిడ్జిరూమ్ జనంతో కిటకిటలాడుతూ వుంది. చాలామంది డిన్నర్ జాకెట్లలో ఉన్నారు. అయితే పేట్ రావ్ అనుకున్నట్టు అంతా నల్లకోట్లలో లేరు. నల్లపాంట్ మీద తెల్ల జాకెట్లు గదిలో ఇక్కడా అక్కడా కనిపిస్తూనే ఉన్నాయి. లౌంజ్ సూట్లలో వచ్చినవాళ్ళూ, సాదా కోటూ పేంటులవాళ్ళూ కూడా ఉన్నారు. పేట్ రావుకి ఆశ్చర్యం వేసింది. మిస్టర్ స్టూవర్ట్ అతన్ని సాదరంగా ఆహ్వానించి పార్టీకోసం అమర్చిన బార్ దగ్గిరకి తీసుకు వెళ్ళాడు.

"నీ డ్రింక్ ఏమిటి పేట్?" అన్నాడు మిస్టర్ స్టూవర్ట్.

"విస్కీ అండ్ సోడా."

మిస్టర్ స్టూవర్ట్ విస్కీ సోడా గ్లాసులో కలిపి పేట్ రావ్ కి అందిచ్చాడు ఇద్దరూ చేతుల్లో గ్లాసుల్ని పైకి ఎత్తి "చీయర్స్" చెప్పి తాగడానికి ఉపక్రమించారు.

"పేట్, నువ్వు మెక్ ఫర్సన్ని కలుసుకోవాలి. మిస్టర్, మిసెస్ కూడా ఆక్స్ ఫర్డ్ తయారీయే." మిస్టర్ స్టూవర్ట్ పేట్ రావుని ఎనమండుగురి గుంపులోకి తీసుకువెళ్ళి పరిచయం చేశాడు. వాళ్ళు ఏదో మాట్లాడుకుంటున్నారు. పేట్ రావ్ రాక ఒక్కక్షణం కబుర్లని ఆపింది. తిరిగి మాటల్లో పడిపోయారు. అతనికి వాళ్ళ కబుర్లు అంతుపట్టలేదు. కొంతసేపు ఆ గుంపులోనే నుంచుని తనకి తెలిసినవాళ్ళకోసం గదంతా కలయచూశాడు. గదిలో ఆరుగుంపుల మనుష్యులైనా ఉన్నారు. ఒక్కొక్క గుంపులో నలుగురు నుంచి ఆరుగురుదాకా ఉంటారు. అంతా తెల్లవాళ్ళే, వాళ్ళందరిలోనూ తనొక్కడే ఇండియన్ ఉండడం పేట్ రావ్ కి ఎంతో సంతృప్తినిచ్చింది. ప్రతిగుంపులో ఇద్దరుముగ్గురైనా తనకి బాగా తెలిసినవాళ్ళున్నారు. తనని గుర్తించినందుకు చిహ్నంగా కొంచెంనవ్వి తలపంకించారు. వెళ్ళి ఎవరితోనైనా చేరడానికి అతను సందేహించాడు. వాళ్ళు స్వంతవిషయాలు మాట్లాడుకుంటూ ఉండవచ్చు. అటువంటప్పుడు పలకరించడం మర్యాదకాదు.

పేట్ రావ్ చేతిలో విస్కీ అయిపోయింది. ఆకాశంనుంచి ఊడిపడ్డట్టు మిస్టర్ స్టూవర్ట్ వచ్చి అన్నాడు.

"పేట్, గ్లాసు ఇలా ఇయ్యి నింపి తెస్తాను."

కృతజ్ఞతాపూర్వకంగా పేట్ రావ్ నవ్వాడు.

"విస్కీ తెమ్మంటావా, కాక్ టైల్ రుచి చూస్తావా?" అన్నాడు మిస్టర్ స్టూవర్ట్.

"విస్కీ, ప్లీజ్."

విస్కీ గ్లాసు పేట్ రావ్ కి అందిచ్చి, మిస్టర్ స్టూవర్ట్ జనంలో మాయమై పోయాడు. పేట్ రావ్ దృష్టి గదిగోడమీద అతికిన నోటీసుమీదకిపోయింది. "గదిలో పర్మిట్ ఉన్న వాళ్ళుమాత్రమే తాగవచ్చు." అతనికి నవ్వొచ్చింది. పర్మిట్ లేకుండా ఎందరు ఇక్కడ రోజూ తాగడంలేదు? తనకిమాత్రం పర్మిట్ ఉందా? అడిగి చెప్పేవాళ్ళెవరో? క్లబ్బులో బ్రిటిష్ మెంబర్లందరూ ఎప్పుడో ఒకసారి తనిచ్చిన పార్టీల్లో తాగినవాళ్ళే. గవర్నమెంటు లోకంలో తనకికావలసినంత పరపతిఉంది. అసలు తనకి పర్మిట్ లేనిసంగతి ఏకొద్దిమందికోకాని తెలియదు. తెలిసిన నలుగురిమధ్యా అది నవ్వులాట అయిపోయింది. ఆ ప్రసక్తివచ్చినప్పుడు, "పేట్ ని పర్మిట్ అడిగితే ప్రొహిబిషనే ఎత్తించేస్తాడు," అని నవ్వుతారు. తన డాక్టరు మొండిపట్టువల్లకాని పర్మిట్ సంపాదించడం ఏమంత కష్టంకాదు. తనకి గుండెజబ్బు. "ఎక్కువగా తాగడం ప్రారంభిస్తే రెండేళ్ళలో చచ్చిపోతావు," అని చెప్పేడు డాక్టరు. "పోనీ, రెండేళ్ళయినా ఆనందంగా బ్రతుకుతాను, ఇలాగ వందేళ్ళుగడిపి ఏంలాభం?" అని నవ్వాడు తను. "ఈఆటలేం కుదరవు నీకు నేను సర్టిఫికేటు ఇవ్వను, ఇంకే డాక్టరూ ఇవ్వకుండా చూస్తాను," అని ప్రతిజ్ఞచేశాడు డాక్టరు. డాక్టరుకి తనమీదఉన్న అభిమానానికి అతని మనస్సు కృతజ్ఞతతో నిండింది. పేట్ రావ్ కి విస్కీ, బీయర్ల మీద విపరీతమైన మమకారం లేదు. నలుగుర్లో ఉన్నప్పుడు రుచిచూసాడు. అందుకే పర్మిట్ గురించి డాక్టరుతో రాద్ధాంతం చెయ్యలేదు. పర్మిట్ ఉన్నా నాలుగయిదు యూనిట్లు ఎన్నాళ్ళకి సరిపోతుంది? ఒక్క పార్టీ ఇవ్వడానికి కూడా రాదు. తనకి పర్మిట్ అక్కర్లేదు. "ఇంతమందిలో ఒంటరిగా ఆలోచనలో కాలం వెళ్ళబుచ్చేస్తున్నానే" అనిపించింది అతనికి ఒక్కసారిగా. పెళ్ళాం జ్ఞాపకం వచ్చింది. రీటా ఢిల్లీలో ఏంచేస్తుందో? అక్కతో తెల్లవాళ్ళ గురించి వాదిస్తూ ఉంటుంది. రీటా, సుశీ కూడా రెండేళ్ళు తండ్రితో ఇంగ్లండులో గడిపి వచ్చారు ఇద్దరూ పెళ్ళయే వరకూ ఒకే సమాజంలో పెరిగారు. అయినా ఇద్దరి మనః ప్రవృత్తులలోనూ ఎంత భేదం! రీటాకి ఇంగ్లీషు అలవాట్లంటే అభిమానం. సుశీకి గిట్టదు. "రీటా ఇక్కడ ఉంటే బాగుండేది," అనుకున్నాడు. రీటా అంటే బ్రిటిష్ కమ్యూనిటీకి ఎంతో ఆదరం. అందరికీ ఎంతో సహాయంగా ఉంటుంది. ఈవాళ పార్టీలో రీటా ఉంటే అక్కడి వాళ్ళంతా తను చుట్టూ ఉండేవారు. రీటా పంపించిన పచ్చళ్ళకి అభినందనాలు చెప్పేవారూ, ఇండియన్ ఫలహారాలు చేసి పంపమని కోరేవారూ, ఎంబ్రాయిడరీ డిజైన్లు అడిగేవారూ, ఏదో రోజు సాయంత్రం టెన్నిస్ ఆడడానికి ఇంటికి వస్తామని చెప్పేవారూ. పేటిలో తనకున్న ప్రజ్ఞ ప్రదర్శించడం రీటాకి సరదా. వెర్రి అంటుంది సుశీ. "తెల్లవాళ్ళకి ఇన్ని సమర్పించుకుంటున్నావుకదా నువ్వు, వాళ్ళు తిరిగి నీకు ఒక్కటయినా ఇచ్చారా?" అని అడుగుతోంది. ఇవ్వకేం, ఇచ్చారు. కాని రీటా అంతధారాళంగా కాదు. వాళ్ళకి

నర్సు రోగితో:

"డబ్బు లెక్కలవల్ల ఆస్పత్రికి చేరానంటకదూ అన్నారు."

రోగి: (నిట్టూర్పుతో).

"అవునుతల్లీ అవును. పాత బాకీకోసం టైలర్ వస్తుంటే అవతల రోడ్డుమీదికి పోయాను. అటు పాలవాడు కనపడేసరికి ఎటూతోచక కారుకింద పడ్డాను, ఇదీ కథ"

మన వంటలూ వస్తువులూ అయితే కొత్తగాని, మనకి వాళ్ళని కొత్తకాబట్టి. ఇవ్వడానికి ఏముంటి ఉంటుంది? పైగా స్వదేశాన్ని వదలి ఆరు వేల మైళ్ళపైగా ప్రయాణం చేసి, ఇటువంటి దేశంలో పని చెయ్యడానికి ఒప్పుకున్నది ఆర్జించే డబ్బు దుబారా చెయ్యడానికి కాదు. ఇక్కడి తెల్లవాళ్ళు జాగ్రత్తగా డబ్బు కూడబెట్టుకుని, కొంత కాలానికి శాశ్వతంగా ఇంగ్లండు వెళ్ళిపోడానికి తహతహలాడతారు. దాంట్లో తప్పేముంది?

ఒంటరిగా సంచో సెంగల్ల పేట్ రావ్ తలలో అన్ని విధాలైన ఆలోచనలూ తిరుగాడుతున్నాయి. ఒకమూల కుర్రకారు — రగ్గర్ ఆటగాళ్ళు-తుమిగూడి కేరింతలు కొడుతూ, అల్లరి చేస్తున్నారు. వాళ్ళంతా రీటా చుట్టూ తిరుగాడుతూ ఉండవలసింది. “ఈ ఆకతాయి వెధవలంతా హాకు ఉన్నట్టు నీతో డాన్సు చెయ్యడానికి, తగువులాడుకుంటుంటే నవ్వుతూ ఊరుకుంటావేం?” అని రీటాని అడిగింది సుశీ ఒకసారి క్లబ్బులో డాన్సుకి వచ్చినప్పుడు. ఆనాటి సుశీ ప్రశ్న తిరుమ అతని స్మృతిపథంలో చిన్న తుఫాను లేవదీస్తుంది. పెళ్ళికాని ఇంగ్లీషు కుర్రకారుకి సరదాగా ఉండే ఆడవాళ్ళని చూస్తే మతిపోయేమాట నిజమే. వాళ్ళకి ఈ ప్రాంతల్లో కబుర్లాడుకోడానికి కూడా ఆడపిల్లలు దొరకరు. ఇంక రీటా వంటి అందమైంది, చమత్కారమైంది తటస్థపడితే చెప్పాలా? అయితే రీటా తెలివైంది. వాళ్లందరినీ అదుపులో పెట్టగల సమర్థురాలు. “బ్రిటిష్ కమ్యూనిటిలో నా కున్న స్థానం రీటావల్ల కాదుగదా?” భయంకరమైన తలపు వచ్చిందతనికి. వెంటనే మరిచిపోడానికి ప్రయత్నించాడు. ఇంటికి వెళ్లిపోవాలనిపించింది. కాని ఇంకా ఒక్కరూ కదలడం ప్రారంభించలేదు. నీరసంగా ఒక మూలచేరి కొంచెం, కొంచెం విస్కీ చప్పరించడం మొదలుపెట్టాడు.

* * *

పార్టీ శ్రుతి నిముష నిముషానికీ హెచ్చుతూంది. కొంతసేపటి క్రితం మందరస్థాయిలో సాగుతున్న కబుర్లు, నవ్వుల్లోకీ, అరుపుల్లోకీ దిగాయి. బల్లమీద సీసాల్లో విస్కీ, బీయర్, రమ్, షెర్రీ అతి వేగంగా హరించుకు పోతున్నాయి. కుర్రకారు కోలాహలం గరిష్ఠప్రమాణం అందుకుంది. పాటలు పాడేవాళ్లు, ఆటలు ఆడేవాళ్లు, చిలిపికజ్జాలు పెట్టుకునేవాళ్లు, గ్లాసులు బద్దలు కొట్టేవాళ్లు, యుక్తాయుక్త విచక్షణ జ్ఞానం అంతరించినట్టు ప్రవర్తించేవాళ్లు. పార్టీలో కొందరు పెద్దలు ఏవగించుకున్నారు. కాని చెయ్యగలిగిందేమీ లేకపోయింది. ఇక్కడ ఉన్న బ్రిటిష్‌వాళ్లని

★ నల్లతోలు ★

వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. వాళ్లలో ఈ నృరకొరుని మినహాయించివేస్తే మిగిలేదెవరు? పార్టీలూ, ఉత్సాహం కావాలంటే ఉన్న నలుగురూ కూడవలసిందే. ఈ విర్యల్ని చూసీచూడనట్లు మసలవలసిందే. మరీ విసిగించుకున్న కొందరు—భార్యలతో వచ్చినవాళ్లు—ఏదో సాకు చెప్పి ముందు వెళ్లిపోయారు. తక్కిన పెద్దలు ఆ పెద్ద బ్రిడ్జి రూమ్‌లో ఒకమూల ఒత్తిగిల్లి కబుర్లలో పడిపోయారు.

ఇంకో ప్రక్కన బ్రిటిష్ యువకులు లేని ఆనందం అనుభవిస్తున్నామని తమని తాము నమ్మించుకోడానికి, ఒకళ్లనొకళ్లు ప్రోత్సహించుకుంటున్నారు. ఎవరు ఎక్కువ విస్కీ తాగగలరో పందెం కడుతున్నారు. ఒక్క గుటకలో గ్లాసుడు పానీయం ఖాళీ చెయ్యగలిగినవాడిని ముందుకు రమ్మంటున్నారు. విస్కీ, బీయర్ కలిపి తాగగల మొనగాడు ఉన్నాడా అని సవాల్ చేస్తున్నారు. ఈ పరీక్షల్లో గెలిచినవాళ్లని భుజాలమీద ఎక్కించుకుని విజయగీతాలాలపిస్తున్నారు. ఆనాటి సాయంత్రం రగ్గర్ ఫుట్‌బాల్ పోటీలో అగ్రస్థాయి ఆట ఆడిన డంకన్‌హార్వీని తమాషాగా దుయ్యబడుతున్నారు. "ఇన్ని ఫ్రీకిక్స్‌ని గోలులోకి తన్నేవే, ఈ విస్కీబుడ్డిని తన్నగలవా?" అని అతన్ని రెచ్చగొట్టారు. "ఓ, తప్పకుండా." మత్తులో అరమూసుకుపోతున్న కళ్ళు నులుముకుంటూ తల ఎగరేశాడు డంకన్. "దటీస్ ది స్టఫ్, డంకన్." అందరూ చప్పట్లు కొట్టారు. డంకన్ హార్వీ విస్కీబుడ్డిని కాలిజోడుతో గోడకి తన్ని ముక్కముక్కలుగా చేసేశాడు. దూరంగా ఉన్న పెద్దలు మెడలు తిక్కించి ఏమిటా శబ్దం అన్నట్లు చూశారు. గుంపులో ఏం జరిగిందీ అంతుపట్టలేదు. మళ్ళీ విస్కీ గ్లాసుల్లో లీనమైపోయారు.

అకస్మాత్తుగా ఒక యువకుడికి ఇంత గోల పనికిరాదనిపించింది.

"మనం అనాగరికంగా ప్రవర్తిస్తున్నాం" అన్నాడు.

"షటప్" అని గుంపు అరిచింది.

ఆ యువకుడు ఊరుకోలేదు. పక్కనున్న బల్లమీద ఎక్కి అరిచాడు.

"లేడీస్ అండ్ జెంటిల్‌మన్—"

"లేడీస్ లేరు" అని తక్కినవాళ్ళు గోల చేశారు.

"లేడీస్ కావాలి, లేడీస్ కావాలి;" అందరూ అంటున్నారు. ఒక నిముషం ఊరుకొని మళ్ళీ ఆ యువకుడు మొదలుపెట్టాడు:

"మనం చెప్పలేనంత అనాగరికంగా ప్రవర్తిస్తున్నాం—"

"బూఁ...బూఁ..." అని గొంతుకలు హేళన చేశాయి. యువకుడు మళ్ళీ అంటున్నాడు.

"ఈ అల్లరి మాని మనం ప్రపంచ నాగరికతలో ప్రముఖస్థానం వహించిన బ్రిటిష్ యువకుల్లాగా ప్రవర్తించాలి."

"ప్రముఖస్థానం కాదు, అగ్రస్థానం," అతనిమాటల్ని వాళ్ళు సరిదిద్దారు.

"సరే అగ్రస్థానం, ఇప్పుడు మీరు చెయ్యవలసిందేమిటంటే బల్లల చుట్టూ ఉన్న కుర్చీలమీద అల్లరి చెయ్యకుండా కూచోండి."

"బల్లలేవు, కుర్చీలేవు."

ఆ యువకుడు నవ్వేశాడు. అందరూ నవ్వేశారు.

"లేకపోవడం ఏమిటి? ఇది శెవాయ్ హోటలు. అర్థం అయిందా. ప్రపంచంలోకల్లా గొప్ప హోటలు."

"ఊఁ," అన్నారు అందరూ.

"అంతా బల్ల చుట్టూ కూచోండి. ఇలాగ;" అతను బల్లమీదనుంచి కిందకి దూకి, అక్కడ కుర్చీలూ బల్లలూ ఊహించి గాలిలో కూర్చున్నాడు.

"బాగుంది, బాగుంది," అన్నారు అంతా.

"నేను బేరర్‌ని. శెవాయ్‌లో బేరరంటే మాటలుకాదు, ఏమనుకున్నారో. అక్కడ టేబిల్ దొరకడమే కష్టం, కుదురుగా కూచోకపోతే పంపించేస్తాను."

"సరే."

"ఎర్ర తివాసీలతో నిండిన లాంజ్, దానిమీద ఖరీదైన తోలుతో కుర్చీలు, సరంబీలో అతుక్కుపోయిన లైట్లనుంచి వచ్చే మెత్తని వెలుగు, సన్నని సంగీతం—"

"ఉబ్బెత్తు వక్షాలని ఊపుతూ నాట్యం చేసే పిల్లమాట ఏమిటి?" అని ఒకగొంతు అరిచింది.

> **చచ్చు తెలివి**
>
> "చచ్చుతెలివిఅంటే ఏమిటో చెప్పలేను కాని దానికో ఉదాహరణ ఇవ్వమంటే ఇస్తాను."
>
> 'వేరే ఇహ ఇవ్వక్కర్లా, చాలుచాలు.'

"పిచ్చివాగుడు వాగకు. శెవాయ్ మొహం ఎప్పుడైనా చూశావా నువ్వు? చీప్ నైట్ క్లబ్బనుకుంటున్నావా? ఇక్కడ అటువంటి వేషాలేవీ పనికిరావు."

"నాకదంతా తెలియదు. పెద్ద రొమ్ములూ, సన్నటి నడుమూ, బ్లాండ్ జుట్టూ ఉన్న అందగత్తె నాట్యం కావాలి," అని లేచిందా గొంతు.

అందరూ గొల్లుమని నవ్వారు. ఒకతను లేచి, "సరే, నేను నాట్యం చేస్తాను," అన్నాడు. "నాకు రొమ్ములు లేవు, ఈ రెండు సీసాలనీ చొక్కా కింద పెట్టుకుంటే సరిపోతుందా?" అని కోటువిప్పి దూరంగా పారేశాడు. అందరూ సంతోషంగా అరిచారు.

"ఇది లాభంలేదు. బర్లెస్క్ కావాలి," అన్నాడు ఇంకొకడు.

"ఔను," అందరూ ఒప్పుకున్నారు.

ఇంగ్లండు విడిచిపెట్టి ఎన్నో ఏళ్లుగా ఇండియాలోనే ఉండిపోయిన బ్రిటిష్ యువకులందరికీ ఒక్కసారి ఇంటిమీదకి మనసుపోయింది. మూగబాధ వాళ్లని క్రుంగదీసింది. లండన్, హైడ్‌పార్క్, బిగ్ బెన్, నెంబర్ టెన్ డౌనింగ్ స్ట్రీట్, నైట్‌క్లబ్స్, బర్లెస్క్, పబ్స్, సినిమాలు, ఆడపిల్లలు,—చక్కటి ఆడపిల్లలు, శనివారం సాయంత్రం ఆఫీసులు మూసేసిన తరవాత సినిమాలకీ, నాటకాలకి, పార్కులకీ ఎక్కడికి పడితే అక్కడికి తనతోడా విహారాలకి వచ్చే ఆడపిల్లలు!—తరువాత ఇల్లు, తల్లి, తండ్రీ, అక్కలు, చెల్లెళ్లు. ఆ అనుభవాల మోహాల్లో తియ్యనిబాధ వాళ్లని ఆవరించింది. వాళ్ల కోలాహలంలో మాతృదేశంమీద మమత, వాళ్ల ఉత్సాహంలో దీనత్వం, వాళ్ల నవ్వుల్లో శోకపుచాలు మిళితమైఉన్నాయి.

"సరే, అదంతా తర్వాత. ముందు మీరంతా కూర్చోండి, నేను షాంపైన్‌తో మీ గ్లాసులు నింపుతాను," అన్నాడు మొదటి యువకుడు.

"నేనుకూడా నీకు సహాయం చేస్తాను" అని డంకన్ హార్వీ లేచాడు.

ఇద్దరూ జేబురుమాళ్లు పైకి తీసి, బల్లమీద ఉన్న వైన్‌బుడ్లకి చుట్టి ఊహాకుర్చీల్లో కూర్చున్న యువకులకి ఉత్తుత్తి షాంపైన్ కొంచెం కొంచెం విగులుస్తున్నారు. అకస్మాత్తుగా డంకన్ హార్వీ కళ్లు ఎడంగా కూర్చున్న పీటర్ రావ్ మీదకి పోయాయి.

"ఇక్కడికి నల్లవాడెలావచ్చాడు?" అని అరిచాడు. అందరి మొహాలూ పీటర్ రావ్ వైపు తిరిగాయి. అతనికి ఏం చెయ్యాలో తెలియలేదు. డంకన్ హార్వీ బుడ్డి చేతులో పట్టుకుని అసహ్యం ఉట్టిపడే కళ్లతో పీటర్ రావ్‌ని సమీపించాడు.

(62-వ పేజీ చూడండి)

నక్షత్ర ఫలితాలు

[12-8-59 మొదలు 18-8-59 వరకు]

గ్రహస్థితి.

కే			
	తే 17 దీని రవి సింహములో ప్రవేశించును.		ర బు
	తుల, వృశ్చిక, ధనుర్మకర కుంభములలో చంద్రుడు.		శు కు
శ	గు		రా

* అశ్విని [చూ, చే, చో, లా] *

ఈవారము మీకు యోగదాయకముగా ఉంటుంది. ఆశించిన సొమ్ము చేతికి వస్తుంది. నూతన కార్యములు ప్రారంభిస్తారు కోర్టు దావాలలో అనుకూలత ఉంటుంది. సంసేత గోష్ఠి జరిపి విషయాలు తెలుసుకుంటారు. వారమంతా శుభయోగములున్నా కొంత ఆందోళనగా వుంటుంది. ధనలాభము, పుత్రుల అభివృద్ధి కార్యసిద్ధి 12 న అధిక ఖర్చులు. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలు కాలము.

* భరణి [లీ, లూ, లే, లో] *

ఈవారము వినోదాలలో పాల్గొనుట, దధిక్షీర మధుర పదార్థయుక్త భోజనము, రజితపాత్రలలో భుజించుట, తలచిన కార్యములలో జయము, నీటిమీద ప్రయాణము, తెల్లని వస్త్రములు కొనుట మొదలగు యోగములు కలుగుతవి ప్రత్తి, దూది, నూలు, బట్టలు, వెండి, బియ్యము, ద్రవపదార్థముల క్రయవిక్రయములలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు మేలు కాలము. వారాంతమున అధిక ఆందోళన.

* కృత్తిక [అ, ఈ, ఊ, ఏ]

ఈవారము ధనధాన్యాభివృద్ధి, పశువృద్ధి, కృషిమూలముగా లాభము, వివాహాది శుభకార్యములలో పాల్గొనుట, ఇష్టవస్తు లాభము, పరోపకారమువల్ల కీర్తివంటి రాజయోగములు కలుగును. విద్యార్థులు బాగా చదువుకుంటారు. విలువగల వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు గిట్టింపులాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము, స్త్రీలతోనూ, ఆప్తులతోనూ విందు, వినోదము, 15 న కుటుంబ కలహము.

* రోహిణి [ఓ, వా, వీ, వూ] *

ఈవారము మీకు రాబడితక్కువ. కార్యభారము ఎక్కువ. గృహావసరములు తీరక కలతలు ఆరోగ్యము చెడుచున్న సూచనలు కనపడగానే ఔషధ చికిత్సపొందడమే కాకుండా గ్రహరాజైన రవికి శాంతి చేయించడము మేలు. ఉద్యోగస్తులకు కొత్త పను

బి. నరసింగరావు

స్థలు, వర్తకులకు ఆందోళన. 16,17 పిత్రు వర్గ సహాయము. కార్యలాభము. ప్రయాణము. 12 న రాజకీయవాదులకు ఆందోళన, అధిక ఖర్చులు. 14 న అనారోగ్యము.

* మృగశిర [వే, వో, కా, కీ] *

ఈవారము మీకు మొదట్లో నిరాశగా వున్నా, మిత్ర సహాయమువల్ల కార్యలాభము పొందుతారు. ధనలోపమువల్ల ఆందోళన. ఉద్యోగస్తులకు బదిలీ అయ్యే సూచనలు. ఆప్తుల ఆరోగ్యము ఆందోళన కలిగిస్తుంది వారములో అవయోగములున్నా మిత్ర సహాయము, కార్యసిద్ధి, విదేశీయుల పరిచయము, విచిత్రవస్తు సంపాదనవంటి శుభయోగములు కూడా వుంటాయి

* ఆరుద్ర [కూ, ఘ, ఙ, ఛ] *

ఈవారము మీకు మిశ్రమ యోగము, కార్యాచరణలో ఆటంకములు కలుగుతాయి మీ బుద్ధిబలము ఉపయోగించి ప్రయత్నించినా కార్యసిద్ధి వుండదు. చేతికి వచ్చే డబ్బు అవసరాలకు సరిపోక ఇబ్బందిచే అశాంతిగా వుంటుంది. దూరముంగున్న ఆత్మీయులకు అనారోగ్యముగా వుందని తెలిసి మథనపడతారు. అయినను దైవానుగ్రహముచే అన్నీ సరిపడతాయనే మనోధైర్యముతో వుంటారు. ఉద్యోగస్తులకు అస్థిమితము వర్తకులకు ఆందోళన నిలకడలేని స్థితి, ప్రయాణము. 16, 17 నష్టద్రవ్యలాభము. పుణ్యక్షేత్రసంచారము దేవతాదర్శనము. వింతలను చూచుట 12 న ఆరోగ్య చింత.

* పునర్వసు [కే, కో, హా, హీ] *

ఈ వారము అనుకున్నట్లుగా డబ్బు చేతికి రాక పోవుటచేతను అధిక ఖర్చులు చేతను అశాంతి కలుగుతుంది. కోర్టు వ్యవహారములు కొంతవరకూ అనుకూలిస్తవి. ఉద్యోగస్తులకు అధికారుల తొందరలు, వర్తకులకు అశాంతి. భార్యకు ఆరోగ్యము బాగుండదు. వ్యవహారముల పరిష్కారములో గుప్తస్త్రీలతో వివాదము. 16, 17 ధనలాభము. 12 న కార్యభారము త్రిప్పట, వివాదములు. భార్యకు ఆరోగ్యభంగము. 18 న కార్యసిద్ధి.

* పుష్యమి [హూ, హే, హో, డా] *

తలపుమించిన పనులు మీగవేసుకొని కార్యసాధన అవనప్పటికీ నిరుత్సాహపడక పట్టుదలతో ప్రయత్నించి తుదకు ఫలప్రాప్తి పొందుతారు. సోదర సహాయము కొంత అనుకూలత కలిగిస్తుంది. ఉద్యోగస్తులకు అధికారుల మురుకుమాటలచే మనోవ్యధ కలుగుతుంది అవసరాలు తీరనందున ఇంట్లో అశాంతి. ప్రమాదమువల్ల గాయములు కలుగవచ్చును. రసాయనిక పదార్థములు, ఎరువుల వ్యాపారస్తులకు గనుల యజమానులకు

ఈవారపు ధరలు:

నూలు, బట్టలు — మార్పు లేదు.
నూనెదినుసులు:— తగ్గుదలలో వుండును.
ఆహారధాన్యములు : — మార్పు లేదు.
బెల్లము, పంచదార, చింతపండు:— నిలకడగా వుండును.
పప్పుదినుసులు :— స్వల్పముగా పెరుగును.
వెండి, బంగారము:— కొద్ది తేడాలో వుండును.

అనుకూలవృష్టి కలుగును.

జన్మనక్షత్రమును బట్టిగాని, జన్మ నక్షత్రము తెలియనివారు నామనక్షత్రము (వారివారి పేర్ల ననుసరించి పేరు మొదటి యక్షరము)ను బట్టిగాని ఫలితాలు తెలుసుకోనునది. కృష్ణుడను పేరుగలవారు మృగశిరానక్షత్రమును, వ్యాఘ్రనను పేరుగలవారు స్వాతియును, శ్రీనగుడను పేరుగలవారు చిత్తయును, క్షేత్రపాలకుడను పేరుగలవారు హస్తయును, భీముడు, భైరవుడు అనే పేర్లకు పూర్వాషాఢయును చూచుకోనునది.

★ నక్షత్రఫలితాలు ★

లాభము. 12 న ప్రమాద సూచన. 14, 15 న కార్యభారము, ఆటంకములు. 16 న సోదర సహాయము, కార్యలాభము.

* ఆశ్లేష [డీ, డూ, డే, డో] *

ఈ వారము మీకు యోగదాయకము. బంధు సహాయము, అధికారుల సహాయము కలుగుటచేతను ఆంకటములు గడిచి కార్య లాభము పొందుతారు. ఆదాయము వృద్ధి అవుతుంది. కవులు నూతన రచనలు చేస్తారు. బంధువుల క్షేమవార్త తెలిసి సంతోషిస్తారు. విద్యార్థులు వుత్సాహముగా కొత్త విషయా లను నేర్చుకుంటారు. గణితశాస్త్రజ్ఞులకు, కవులకు, శిల్పులకు చిత్రకారులకు, నటనటు లకు మేలుకాలము.

* మఖ [మా, మీ, మూ, మే.]

ఈ వారము మీకు మంచిభాగ్యయోగము. అనుకున్న డబ్బు చేతికి వస్తుంది. ఇబ్బందులు తీరుతాయి. దావాలలో గెలుపు పొందు తారు. పిలల బాగుకొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విజ్ఞానాభివృద్ధి కలుగుతుంది. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది. న్యాయసాన వుద్యోగస్తులకు, న్యాయవాదు లకు, పండితులకు ఉపాధ్యాయులకు మేలు కాలము.

* పూర్వఫల్గుణి (పుబ్బ) *
[మో, టా, టీ, టూ,]

ఈ వారము మీకు యోగదాయకము. ధన యోగం వుంటుంది. సంగీతసభలు, కవితా గోష్ఠివంటి వినోదాలలో పాల్గొని మృష్టాన్న భోజనము వెండిపాత్రలలో చేస్తారు. శుభ కార్యలలో పాల్గొంటారు నూలు, బటలు, బియ్యము, వెండి వర్తకులకు లాభము. విద్యా ర్థులు ఉత్సాహముగా చదువుకుంటారు. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీ నటులకు మేలుగా వుంటుంది.

* ఉత్తరఫల్గుణి (ఉత్తర) *
(టే, టో, పా, పీ)

ఈవారము యోగదాయకముగా వుంటుంది. అసంపూర్తిగావుండి పోయిన పనులు లాభ కరముగా ముగుస్తవి. శుభ పుణ్య కార్యా లలో పాల్గొంటారు. నూతన గృహనిర్మాణ మునకు ప్రయత్నిస్తారు. ఉద్యోగస్తులకు హోదా పెరుగుతుంది. వర్తకులకు విలువగల వస్తువుల క్రయ విక్రయములలో ఎక్కువ లాభము. వారమంతా శుభయోగముతో కూడి యున్నా కుటుంబకలహముచే ఆందోళన కలుగుతుంది. వారాంతమున కుటుంబము, మిత్రులతో విందు వినోదము.

* హస్త [పూ, ష, ణ, ఠ] *

ఈవారము రాబడి తక్కువ. కార్యభారం ఎక్కువ. గృహావసరములు తీరక స్పర్థలు వస్తవి. అనారోగ్య సూచనలు కనపడగానే ఔషధ చికిత్స పొందడము, రవికి శాంతి చేయడము మంచిది. వుద్యోగస్తులకు కొత్త సమస్యలు. వర్తకులకు ఆందోళన. విద్యార్థు లకు చదువు సరిగా సాగదు. వార మంతా భయాందోళనలతో కూడి వున్నా పితృ వర్గమునుండి సహాయము, కార్య లాభము, కలుగుతవి.

చిత్త [పే, పో, రా, రి]

ఈవారము మొదట్లో నిరాశగా ఉన్నా మిత్ర సహాయమువల్ల ఆందోళన తీరుతుంది. ఇంట్లో ఉన్న వారి అనారోగ్యము వల్ల ఆందోళన కలుగుతుంది. ఉద్యోగస్తులకు స్వల్ప అనుకూలత. వర్తకులకు వారాంతమున లాభము వారమంతా వుద్రేకముతో వుంటుంది. విదేశీయుల పరిచయము. అ పురూప వస్తు సంపాదనలు కలుగుతవి. 12 న అధిక ఖర్చులు, 14 మనోవ్యథ.

* స్వాతి [రూ, రే, రో, తా]*

ఈ వారము ఆశించిన సహాయము లభిం చక, అవసరములు తీరక, ఆందోళన కలుగు తుంది. అయినప్పటికి దైవానుగ్రహమువల్ల కష్టములు గడిచి కార్యసిద్ధి పొందుతారు. ఉద్యోగస్తులకు అధికారుల అనాదరణ, వర్త కులకు చాంచల్యము. పుణ్యపురుషుల సాంగ త్యమువల్ల మనోవికాసము కలుగుతుంది. వారమంతా అశాంతిగావున్నా నష్టద్రవ్య లాభము పొందుతారు. 14 న అధిక ఖర్చులు

* విశాఖ [తీ, తూ, తే, తో] *

ఈ వారము అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. ఇచ్చిపుచ్చుకు నేపట్ల వివాదములు వచ్చి మనోవ్యథ కలుగుతుంది. కోర్టు వ్యవ హారములు అనుకూలించినా అమితఖర్చులవల్ల ఆ సంతోషముండదు. భార్యకు అనారోగ్యం కలిగే సూచన లున్నవి. మినుములు, కొర్రలు, రాగులు, ఉప్పు, నువ్వులు, నూనె వ్యాపారస్తులకు లాభయోగము. ఇతరజాతుల వల్ల గౌరవము కలుగుతుంది. 12 న బంధు వుల రాక, అధిక ఖర్చులు.

* అనూరాధ [నా, నీ, నూ, నే] *

ఈ వారము ఎంత ప్రయత్నించినా యత్నకార్యాలకు ఆటంకములు కలుగు తూనే వుంటాయి. అయినప్పటికీ పట్టుదల వల్ల కార్యలాభము పొందుతారు. సోదర సహాయమువల్ల ఒడిదుడుకులు సద్దుమ

టాయి. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్త వల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, లోహ, ఖనిజ వ్యాపారస్తులకు, భూస్వాములకు కష్టముతో కూడిన లాభము. పోలీసుశాఖ ఉద్యోగస్తులకు మేలు కాలము. 15 న ప్రయాణ సూచన.

*** జ్యేష్ఠ [నో, యా, యీ, యూ,] ***

ఈ వారము మీకు యోగదాయకము. ప్రయత్నించిన పనులు నెరవేరుతవి. లాభము కలుగుతుంది. ఈశాన్యదిక్కునుండి క్షేమ సమాచారము తెలుస్తుంది. శుభకార్యములలో పాల్గొంటారు. బంధుదర్శనము గణిత జ్యోతిషశాస్త్ర చర్చలు జరుగుతాయి. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, ఇత్తడి, కంచు వర్తకులకు లాభము. కవులకు, శిల్పులకు, నటీనటులకు మేలుకాలము. 15 న అధిక ఖర్చులు.

*** మూల [యే, యో, బా, బీ] ***

ఈ వారము మీకు శుభయోగము. ఆశించిన సొమ్ము చేతికి వస్తుంది. ఇంట్లో శుభ కార్యాలు జరుగుతవి. పుణ్యకార్యాచరణ ప్రభుత్వ సన్మానము, వైద్యజ్యోతిషశాస్త్రములవంటి ప్రసంగాలు జరుగుతవి. విద్యార్థులు నూతనాశలు నేర్చుకుంటారు. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలుగా ఉన్నా కొంత ఆందోళన కూడా వుంటుంది. పిల్లల అభివృద్ధికి కొన్ని ఏర్పాట్లు చేస్తారు.

పూర్వాషాఢ [బూ, ధ, భా, డా]

ఈవారము మీరు తలపెట్టిన కార్యములలో జయము పొందుతారు వెండి పాత్రలలో మృష్టాన్న భోజనము బంధుమిత్రులతో చేస్తారు. వినోదములలో పాల్గొంటారు. విద్యార్థులకు చదువు ఉత్సాహముగా సాగుతుంది ప్రత్తి, దూది, నూలు, బట్టలు, వెండి, బియ్యము, ద్రవపదార్థ జనితవస్తువుల క్రయ విక్రయములలో వర్తకులకు లాభదాయకము. కవులకు, గాయకులకు నటీనటులకు మేలుకాలము. 12 న అధిక ఖర్చులు.

ఉత్తరాషాఢ [బే, బో, జా, జీ]

ఈవారము మీకు యోగప్రదము. ధన ధాన్యవృద్ధి కలుగుతుంది. వివాహాది శుభ కార్యాలలో పాల్గొంటారు. ఇష్ట వస్తు లాభము. పరోపకారమువల్ల కీర్తి కలుగుతుంది. విద్యార్థులకు చాలా చురుకుగా చదువు సాగుతుంది. ఖరీదైన వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులు అమిత లాభము పొందుతారు. వాహనయోగములు కలుగును. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. 15 న కుటుంబ కలహము.

*** శ్రవణము [జూ, జే, జో, ఖా] ***

ఈ వారము కార్యభారము ఎక్కువ. వింత మాటలు వినుట, పరాక్రమమువల్ల ఘనత ప్రయాణము, ధనలాభము వుండును. అకాల భోజనమువల్ల అనారోగ్య సూచనలు కనపడగానే జాగ్రత్తపడుట మంచిది. ఉద్యోగస్తులకు స్వల్ప అనుకూలత. విద్యార్థులకు సరిగా చదువు సాగదు. రాజకీయవాదులకు వారమంతా అలజడితోపాటు అనుకూలత. 12 న అనారోగ్యము.

*** ధనిష్ఠ [గా, గీ, గూ, గే] ***

ఈ వారము తలపెట్టిన పనులు నెరవేరవు. ఆలస్యము కలుగుతుంది. వర్తకులకు లాభము తక్కువ. ఆత్మీయుల ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులకు వనపర్వత ప్రాంతములకు బదిలీఅయ్యే సూచన లున్నవి. రహస్యములను కనిపెట్టుటకు నియోగించబడుతారు. వారమంతా చికాకుగానున్నా వారాంతమున మిత్రసహాయము, విదేశీయుల పరిచయము, కార్యసిద్ధి జరుగును.

శతభిషం [గో, సా, సి, సూ]

ఈ వారము ధనాభావము ఎక్కువ. ఎవరి సహాయమువల్ల కార్యసాధన చేదామనుకుంటారో వారివల్లనే ఆటంకములు కలుగుతవి. అయినను దైవబలంవల్ల క్రమేణా కార్యానుకూలత అవుతుంది. ఇంట్లోవారి ఆరోగ్యము బాగుండదు. ఉద్యోగస్తులకు ఒత్తిడి, వర్తకులకు నిరాశ విద్యార్థులకు మంచిరోజులు కావు. వారమంతా ఆందోళనఉన్నా సాధుసజ్జన సాంగత్యము, పుణ్యక్షేత్ర సంచారము, దేవతాదర్శనము వింతలను చూచుట, నష్టద్రవ్యలాభము కలుగుతవి.

*** పూర్వాభాద్ర [సే, సో, దా, దీ] ***

ఈ వారము అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. యత్నకార్యములు శ్రమాధిక్యముతో ఫలిస్తవి. కోర్టుదావాలు అనుకూలిస్తవి. పరోపకారానికి యత్నపడి సాగక నిందలు పొందుతారు. భార్య ఆరోగ్యము సరిగా యుండదు. ఇచ్చి పుచ్చుకునేపట్ల వివాదములు ఉద్యోగస్తులకు అధికారుల ఒత్తిడి ఉన్నా తోటి వారి సహకారము లభిస్తుంది. వర్తకులకు వారమంతా నిరాశ. వారాంతమున మేలు. విద్యార్థులకు చదువు బాగా సాగదు.

ఉత్తరాభాద్ర [దూ, శం, ఝా, థా]

ఈవారము ఎన్ని అవాంతరములువచ్చినా పట్టుదలతో ప్రయత్నించి కార్యలాభం పొందుతారు. ఆశించిన ధనం సమయానికి అందక అప్పుచేస్తారు ఆత్మీయులవల్ల నిందల పాలవుతారు, దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, భూస్వాములకు, ఇంజనీరింగు శాఖ ఉద్యోగస్తులకు, రంగులు లోహపు సామానుల వ్యాపారస్తులకు కష్టముతో కూడిన లాభము, 14 న ప్రమాదభయం.

*** రేవతి [దే, దో, చా, చీ] ***

ఈవారము మీకు యోగప్రదము. బంధువుల సహాయముతోను, అధికారుల సహాయముతోను ఫలము పొందుతారు. ఆదాయము వృద్ధి అవుతుంది. వైద్యజ్యోతిష శాస్త్రప్రసంగాలు చేస్తారు. ఈశాన్యదిక్కునుండి క్షేమము తెలుస్తుంది. విద్యార్థులకు మంచికాలము. కవులకు, శిల్పులకు, గణిత శాస్త్రజ్ఞులకు, నటీనటులకు యోగకాలము 16, 17, 18 తేదీలలో ధనలాభము, కార్యసిద్ధి.

★

సినిమా

★ బొంబాయి లేఖ ★

తృప్తిగలవాడున్న చోటుకు వెళ్ళేందుకు దరిద్రం వెనకాడుతుంది. ప్రశ్నించినా తెలియదు, దిగులు ధైర్యంమీద ఎప్పుడూ సిరిసంపదలతో గా దూకుతున్నా సుఖాలు వచ్చిపడవు కిషోర్ కుమార్ ఉన్న చోటుకు పదికోసులు అటూ ఇటూ దిగుళ్లు దిగాకులూ నిలవలేవు. కిషోర్ని చాలామంది హుషార్ కుమార్ అంటారు. ఎప్పుడూ గంతులు వేస్తూ ఆడుతూ పాడుతూ కథల్లో హీరోలా ఖులాసాగా బేఖాతరీగా ఉంటాడు కిషోర్. ఒకొక్కసారి ఎదటివాళ్లని ఏడిపించే పరస్థితి తెంచేసి నవ్విస్తాడు. ఒసారి ఒక కొత్త చిత్రానికి షూటింగ్ ఆరంభిస్తూ ఉండగా కిషోర్ తుమ్మాడు. ఆనందంతో చాటంత మొహం చేసుకుని ఫోటోగ్రాఫరుకి పోజిస్తున్న ప్రొడ్యూసరు వదనారవిందం తక్షణం నయా పైసా సైజుకి చిన్నబోయింది. అదిచూసి కిషోర్ కి హుషారుకలిగి "సాబ్! నేను తుమ్మడం చాలా మంచిదండి. దానికేంగాని అసలు ప్రొడ్యూసరు మీరు మీరుగనక తక్షణం పన్నెండుసార్లు తుమ్మకపోతే ఈ పిక్చరు హిట్టుకాదు" అన్నాడు.

ప్రొడ్యూసరు అరవై వాద్యాల ఆర్కెస్ట్రాలా దుఃఖపడ్డాడు. అలాటి అపశకునపు మాటలు ఎవరికైనా చిరాకేస్తాయిగదా.

అంతా నవ్వేశారు. ప్రొడ్యూసరు నవ్వలేదు పైపెచ్చు, పది మెలోడ్రామా చిత్రాలలో హీరోయినులూ, కారెక్టరాక్టర్లూ కలిసి ప్రదర్శించే నిస్సహాయ భావాలన్నీ ఏక కాలంలో ఏకవదనంలో ప్రదర్శించ ప్రయత్నించి ఘనవిజయం సాధించాడు. అంతా ఆయనని అభినందించి, ఇది మృదువైన సంగతి నవ్వి ఎందుకేనా మంచిదిగదా అని, కాస్తనకైనం రెండు కొబ్బరినార ముక్కలూ తెప్పించి వాటిసహాయసహకారాలతో ప్రేక్షకుల శుభాకాంక్షలతో మొత్తం పన్నెండుసార్లూ తుమ్మేసి, అప్పుడు కొబ్బరికాయకొట్టి పని కానిమ్మన్నాడు!

ఇదీ కిషోర్ కుమార్ తరహా. గతవారం, 'అప్నా హాథ్ జగన్నాథ్' సెట్ మీద, ఇలాటి కిషోర్, కంటనీరు పెట్టుకుని గుండెలు తరుక్కుపోయే తరహా సన్నివేశంలో పాల్గొనవలసి వచ్చింది సహానటి సయీదా ఖాన్.

ఆ రెండు నిముషాలూ ప్రేక్షకులంతా వీరి పాత్రలలో లీనమైపోయారు షాట్ అయిపోయింది. మిగతా వాళ్ళు కోలుకోలేదుగాని కిషోర్ మట్టుకు ఉత్సాహంగా ఒక క్షణంలో రాకెండ్రోల్ డాన్సులోకి విజృంభించాడు! అంత హఠాత్తుగా ఒక 'మూడ్' లోంచి ఇంకో 'మూడ్'లోకి దూకగలగడం అద్భుతమైనదిగానే అనిపిస్తుంది.

అయితే ఇలా దూకేముందు కొందరు అసలు ఒక మూడ్ లోకి నిజంగా ప్రవేశించగలుగుతారా అన్నదే విచారణీయాంశం.

'అప్నా హాథ్ జగన్నాథ్' దర్శకుడు మోహన్ సైగల్, కిశోర్ కుమార్ ఇందులో చాలా బాగా నటిస్తున్నాడన్నారు. రషెస్ చూసిన వారికి కూడా అలాగే తోచింది. ఈ పాత్రలో కిషోర్ను తప్ప అన్యులను ఊహించుకోవడం కష్టం అనిపించింది.

చంద్రికా పిక్చర్స్ వారి "శ్రీ కృష్ణరాయభారం"లో కర్ణుడుగా గుమ్మడి, సుయోధనుడుగా రాజనాల



నూతన్ ప్రధానం

ఇటీవలే తారా పథానికెక్కి ప్రకాశించడం మొదలుపెట్టిన నూతన్ సమర్థ్ త్వరలోనే వివాహం చేసుకుని తెరనుండి వైదొలగుతుందని పుకార్లు షికార్లు తిరుగుతున్నాయి. వరుడు భారత నౌకాదళంలో ఉద్యోగి లెఫ్టినెంట్ కమాండర్ బాల్ అనే యువకుడట. వివాహానికి ప్రధానం జులై 25 న న్యూఢిల్లీలో జరిగిందట.

పెళ్ళి చేసుకున్నా, సినీరంగంనుండి ఈమె వెళ్ళిపోదని కొందరు అంటున్నారు గాని, రక్షణశాఖ నియమ నిబంధనల ప్రకారం అయితే ఆఫీసర్ల భార్యలు విడిగా ఉద్యోగాలు, ముఖ్యంగా సినిమావంటి వినోద కార్యక్రమ రంగాలలో పాత్రలు నిర్వహించడానికి పనుపాయాలు ఉన్నట్టు కనబడదు.

నూతన్, అచిరకాలంలో సినిమా ప్రేక్షకులందరి అభిమానాన్ని సంపాదించుకున్న నటి. భారతీయ చిత్ర రంగంలో ఆరోగ్యం అంగసౌష్ఠవం సమృద్ధిగా వున్న తార. ఆమె ఇంకా పది చిత్రాలలో నటించగా చూడాలని సినిమా తీసేవారూ చూసేవారూ కూడా అభిలషిస్తారు. అందువల్ల ఆ అమ్మాయిని పెళ్ళిచేసుకుంటున్నందుకు లెఫ్టినెంట్ కర్నల్ బాల్ ఎంత సంతోషిస్తారో సినీ ప్రేక్షకులు అంత దిగులు పడతారు.

అయితే, ఆమె వెనకనే వస్తున్న నూతన నూతన్ (శోభన సమర్థ్ ద్వితీయ పుత్రిక) తనూజ, నూతన్ స్థానాన్ని భర్తీ చేస్తుందని ఆశించవచ్చు.

పుత్రోదయం

నర్గీస్ (సునీల్) దత్ జులై 29 న, బొంబాయిలోని ఒక నర్సింగ్ హోంలో కుమారుణ్ణి ప్రసవించింది. సునీల్ ఆ వార్త వినగానే, ఎదిగిన పసిపిల్లాడిలా ఆనందంలో గంతులువేసి, మిత్రులకు టెలిఫోన్లు చేసి, అందరికీ మిఠాయి పంచిపెట్టాడు. నామకరణం అవీ పైవారం జరుగుతాయి.

రెండు చంద్రబింబాలు

"రాజేంద్రకిషన్‌లాంటి అద్భుతమైన శాస్త్రిని నేనెక్కడా చూడలేదు," అన్నాడు సంగీత దర్శకుడు చిత్రగుప్త. రాజేంద్రకిషన్‌ని కొన్ని సమయాలలో చూసినవాళ్లు, ప్రేమకొద్దీ కోతిపిల్లాడు అంటారు. అతని చేష్టలవల్ల చిత్రగుప్త మోహమాటంకొద్దీ శాస్త్రి అన్నాడు.

గతవారం ఇతనూ, అతనూ ఎ.వి.ఎం వారి కొత్త హిందీచిత్రానికి పదిరోజుల్లో మూడుపాటలు తయారుచేయాలని తలపెట్టి బెంగుళూరులో మకాం వేశారు. ఎ.వి.ఎం. చిత్రాల దర్శకులు కృష్ణన్, పంజాలిద్దరూ వీరివెంట వున్నారు.



రౌతూపిక్చర్స్‌వారి "నిత్యకళ్యాణం పచ్చతోరణం"లో కృష్ణకుమారి, చలం

"నేను ట్యూన్‌లు ఆలోచిస్తున్నాను. కృష్ణన్ పంజాలు కథలో ఏపాట ఎక్కడెలా పెట్టాలీ అని వాదించుకుంటున్నారు. రాజేంద్రకిషన్ అంతర్ఖేద్యంగానూ బుద్ధిగానూ నిద్రపోతున్నాడు. నిద్రపట్టని తీరిక వేళలలో భోజనం మొదలయినవి ఆరగిస్తూ (ఇతనికి భోజనం కన్న 'మొదలైనవే' ఎక్కువ ఇష్టం) మధ్య మధ్య గుర్రప్పందాలకు వెళ్ళివస్తూ పాటీసురించిన వారలూ, భార్యలూ శ్రద్ధగా పరిశీలిస్తూ కాలక్షేపం చేస్తూ వచ్చాడు." అంటూ తమ దశదిన దైనందినీయాన్ని వివరించాడు చిత్రగుప్త.

గడువు తీరిపోయింది. ఆ సోజున అందరికీ మిగతా అర్జెంటుపనులు గుర్తుకొచ్చాయి. అందరూ బయలుదేరి పోవాలని తొందర పడుతున్నారు. రాజేంద్రకిషన్ అంతవరకు అక్షరమ్ముక్క రాయకపోయినా వెళ్ళాలి వెళ్ళాలంటూ గంతులు వేస్తున్నాడు. 8 గంటలకి విమానానికి టిక్కెట్లు కొనేశారు. రెండున్నరఅయింది. రాజేంద్రకిషన్ తాల పాట ఆపి రేసులభార్యు అవతలపెట్టి పొమ్మా పద్ధకారా అన్నాడు.

మూడుగంటలకి అందరూ విమానంలో కూర్చున్నారు. మూడూ అయినందుకు రాజేంద్రకిషన్ మూడు నలిగిపోయిన కాగితాలుతీసి చిత్రగుప్త చేతులో పెట్టి సుప్పిట మూసేసి కిటికీలోంచి బయటకు చూస్తూ కూర్చున్నాడు.

"తీరా చూస్తే ఆ నలిగిపోయిన మూడు కాగితాలమీద మూడు పాటలూ రాసి ఉన్నాయి. విశేషం ఏమిటంటే మూడూ అద్భుతంగా ఉన్నాయి. ఈ మనిషి ఎంత ఘనుడూ! మహాంహా..ం రెండు..ర తిరు

● అక్కినేని నాగేశ్వరరావు

బొంబాయిలేఖ

కాశా, మాటకి విమానం ఎక్కేలోగానూ ఎప్పుడో మాటా ఒక్కసారి రాసిపెట్టాడు, పదిరోజుల్నించీ అతను వేస్తున్న గంతులూ, చేస్తున్న అల్లరీ అంతా ఈ పదినిముషాల పనికోసమే అన్నమాట!" అన్నాడు చిత్రగుప్త.

ఆ మాడిటిలో ఓ పాటను ప్రత్యేకం మెచ్చుకున్నాడు చిత్రగుప్త. అది రెండు చంద్రబింబాల గురించినది ఒకటి మబ్బు తెరమరుగున ఉండి వెలుగుతున్నది; బింబం రెండోది హీరో ఎదట సిగ్గుతెర మరుగున మెత్తగా వెలుగుతున్నదిను

* * *

రెండు కాల్ షీట్‌లు వరసగా పనిచేసి హైరాన్ పడిపోయినవాడిలా, అలసిన ముఖంతో, చెదరినజుట్టుతో, చికాకుగా, ముమ్మూర్తులా ఫీలింగ్ డైరెక్టరు ఆయిల్ పెయింటింగులా కనిపించాడు దర్శకుడు మహేష్ కౌల్.

"రెండు కాల్ షీట్‌లు పనిచేశారా ఏవిటి?"

"అబ్బే కాదండి ఇక మొదలెట్టవలసిఉంది. కృత్యాద్యవస్థ" అన్నాడాయన నవ్వుట నభి నమస్కరించి.

"ఆయన కొత్తచిత్రం 'ప్యార్ కి ప్యాస్' (అనుపమ్ చిత్ర) షూటింగ్ ఆరోజునే ఆరంభించట రంగుల్లో తీస్తున్నారు. అయినా రంగుకు కావలసిన హంగులన్నీ పక్కింటికీ కూడా సిద్ధపడినందువల్ల ఇలా అయిపోయాడుట

ఈ చిత్రానికి కథ ముఖ్ రాంశర్మ ప్రైవేట్ లిమిటెడ్. కథకు ప్రాతిపదిక లోకంమీద ప్రతిజీవి ప్రేమకోసం తహతహలాడుతాడన్న ముగ్గూహ.

రాణీరూప్‌మతి

విడుదలఅయిన చోట్లల్లా జనం విశేషంగా చెప్పుకుంటున్న చిత్రం 'రాణీ రూప్‌మతి' ('రవికళాచిత్ర') గతవారం ఇక్కడ, సూపర్, లోటస్ సినిమాలలో విడుదలఅయింది. కథ సుప్రసిద్ధమైన 'మాల్వా' ప్రేమాయణం. ఇలాటి మంచికథలను, ప్రసిద్ధమైనవాటినీ చలనచిత్రం తీస్తే అది రాణించి డబ్బుగడించడానికి ఎన్ని అవకాశాలుంటాయో, దెబ్బతిని చెడిపోవడానికీ అన్ని సదుపాయాలూ ఉంటాయి ఈ చిత్రాన్ని రూపొందించిన ఎస్ ఎన్ త్రిపాఠీ ఈ దృష్ట్యా ప్రత్యేకం అభినందనీయుడు ఆయన ఇందులో నాలుగు భూమికలు నిర్వహించాడు చలనచిత్రకథన, విధాన నిర్ణాయకుడు, సంభాషణల రచయిత, సంగీత రచయిత, దర్శకుడు నాలుగింటినీ సమర్థంగా నడుపుకొచ్చినవాడు మరొక్కటి (తెరమీద వేషం) కూడా వేస్తే బాగుండేదనిపించింది ఈయన లోగడ రామభక్త హనుమాన్‌లో హనుమంతుడిపాత్రను నటించాడు.

'రాణీ రూప్‌మతి' ఆదినుండి అంతంవరకూ పట్టుసడలకుండా రక్తికడుతూ నడిచింది. కాబోయే 'ప్రేమికుడు' బాజ్ బహాదుర్ గురువుదగ్గర సంగీతం అభ్యసించడంతో చిత్రం శ్రుతిమధురంగా, శ్రోత్రపర్వంగా ఆరంభమవుతుంది. మిగతాభాగం అంతా కూడా ఒక తీయనిపాటలా సాగిపోతుంది. బాజ్ బహదూర్‌గా భరత్ భూషణ్, రూప్‌మతిగా నిరూపరాయ్ మనం ఆశించేటంత నిండుగానూ నటించారు. ఈ తరహా పాత్రలలో అనుభవం, ఒకవిధంగా ప్రావీణ్యం గడించిన భరత్ అప్రయత్నంగా దాన్ని నిర్వహించాడు. అక్బర్ చక్రవర్తిగా అమర్‌నాథ్, నాగరుబోతు దుష్టుడుగా ఉల్హాస్ బాగా నటించారు బి. ఎం. వ్యాస్ ఏతిమిరాలని ఉత్సాహపడ్డాడుగాని బలవంతుడు త్రిపాఠీ ఆయనను నివారించినట్టు కనిపిస్తుంది త్రిపాఠీ ప్రజ్ఞ ఎక్కువగా కనిపించేది సంగీతంలోనే చిత్రం మొత్తం మీద ఎక్కువ ఆకర్షించి ఆహ్లాదం కలిగించేది సంగీతమే. ఇందులో ముఖ్యవిశేషం ఇది కథావస్తువుకు తగిన స్థాయిలో హుందాగా ఉండడం శుద్ధరాగాలలోంచే అన్నిపాటలకూ అందమైన వరసలు కట్టారు ఒకటి రెండింటికి మటుకు, రెండేసిరాగాలను కలిపారు. చివరి భాగంలో చిత్రం నీరసించి శోచతగిలి సొమ్మసిలి పడే ప్రమాదం ఏర్పడినప్పుడు, దాన్ని నిలబెట్టినది ఈ చక్కని సంగీతమే నవడం అతిశయోక్తి కాదు "శుభ్రమైన చిత్రాన్ని చూసి మంచిసంగీతం విని తృప్తి ఆనందించాలని పట్టుదల ఉన్నవాళ్ళు దీనికి పదణాలు దొరక్కపోతే రూపాయి పావలా టిక్కెట్టు కొనుక్కు వెళ్ళవచ్చు.

* * *

సినీ టెక్నీషియన్స్ ప్రొడక్షన్స్ వారి 'హాఫ్ టికెట్' చిత్రం గతవారంతో సరిగ్గా సగం పూర్తిఅయింది కిషోర్‌కుమార్, మధుబాల, ప్రాణ్, ఓంప్రకాశ్ నటిస్తున్నారు. దర్శకుడు, ప్రదీప్‌కుమార్ సోదరుడు కాళీదాస్. సంగీతదర్శకుడు సలీల్ చౌదరి.

* * *

రూపెన్‌దూ చేవారి చిత్రం 'ఆషిక్' షూటింగ్ ఆరంభమైంది. ఎల్. వి. ప్రసాద్ అస్వస్థతవల్ల, దీనిదర్శకత్వం హృషీకేశ్ ముఖర్జీకు ఒప్పగించారు.

రాజ్ కపూర్, నందా ఇందులో తొలిసారిగా కలిసి నటిస్తున్నారు నానాపల్సీకర్, పద్మిని, అభి, నాజ్, జానీవాకర్ పాల్గొంటున్నారు. సంగీతం శంకర్ జైకిషన్‌లు. ★

—టచ్‌స్టోన్.

ఝూంకార్ ప్రొడక్షన్స్ వారి తొలిచిత్రం జన్మహక్కులో రాక్ ఎన్డ్ రోల్ డాన్సును కూర్పుచేస్తున్న నృత్యదర్శకుడు వెంపటిసత్యం



వార్తావరణం

గజదొంగ

రోహిణీవారి జానపదం షూటింగ్ తిరిగి (గోల్డెన్ స్టుడియోలో) ఆరంభమైంది. రామారావు, గుమ్మడి ఆర్. నాగేశ్వరరావు, రాజనాల, రమణారెడ్డి, సావిత్రి, బి సరోజాదేవి, సంధ్య మొదలగువారు ఇందులో నటిస్తున్నారు. రామారావు తమిళ చిత్రంలో కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి వై. ఆర్. స్వామి దర్శకుడు.

శ్రీ కృష్ణరాయబారం

చంద్రికా పిక్చర్స్‌వారి 'శ్రీ కృష్ణ రాయబారం' దర్శకుడు పదిరోజులషూటింగ్ కార్యక్రమాన్ని గతవారం పారమౌంట్ స్టుడియోలో ఆరంభించారు. రఘురామయ్య, గుమ్మడి, రాజనాల రామశర్మ, కాంతారావు, కె వి. ఎస్. శర్మ, సంధ్య, ఋష్యేంద్రమణి ప్రభృతులు పాల్గొంటున్నారు. మాటలు పాటలూ మల్లాది రామకృష్ణశాస్త్రిగారు వ్రాస్తున్నారు. ఆంధ్రులకు అభిమానపాత్రాలయిన 'ఉద్యోగ విజయాల' పద్యాలన్నిటినీ ఇందులో చొప్పిస్తున్నారట. సంగీత దర్శకుడు అశ్వత్థామ.

శ్రీ భవానీ ప్రొడక్షన్స్‌వారి చిత్రానికి, దర్శకనిర్మాత కె. జి శర్మ, జూలై 12 నుండి వరుసగా 15 రోజులు వాహినీ స్టుడియోలో షూటింగ్ సాగించి మొత్తం మూడు సెట్‌లమీద పని (మొత్తం 5 రీళ్లు) పూర్తిచేశారు. మొన్నటి షూటింగ్‌లో నాగయ్య హేమలత, మాధురి, కాంతారావు, రమణారెడ్డి, బేబీ చంద్రికళ పాల్గొన్నారు. ఛాయాగ్రహణం సి. నాగేశ్వరరావు నిర్వహిస్తున్నారు. ఆగస్టులో తిరిగి 16 రోజుల కార్యక్రమం ఉంటుంది. అందులో జమున, సి ఎస్. ఆర్ రమణారెడ్డి పాల్గొంటారు. శ్రీశైల మల్లికార్జునస్వామిని అన్నగా ఎంచి ఆయన ప్రేమ చూరగొనబోయిన ఒక అమ్మాయి కథ ఈ చిత్రానికి వస్తువు.

సారథీ ప్రొడక్షన్స్‌వారి 'కాళిదాసు' నిర్మాణం వాహినీలో సాగుతూంది. రచయిత పింగళి నాగేంద్రరావు. నాగేశ్వరరావు, శ్రీరంజని జూనియర్ ముఖ్యపాత్రలు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి కమలాకర కామేశ్వరరావు దర్శకుడు కళాగోఖలే. నిర్మాత నాగమణి.

గుళ్ళో పెళ్ళి

చేతవారి తొలిచిత్రం 'గుళ్లో పెళ్ళి

... ...


ప్రకాశ్ స్టుడియోలో సాగుతోంది. కృష్ణకుమారి, సూర్యకళ, శోభ, రమాదేవి, నిర్మల, శాలయ్య, రమణమూర్తి, రమణారెడ్డి, చిక్కాలితేని, పేరమాళ్ళు, చదలవాడ, రామకోటి, అల్లు రామలింగయ్య, కె వి. ఎస్ శర్మ మొదలగువారు నటిస్తున్నారు. రచయిత అనిసెట్టి. సంగీతం రమేష్‌నాయుడు దర్శకత్వం కె. ఎస్. ప్రకాశరావు. విడుదల సైనా.

విదేశవార్తలు

మాస్కోలో జరుగనున్న ప్రదర్శన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో కథాచిత్రాలను చూచి బహుమతికి అర్హమైన వాటిని ఎన్నికచేసే సంఘంలో భారతీయ దర్శక నిర్మాత బిమల్ రాయ్‌ని సభ్యునిగా ఉండవలసిందిగా నిర్వాహకులు కోరారు. ఈ ఉత్సవంలో ఆస్ట్రియా, గ్రేట్‌బ్రిటన్, హంగరీ, డెన్మార్క్, ఇజ్రేల్, కెనడా, రేస్యా, ట్యునీషియా, ఫిన్లెండ్ ఫ్రాంసు, జపాన్ మొదలైన 22 దేశాలు పాల్గొంటున్నాయి.

* * *

మిఖైల్ షోలకోవ్ రచించిన ప్రసిద్ధనవల 'బీళ్ళు దున్నారు'ను ఫిలిం తీస్తున్నారు. ఇది రెండు భాగాలుగా ఉంటుంది. టాల్‌స్టాయ్ నవల రిసరెక్షన్‌ను క్రూట్సర్ సొనేట కథను కూడా చలనచిత్రాలుగా నిర్మిస్తున్నారు.



రోహిణీవారి 'గజదొంగ' చిత్రం షూటింగ్ విరామ సమయంలో దర్శకుడు వై. ఆర్. స్వామి, నటుడు రామారావు

ఫోటో: సోమయాజులు

హాస్యనటులు

(గతవారం తరువాయి)

సఫ్రాగ్జెట్ (బడర్స్) పైకివచ్చిన రోజు లోనే, డబ్ల్యు సి. ఫీల్డ్స్ రెండోసారి పైకివచ్చి ప్రతిభను బుజువు చేసుకు నిల బడ్డాడు ఫీల్డ్స్ ధరించిన లావుమనిషి వతి దగాకోరు పైకి అమాయకంగా ఉంటాడు తడుముకోకుండా అబద్ధాలు చెప్తాడు తనమీద సమస్త చరాచర ప్రపంచమూ (ఆడవాళ్ళూ పోలీసులూ పిల్లలూ సహా) కుట్రకట్టి శాయశక్తులా తనదారికి అడ్డు వస్తుందని అతనికి అనుమానం అతను పులిమీద, ఈగమీద, మనిషిమీదా, కాలికి అడ్డంవచ్చే రాయిమీదా కూడా పక్షపాతం లేకుండా చిరాకు పడతాడు. చిరాగ్గానే వాటిని మట్టి పాలెయ్యబోతాడు. అవి లొంగక పోతే, దెబ్బతినే మొండిగా ఎగురు తాడు ధైర్యంకన్న మొండితనం వల్లనే విజయం సాధిస్తాడు. ఈ ప్రాతిపదిక మీద ఫీల్డ్స్ అద్భుతమైన హాస్య సన్నివేశాలు సృష్టించాడు.

తరువాత, జంటలుగా వచ్చిన వారిలో స్టాన్‌లారెల్, ఆలివర్ హార్డీలు గొప్పగా చెప్పుకోవలసిన వాళ్ళు హార్డీ చాలా గడుసు వాడు కనీసం లారెల్ కన్న గడుసుదనం, తెలివితేటలూ ఎక్కువ అని అనుమానం లారెల్ అమాయకుడు, మేధకుడులా కనిపి స్తాడు ఉంటుండి, గడుసువాడి వైరితనం చూసి, తనే తెలివైనవాడని అతనికి గుర్తు వస్తుంది ఈ యిద్దరూ కలసి జీవితంమీద సాగించిన సాహస యాత్రలన్నీ రెండు దశాబ్దాలనుంచి దేశదేశాల ప్రేక్షకులను భాష తెలిసినవారినీ తెలీనివారినీ కూడా ఎడతెరపి లేకుండా నవ్విస్తున్నాయి వీరి దారిలోనే, ఇంకెవరి అందచందాలు సాధించలేకపోయినా, నాజూకైన మూర్ఖత్వాన్ని వస్తువుగా వాడుకుంటూ బడ్ అబాట్, లూ కాస్టెల్లోలు పైకి వచ్చారు 'త్రీ స్టూజెస్' కామెడీలను వీళ్ళది కొంచెం పై మెట్టు అనిపిస్తుంది అయితే త్రీ స్టూజెస్ కామెడీలలో కూడా కొన్ని చాలా మంచివి గొప్పవి ఉన్నాయి అలాగే వీరిలోనూ కొన్ని మంచివీ గొప్పవీ దొరక్కపోవు లారెల్, హార్డీల జంటలో లారెల్ కేవలం హార్డీ ధగధగ మెరిసిపోడానికి తోడ్పడే మసి బొగ్గు కాదు సిసలైన మాణిక్యం అతనే 'వీడు మనని అర్థం చేసుకోలేం? మూర్ఖుడు' అన్నట్టు మనకేసి చూసి మూర్ఖుడిలా కనబడే లారెల్ శిల్పం, బడ్ ఎబాట్ పక్కన పెట్టి చూస్తే మరింతగా ప్రకాశిస్తుంది

ఈ పద్ధతులలో జంటగట్టి హాస్యం చేయ వచ్చినవారిలో ఇటీవలి కొత్త జోడా డీన్ మార్టిన్, జెర్రీ లూయిస్ లది ఇది ఆమధ్య పుట్టి ఈమధ్య ఆగిపోయింది ఇందులో మార్టిన్ కేవలం జెర్రీ ప్రక్కన పాటకి మటుకే అయితే ఇతను చాలా బాగా పాడు తాడు లూయిస్ చాలాగట్టివాడు కొత్తలో ఇతని హాస్యం ఓ మోస్తరుగా ఉన్నా, పోను పోను మంచిపాకాన పడి, ప్రకాశించ లందు కొంది. అమాయకత్వానికి, అకతాయితనా నికి జెర్రీ లూయిస్ ఏజన్సీ తీసుకున్నాడు. ధైర్యంకన్న మొండితనం, అజ్ఞానం, వయసుతో శరీరంతోపాటు ఎదగని బుర్ర తన పాత్రకు లక్షణాలుగా ఏర్పాటు చేసుకుని చాలా చక్కని హాస్యాన్ని సృష్టించాడు. మరికొంత సమకాలీన జీవితాన్ని హేళన చేసే సంభాషణలపై తయారుచేసినది కొన్ని చిత్రాలలో కేవలం ప్రసిద్ధ నటులను (హంఫ్రీ బోగార్డ్, చార్లెస్ బోయర్, జేమ్స్ కాగ్నీ, బాబ్ హోప్ వగైరా వివిధ తరహాల వారిని) అనుకరించి ఆనందపరచాడు

ఇతని చిత్రాలన్నిటిలోనూ హారర్ కామిక్స్‌ను గుయ్యాబట్టుతూ తీసినది ఎన్న దగ్గది. హారర్ కామిక్స్ చదివిన పిల్లవాడికి ఎలాంటి ఘోరమైన ఊహాలు వస్తాయో ఊహించడానికి శ్రమపడనక్కరలేదు జెర్రీ వాటన్నిటినీ పోగుచేసి భూతద్దంకింద పెట్టి ఇంకా ఘోరమైన అతి పాశవికమైన రూపాన్ని చిత్రించి హాస్యం చేశాడు. మనోహరంగా జెర్రీ చెప్పిన వాటిలో అమాయకుడి కథ ఒకటి మరపురానిది ఇది చాప్లిన్ సామాన్యశిలోంచి పుట్టినదే అయినా, స్వయంగా నిలబడగలబలం, ప్రకాశించగల కాంతి దీనికి సమకూరాయి జెర్రీ అతని జతగాడూ డబ్బులేక అవస్థపడుతూ ఉంటారు ఆకలిగా ఉంటుంది జెర్రీకి ఎంతో చక్క ఉత్తుత్తి పియానో వాయిస్తాడు అది అతనికి వినబడుతుంది. మారిన్‌కు ఇదంతా వ్యర్థమంగా తోచి విసుక్కుంటాడు ఇంకో నిముషం తరవాత భోంచేదాం రమ్మంటాడు జెర్రీ కాళీ బల్లదగ్గర కూర్చుని, నాప్‌కిన్ అతి శ్రద్ధగా వేసుకుని తినడం మొదలుపెడతాడు మార్టిన్‌కి ఏమీ కొరుకుడు పడదు కాని జెర్రీ కుటుకుటు, తింటూ, పంటిసందున ఇరుక్కున్న నలుసుల్ని పంటి పుల్లతో తీసుకుంటూ తిని ఆయాసపడతాడు అతను నిజంగా తిన్నాడో లేదో తెలుపుడి కాదుక. మనకిమటుకు జాలివేస్తుంది. జీసస్, వాణ్ణి నమ్ముకున్న వాడి సాహసూ నమ్మి నిజంగానే నీటిమీద నడిచి వెళ్ళిపోగలిగిన పాలమనిషిలాగా ఇతనూ, తన పగటికలను నమ్మి, దాన్నే తినేస్తూ తృప్తిపడుతూ ఉండటం చూస్తే నవ్వొస్తుంది ధైర్యం వేస్తుంది జాలీ కలుగుతుంది.

జంటలు కట్టకుండా ఒకొక్కరుగానే వచ్చిన హాస్యనటులు చాలామంది ఉన్నారు.



నుండి, రాజకీయస్థాయిలో ఒక దేశాన్ని, ఒక వ్యవస్థనీ హేళనచేసే వ్యంగ్యచిత్రాలలో ముఖ్య పాత్రలను ధరించడంవరకూ అనేక తరహాల, ఛాయల హాస్యం చేసినవారున్నారు. ఒకదశలో హాస్యనటులూ, నటనా ఉచ్చస్థాయికి వచ్చిన స్థితిలో, కథావస్తువుకు కొరత వచ్చింది "ఇంక దేనిమీద హాస్యం చేయడం? ఇపుడు దేన్ని పట్టుకు వేళాకోళం చేయడం?" అన్న ప్రశ్న ఎదురైంది. వ్యంగ్య చిత్రాలవల్ల ఒక ముప్పుకూడా వచ్చింది విదేశీరాజుని పట్టుకు హేళన చేస్తే వాళ్ళూ, వారి మిత్రదేశాలవారూ నొచ్చుకునే పరిస్థితి, ప్రభుత్వం సర్ది చెప్పలేక ఇరకాటంలో పడే దుస్థితి వచ్చిపడ్డాయి. అప్పట్లో అవసరంకొద్దీ కొందరు నిర్మాతలు ఓ పథకం వేశారు. ఏదో ఒక చిన్న ద్వీపాన్ని కొనేసి దానికి 'విలనోవా రాజ్యం' అని పేరుపెట్టి అందులో రాజునీ మంత్రినీ ప్రజలనీపట్టుకునీ వేళాకోళం చేస్తే మళ్ళీ కథావస్తువు దొరుకుతుం దనుకున్నారు.

* * *

ఈ విధంగా పాతవాళ్లలో చాలామంది ఇలా అవస్థపడుతూ ఉండగా 'సాంసారిక హాస్యం' మీద ఎవరికో కన్ను పడింది. అంతలో యుద్ధంవచ్చింది. కొత్త రచయితలూ నటులూ వచ్చారు. అప్పుడు కొత్త మార్గాలు దొరికాయి. అయితే అప్పటికి టాకీలువచ్చి స్థిరపడడం కూడా జరిగినందువల్లనూ హాస్య సృష్టికి, సన్నివేశాల, కథలతోపాటు సంభాషణలు చాలా తోడ్పడ్డంతోనూ హాస్య చిత్రాలపద్ధతిలో మార్పు వచ్చింది. సన్నివేశాలలో హాస్యం కన్న సంభాషణలహాస్యానికి ప్రాముఖ్యం లభించింది.

ఒకసారి దీన్ని ఒకసారి దాన్ని, ఒక్కొక్కసారి రెండిటినీకూడా సమర్థంగా వాడుకుని హుందాగైన హాస్యం చేయగలిగిన నటులు చాలమంది వచ్చారు. సర్కస్‌లో క్లౌన్‌గా జీవనం ఆరంభించిన రెడ్ స్కెల్టన్, స్పానిష్ ప్రేమికుడు కాసనోవా చోరవను వస్తువుగా తీసుకొని నిత్యజీవన వ్యాపారాలలో రకరకాల సన్నివేశాలలో తగనిచోట ప్రవేశపెట్టి రమ్యమైన హాస్యంచేసిన బాబ్ హోప్, బహుముఖ ప్రజ్ఞాశాలి డానీకేయీ, జోయీ బ్రౌన్, టామ్ ఎవెల్, డొనాల్డ్ ఓకానర్, సాకాల్, మొదలగువారున్నారు. సృష్టిగల హాస్యరసపులేక మూగ చిత్రాలతో మూలపడిపోయినా మూడిటితోనూ స్మరణీయుడనిపించుకొన్న క్లిఫ్టన్ వెబ్ ఎన్నతగ్గవాడు. మర్యాదలన, కట్టుబాట్లనూ తూచా తప్పకుండా కట్టుదిట్టంగా పాటించాలనే తత్వంగల బెల్వెడియర్ 'సాఫీస్ సీ' వెబ్ అద్భుతంగా నటించాడు. మంచివాడిని పిరికివాడిగా, మర్యాదస్థుడిని చోరవ పాలు తిక్కవైన మేదకుడుగా పరిగణించి, రన్న యుక్తికిని నిజంగా మన్నించి ఆచరించే సమాజంలో, సిద్ధాంతాల మడి కట్టుకుని ఎత్తైతిఅడుగులు వేసేమనిషి ఎబ్బెట్టుగానే కనిపిస్తాడు. కాని అతన్ని చూసి తలక్రిందులుగా నడుస్తున్నాడని నవ్వుతున్నంతసేపూ తలక్రిందులుగా ఉన్నది మనమేనన్న సంగతి గుర్తుకురాదు.


మంచిహాస్యానికి రోజులు, మంచి హాస్యం సృష్టించాలని తాపత్రయపడేవారుత్సాహంతో తప్పుకున్నాయి. ప్రత్యేక హాస్యచిత్రాల పాయా దెబ్బతింది. పూర్వం హాస్యనటులకు హాస్యాన్ని సృష్టించేవారు, వస్తువును ఎన్నికచేసి పెట్టేవారూ, చమత్కారాలూ, నటకారాలూ, గమ్మత్తులూ తయారుచేసి పెట్టేవారూ చాలా మంది ఉండేవారు. చాప్లిన్‌కు చాప్లినే రాసుకున్నా, మార్క్స్ బ్రదర్స్ దగ్గరనుండి జెర్రీలూయిస్ దాకా అందరికీ గాగ్ రైటర్స్ ఉండేవాళ్ళు. మార్క్స్ బ్రదర్స్ నటన అంత గొప్ప స్థాయిలో, అంతకుమించిన స్థాయిలో వేగంతో రచనలు చేసినవారిలో ఎస్ జె పెరిల్మన్, రాబర్ట్ బెంచ్‌లీ, వంటి దిగ్దంతులు ఉండేవాళ్లు.

ఇప్పుడూ హాలివుడ్‌లోను, బ్రిటన్‌లోనూ కూడా కొందరు ఉన్నారుగాని ఉన్నవారు అద్భుతమైన హాస్యాన్ని పొట్టచెక్కలయేలా నవ్వించేదాన్ని సృష్టించలేక పోతున్నారు. ఈనాడు హాస్యం అంతా సంభాషణమీదనే నడుస్తోంది. ఒక వ్యక్తిత్వాన్ని విశ్వజనీన దృష్టితో చూచి చూపించి నవ్వించే శిల్పం, సమాజంలో అవగుణాలకు రకరకాల సన్నివేశపుటద్దాలలో పెట్టి పొడుగ్గాను పొట్టిగాను లావుగానూ సన్నంగానూ అందగానూ వికారంగానూ తెలివిగానూ వెకిలిగానూ చూపించి వెక్కిరించి నవ్వించి ఏడిపించే చాకచక్యం కొరవడింది. అంతా హడావుడి మీద వ్యాపారప్రధానంగా సాగిపోతోంది.

ప్రత్యేక హాస్య చిత్రాల తరువాత చప్పకొత్తగ్గని హాస్యరస ప్రధానమయిన కథాచిత్రాలు మధ్యతరగతి వాళ్ళ సంసారాలూ, వాళ్ళ ఆశలూ ఆడియాసలూ, వాళ్ళు ఓ కోరు కొనుక్కోగలగడం, కొనుక్కోలేకపోవడం పిల్లకి పెళ్ళిచెయ్యడం, మనవణ్ణి ఎత్తడం వగైరా చిన్న చిన్న అంశాలతో వచ్చిన నవలలను తీసుకొని చాలా చిత్రాలు తీశారు. వీటిలో మనం హాస్య నటులని మామూలుగా అనుకోని వాళ్ళంతా వేషాలు వేసి అద్భుతంగా నటించారు.

క్రమంగా ఈనాడు నిత్యజీవితంలోని హాస్యాన్ని ఆవిష్కరించే శిల్పం బాగా వ్యాప్తిలోకి వచ్చింది. చిత్రంలో కథ పొడుగునా అందంగా దీన్ని సర్దుకుంటూ పోయే పద్ధతిని సర్వత్రా అనుసరించడం సాగించారు.

మన దేశంలో సినిమా హాస్యం కథ అక్షరాలా ఈవిధంగానే సాగిందని చెప్పలేము,



చేతనా ఫిలిమ్సు వారి "గుల్లో పెళ్ళి" చిత్రంలో మిక్కిలినేని

తులు కొత్త అటూ ఇటూగా వచ్చాయి కాని, కథలో కలవక పోయినా ముఖ్యఘట్టాల మధ్య వినోదంకోసం హాస్యం పెట్టే పద్ధతి చాలా తప్పనే ఆరంభమై స్థిరపడి పెరిగిపోయింది. వ్యక్తి శక్తికి నిదర్శనంగా సృష్టించబడ్డ హాస్యం—చాప్లిన్, కీటన్, మార్క్స్ బ్రదర్స్, హోప్, కేయీ ప్రభృతుల పద్ధతులలో (అనుకరణ అని కాదు) రాలేదు. ఎవరూ ఆవిధమైన ప్రయత్నం చేయడానికి అవకాశం లేకపోయింది. మన సినిమాలో హాస్యానికి ఆరంభంలో కొంత ప్రాముఖ్యం ఉండేది, క్రమేపీ తగ్గి ఇపుడు బాగా పుంజుకుంది. అయినా హాస్యనటుడి మీద, అతని పాత్రమీద ఆధారపడి చిత్రాలుతీయడం అనేది జరగలేదు. ఒకటీ అరా మినహాయింపులున్నా, మొత్తంమీద ఏదో ఒక్క రసాన్ని నమ్ముకు సినిమా తీయడం లాభసాటి కాదని నిర్మాతలు నమ్మినందువల్ల హాస్యం, హాస్యనటులూ సినిమాలో ఒక భాగంగానే ఉంటూ వచ్చారు. కథలో అతికినా అతకపోయినా ఆ భాగాలను అక్కడక్కడ వేసవిదారిమీద చలపందిళ్ళు మల్లె ఏర్పాటుచేస్తు వచ్చారు. (ఇంకా వుంది)

* * *

సోవియెట్ భారతదేశాలు కలసి మరో చలనచిత్రం నిర్మించబోతున్నాయి, వీరి తొలిచిత్రం పరదేశి సాధించిన విజయాన్ని పురస్కరించుకుని ఈ ప్రయత్నం తలపెట్టారు. ఈసారి ఫిల్మాలయా (పూర్వాశ్రమం ఫిలింసాన్) అధిపతి ఎస్ (శశిధర్) ముఖర్జీ ఈ ఒప్పందంలో భారతీయ నిర్మాత. చిత్రం పేరు "రెండు హృదయాల కౌశం" అని టాస్

★ ఆహో హా ★

(26 వ పేజీ తరువాయి)

చేస్తానని భయపెట్టాడు. 'తప్పు లేంది ఎల్లా చేస్తారు సార్. నేను గవర్నమెంటుకి అప్పీలు చేస్తా'నని వాడు వదుకూ బెరుకూ లేకుండా అందరిముందూ ప్రిన్సిపాలుని నిదిరించి మాట్లాడాడు. కాలేజీ అంతా ఒకటే గోల. ఇంతలోకే ఆఖరి అవర్ క్లాసులు లేవని నోటీసు వచ్చింది. మేం వచ్చేశాం."

"ఏమిటో నే నే కాలేజీ మానేస్తానే," అంటూ వాళ్ళకు తలో కప్పు కాఫీ పోసి పంపాను.

రాత్రి ఏవేవో ఆలోచనలు. బాగా నిద్ర పట్టలేదు. అస్తమానం కమలే కళ్ళముందు కన్పించింది. తెల్లారింది. మా అమ్మ నేను కాలేజీకి మామూలుగా పోతాననే పాపం వంటచేస్తున్నది. మెల్లిగా తొమ్మిదికొట్టింది గడియారం. 'రిక్షావాడొచ్చాడా అమ్మా' అని మా నాన్న రేడియో రూములోనుంచి కేకేశాడు. నేను పోదలిచేగా కాలేజీకి. పైగా ఎకనమిక్స్ వీక్లీ టెస్ట్ కూడా.

ఇంతలోకే ఓ కారొచ్చి మాయింటిముందాగింది. ఎవరు చెప్మా. మా నాన్నకోసం ఎవరైనా వచ్చారేమో అని కిటికీలోంచి చూస్తున్నాను.

కమల దిగింది కారులోంచి. మొఖాన కల్యాణం బొట్టూ, రోజ్ కలర్ వెంకటగిరి సిల్కు చీర. అదే కలర్ లో ముత్యాలు కొసన కుట్టిన జాకెట్టూ, మెళ్ళో రవ్వల గొలుసూ, అచ్చు పెళ్ళికూతురులా ఉంది. ఆ జడకుచ్చులు ముందుకు వేసుకుంటూ, వెండి కుంకుమబరిణె చేతిలో పట్టుకొని, ఇంట్లోకి వచ్చింది. వెనకాలే వాళ్ళ నాయన చేతికర్ర పట్టుకొని మా నాన్న గదిలోకెళ్లాడు.

కమలను చూచీ చూడగానే అల్లాగే కౌగలించుకున్నాను, దాని ముత్యాల జాకెట్టు నలిగిపోతుందనే జ్ఞానం లేకుండానే. కళ్ళ నీళ్లు కారుతున్నవి.

"ఏమిటోయ్, రమా యిదంతా" అని కమల చలించకుండా అంది నా మొఖం పైకెత్తుతూ.

"నీకు తెలీదే కమలా యింకా. ఇదిగో చూడు" అని ఆ కార్డు దానికి చూపించాను.

కమల చలించకుండా చిరునవ్వు నవ్వుతూ దాని హేండ్ బ్యాగ్ లోనుంచి ఓ ఫోటో తీసి చూపించింది.

మనిషి బాగున్నాడు. నూనూగు మీసం, పైకి దువ్విన క్రాపూ. చేతిలో టెన్నిసు రాకెట్టూ, సన్నగా, పొడుగ్గా ఉన్నాడు.

"ఎవరే కమలా?"

"మా బావ."

"అంటే!"

ఇంతలోనే మా నాన్నా, కమల నాన్నా నా గదిలోకి వచ్చారు. "చూశావా అమ్మా, కార్డే కాకుండా స్వయంగా కొత్త పెళ్ళి కూతురూ, వాళ్ళ నాన్నా వచ్చారు మనలను వివాహానికి ఆహ్వానించేందుకు. ఇప్పుడేనా నీ అపోహ తొలగిందా?" అని మా నాన్న అన్నాడు.

"రమా! నీవూ కమలా ఓ కారులోనే రావాలి చదువుపోయిందనుకోకుండా" అని కమల తండ్రి మాధవరావుగారన్నారు.

"రమ రానిదే, నేను బావను పెళ్లాడుతాననుకున్నావా నాన్నా?" అని కమల నా చెయ్యి పట్టుకుంది.

కమల నాకూ మా అమ్మకూ బొట్టుపెట్టి తప్పక పెళ్ళికి రావాలని చేతిలో చెయ్యి వేయించుకొనిపోయింది. పెళ్ళికొడుకు పేరు బాబూరావని తెలుసుకుని మా కాలేజీలో బాబూరావుపై నా అపోహకు సిగ్గుపడ్డాను.

"చూశావా అమ్మా. నిజానికీ కింవదంతికీ ఎంత భేదం ఉన్నదో" అని మానాన్న చిరునవ్వుతో అన్నాడు. ★

★ అన్వేషణ ★

(30- వ పేజీ తరువాయి)


విజయ లేకపోయినా, తనభుక్తికి లోటు రాకుండా రాణికి ఉద్యోగం దొరకడం, ఆమె తనతోనే ఉంటానని వాగ్దానం చెయ్యడం మరియమ్మకు మనస్సులో కొంత సంతృప్తి కలిగించింది. రాణికి తనజీవితం పూర్తిగా తెలియజేసితే ఆమె మనస్సు మార్చుకుని తనకు దూరమై పోగలదేమోనని భయం మరియమ్మను పీడించసాగింది. అయినా రాణిమనస్తత్వం పూర్తిగా గ్రహించకుండా జీవితపద్ధతిగూర్చి తను సలహాలు గూడ యివ్వడం శ్రేయస్కరంగా కనిపించలేదు, ఆమెకు. పరిస్థితి జాగ్రత్తగా పరిశీలించి, రాణి మనస్సును వశపర్చుకుని, తన ప్రణాళికలు క్రమంగా అమలుపరుచుకోవాలనే సహజబుద్ధి పోగొట్టుకోలేకపోయింది మరియమ్మ.

విజయ ఎవరితోనో లేచిపోవడంతో ఆగృహంలో సంపాదనపరురాలిగా, ఒక హోదాతో తానే పెద్ద అయినట్లు స్థిరమయింది రాణికి. తనమీద భుక్తికి ఆధారపడిన మరియమ్మను తల్లిగానే ఒక స్థానం యిచ్చి, ఒక కుటుంబస్థాయి కలిగించుకుని, కుటుంబ సంప్రదాయాల విలువలపై మక్కువ చూపే సంఘంతో మంచి చేసుకుని ఒక నిర్ణీత ప్రణాళికతో జీవితాన్ని ఒక ఉన్నత పదవిలోకి తీసుకుపోవాలన్నే కోరిక రాణిని ప్రబలంగా ఆవేశించింది. జీవితంలోని ప్రథమపాదంలోనే ఉద్రేకాల తెలివితక్కువతో జరిగిన సంఘటనలు జీవితాన్ని ప్రమాదకరంగా మార్చేసినా, ప్రమాదాలు ఎదుర్కొనవలసిన ధైర్యసాహసాలు కూడ ప్రతినిముషం హృదయంలో ప్రజ్వలింపచెయ్యడం భావిజీవితంలో ఏలక్ష్య సాధనకైనా ప్రాతిపదికగా ఉపయోగించగలదని రాణి సంతోషించింది.

మరియమ్మ ఆలోచనలు, రాణి ఆశలు విభిన్నదృక్పథాలతో వారి మనస్సుల్లో మెలిగాయి. ఏసుప్రభువు బొమ్మ నిలుచున్న గుండ్రని టేబిలు మీద వెలుగుతున్న క్రొవ్వొత్తి, గాలిలో ఊగుతూ, చీకటిలో వెలుగుతూ, క్రమంగా క్రుంగుతూ, పరిమితమైన వాతావరణంలో తన్ను నమ్ముకుని, యిల్లు అప్పగించి, నిదురించే వ్యక్తులకు రక్షణగా నిలుచుని, తన విధ్యుక్తధర్మం నిర్వహించసాగింది.

(ఇంకా వుంది)

వనితాలోకం



'మా వూరు' అంటూ సగర్వంగా చెప్పుకోదగ్గది మా ఊరు. అయినా "మా వూళ్ళో ఆ విశేషాలున్నై, ఈ శిల్పాలున్నై", అని ఏకరువుపెడ్తూనే అవెలా వుంటాయో చూడనివాళ్ళుకూడా వున్నారు. పని కట్టుకుని హైదరాబాదు వెళ్ళి గోల్కొండ కోట చూసివచ్చి, ఇక్కడఉన్న కాకతీయుల కోట చూడకుండా వెళ్ళినవారున్నారు. ఇక్కడేగదా. పోవచ్చులే అని ధీమా! 'ఇటీవలిదాకా నేనూ ఆ తరగతిలోనే లెక్క. కానీ, దూరాన్నుంచి వచ్చే స్నేహితులూ బంధువులూ దిగుతూనే 'మీ వూళ్ళో శిల్పాలు—సహస్రస్తంభ దేవాలయము" అంటూ యశోగానం చేస్తుంటే ముందు ముందు నాకే ఆశ్చర్యం వేస్తుండేది. వాళ్ళ ప్రేరణవల్లే నాకు మా వూరితో నిజమైన పరిచయం కల్గింది అసలు జర్మన్లూ, ఆంగ్ల విద్వాంసులూ వచ్చి దిగి వీటి పరిశీలన మొదలెట్టేవరకు వాటి నెవరూ అడిగిన పాపాన పోలేదట.

అమధ్య విజయవాడనుంచి మా ఆడబిడ్డ వచ్చింది. ఆవిడ వస్తూనే ఒక పొడుగాటి జాబితా వల్లించి, 'మీవూళ్లో ఇవన్నీ వున్నైటం. ప్రతిదీ వివరంగా చూపించాల్సిందే' అంది. ఇందులో నేను ఇంతవరకు చూడనిదికూడా ఒకటి చేరివుంది. ఈవూళ్లో చూడాల్సింది చాలా వుందమ్మా', అంటే. అవును 'లోకమంతకు కాక పెట్టిన కాకతీయుల' పూర్వపు రాజధాని మావూరు 'మరేమనుకున్నావ్ ?' అనేసి వూరుకున్నాను.

మేము ఉండే ప్రాంతం లష్కరు బజారు అంటారు. చిల్లర దుకాణాల చిన్న సందును బట్టి ఆ పేరు. అది చూపించి, ఒకప్పుడు ఇక్కడ ఔరంగజేబు సైన్యాలు విడిశాయి. అందుకే దాన్ని లష్కరువీధి అంటారు. ఉర్దూభాషలో లష్కర్ అంటే స్కంధావారం (సేనలు దిగినచోటు) అని వివరించాను. ఆమె నవ్వింది. నా చిన్ననాటికి కూడా (ఇది చరిత్రలో మైలురాయనికాదు. మొన్నటివరకు అని నా ఉద్దేశ్యం) అక్కడ ఓ పెద్ద కమానువుండేది, ఆనాటి స్మృతి చిహ్నంగా.

మా ఆడబిడ్డకు చారిత్రక స్థలాలను దర్శించటం, వివరాలు తెల్సుకోటం అంటే చాలా సరదా. సహస్రస్తంభ దేవాలయానికి పోయినప్పుడు, ఆ వెయ్యి స్తంభాలూ ఎక్కడున్నయో లెక్క పెడితేకానీ ఇంటికిరాదేమో అన్నట్లుంది ఆమె ఉత్సాహం. నేను దానికి సంబంధించిన చారిత్రక విషయాలన్నీ వివరించి చెప్పాను. ఆమె ఆ శిల్పాల్లో గల చాతుర్యమేమిటో వర్ణించింది. ముఖ్యంగా అక్కడి నంది అతిమానుషమైన శిల్పస్రష్ట అని చూచిన వారెవరైనా అనకపోరు. నిలువెత్తు నల్లని మెరుగురాతిపై అంత కోమలంగా ఆ జీవ శిల్పాన్ని ఎవరు, ఎలా చెక్కారో ఎంత ఊహించినా తెగదు.

'మా వూరు'


ఎంత చూచినా తీరదు. విశాలమైన ఆకళ్ళు, చెవులు—సున్నితమైన మువ్వలు గజ్జలతో కూడిన ఆ నగిషీపని, కాళ్ల సందుగా వెలువడిన తోకకుచ్చు, ఒక పక్కకు వాలి పరున్న సహజస్ఫూర్తితో ఎంతో గంభీరమైన ఆ వృషభరాజులో జీవం వుటిపడుతుంది. శత్రుసేనల అంహకార్యానికి బలియై రెండుచోట్ల ఈ మహాశిల్పం బీటలు వారింది. విశాలమైన మంటపం. ఇన్ని సంవత్సరాలైనా చెక్కుచెదరని స్తంభాలు. బయటనుంచి చూస్తే ఈ మంటపం పద్మాన్ని పోలివుంటుంది. ఇక ఆలయ ప్రాంగణంలో ఇరువైపులా సింహాలు. గర్భగుడిలో పెద్ద శివలింగం. నునుపైన ఆ రాయి నిగనిగలాడుతూవుంటుంది. గర్భగుడిముందు విశాలమైన రాతి వలయం ఉంది. ఉదయం, సాయంత్రం సూర్యకిరణాలు దానిపైబడి గర్భగుడిలోకి ప్రతిఫలించే కోణంలో అది అమర్చబడి వుందట. కాని, ఇప్పుడు దానికా మెరుగు లేదు. పొద్దుపోనివారు కొందరు ఆధునిక శిల్పుల్లాగా దానిమీద పులిజూదం గీతలు చెక్కిపారేశారు. (కొద్ది సంవత్సరాల క్రితం దాకా వీటికి ప్రభుత్వ రక్షణ లేదు.) ఆ శిథిలాలమధ్య మరో శిథిలంలాగా అక్కడ ఓ పూజారి వున్నాడు. ఆయన గర్భగుడిలోకి ఆహ్వానించాడు. కొబ్బరికాయ, కర్పూరం సమర్పించి ఇంటికి వచ్చేశాము.

మర్నాడు పద్మాక్షీ దేవాలయానికి వెళ్ళాం. ఇదొక గుట్టమీద నిర్మించబడి వుంది. గుట్టకింద పెద్దచెరువు. దీనికట్ట మీదుగానే గుడికిదారి ఎక్కడానికి నూరులోపుగా చెక్కుడుమెట్లున్నై. ఒక వైపంతా నిర్మానుష్యమైనా మైదానం, కొండలు. మిగతాఅంతా నీటిమయం. ఒంటరిగా పోవాలంటే భయమే. అందులో శ్రావణమాసం, చెరువు పూర్తిగా నిండి వుంది. దూరంగా గుట్టకింద రిక్షాఆపి రిక్షావాణ్ణికూడా తోడుతీసుకుని బయలుదేరాం, నీళ్ళంటే నాకు తగనిభయం. దానికి తోడు మేము ఇంటిదగ్గర బయలుదేరే వేళకు ఓ ముసలమ్మ దారినపోతూ పలకరించి "ఈ వర్షాకాలంలో ఆగుడికి ఎవరూపోరమ్మా, కళ్లు తిరిగి చెరువులో పడ్డారు, అని కథనం చెప్పింది. మూఢనమ్మకాలని ఎంత కొట్టివేసినా తీరా ఆ వాతావరణంలోకి పోయేటప్పటికి భయం ఆవరించింది. కింద నీళ్ళమయం. ఒక్కొక్క మెట్టూ ఎక్కుతుంటే నాకా ముసలమ్మమాటలే జ్ఞాపకంవచ్చి గుండె ఆగినంతపనీ అయ్యేది. మా ఆడబిడ్డ నన్ను చూపి ఒకటే నవ్వటం ఎలాగో ఆలయానికి చేరుకున్నాం. చల్లనిగాలి క్రింద చెరువు. ఆదృశ్యం తప్పక చూడాల్సిందే. ఎంతో గంభీరంగా అనిపించింది. ఆలయం చిన్నదే. కాని పద్మాక్షి విగ్రహం భీకరంగావుంది. ముఖ్యంగా కళ్లు తెలంగాణా ప్రాంతంలో ప్రసిద్ధమైన బతుకమ్మ పండుగల్లో ఈపట్టణమంతటికీ ఇదే కూడలి స్థానం ఆడుతూ, పదంపాడుతూ, ఆ ఉత్సవాలు పూర్తిఅయినరోజున బతుకమ్మను, పెద్ద పెద్ద రంగురంగుల పూలగుట్టలుగా పేర్చి ఈ కొండ కింది చెరువులోనే వదుల్తారు. అప్పటి ఆ చెరువుశోభ చూసి తీరాల్సిందే. వేన వేలుగా జనంముఖ్యంగా స్త్రీలు - అక్కడ పోగవుతారు, పొద్దుకూకకముందే తిరిగి ఇంటికి చేరుకున్నాం.

భద్రకాళి దేవాలయం వరంగల్లుకీ, హానుమకొండకీ మధ్యకొండల నడుమవుతుంది మెట్లఅవసరం లేకుండానే దారివుంది. అంత ఎత్తునగూడా ఆలయాన్ని ఆనుకుని పెద్ద చెరువుంది. ఇక్కడకూడా దృశ్యం గంభీరంగా ఎంతో బాగుంటుంది. ఇది కాకతీయులనాటి దేవాలయమట. విగ్రహం చాలా

తెన్నేటి అహల్యాదేవి
(హనుమకొండ)

ఈ దిగువ మగవారికి 15 ప్రశ్నలు, ఆడవారికి 15 ప్రశ్నలు ఇస్తున్నాం. ఎవరికి వారు నిర్మొహమాటంగా సమాధానాలు అవుననో, కాదనో ఇచ్చుకోండి. 'అవును' సమాధానాల మార్కులు, 'కాదు' సమాధానాల మార్కులు అన్నీ కలిపి కూడుకోండి. మొత్తం మార్కులను బట్టి 64-వ పేజీలోని మీ ఫలితాలను చూసుకోండి. మీ స్వభావం దాని వల్ల నిర్ణయమవుతుంది. ఈ ప్రశ్నలు "మున్‌ష్‌నర్ ఇలుస్ట్రియర్ట్" అనే జర్మన్ పత్రికలో సీజ్‌ఫ్రీడ్ హిల్ట్‌వైన్ అనే మనస్తత్వ శాస్త్రజ్ఞుడు ప్రకటించిన ప్రశ్నలు ఆధారంగా ఇవ్వబడినవి. పెళ్ళయిన వారికి మాత్రమే ఈ ప్రశ్నలు వర్తిస్తాయి.



పెళ్లయిన వారికి మాత్రమే!

మగవారికి.	అవును	కాదు
(1) మీ వృత్తిలో మీకు రావలసినంత విజయం వచ్చిందని భావిస్తున్నారా?	2	1
(2) ఊరికే కూర్చుండా ఏదన్నా పని చేస్తున్నప్పుడు మీ వయస్సు ఓ నాలుగేళ్ళు తగ్గినట్లు, కుర్రతనపు ఉత్సాహం వచ్చినట్లు అనిపిస్తుందా?	3	2
(3) ఏ సినిమా నటుడిలోనైనా మీ పోలిక లున్నట్లు మీకు అనిపిస్తుందా?	1	0
(4) మీ చిన్నతనంలో మాట్లు వేసి అతకటం, కుట్టటం లాంటి పనులు ఉత్సాహంగా చేసేవారా?	4	3
(5) మీరు రిస్ట్‌వాచీ ఎప్పుడూ పెట్టుకునే ఉంటారా?	1	2
(6) పురుషులకంటె స్త్రీలకు నిజంగా వ్యవహారజ్ఞానం ఎక్కువా?	2	3
(7) మీకు వంట బాగా చేతవునా?	1	0
(8) పదేళ్ల వయస్సులో మీరు బాగా అల్లరి చేసేవారా?	2	1
(9) మీరు సిగరెట్లు అదే పనిగా కాలుస్తారా?	3	4
(10) ఆడవాళ్ళు పొగతాగుతుంటే మీరు చికాకు పడతారా?	1	2
(11) తపాలా బిళ్లలు పోగు చెయ్యడం లాంటి సరదా లేమైనా మీకున్నాయా?	0	1
(12) మీలో మీరు కూనిరాగాలు తీయటం, లేక ఈలపాట పాడుకోవటం అలవాటుందా?	3	2
(13) మన రక్షణశాఖ మంత్రి అంటే మీ కిష్టమేనా?	2	1
(14) మీరు మంచి ఆటగాళ్ళా?	3	1
(15) మీ ఉద్యోగంలో మీరు ప్రతిదీ టైము ప్రకారం టంచన్‌గా చేస్తూ		

ఆడవారికి	అవును	కాదు
(1) మీరు వారానికి ఒకసారికంటె ఎక్కువగా సినిమాకు వెడతారా?	2	3
(2) మీరు వాడుతున్న రకం సెంటు మీదగాని, పౌడరు మీదగాని రెండేళ్ళకంటె ఎక్కువ కాలం మీకు మోజు ఉంటుందా?	1	0
(3) ఉత్సాహంగా, ఉషారుగా ఉంటానికి వేణ్ణీళ్ళు పోసుకుంటారా?	2	1
(4) చాలాకాలంపాటు శృంగార భావాలు మీలో నిలిచి ఉన్నాయని అనుకుంటున్నారా?	4	3
(5) మీరు మొట్టమొదట ప్రేమించిన వ్యక్తిని ఇంకా తలుచుకుంటూ ఉంటారా?	0	2
(6) మీకు విరగబడి నవ్వాలనిపిస్తుందా?	3	2
(7) ఇప్పుడు మీ కెవరిమీదైనా అసూయ (జెలసీ)గా ఉందా?	1	2
(8) మీకు నూరేళ్లూ బ్రతకాలని ఉందా?	3	4
(9) ప్రభుత్వంలో ఇంకా ఎక్కువమంది స్త్రీలు ఉండాలని మీ అభిప్రాయమా?	1	0
(10) భార్యకు అవీ ఇవీ కొనుక్కోటానికి పనికొస్తుందని భర్త డబ్బు ఇస్తూ ఉండాలా?	2	3
(11) ముందరి కాళ్ళకు బంధం వేసే తెలివితేటలు పురుషులకంటె స్త్రీలకెక్కువా?	4	3
(12) స్త్రీ పురుషులకు సమానహక్కులుండాలా?	2	1
(13) మొదటి చూపులోనే ప్రేమించిన అనుభూతి మీ మటుకు మీకు కలిగిందా?	1	0
(14) మగవారి దస్తూరిని బట్టి మీరు వారి మంచి చెడులను నిర్ణయిస్తారా?	2	3
(15) మీరు అన్ని విషయాల్లోనూ నిక్కచ్చిగా ఉన్నట్టు కనిపించటం మీ		

సంరక్షణ:

చదువుకొంటున్న పిల్లలు

బడులు మళ్లా తెరిచారు. పిల్లలచదువుల్ని గురించి, వాళ్ల పుస్తకాలు, ఫీజు, దుస్తుల్ని గురించి ఆలోచించుతూ ఏర్పాట్లు చేసేకాలం వచ్చింది.

కలకలలాడుతున్న మొహాలతో పాత క్లాసు ప్యాసయి క్రొత్తతరగతిలోకి విజయోత్సాహంతో వెళ్ళే పిల్లలూ, క్రొత్తగా బళ్ళో చేరిన పిల్లలూ ఎక్కడ చూసినా వీళ్ళే!

రాబోయే సంవత్సరం పొడుగునా చదువుకొంటూన్న పిల్లల విషయంలో శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా తల్లిదండ్రులు ఎలాంటి శ్రద్ధ తీసికోవాలి? పిల్లవానికి సరియైన ఆహారం లేనట్లయితే శారీరకంగా అతడు ఎదుగడు అందువల్ల అతడు పాఠశాలలో బోధించే విషయాలు కూడ సరిగా అర్థం చేసికోలేక - జ్ఞాపకం పెట్టుకోలేని అర్భకుడవుతాడు. మెదడుకూడ శరీరంలోని ఒక ముఖ్యాంగము కాబట్టి దానికీ కూడా సరియైన ఆహారము ఇవ్వడం ఎంతేనా అవసరం. మంచి ఆహారం పిల్లలయొక్క శరీరంలో లోటుపాటు లన్నిటినీ తీర్చి విద్యార్థులుగా అన్నివిధాలా వాళ్ళను అభివృద్ధి చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కాని ఈ విషయం చాలమంది తల్లిదండ్రులు తెలుసుకోలేరు.

చదువుకుంటున్న పిల్లల దైనికాహారంలో తప్పని సరిగా ధాన్యాలు, పాలు, (మజ్జిగ, పెరుగు, వెన్న) పప్పుపదార్థాలు,

బి. ప్రేమలీల

ఆకు పచ్చని ఆకు కూరలు, కాయకూరలు, నారింజ, నిమ్మ టొమోటా మొదలయిన పళ్ళూ తప్పని సరిగా వుండాలి. పిల్లల కిచ్చేధాన్యపదార్థాలన్నిటిలోను విటమిన్ 'బి' ఎక్కువగా వుండే అది నరములను, మెదడును బలపరచి, ఆరోగ్య కరమయిన స్థితిలో నుంచి రకరకములయిన నరముల బలహీనతలు రాకుండా చేస్తుంది. ఈ విటమిను 'బి' ఆహారంలో చాలినంత లేకపోవటంవల్లే పిల్లలు చిరికి చిరికిగా, నిస్సత్తువగా, దుర్బలంగా వుండటానికి కారణం అవుతున్నది. ప్రతి చిన్న విషయానికి ఉలిక్కిపడ్తూ, ఏ కొంచెం కసిరినా బావురుమని ఏడుస్తూ— ఎక్కడకయినా ఒంటరిగా వెళ్ళటానికి— వుండటానికి భయపడ్తూ-వుండే - కుర్రవాని ఆహారంలో 'బి' విటమిన్ బాగా లోపిస్తోందన్నమాట.

పాలు, పెరుగు మొదలయిన వాటిలో కాల్సియం అధికంగా వుండి పిల్లల ఎముకలు, దంతాలు పటిష్ఠంగా బలంగా - వుండటానికి తోడ్పడుతుంది. మన దేశంలో దొరికే పచ్చని ఆకుకూరల్లో ఇనుము, కాల్సియం లవణాలు అధికంగా దొరుకుతున్నాయి. పిల్లలు తినేఆహారంలో ఈ ఖనిజ లవణాలు అధికంగా వుండేటట్లు చూస్తే-ఈ లవణ పదార్థాలవల్ల పరిశుభ్రమైన ఎర్రని రక్తం విరివిగా శరీర రక్తనాళాల్లో పరుగు లెత్తుతుంది.

ఈ విధంగా చదువుకుంటూన్న పిల్లలకు సక్రమాహారం ఇవ్వడంలో తల్లులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఆహారం ఇవ్వడంతోనే సరి కాదు. ఇంకా శ్రద్ధ తీసికోవలసిన విషయాలు ఎన్నో వున్నాయి. భోజనం ఒక నియమిత వేళలో పిల్లలకు పెట్టాలి అలా కాకుండా ఎప్పుడు పడితే అప్పుడు పెట్టడం వల్ల జీర్ణశక్తి మందగించుతుంది. శరీరానికి విశ్రాంతి అవసరం అయినట్లే జీర్ణాశయానికి కూడ విశ్రాంతి అవసరం. విశ్రాంతి నీయకుండా ఎప్పుడూ ఏదో తింటూ ఇరవై నాలుగు గంటలూ జీర్ణావయవాలకు పని చెప్పటంవల్ల జీర్ణశక్తి క్షీణించి పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయ్యేసరికి జీర్ణావయవాల ఆరోగ్యం పూర్తిగా చెడిపోతుంది. తర్వాత పిల్లలు తరుచు చిరుతిండ్లు తినటంవల్ల కూడా వారి జీర్ణశక్తి దెబ్బతింటుంది. తీపి పదార్థాలంటే పిల్లలకు అమితమైన ఇష్టం ఈ తీపి వస్తువులు అప్పుడప్పుడూ తినటంవల్ల అంత ప్రమాదం వుండదేమోగాని అదే పనిగా తీపి పదార్థములు తినటంవల్ల వారి ఆరోగ్యం చెడిపోతుంది. దంతాలు క్షీణిస్తాయి. ఇలాంటి చిరుతిండ్లు అస్తమానూ పిల్లలకు పెడ్తూ—సక్రమాహారం ఎంతశ్రద్ధగా తయారు చేసి పిల్లలకు పెడుతున్నా లాభం వుండదు. అందువల్ల బడికిపోయే పిల్లల శరీరాభివృద్ధికి ఆహారపోషణముఖ్యమైనది-అవసరమైనదీను.

పిల్లల దుస్తుల, శరీరపరిశుభ్రత విషయంలోకూడ తల్లులు శ్రద్ధ తీసికోవాలి. కొందరు పిల్లలకి బడికి వెళ్ళేముందు బట్టలు వేసుకోటం బద్ధకం: వచ్చింతరువాత ఆ బట్టలు తీయటం బద్ధకం. ఫలితంగా ఇంట్లోనూ, ఆటల్లోనూ, స్కూల్లోనూ ఒకే దుస్తుల్లో వుంటుంటారు. బద్ధకంవల్లో, ఇంటి పని తొందరవల్లో, తల్లులు వారి విషయం చూడరు. ఫలితంగా పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంలో వెనకబడతారు. పిల్లల తలవెంట్రుకలు, గోళ్ళు దంతాలు మొదలయిన అవయవములు శుభ్రంగా వుండేలా తల్లులు శ్రద్ధ వహించి-పిల్లలకు నేర్పించినవాడు, చిన్నతనంనుంచీ ఈ విషయాలు నేర్చుకొన్న పిల్లవాడు ఎప్పుడూ అందంగా ఆరోగ్యంగా పరిశుభ్రంగా కనపడుతుంటాడు.

ఇంతవరకు నేను వ్రాసింది బడికి వెళ్ళుతూన్న పిల్లల ఆహారపోషణ, శరీర పరిశుభ్రత విషయంలో తల్లులు తీసికోవలసిన జాగ్రత్తలు. ఇక పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు తీసికోవలసిన శ్రద్ధా, జాగ్రత్తలు. కొందరు తల్లిదండ్రులకు పిల్లల చదువు విషయంలో దురాశ ఎక్కువ. పిల్లవాడికి అయిదో ఏడు

'మావూరు'

పెద్దది. బీభత్సంగా వుంటుంది. కొబ్బరికాయకొట్టి, కుంకుమపూజ చేయించి పొద్దువాలకముందే మళ్ళీ జనసమ్మర్దంలో పడ్డాం.

"ఓరుగల్లుకోట చూడండే ఏం చూసినట్టు? అని మాఆడబిడ్డ నిష్కర్ష చెసింది. కాని అక్కడ శిథిలాలుతప్ప మిగిలిందేమీ లేదు. అంతా చెక్కానగళ్లు పడిపోయిన వరుసలు. ఒక్కకోట ద్వారాలు మాత్రం వున్నై. అలాంటి ద్వారాలే కోటకు నలుదిక్కులావుండేవట. ఈ కోటనుంచే హనుమకొండలోని సహస్రస్తంభ దేవాలయానికి రహస్యమార్గం ఉండేదని, మహారాజు, అంతఃపురస్త్రీలు ఆ మార్గానే శివార్చన చేయడానికి వస్తుండేవారని ప్రతీతి. ఏమైనా ఆవాతావరణంలో అక్కడేమీ లేకపోయినా, మన ప్రాచీన వైభవమంతా గుర్తుకొస్తుంది. చరిత్రలోనణగిపోయిన ఆంధ్రవసుంధరాధిపోజ్జ్వల నిజప్రతాపరభసంబోక స్వప్నకథా విశేషమై, అని మనకూ ఆవేశం విచారం కలుగుతాయి. ★

జరుగుతున్నా, ఆరోక్లాసు చదివేయాలని ఆశపడుతుంటారు తలిదండ్రులు. తమ పిల్లల విషయంలో ఎన్నో, ఆశలు, ఆశయాలు వుండటం సహజమే అనుకోండి; కానీ మరీ దురాశపడటం మంచిది కాదేమో. వయస్సుకు-ఆరోగ్యానికి శక్తికి మించిన శ్రమా చదువూ పిల్లలకు ఉండకూడదు. పిల్లలు బాగా చదివేసి ఫస్టుగా రావాలని ఆశిస్తున్నా, మరోపక్క వాళ్ళ ఆరోగ్యం సంగతి చూసుకోవాలి. పక్కింటి పిల్లవాని కన్నా, తమ పిల్లవాడు రెండుక్లాసులు దాటిపోవాలని (డబుల్ ప్రమోషన్) వుద్దేశంతో పిల్లవానికి ట్యూషన్లు పెటించి శతవిధాల ప్రయత్నిస్తారు: కాని పిల్లవాని వయస్సెంత వాడి శక్తి ఎంత; గ్రహింపుజ్ఞానం ఎంత వరకూ వుంది, అనే సంగతి ఆలోచించరు. ఒక్కొక్కప్పుడు పిల్లల చిన్న వయస్సులోనే విశేష ప్రతిభ కనపరచవచ్చు. అలాంటప్పుడు కూడ నిదానంగా కుర్రవాడ్ని చదువుకోనివ్వాలి గాని వయస్సుకు-శక్తికి మించిన చదువూ-శ్రమలతో పిల్లవాణ్ణి ఉక్కిరి బిక్కిరిచేసి శారీరక - మానసిక ఆరోగ్యానికి భంగం కలిగించకూడదు. ఈ విషయపరిగ్రహణంలో పిల్లలకు-కావలసినంత కాలమూ-స్వేచ్ఛా-విశ్రాంతీ ఎంతైనా అవసరం. కొందరు తల్లులకు తమ పిల్లలు బహుముఖ ప్రజ్ఞావంతులు కావాలని ఎంతేనా ఆశ. స్కూలుచదువుతోపాటు మరోప్రక్క, హిందీ, ఇంకోవైపు సంస్కృతం-సంగీతం, చిత్రలేఖనం మొదలయిన విద్యలన్నిటిలోనూ ప్రవీణులు కావాలని విశ్రాంతి కాలంలో వాటన్నిటిని నేర్పిస్తుంటారు. ఇలాంటి పిల్లలచదువు నిచ్చెనలా ఆకాశం అంటుతున్నా-శరీరాలు మాత్రం బలహీనంగా భూమిలోకి క్రుంగిపోతుంటాయి. గనుక పిల్లలు పరీక్షలు పాసవ్వటమే ముఖ్యం కాదు. ఆరోగ్య జీవితంలో కూడ వాళ్లు ఒక్కొక్క అడుగు ముందు కేస్తుండాలి.

సాధారణంగా పిల్లలు కొత్తలో బడికి పోవటం అంటే భయపడతారు. బడికి పోరు అలాంటప్పుడు తల్లులు వాళ్ళకి అణాయో, కానీయో ముడుపు చెల్లించి మరీ బడికి పంపుతుంటారు. అప్పటినుండీ పిల్లలు ఈ లంచానికి అలవాటుపడి బడికి వెళ్లేముందు అమ్మముందర చేయి చాపుతూ తయారు. అణా ఇస్తేనే బడికి వెళ్ళతాడు. లేకపోతే గైరుహాజరు: ఇటువంటి అలవాట్లు తల్లులే పిల్లలకు నేర్పించి వాళ్లను పాడుచేస్తుంటారు.

పిల్లలు ఒక్కొక్కసారి బడికి పోవటానికి ఊరికే పేచీ పెడుతుంటారు. ఏడుస్తారు. ఆ సమయాల్లో సాధారణంగా మనం చేసే పని కొట్టి-తిట్టి-బలవంతాన బడికి పంపుతుంటాం. ఇలా చేయటంవల్ల చాల మట్టుకు పిల్లలు బడికి పోవటానికి అలవాటు పడతారు. కాని కొన్నిసార్లు ఎన్ని దెబ్బలు తిన్నా సరే బడికి పోరు. మొండికేస్తారు అలాంటప్పుడు పిల్లల్ని చావగొట్టి చెవులు మెలేయటంవల ఫలితం వుండదు. మా బంధువుల అమ్మాయి వుంది. ఆరేళ్ల పిల్ల. ఒక్క రోజే బడికి వెళ్ళింది. అంతే-మర్నాటినుండి బడిఅంటే హడలు. వెళ్లనని ఏడుపు. వాళ్ళమ్మ ఎంత కొట్టినా లాభం లేకపోయింది. ఆఖరికి తాతగారు బుజ్జగించుతూ 'ఎందుకు: పాపా! బడికి వెళ్ళవ్' అని అడిగితే 'భయమేస్తుంది మాస్టార్ని చూస్తే. పాత్తిమీద గిల్లేత్తున్నాలు' అని బావురుమని తాతగారి మెడ కౌగలించుకుంది. అసలు సంగతి తెల్సుకున్నాక బడి మార్చారు. అంతే పాప ఏ ఒక్కరోజూ బడి మానకుండా హాయిగా వెళ్లిపోతున్నది. పిల్లల విద్యాప్రమాణంలో - ఇంటి వాతావరణం తలిదండ్రుల-అటు చదువు నేర్పే వుపాధ్యాయుల మనస్తత్వాలు విపరీతంగా ఫలితాన్నిస్తాయి.

ఎప్పుడూ కలహించే తలిదండ్రుల మధ్య పెరిగిన పిలలూ-పిల్లలమీద ఎక్కువగా అధికారం చూపుతూ-తమ మాట అంటేనే భయపడేటట్లు తయారయిన పిల్లలు మందకొడిగా, నిరుత్సాహంగా తయారవుతారు. ఇంటియొక్క విషాద వాతావరణం అంతా వారి లేతమెదడులలో చెరగని ముద్రవేసి వారికి దేనియందు ఆసక్తి లేనివారినిగా చేస్తుంది. అలానే చదువు నేర్పే ఉపాధ్యాయుని ప్రభావంకూడ పిల్లల మనస్తత్వంపై అమోఘంగా పనిచేస్తుంది. ఎప్పుడూ కోపంగా కసరుతూ-తిట్టుతూ కొట్టుతూ వుండే మాస్టార్ని పిల్లలు అసహ్యించుకుంటారు. అలాంటప్పుడు వారి దృష్టిలో ఆ బడి ఒక భూతంలా, ఆ మాస్టారు ఒక పెద్ద పులిలా అవుపించుతాడు. తెలివైన ఉపాధ్యాయుడు తానే ఒక చిన్నకుర్రవానిగా మారిపోయి తాను నేర్పదలచుకొనిన సంగతులు ఆ లేతమస్తిష్కాల్లో అతిసున్నితంగా, జాగ్రత్తగా పదిలపర్చటానికి ప్రయత్నించుతారు. ఇలాంటి దశలో ఉపాధ్యాయుడు ఒక ఆత్మబంధువులా పిల్లల హృదయాల్లో హత్తుకుపోతాడు

చదువుకొంటున్న పిల్లలు

కొందరికి తమ పిల్లలు ఎప్పుడూ చదువుతూ వుండటం గొప్పగా వుంటుంది. బడి నుంచి ఇంటికి వచ్చిన తర్వాతకూడా కొంత స్వేచ్ఛగా ఆడుకొంటూ ఊపిరి పీల్చుకో నీయకుండా 'చదువూ-చదవ్వే' అంటూ వాళ్ళని వేధించుకు తినటంవల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం దెబ్బ తింటుంది. పిల్లల్ని క్షణంసేపు స్వేచ్ఛగా వదలడానికి ఇష్టపడరు. అలా వదిలితే చెడి పోతారని అపోహ. నిమిష నిమిషానికి అబ్బాయ్. చదవరా: అమ్మాయ్. చదవ్వే' అంటూ చెకింగ్ చేస్తుంటారు. ఇలా ఎప్పుడూ చదవమని చెప్పటంవల్ల పిల్లలకు చదువుమీదున్న కొద్ది అభిలాష ఇట్టే ఎగిరి పోతుంది.

బడికిపోతున్న పిల్లలంటే మరీ పసివాళ్లు కారు. శారీరకంగా, మానసికంగా ఎదుగు తున్న వాళ్ళని-రబ్బరు బొమ్మల్లా చూడక-తమ విషయాల్ని గురించి, ఆలోచించే వారినిగా కొంతస్వేచ్ఛ, అవకాశం వారి కిస్తూ పిల్లల వ్యక్తిత్వాన్ని వికసింప చెయ్యాలి. పిల్లల్ని బడిలో వేయటంతో నే వాళ్ళంతా విజ్ఞానపరులై పోరు. తలిదండ్రులు పూర్తిగా వారిని బడికే వదిలివేయక బడిలో తమ పిల్లలు ఎంతమట్టుకు నేర్చుకుంటు న్నారు-ఏ విషయాల్లో వెనకబడుతున్నారు. మొదలయినవాటిలో శ్రద్ధ గనపరుస్తూ వుండాలి. ఆ బాధ్యత అంతా పూర్తిగా ఉపాధ్యాయులదే అనే వుద్దేశంతో పిల్లల చదువు విషయం శ్రద్ధ తీసుకోకుండా - వాళ్ల చదువులో వెనక బడినప్పుడు గాని-ఫెయిలయినప్పుడు గాని-వుపాధ్యాయులను విమర్శించుతూ వుంటారు. తల్లిదండ్రులు - ఉపాధ్యాయులు పిల్లల చదువు విషయంలో ఒకరి కొకరు సహకరించినప్పుడే పిల్లల చదువు రాణించుతుంది. పసి పిల్లల చదువువిషయంలో అనేకము లయిన మార్పులు చేయబడుతున్నాయి. మాంటిసోరీ, కిండర్ గార్టెన్ పద్ధతుల ద్వారా నర్సరీ పాఠశాలల్లో పిల్లలకు విద్య గరపబడుతోంది. ప్రకృతిపరిశీలనద్వారా - చుట్టూరావున్న వస్తు సముదాయాన్ని గమనింప చేయటంద్వారా పిల్లలకు అక్షరజ్ఞానం కలిగిస్తున్నారు. త్వరలోనే 6 సం॥ మొదల్లు 11 సంవత్సరములలో పిల్లలకు నిర్బంధ ప్రాథమిక విద్య అమలు జరుప నిశ్చయిస్తు న్నారు. ఈనాటి పసిపాపలే రేపటి పౌరులు. ఈనాటి స్వతంత్ర భారతదేశంలో వారిని ఉత్తమ పౌరులుగా విజ్ఞానయోధులుగా తయారుచేసే మహత్తర బాధ్యత అటు తల్లి దండ్రులమీదా ఇటు ఉపాధ్యాయుల మీదా ఎంతేనా వుంది. ★

★ ఉత్తరాలు ★

(2-వ పేజీ తరువాయి)

అతిశయోక్తి

'సంగీత సౌపదం' మీద సినిమా లో వ్యాసం పెద్ద అతిశయోక్తి. నన్నడిగితే, సంగీత ప్రపంచంలో రామ్‌చంద్ర చితల్కర్ తరవాతే ఎవరన్నా. రామచంద్ర పుట్టు పూర్వాలెరిగి ఉంటే నౌషద్‌ను మరీ ఇంత పైకెత్తేసి ఉండరని అనుకుంటున్నాను.

ఎస్. శేషగిరిరావు,
—రాజోలు.

పొర 'పాటలు'

స్వరలహరి శీర్షిక క్రింద (గతవారం) సంగీత దర్శకుడు నౌషద్ పై వ్యాసంలో రచయిత మూడుసార్లు తప్పులో కాలేశారు. ఈ మూడూ క్షమింపరాని నేరాలనే నా నమ్మకం. అవి: 'తోడ్ దియా దిల్ మెరా' అనే పాట లతా నే పాడింది తప్ప ముఖేష్ కాదు. అందువల్ల 'దాంతో ముఖేష్ పైకి రావడం' అబద్ధం. 2. గులాబీలో సుహానీ రాత్ రఫీ ఒక్కడే పాడాడు. లతా లేదు. 3. ఘూల్ గయే సావరియా పాట బైజూ బావ్రా లోనిది. ఇలాటి పొరపాటు పై జరుగకుండా జాగ్రత్తపడాలి.

బి. విశ్వనాథ్—మద్రాసు.

ఈ మూడూ తప్పులు అన్నమాట రైటే.

నెమళ్లరాజు

కథ చాలా బాగుంది. ఎటొచ్చీ, అక్కడక్కడ నేను పెద్ద రచయిత్రిని, చిన్నపిల్లల కథ రాయలేనా?' అనే భావం తొంగిచూసి, కొన్నిచోట్ల నిజంగానే చిన్నపిల్లల కథ రాయలేని పరిస్థితులోకి లాక్కుపోయింది. కొన్నిచోట్ల "మరింత ఆశ్చర్యపడి—లేచి" "ఇది కలయా?" "కాదు ఇలయే!" (విక్రమార్కుడి మార్కు సింహాసనంలా నో ఎక్కడో కాపీ) వంటివి, మరికొన్ని పెద్దలు మాత్రమే అర్థం చేసుకుని, ఆనందించదగ్గ చమత్కారాలున్నాయి.

మా పాప, "రాజుగారి అన్నం కుక్క పట్టుకుపోతే మళ్ళీ వండుకోడం చేతకాదా అమ్మా!" అని అడిగింది,

జి. రంగమణి (ఒంగోలు)

"కాఫీ మంచిదా ?"

శిష్టా కోమల దేవిగారు వ్రాసిన "కాఫీమాని కాశీయాత్ర చాలా బాగుంది. వారికి నా అభినందనలు.

కె. హేమలత (చేబ్రోలు)

"కాఫీమాని కాశీయాత్ర" అన్న వ్యాసం వ్రాసిన శిష్టా కోమలీదేవిగారు కొన్ని అసంగతమైన విషయాలు పేర్కొన్నారు

"కాఫీ త్రాగితే, ఆరోగ్యం దెబ్బతినదు—కాఫీ దేహానికి మంచిది—నూటికి ముగ్గురు మాత్రమే కాఫీవల్ల చెడిపోతున్నారు. ఆ నష్టం పాలుగుప్తవల్ల కూడా వస్తున్నది." అనే అబద్ధాలు వీరు ఏ డాక్టరు పరీక్ష వ్యాసై వ్రాశారో మాటకు తెలియడం లేదు. మధ్యతరగతి కుటుంబీకులనుమాత్రం (డబ్బుఖర్చని) మానుకోమని చెప్పారు. అమాత్రమన్నా మంచిమాట వ్రాసినందుకు సంతోషం. కాని ఈ మాటవల్ల మానుకోరు సరిగదా, ఈ వ్యాసం చదవడంవల్ల లేనివాళ్ళు సైతం అలవాటు చేసుకుంటారనే, నా నమ్మకం.

—దర్భా అన్నపూర్ణాదేవి, (ఒంగోలు.)

నరనరాలలో రక్తానికి బదులు కాఫీ ప్రవహించే యీ రోజుల్లో కాఫీమాని కాశీయాత్ర చేసే వారెవరు.

గుడిపూడి సత్యలక్ష్మి (చీపురుపల్లి.)

"కాఫీమాని కాశీయాత్ర" చేసేవారు 'ఇండియా'లో యెంతమందివున్నారో...?

ఈరంకి సరస్వతి (మద్రాసు.)

కాఫీమీద అభిమానమున్న డాక్టర్లు రిమార్కులే వ్రాశారు కాని నష్టములను గురించి వ్రాయలేదు.

కాఫీ తీసుకొనుటవల్ల మెదడుకి, హృదయానికి తత్కాలికంగా ఒక పది నిముషాలు మాత్రమే చురుకుగా ఉంటుంది. తరువాత ఇదివరకుకంటె ఎక్కువ నీరసము, కాళ్ళు లాగుట మొదలగునవి కలుగుతవి. దీనివల ఎక్కువ నష్టములేగాని లాభములు తక్కువ.

పి. వి. రమణాచార్యులు (పెద్దేశం.)

ప్రేమ జ్యోతిగారు వ్రాసిన 'స్త్రీ స్వాతంత్ర్య మర్యాద' అన్న వ్యాసం చదివాను. 'స్త్రీని కంట్రోలు చేయడం సాధ్యమా' అన్న వాక్యం సమంజసంగా లేదు. అలంకారాలకోసం పడికే వాళ్ళకోసం ఇదొక గొప్ప అలంకారం కావచ్చు.

డి. ఎన్. బాబా (ఒంగారు.)

'ప్రాణంలేని స్టీలు, సిమెంటు, బియ్యం, పంచదారలాటి వాటినే కంట్రోలుచేయలేని యీ నాయకులు ఆ శక్తిస్వరూపిణి స్త్రీని కంట్రోలుచేయడం సాధ్యమా." ఆమె మర్చిపోయి అసలైన నిజం చెప్పారు. ఇన్ని కట్టుబాట్లువుండి యింతహంగామా వుంటేనే యిప్పటికాలపు జనాభా అంతంతమాత్రంగా వుంది. ఇహ యివిలేకపోతే మరి అడిగారూ.

—దుగ్గిరాల రామారావు, (ఏలూరు.)

అహల్య, ద్రౌపది, సీత, తార, మండోదరి సుమతి మొదలగు పతివ్రతాశిరోమణుల కాలముననే "స్త్రీబుద్ధిః ప్రళయాంతకః" యను నానుడి వాడుకలో నున్నదనిన్ని ఆధునిక యుగములో కట్టుబాట్లు అంతకు అరురెట్లధికముగా అమలులో నున్నా నష్టమేమీలేదు.

—జి. గోవర్ధన్, (పరడ, నల్గొండ.)

*　　*　　*

పూసలతో సంచి కుట్టే విధానం బి. లీలావతిగారు విపులంగా చాలా బాగా వ్రాశారు. స్వెట్టరు సూదులతో అల్లే విధానం వ్రాశారు కాని అల్లిక సూదితో కుట్టే విధానం చెప్పలేదు. పల్లెలలో అయితే స్వెట్టరు అల్లిక చేతనైనవారు చాలా అరుదుగా ఉంటారు. కాబట్టి అల్లిక సూదితో కుట్టే విధానంకూడా తెలుపవలసిందిగా కోరుతున్నాం.

కసుకుర్తి రోహిణీదేవి (పొన్నేకల్లు)

చదరంగం

కోటతో ఆటకట్టు

జాతీయ పద్ధతిలో రాజుకి ఒక్కసారి గుర్రపు నడక అనుమతించారు. అలాగే అంతర్జాతీయ పద్ధతిలో 'కోట' కట్టుకొనే సౌకర్యముంది.

దీనిని తెలియనివాళ్ళకోసం వివరిస్తాను. రాజునిగాని ఏనుగునిగాని పుట్టుగడినుండి కదపనప్పుడు, వాటిమధ్య గళ్లు ఖాళీగా ఉన్నప్పుడు, ఆగళ్లు పగలో లేనప్పుడు, రాజుకి 'షా' చెప్పనప్పుడు, ఒకేఎత్తులో రాజునీ ఏనుగునీ కదిపి కోటకట్టవచ్చు. రాజువైపు ఏనుగుతో కోటకట్టినప్పుడు రాజుని కుడిచేతిపక్క రెండుగళ్లు (అంటే గుర్రపు గడిలోనికి, ఏనుగుని దాని ఎడమకు రెండు గళ్లు (అంటే శకటు గడిలోనికి) కదపాలి. మంత్రివైపు కోటకట్టినప్పుడు రాజుని యథావిధిగా ఎడమచేతివైపు రెండుగళ్లు (అంటే శకటు గడిలోనికి) ఏనుగును మాత్రం దాని కుడి పక్క మూడుగళ్లు (అంటే మంత్రి గడిలోనికి) కదపాలి. కోటకడుతున్నప్పుడు విధిగా రాజునే ముందు కదపాలి.

ఈ సౌకర్యం చాలా లాభసాటి. ఒకొక్కప్పుడు కోటకడుతూ ఆటకట్టవచ్చు. దీనికి ఉదాహరణగా ప్రఖ్యాత బ్రిటిష్ చదరంగ రచయిత హెచ్. గొలెమ్ బెక్, విఖ్యాతి చెందిన ఈ క్రింది ఆటని పేర్కొన్నాను.


డచ్ రక్షణ—లండన్ 1912

తెలుపు	నలుపు
డాక్టర్ ఎడ్వర్డ్ లస్కర్	సర్ జార్జి ఏ. థామస్
1. బ — మ 4	బ — రా 3
2. గు — రాగు 3	బ — రాశ 4
3. గు — శ 3	గు — రాశ 3
4. శ — గు 5	శ — రా 2
5. శ × గు	శ × శ
6. బ — రా 4	బ × బ
7. గు × బ	బ — మగు 3
8. గు — రా 5	కోట (రాజువైపు)
9. శ — మ 3	శ — గు 2
10. మ — ఏ 5	మ — రా 2

ఈ పదెత్తులు పూర్తికాగానే, లస్కర్ (తెలుపు) ఎనిమిది ఎత్తులలో ఆటకట్టు అని ప్రకటించాడు.

కోటతో ఆటకట్టుకి ఉదాహరణ.

నలుపు-సర్-జార్జి థామస్



తెలుపు-డాక్టర్ ఎడ్వర్డ్ లస్కర్.

ఆటకట్టుకు దారితీసే ఎనిమిది ఎత్తులూ ఇవి :


11. మ × బ షా!!	రా × మ
12 గు × శ జమిలిషా	రా — ఏ 3
13. గు (రా 5) - గు 4 షా	రా — గు 4
14. బ — ఏ 4 షా	రా — శ 5
15. బ — గు 3 షా	రా — శ 6
16. శ — రా 2 షా	రా — గు 7
17. ఏ — ఏ 2 షా	రా — గు 8
18. కోట—	ఆటకట్టు.

కోటతో ఆటకట్టుక్రింద ఉదాహరణగా చూపడానికి గొలెమ్ బెక్ దీనిని పేర్కొని ఆఖరిఎత్తు 'కోట' అన్నాడు గాని, జంట రచయితలు 'జార్జి రెనాడ్,' విక్టర్ ఖాన్‌లు తమ ఆర్ట్ ఆఫ్ చెక్ మేట్'లో '18: రా—మ 2 ఆటకట్టు' అని ఈ ఆటనే ఉదహరించారు.

ఏమైనా— సరైన సమయంలో (కోట) కట్టడం లాభసాటి.

స్కాట్లండు దేశపు మాజీ ఛాంపియన్ పి. వెన్‌మన్ చాలా సమస్యలు రచించి పుస్తకరూపంలో ప్రకటించారు. రెండెత్తుల సమస్య ఒకటి ఆయనిది ఈ క్రింద ఇస్తున్నాను.

నలుపు (8 కాయలు)



తెలుపు (8 కాయలు)

దీని జవాబు కోసం 61 పేజీ చూడండి.

నవి నగు 8 నవి నరా 1/నబ నశ నబ నబ నను 1 నబ నబ/1 నబ 2 నబ నశ 2/4 తెగు 2 తెమ/8 తెబ తెగు 8/8 తెశ 4/తె, తెబ తెబ 2 తెబ తెబ తెబ/తెఏ 8 తెరా 2 తెఏ/

ఋణానందలహరి

(7 వ పేజీ తరువాయి)

మేలు జన్మ జన్మలకీ జ్ఞాపకం చేసుకుంటాను. ఋణం ఈజన్మకి తీర్చలేడు. చర్మం చెప్పులుకుట్టించడానికి అభ్యంతరం లేదు కాని బాగుండదు. జోళ్ళు పల్చగా వస్తాయి. అంతకన్న గవర్నమెంటు వాళ్ళు చేయిస్తున్న జోళ్ళు చాలా మంచివి. మన్నును. చౌకనును.

పోతే అప్పు సంగతి గుర్నాధం కనకరేపు తెల్లారి ఏడున్నరకి రొఖం జత పరచకపోతే అప్పారావు శివాలయం గుమ్మం దగ్గిర్నించి సరాసరి పొరుగు లోకం, ఏకైలాసమో పోయి అక్కడ అప్పువెతుక్కోవలసివస్తుంది. లేదా కోనెల అసింటా కూర్చున్న స్వామి ఋణానందతో కలసి ఋషీకేశం లేచిపోవలసివస్తుంది. సన్యాసం కూడా ఆత్మహత్యే నన్నారు పెద్దలు మరి. కొబట్టి గుర్నాధం ఈ ముక్క మనసులో ఉంచుకు మరీ వాళ్ళ నాన్నని ఒప్పించడం మంచిది. అని ఋణధీరుడు డా॥ అప్పారావు క్రితం రోజు రాత్రి శివాలయం దగర గుర్నాధానికి ఋణహృదయం విశదం చేశాడు.

ఆముక్కే మనసులో ఉంచుకుని, ఓ మూల తనకీ అనుమానం పీకుతున్నా తండ్రి ఎదట పడి నసుగుతూ నిలబడ్డాడు గుర్నాధం మర్నాడు ఉదయం అని సుబ్బన్నా కథ ఆపి కడుపారా గాలి భోంచేసి బుస్సున తేన్చాడు.

* * *

ఇంతకీ ఎవరీ అప్పారావు. ఆపిల్లాడు వీడికి అప్పిచ్చేశాడా? అన్నాడు చీమల సింహాద్రి కుతూహలంతో.

సరిగ్గా ఈప్రశ్నే మునసబుగారూ అడిగారు.

అబ్బాయ్ ఎవరోయ్ ఈ అప్పారావు. నీకెలాటి స్నేహం ఇతనితో. ఇంత డబ్బు నమ్మి ఇవ్వమ్మనా? నాయెదుట పడి అడగ డేం అన్నారు.

అప్పారావు నాకు మెడ్రాసులో స్నేహం అయాడు నాన్నా అన్నాడు గుర్నాధం.


(బాకీ పైవారం)

క్రీడారంగం:

ఇంగ్లండులో టెస్టుమేచ్

ఇంగ్లండులో ఇప్పుడు పర్యటనచేస్తూ వున్న భారతజట్టులో చెప్పుకోతగ్గ ఆటగాళ్లెవరూ లేరు. ఇంగ్లండు వెళ్లటముందే ఈ జట్టులో ఉన్న కొందరి ఆటగాళ్ళ యొక్క అర్హతలను గురించి చాలామంది అసంతృప్తిని వెల్లడిచేశారు. ఆటగాళ్ళ ఎన్నిక విషయములో మిగతా సెలక్షను కమిటీ మెంబర్లతో విభేదించినందున సెలక్షనుకమిటీ మెంబర్లలో ఒకరైన సి. రామస్వామిగారు రాజీనామా యిచ్చారు. చివరికి పార్లమెంటులో సెలక్షను బోర్డులోని మెంబర్ల యొక్క యోగ్యత, నిజాయితీలను గురించి ప్రశ్నలు వేశారు. దీనిమూలకంగా డా॥ పి. సుబ్బరాయన్ అధ్యక్షతకింద ఒక కమిటీ ఏర్పడింది. భారతదేశం తరఫున ఎన్నిక అయిన ఆటగాళ్ళ యోగ్యతను పరీక్షించటానికి ఈ కమిటీ ఒక ఉపసంఘాన్ని నియమించింది. అయితే ఈ ఉపసంఘంగడువు తక్కువగా వున్నందున ఈ విషయమై పరీక్షించుటకు వీలుపడదని తెలియజేసింది. అందువల్ల క్రికెట్ బోర్డు అజమాయిషీ క్రింద ఎన్నికయిన ఆటగాళ్ళందరు మనదేశ ప్రతినిధులుగా ఇంగ్లండుకు వెళ్లారు. ఎన్నికయిన ఆటగాళ్ళలో హైదరాబాదు ఆటగాడైన జయసింహ, సర్వీసెస్ ఆటగాడైన ముద్దయ్య బొంబాయి ఆటగాడైన అరవింద ఆప్టేల ఎన్నికను ఎవరు అనుకోలేదనే చెప్పాలి. అక్కడికి వెళ్ళిన మనదేశం జట్టు ప్రతిభను ఏమాత్రము చూపకుండా కౌంటీమాచ్‌లలో కూడా చాల పేలవంగా ఆడారు. అయితే కొన్ని కౌంటీమాచ్‌లలో పాలి ఉమ్రిగర్ విశేషమైన సత్తుదలను. నైపుణ్యమును ప్రదర్శించి మూడు మాచ్‌లలో ఒకే ఇన్నింగ్సులో రెండువందల పరుగులకు పైన చేశారు. అయితే ఈయన మొదటి మూడు టెస్టులలో ఈ ప్రతిభను కనపరచలేకపోవడము చాలా శోచనీయము.

మొదటి టెస్టులో ఇంగ్లండు జట్టు ఒక ఇన్నింగ్సు 59 పరుగుల తేడాలో భారత జట్టును ఓడించారు. ఇంగ్లండు బాట్స్‌మన్ పీటర్ మే అద్భుతంగా ఆడి 106 పరుగులను చేశారు.



మొదటిసారిగా టెస్టులో పాల్గొని, భారతీయజట్టుతరఫున చక్కగాఆడిన ఆక్స్‌ఫర్డువిద్యార్థి అబ్బాస్ అలీబేగ్.

రెండవ టెస్టులో మనదేశం జట్టు అంతకంటే బాగానే ఆడారని చెప్పాలి. ఇంగ్లండు జట్టు శ్రమతో కష్టపడి ఆడవలసి వచ్చింది. ఈ టెస్టులో అప్పుడప్పుడు పైచెయి మనదే అనిపించిందికూడా. భారతదేశంజట్టు మొదటి ఇన్నింగ్సులో 168 పరుగులను చేశారు. ఇంగ్లండు వారు మొదటి ఇన్నింగ్సులో 226 పరుగులు చేశారు. భారతీయ బౌలర్లలో సురేంద్రనాథ్ దేశాయ్ చాలబాగా బౌల్ చేశారు. భారతీయ బాట్స్‌మన్ వీరి కృషిని ఉపయోగించుకోలేక పోయారు. రెండవ ఇన్నింగ్సులో భారతీయ జట్టు 165 పరుగులను చేశారు. ఇంగ్లండు జట్టు 2 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో రెండవ టెస్టును గెలిచారు.

మూడవ టెస్టులో ఇంగ్లండు జట్టు ఒక ఇన్నింగ్సు 173 పరుగుల తేడాతో భారత జట్టును ఓడించారు. ఇంగ్లండు బాట్స్‌మన్ క్రాడీ 160 పరుగులను చేశారు.

నాల్గవ టెస్టులో ఇంగ్లండు జట్టు భారత జట్టును 171 పరుగుల తేడాతో ఓడించారు. మొట్టమొదటిసారిగా టెస్టులో భారతదేశం తరఫున ఆడుతున్న ఆక్స్‌ఫర్డ్ విద్యార్థియైన అబ్బాస్అలీ బేగ్ 112 పరుగులను చేశారు. ఆడుతున్న మొదటి టెస్టులోనే 100 పరుగులను ఇంతవరకు భారతీయ ఆటగాళ్ళలో ఆరుగురే చేశారు. ఈ టెస్టులో ఉమ్రిగర్ 118 పరుగులను చేశారు. టెస్టులన్నిటిలోను భారతీయ బాట్స్‌మన్ వైఫల్యానికి ముఖ్యకారణం ఇంగ్లండు ఫాస్టు బౌలర్లను ప్రతిఘటించలేకపోవడమే. ఇంతవరకు అయిన టెస్టు మాచ్‌లను బట్టి ఇంగ్లండు ఆధిక్యము సుస్పష్టమవుతున్నది. భారత దేశం జట్టు ఇంతవరకు ఆడిన మాచ్‌లలో నాలిగింటిని మాత్రమే గెలిచారు. 7 మాచ్‌లను ఓడిపోయారు. మిగతా వాటిని డ్రా చేశారు.

ఇంగ్లండులో ఆటలలో కూడా తర్ఫీదు చేసే పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలల్లో పురోభివృద్ధికి రాదగిన బాలురను సుప్రసిద్ధ ఆటగాళ్ళు తర్ఫీదుచేస్తారు. మన దేశంనుండి కొందరిని ఈపాఠశాలకు పంపుటకు నిర్ణయించినట్లు క్రికెట్ బోర్డ్ వారు ప్రకటించారు. దరిమిలాన ఆర్థిక స్థితివల్ల పంపుటకు వీలు కాదని తెలియజేశారు. అయితే క్రికెట్ మన దేశంలో పురోభివృద్ధికి రావాలంటే మనదేశంలో ఆట ఇతర దేశాల స్థాయిలో వచ్చే వరకైనా యోగ్యులైన బాలురను ఇటువంటి పాఠశాలలకు పంపటం అవశ్యమేమో! ★

రాజధాని కబుర్లు

(6 వ పేజీ తరువాయి)

పోలీసులు ‘ఇక్కడ చాలా కేసులువున్నాయి. శ్రీ 420 ని మా వద్ద కొన్నాళ్ళపాటు పంపించండి’ అని బతిమాలుకున్నారు. ‘సరే’ అన్నారు మనవాళ్ళు. అక్కడ మేజస్ట్రేటుకి జబ్బు చేసిందని చెప్పి, ఆసుపత్రి చేరి, పదివేలు తనది కాదనుకొని, మాయమయిపోయాడు. పూర్వ జన్మదుష్కృతం. ఏమంటావ్? మళ్ళీ విశాఖపట్నం వచ్చి, మోసంచేసి పట్టుబడి, ఒక సంవత్సరం శిక్షపడి, శిక్షాకాలంలో ఇక్కడికి తీసుకురాబడ్డాడు. ఇప్పుడిక్కడే ఉన్నాడు!”

“అమ్మ బాబోయ్!” అంది న్యూ. జ. స్థా. జేబులు తడుముకుంటూ.

“ఫరవాలేదులే. నీ దగ్గరా, నా దగ్గరా డబ్బులేదుగా? ఐనా—పోలీసుల నిఘాలో ఉన్నాడు. క్షయవ్యాధి ఉందని చెప్పి ఆసుపత్రిలో చేరాడుగాని కొంతకాలం, సబిన్స్పెక్టర్లను కాపలాపెట్టింది మనపోలీసుశాఖ. పలాయన మంత్రం ఎలవేశేలా ఫలించదు చూడు. అతన్ని పట్టుకోడానికి బాధ్యులెవరో తెలుసా? ఇన్స్పెక్టర్ ఖాజా ఆల్తాఫ్ అహమ్మద్. సబిన్స్పెక్టర్ మీర్ అహమ్మద్ అలీ.”

“ఇది సరేకానీ—పునరపి పునర్ పునర్వివాహం చేసుకున్న వాణ్ణిగురించి చెప్పమంటావా?”అని అడిగింది శ్రీ న్యూ. జ. స్థా.

“ఎన్నిసార్లేమిటి?” అంది న్యూ. జ. స్థా.

“వచ్చే వారం!” అంది క్లుప్తంగా శ్రీ న్యూ. జ. స్థానం. ★

ధాన్యపు గింజలు

బాల సాహితి

మిథిలానగరంనుంచి తూర్పుగా కోసున్నరమేర దాటిన తర్వాత వున్న పూలతోటకు ఆనాడు జనకుడు, అతని వేడుక చెలికాడు "ఆనంద్" విహారార్థం వెళ్ళేరు. విలాసవిహారం చాలించి తిరిగి కోటకు బయల్దేరేటప్పటికి సూర్యుడు పడమటికొండల వెనుక దాగుకుంటున్నాడు. పూలగుత్తులను పలకరించుకుంటూ పిల్లగాలులు మెల్లిగా ప్రయాణం చేస్తున్నాయి. తేనె దొంగనిపట్టుకోడానికి పద్మం రేకుల్ని తమాషాగా ముకుళించింది. దళాల మధ్య చిక్కబడిన తుమ్మెద 'ఝు'మ్మని రొదచేసుకుంటూ ఖైదు తప్పించుకోడానికి ప్రయత్నిస్తోంది.

అవి పండుగరోజులు కావడంచేత ఊరివెలుపల వున్న కళ్ళాలలో పల్లెపడుచులసందడి జాస్తీగా వుంది. నూర్చిన ధాన్యాన్ని గాదెలలోకి పంపినప్పుడూ, ధాన్యం గాలికి ఆరబోసినప్పుడూ ఉల్లాసంతోనూ ఉద్వేగంతోనూ పాడే పల్లెపదాలు ఎంతో హాయిగా రాజుగారి చెవిలో పడుతున్నాయి. సోదిచెప్పే శకునపక్షికీ, గ్రామదేవత అయిన బంగారమ్మను పూజచేసే పెద్ద పేరంటాలికీ, కాగితాలు రాసే (శిష్టు) కరణానికీ, కళ్ళంలో నాయిలంతా చాటంతో ధాన్యం తీసి యిస్తున్నారు. ఇప్పుడు కొత్తధాన్యంకోసం ఆశపడే యాచకులు చాలామంది అక్కడే కూర్చుని కుంపెద్దల్ని ఆశ్రయిస్తూ స్తోత్రపాఠాలు చేస్తున్నారు.

రాజుగారు ఆనంద్ చెప్పే ముచ్చట్లు వింటూ మెల్లిగా ముందుకు నడుస్తున్నారు. ధాన్యపుబస్తాలతో వెళ్ళిన రెండెడ్ల బళ్ళజాడ మార్గంలో స్పష్టంగా గోచరమౌతోంది. తోవలో అక్కడక్కడ ధాన్యపు గింజలు కూడా రాలేయి. ఆ బళ్ళు కోటలోవున్న గల్లా కొట్లదగ్గరకు వెళుతున్నాయి కాబోలు!

రాజుగారి దృష్టి ధాన్యపుగింజల మీద పడింది. వెంటనే దారిలో రాలిన ప్రతిగింజా ఆయనఏరడం ప్రారంభించారు. సామ్రాజ్యాధిపతి, పైగా కాంక్షను తెగకోసుకున్న తత్త్వవేత్త నేలరాలిన ధాన్యపు గింజలకోసం కక్కుర్తిపడడంచూసి రాజుగారి వేడుక చెలికాడే అబ్బురపడ్డాడు. ఆనంద్ తనకళ్ళను తానే నమ్మలేకపోయినాడు. కాని రాజకార్యాన్ని విమర్శించడానికి ధైర్యం చాలక తానుకూడా జనకమహారాజును అనుకరించేడు. చుట్టుపక్కల వున్న ప్రజకి యిదంతా విడ్డూరంగా తోచింది. వారిద్దరూ మెల్లి మెల్లిగా ఒక్కొక్క గింజే ఏరుకుంటూ అర మైలు తోవ నడిచేసరికల్లా నాలుగు మూలలా బాగా చీకటిపడింది. మబ్బుతెరచాటునుంచి చందమామ కూడా జనకుణ్ణి ఒక్కొక్కసారి చూస్తూ, తిరిగి మబ్బుపక్కకి పారిపోతున్నాడు.

ఇంతలోనే ఎదురుగా గొప్ప కోలాహలం వినబడుతున్నాది. ప్రజలు కేకలువేసుకుంటూ తొందరగా అటూ యిటూ తిరుగుతున్నారు. అక్కడ యిదివరకే శిథిలమై, జీర్ణావస్థలో వున్న వంతెన కట్టు తెగింది. కింద పారే కాలువ పరిసరాల్ని పూర్తిగా తడిపింది. కాలువ మధ్య రమారమి మొలలోతువరకు బురద, బాడి వున్నాయి. ఇటుపక్క వున్న ప్రజ యిటు, అటువైపు వున్న జనం అటు

క్రొవ్విడి రామం

నిలబడిపోయినారు.

ఇంతలో రాజుగారు ఆ ప్రదేశం చేరినారు. ఆయన్నిచూసి అంతా చకితులైనారు. ఒత్తిడి తప్పించి ప్రభువుకి ప్రత్యేకంగా దారి ఏర్పాటు చేసేరు. కాగడాలు, దీపాలు అమితంగా వచ్చేయి. ఉద్యోగస్తులంతా ఊపిరిసలపడానికి తీరికలేనంత పనితో కొట్టుకుపోతున్నారు. ఒకవేపు అశ్వదళం కోటకు చేర్చవలసిన ఖజానా సంచులతో దారికోసం నిరీక్షిస్తున్నది. మర్నాడు దిగ్విజయ యాత్రకు బయల్దేరవలసిన సేనకు యీ అశ్వదళం తెచ్చే సొమ్ము పారితోషికంగా వినియోగపడవలసి వుంది. మరికొంత దూరంలో రాచబాట ఒడ్డున ధాన్యపుబళ్ళన్నీ వరుసగా నిలబడ్డాయి. ఈ సంచలనంతో మాకేమీ సంబంధంలేదన్నట్టుగా ఆ ఎద్దులు మెల్లిగా నెమరు వేస్తున్నాయి.

జనకుడు పరిస్థితిని ఒక్కక్షణంలో గ్రహించేడు. ప్రధానోద్యోగిని పిలిచి అతనిచెవిలో ఏమోచెప్పేడు. వెంటనే బళ్ళలో ధాన్యపుసంచుల్ని తెగగోసి సేవకులు బురదగుమ్మిని పూడ్చివేసేరు. గంటకూడా పూర్తి కాకుండానే అశ్వదళం గుమ్మిని దాటి కోటచేరుకున్నది. రిగ్గా సమయానికి సొమ్ము అందుతుందని సైనికులు సంబరపడ్డారు.

ఒక్కగింజకూడా పోనియ్యకుండా ఏరిన చక్రవర్తి సంచులకొద్దీ తెగగోసి ధాన్యం మట్టిపాలుచేయడంలోని రహస్యం జనానికి అవగతం కాలేదు. నగారాఖానాలోను, కోట వెలుపలకూడా గుసగుసలు బయలుదేరేయి. మర్నాడు నిండుదర్బారులో ప్రధానామాత్యుడు దిగ్విజయ యాత్రకు బయల్దేరబోయే సైనికులను ఉద్బోధిస్తూ, "వృథాగా ఒక క్షణమైనా జారిపోకుండా గట్టిగా పిడికిలి పట్టాలి. అర్హమైన పరిస్థితులలో చేతికి యెముకలేకుండా ఖర్చుపెట్టాలి." అని యింకా ఏదో చెప్పబోతున్నాడు. "దీనికి నిన్న ప్రభువు వారు ఏరిన ధాన్యపుగింజలే సాక్ష్యం" అన్నాడు ఆనంద్ కొంటెగా. జనకుని పెదవులమీద చిరునవ్వు మెరిసింది. ★

మేమే

నేటి బాలురా మేమే
రేపటి పౌరులమోయీ
భావి భారతావనికి
భాగ్యవిధాతలమోయీ.
దుర్మార్గము లరికట్టి
సన్మార్గము లూతాము
దేశములో శాంతి నెరపి
'స్నేహా'నే మురిపిస్తాం,
మానవసేవే ధరలో
మాధవసేవని గరపి
అస్పృశ్యత పారద్రోలి
అధికుల మనిపించుతాం,
భరతమాత సేవలోన
మేమంతా నడుంకట్టి
కన్నతల్లి కడుపారగ
కీర్తిని చేకూరుస్తాం.
నేటి కలత లన్ని బాపి
ప్రీతి జగతిలోన నింపి
మరల రామరాజ్య పథపు
చవిని ప్రజకు చూపిస్తాం.

సత్యం

చెప్పుకోండి!

1. గిరాకీలో గడియారానికి కావలసింది.
2. సందేహంలో పుట్టి పెరిగి నశించేది.
3. ఒక దేశం పేరు, ఒక నగరం పేరు. రెండూ పనిముట్లు.
4. 'తాగికంగారు' అనే పేరులో ఒక గోళం, ఒక వృత్తిగలది, ఒక తెగ, ఒక గాథ రాకనిపిస్తాయి చూస్తే.
5. 'శనగలు' చూడండి, వాటికన్నా విలువైనవి ఉన్నాయి.
6. సీకోట్సలో గొప్ప చక్రవర్తి ఉన్నాడు.


(జవాబులు 63వ పేజీలో చూడండి.)


విమానం కథ


పి. దక్షిణామూర్తి


రైటు సోదరులు విమానంమీద తొలి సారి (పన్నెండు సెకండ్ల సేపు) ఎగరడం తోటే, విమానంకథ అనేది అయిపోయిందనవచ్చు. తరవాతిదంతా ఆనాటి విమానంలో లోపాలు అన్నివిధాలా నానాటికీ మెరుగౌతూ రావడం కథ, అందులోంచి కొత్త కొత్త విమానాలు, పెద్దపెద్ద విమానాలు పుట్టుకురావడం కథ మనుషులను మోసేవి, సరుకులను పెద్ద పెద్ద లారీలను, టాంకులనూ మోసుకుపోయేవి, బాంబులను మోసుకెళ్ళి ఎవరినెత్తినో పడేసేవి ఎన్నోరకాల విమానాలు వచ్చాయి నిల్చున్నపళంగా ఎగిరి అపళంగా, ఎక్కడ పెడితే అక్కడ— దిట్టుకోగలిగే మీ యింటి డాబామీద దిగగల హెలికాప్టర్లు (నెత్తిమీద రెక్కలుండేవి) వచ్చాయి పోను పోను, ప్రొపెల్లరు (ఎయిర్ స్క్రూ) అవసరం లేకుండా ఎగరగల జెట్ విమానాలు వచ్చాయి జెట్ లు సూత్రం గమ్మత్తయినవిలే

నువ్వు మీ నేస్తం నెత్తిమీద ఓ దెబ్బ కొయ కొడితే వాడు మళ్ళీ ఒకటి పువ్వుకుంటాడు గదా ఇంచుమించు అలాటిదే ఈ జెట్ విమానాన్ని నడిపే పద్ధతి అన్నమాట. ఈ సూత్రాన్ని న్యూటన్ (యాపిల్ చెట్టు నించి పండు ఊడితే కింద నేలకు పడాలి? పైకెందుకు పోరాదూ అని ఆశ్చర్యపోయాడే —అతనన్నమాట) కి తోచింది మనమేం చేసినా అంతకు విరుద్ధమైన పని దాంతో పాటే జరుగుతుందని ఆయనమాట తుపాకీ పేల్చినపుడు (నువ్వు పేల్చలేం ఇపుడు విను చాలు. పెద్దవాడివయ్యాక బాగా తెలుస్తుంది) అందులో గుండు ముందుకు పోతూన్న క్షణంలో, అది పోయే వేగానికి తుపాకీ వెనక్కి తంతుంది (అందుకే తుపాకీ పేల్చినపుడు దాన్ని గుండెకు దన్ను పెట్టి మరీ మాట నొక్కుతారు) పోనీ తారాజువ్వ చూశావుగా తారజువ్వ కింద నిప్పు అంటిస్తే అందులో మూరినమందు కాలి,గొట్టం అడుగునించి రివ్వున మంట పొగ వస్తాయి ఆ వేగానికి జువ్వ పైకి ఎగిరిపోతుందన్న










మాట తూటాలు కాలించి విసిరినా అంతే. ఇలాగే దేనికైనాను అని న్యూటన్ గారు సూత్రం చెప్పారు ప్రతిక్రియకూ, ఎదురుగా ప్రతిక్రియ ఉంటుందీ అని ఈ సూత్రాన్నిబట్టె జెట్ విమానం కట్టారన్నమాట రాకెటూ అంతే విమానం రెక్కలలో అమర్చిన గొట్టాలలోంచి పెట్రోలు ఆవిరి అయి వేగంగా పోతూఉన్నపుడు ఆ ధాటికి విమానం ఎదురు వేపుకి పోతుందన్నమాట. అంతేకాని ఇందులో బాగా ఆవిరి వచ్చి గాలిని తోయ్యబట్టె విమానం ముందరికి

బొమ్మలు

ఎడమవైపునఉన్న బొమ్మలు (1) అమెరికాలో సరికొత్తగా చేసిన ప్రాప్ జెట్. విమానం ఇది గంటకు 400 మైళ్ళ వేగంతో పోతుంది. 90 మంది ఇందులో ప్రయాణం చేయవచ్చు (2) ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ వారి ప్రయాణీకుల విమానం. 3 విమానాన్ని ఎగరేసేవిమానం పైనున్న చిన్న విమానంనిండా జాం, సామగ్రి ఉంటాయి అది నేలమీంచి పైకెగరటానికి చాలా పెట్రోలు ఖర్చు అవుతుందని, ఇంకో పెద్దవిమానంపైన దాన్ని ఎక్కించి పైకి తీసుకెళ్తారు. పైకి వెళ్ళాక చిన్నది అక్కణ్ణించి మెల్లిగా విడిపోయి హాయిగా ఎగిరిపోతుంది ఇటీవల ఈ పద్ధతులు పోయాయి. ఇపుడు ఒక విమానం ఎగురుతూఉండగా,



వెళ్లొందన కోసం జెట్ విమానాలలో నే ప్రొపెల్లరు ఉండేవికూడా ఉన్నాయి అక్కడ ప్రొపెల్లరే జెట్‌ల సహాయంతో తిరుగుతుందనమాట.

రాకెట్‌లు ఎగరడానికి ఇదే ముఖ్య సూత్రం. చైనావాళ్లు, ఈ రాకెట్‌లను మొట్టమొదట కనిపెట్టారనవచ్చు 750 ఏళ్ల క్రితం వాళ్లు ఇలాటి బాణాసంచా కాల్చే వారట.

ఈ రోజున రాకెట్‌లు రావడంతో విమానాలు పాత ఫ్యాషన్ (కనీసం యుద్ధాలకి) అయిపోతున్నాయి ఇప్పుడు మిసలీలు వచ్చాయి. వీటిని తోలేవాడు అందులో కూర్చోకుండానే, ఎక్కడో నేలమీద ఓ గదిలో కూర్చుని రాడార్ సాయంతో నడుపుతాడనమాట ఇవి ఎంతో వేగంలో ఎంతో దూరం పోగలవు


అందువల్ల ఇప్పుడు కాకపోయినా ఇక ముందైనా విమానాలు మనుషులకు ఎక్కువ సేవ చేయడానికే ఉపయోగపడతాయని చెప్పవచ్చు. ఇదివరకు రోజుల తరబడి ప్రయాణం చేస్తే వెళ్లే దూరాన్ని విమానాలు గంటలలో దాటించేస్తున్నాయి అమెరికా బ్రిటను, రష్యా ఈ అన్ని దేశాలమధ్య దూరమూ ఈ విధంగా తగ్గిపోయింది. పొద్దున బయలేరితే సాయంత్రానికి అడంగి చేరిపోవచ్చు విమానాలు సరుకుల్ని - బరువైన వాటనికూడా, మోసుకుపోతున్నాయి వీటికోసం పెద్ద పెద్ద విమానాలు కట్టారు పాసెంజరు విమానాలు కూడా పెద్దవి ఉన్నాయి వీటిలో డబ్బై ఎనభై మంది పోవచ్చు అందులో కాఫీ ఫలహారాలగది ఉంటుంది. చిన్న సినిమా కూడా వేసేందుకు సదుపాయం ఉంది.

ఇప్పుడు విమానాలను మించిపోయిన రాకెట్లు రావడంతో మనం చంద్రుడి దగ్గరకు కూడా వెళ్ళే అవకాశాలు వస్తున్నాయి.

విమానాల కథ మనకి నేర్పే నీతి ఒకటి ఉంది. దేనికైనా సరే సులువు తెలుసుకోడానికి కష్టపడితే, అదెంటో తెలుస్తుంది. అదికనక తెలిస్తే ఎవడైనా, ఎంత బలవంతుడైనా మనం చెప్పినట్టు విని సేవ చేస్తాడు. ఆ సులువు తెలుసుకోకుండా, వాడిని ఎంత బాదినా లాభం లేదు. గాలి అంతేకదా. గాలికి ఎంతో శక్తి ఉంది. ఇప్పుడే కొదు విమానాలు రావడానికి చాలాకాలం క్రితం నించీ ఉంది. దాన్ని వాడుకోవడం తెలిసినమీదట అది ఇవాళ్లకి ఇంత సేవ చేస్తోం దన్నమాట విమానం కథలో నువ్వు గుర్తుంచుకోవలసింది ఇంకోటికూడా ఉంది. నువ్వేదేనా పని చేసేటప్పుడు, అది మంచిపని అని నీకు చేతనవునని నువ్వు అనుకున్నప్పుడు మిగతా వాళ్లు నవ్వినా వెక్కిరించినా, అది పోలీసువాళ్ళుకూడా చెయ్యలేరన్నా, నువ్వు మాత్రం ప్రయత్నించెయ్యి. ఓసారి సరిగా రాకపోతే మళ్లీ చెయ్యి. మళ్లీ చెయ్యి.

పూర్వకాలంలో చిన్న చిన్న పుర్రవాళ్లు, పెద్దవాళ్లు కూడా అలా చెయ్యబట్టే ఇవాళ రైళ్లు నడుస్తున్నాయి. రేడియోలు మోగుతున్నాయి దీపాలు వెలుగుతున్నాయి. సినిమాలు ఆడుతున్నాయి విమానాలు ఎగురుతున్నాయి

(అయిపోయింది)




వివరణ

ఇంకో విమానంకూడా వెళ్తూ అందులోకి పెట్రోలుపోసేపద్ధతులు వచ్చాయి. పైబొమ్మ జర్మన్‌రాకెట్. చుట్టూ ఉన్న కార్లనిబట్టి ఇదెంత పెద్దదో ఊహించుకోవచ్చు కుడివేపు పేజీలో పైన ఉన్నది బ్లాక్‌బర్న్ గుడ్స్ విమానం. ఇది పెద్దపెద్ద బస్సుల్నీ, టాంకులనీ కూడా సులాయాసంగా మోసుకుపోగలదు. దిగువ బొమ్మలలో పైది జంటరెక్కల హెలికాప్టర్ దిగువది సైకమోగ్ హెలికాప్టర్ ఇది సముద్రంలో మునిగిపోతున్నవారిని ఓడల కన్న ముందుగా రక్షించగలదు, అడవులు విమానాలు కూలిపోతే వాటికోసం వెదకడం, పంటచేలకు చీడపడితే మందులుచల్లి శుభ్రపరచడం, మొదలైన పనులకు బాగా ఉపయోగిస్తాయి దీనిపక్కది డగ్లస్ స్కైరాకెట్ (అమె. కా) ఇది గంటకు 1100 మైళ్ళ వేగంతో పోతుంది.


పామోలివ్ సౌందర్య రక్షణ

మీ దేహకాంతికి క్రొత్త శోభనిస్తుంది!



మీ దేహకాంతికి క్రొత్త శోభను చేకూర్చుకోగలరు. పామోలివ్ సౌందర్య రక్షణతో దానిని ఎంతో మృదువుగా, తాజాగా ఉంచుకోండి.

పామోలివ్ సబ్బుతో మీరు మొట్టమొదటి సారి తోముకొంటే అది చర్మమును శుభ్రపరుస్తూనే దానిని మనోహరముగా చేసినట్లు చూస్తారు. భారతదేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములు చేరిన పామోలివ్ సబ్బు ఎంతో సౌమ్యమైనది మరియు శుద్ధమైనది. దాని సమృద్ధియగు మీగడవంటి నురుగు దేహమును నిర్మలముగా చేసి మీకు క్రొత్త శోభను చేకూరుస్తుంది. పామోలివ్ సబ్బును వాడితే మీ చర్మము మృదువుగా, యవ్వనవంతముగ మరియు సొగసుగా అగుట చూస్తారు.



పూర్తిగా సౌందర్యముగా కనపడుటకు పామోలివ్ సబ్బుతో స్నానము చేయండి!

PSO.G.15 DT

బాలల సంఘం

కొందరు సభ్యుల పేర్లు

అత్తిలూరి సూర్యనారాయణ (ఈమని గుంటూరుజిల్లా) పాటిబండ్లర వీంద్రనాథ్ ఠాగూర్ (తెనాలి) కిలారి స్వర్ణకుమారి (ఏలూరు) మెర్నేని పద్మజ (ముదినేపల్లి కృష్ణాజిల్లా) యీమని వెంకటేశ్వరరావు (బొంబాయి) ఎక్కిరాల నరసింహాచార్యులు (విజయవాడ) పులిగోట్ల గోపాల్ (కోస్తిగి కర్నూలుజిల్లా) యర్రా సత్యనారాయణ (ప్రసాదరావు) భీమవరం, ప. గో. జిల్లా) వండూరు లలితాకుమారి (అల్లాపురం కృష్ణా జిల్లా) రాళ్ళబండి వీరహనుమాన్ రాజు (ఉంగుటూరు ప. గో. జిల్లా) కనగాల ఫణీంద్ర (ఏలూరు) శ్రీపాద యజ్ఞప్రభ (రాజమండ్రి) ఎమ్. శ్రీపతి (హైదరాబాదు) వేమూరి రామచంద్రం (పెనుగొండ ప. గో. జిల్లా) రెడ్డి విజయలక్ష్మి (మండూరు గుంటూరుజిల్లా) హరిసనత్కుమార్ (వరంగల్) జగదాన సీతారామారావు (సాలూరు. శ్రీకాకుళంజిల్లా) వింజమూరి జానకమ్మ (పెంటపాడు ప. గో. జిల్లా) దావులూరు సత్యవతి (గూడూరు నెల్లూరుజిల్లా) అడవికోలను రుక్మిణి (హైదరాబాదు)

చిక్కవలి మహాలింగం (విజయనగరం) ముత్తిరాజు రాధామోహిని (నెల్లూరు) కొండ సురేందర్ (నిజామాబాద్) అల్లాడ బాబ్జీ విలింగ్‌స్టన్ (గజపతినగరం విశాఖజిల్లా) శ్రీరేప సుబ్బలక్ష్మి (తిరుపతి చిత్తూరుజిల్లా) చల్లా సీతారామశాస్త్రి, (విజయవాడ) అత్యం సుబ్రహ్మణ్యం (విజయవాడ) కొత్తకోట భాస్కరరావు (వోపివాడ వెంకంపేట (శ్రీకాకుళం జిల్లా) ఆచంట సరస్వతీ కుమారి (పార్వతీపురం శ్రీకాకుళంజిల్లా) తాడికొండ రామకోటేశ్వరరావు (తెనాలి గుంటూరు జిల్లా) కన్నెగంటి మురళీధర్ రావు (కూచిపూడి గుంటూరుజిల్లా) తూటుపల్లి శిరీష్ కుమారి (నాగార్జున కొండ గుంటూరుజిల్లా వావిలాల విజయ (గుంటూరు) దావులూరు ప్రఫుల్ల రాణి (దావులూరు కృష్ణాజిల్లా) బాచిమంచి శ్రీరామచంద్రమూర్తి (బాచిమంచి వారి అగ్రహారం కృష్ణాజిల్లా) గొల్ల అనంత నారాయణ (మార్కాపురం కర్నూలుజిల్లా) యలమంచిలి రాఘవేంద్రరావు (విజయవాడ) జొన్నలగడ్డ రాజహంస (విజయవాడ) జొన్నలగడ్డ గిరిజాకుమారి (విజయవాడ) రాచూరి గోపాలరావు (శ్రీకాకుళం.)

యాళ్ల వెంకటరెడ్డి (కొజులూరు తూ. గో. జిల్లా) పెద్దాడ శ్రీనివాస్ కుమార్ (రాజమండ్రి) యం. చంద్రశేఖర్ (హైదరాబాదు) చిట్టినేని సుబ్బారావు (యీమని గుంటూరు జిల్లా) ఆర్. మధుసూదన్ (బొంబాయి) అన్నవరపు కనకరత్నము (తెనాలి) ఆలమూరి సత్య సుబ్రహ్మణ్య లక్ష్మీ నారాయణ మూర్తి (రాజమండ్రి) గుడె గోవిందరాము (తుని) శ్రీ దంతులూరి లలితారాణీ (తుంపాల. విశాఖజిల్లా) ఆర్. కల్పవల్లి (సికింద్రాబాదు) గబ్బిట వెంకటేశ్వరరావు (తాడికొండ గుంటూరు జిల్లా) నిమిషకవి సత్యనారాయణమూర్తి (రాజమండ్రి) దివాకరుని పెద్దబాబ్జీ (గుంటూరు) దూపుగుంట్ల సామ్రాజ్య లక్ష్మి (ధూళిపూడి గుంటూరు జిల్లా) సేనరామప్రసాద్ (గజపతి నగరం, విశాఖజిల్లా) విశ్వనాధగన్న (కాకినాడ) బోయనేపల్లి వెంకటరెడ్డి (పగిడిపల్లి నల్లగొండ జిల్లా) ఉప్పల దుర్గా కామేశ్వరమ్మ (నాగాయలంక. కృష్ణాజిల్లా) కొజరాం బాబు (మచిలీపట్నము) మంధా సుబ్బారావు (ముంగండ).

బుర్రా మల్లయ్య పంతులు (విజయనగరం) తిరువత్తి ఆంజనేయగుప్త (రేపల్లె గుంటూరు జిల్లా) యద్దనపూడి గీత (హైద్రాబాదు) సోమల అరవిందాదేవి (వినుకొండ.గుంటూరు జిల్లా) గోవిందవఝల సుభద్రాదేవి (విజయవాడ) ఎస్. సూర్యప్రసాద్ (సికింద్రాబాదు) కుమారి జూలూరి వెంకటరమణ (విజయవాడ) వి. భారతి (కంచనపల్లి గ్రామం చిత్తూరు జిల్లా) కరణం రామరాజు వీర వసంతరాయల్ (ఆళ్లగడ్డ కర్నూలు జిల్లా) హబిబుల్లాఖాన్ (గుంటూరు) తివ్వా రామచంద్రగాంధి (విజయవాడ) గాజుల శకుంతల (నరసారావుపేట గుంటూరు జిల్లా) శంకర వెంకట్రావు (గుంటూరు)

బోయనేపల్లి సురేందర్ రావు (సూర్యాపేట నల్లగొండ జిల్లా) దేశాయి అన్నపూర్ణమ్మ (విరుపాపురం కర్నూలుజిల్లా)

★

చదరంగం


రెండెత్తుల సమస్యకు జవాబు:

1. మ - మగు 8—

నలుపు తన శకటు ఎక్కడికి కదిలించినా తెర-చిరాజు అనినా

2. గు - గు 6 తెరచిరాజు ఆటకట్టు.

రంగుల రాట్నం-17 వాల్ట్‌డిస్నీ



"జాగా మిగిలిపోవటం బాగా ఉండదట, అందుకని..."

★ నల్లతోలు ★

[36-వ పేజీ తరువాయి]

"ఎవరునువ్వు? ఎలా లోపలికి చొరబడ్డావ్?" అని గద్దించాడు.

"డంకన్—" పేట్ రావ్ మాటలు తడబడ్డాయి. పరిస్థితి విషమించిందని, అక్కడి వాళ్ళంతా తాగిఉన్నారని గ్రహించాడతను. ఒక్క క్షణంలో యువకులంతా పేట్ రావ్ చుట్టూ మూగారు.

"ఇక్కణ్ణుంచి ఫో, ఈ హోటల్లో నల్లవాళ్ళకి తావులేదు" గద్దించాడు డంకన్ హార్వీ.

"డంకన్, హవాయ్‌లో అటువంటి ఆంక్షలేదు కదా!" పేట్ రావ్ తేలిగ్గా నవ్వెయ్యడానికి ప్రయత్నించాడు.

"హవాయ్ సంగతి నాకు తెలీదు. నిజానికి నేనా హోటల్లో ఒక్కసారయినా అడుగు పెట్టలేదు. కాని నిన్నిక్కడ ఒక్క నిముషమైనా ఉండనివ్వను, ఫో," అన్నాడు హార్వీ.

అక్కడివాళ్ళలో ఒక్కడయినా హవాయ్ మొహం చూసిఉంటాడన్న అనుమానం పేట్ రావ్‌కి లేదు. తను ఎన్నో పార్టీలకి ఆ హోటలుకి వెళ్ళాడు. అప్రయత్నంగా అతనిలో గర్వం పొడసూపింది.

"నేనిక్కడికి ఆహ్వానంమీద వొచ్చాను," అన్నాడు.

"ఏది ఆహ్వానం?"

అతను తీసుకురాలేదు. స్టూవర్ట్సని అడగమన్నాడు.

"మేం ఎవర్నీ అడగం. నీకు తాగడానికి పర్మిట్ ఉందా?"

ఒకగొంతు ప్రశ్నించింది.

పేట్ రావ్ చిక్కులోబడ్డాడు. తాగుడు మైకంలోకూడా ఎవరికో కొంత మెలకువ ఉన్నట్టుంది. తాగిఉండబట్టికాని లేకపోతే వాళ్ళెవ్వరూ ఇటువంటి అఘాయిత్యానికి పూనుకోరని అతనికి తెలుసును. అయినా అతనికి కోపం ఆగలేదు.

"నాకు పర్మిట్ అక్కర్లేదు," అన్నాడు.

"ఊరికే పేలకు," అని పేట్ రావ్ రెక్కపట్టుకుని ఈడ్చడం ప్రారంభించాడు డంకన్ హార్వీ. పేట్ రావ్ కొంత గింజుకున్నాడు. నలుగురూ సాయంపట్టి అతన్ని గదిబయటికి నెట్టి తలుపు మూసేశారు.

ఈ విషయం విని మిస్టర్ స్టూవర్ట్ రెచ్చిపోయాడు. "బ్రిటిష్ యువకులంతా మృగాల్లాగా ప్రవర్తించారు," అన్నాడు. "నా అతిథిని అవమానపరచడానికి డంకన్‌కి ఏం అధికారం ఉంది?" అని గర్జించాడు. "అంతా వెళ్ళి పేట్‌కి క్షమాపణ చెప్పుకోండి," అన్నాడు.

డంకన్ హార్వీ ముందుకువచ్చి నిలబడ్డాడు.

"మేం చెప్పం" అన్నాడు. "నల్లతోలుకి క్షమాపణ చెప్పుకోవలసిన అగత్యం మాకు లేదు."

"నల్లతోలైతేనేం? పేట్ మీ అందరికన్నా లక్షరెట్లు మెరుగు. అతని అంతస్తు తెలిసే మాట్లాడుతున్నావా?"

మిస్టర్ స్టూవర్ట్ ఉద్రేకంలో ఊగిపోతున్నాడు.

"నీ దేశంలో నువ్వు కనీవినీ ఎరగని సౌకర్యాలు పేట్ అక్కడ అనుభవించాడు. నా దేశంలో నువ్వు మాట్లాడడానికి తాహతులేని మనుషులతో అతనికి స్నేహం ఉంది. పేట్ ఆక్స్‌ఫర్డ్‌లో చదువుకున్నాడు. నువ్వెప్పుడయినా ఆక్స్‌ఫర్డ్ పేరు విన్నావా?"

వ్యంగ్యంగా నవ్వాడు మిస్టర్ స్టూవర్ట్.

డంకన్ హార్వీ మరీ బిగిసిపోయాడు.

"అదంతా నా కనవసరం. తాగడానికి పర్మిట్ లేనివాణ్ణి నువ్వు ఎలా కాక్‌టైల్స్‌కి పిలిచావు?" అని ప్రశ్నించాడు.

పేట్ రావ్ ఇంట్లో తెగతాగే డంకన్ హార్వీయేనా మాట్లాడుతున్నది! మిస్టర్ స్టూవర్ట్ తెల్లబోయాడు. తక్కిన యువకులు హార్వీ ప్రశ్నని సమర్థించారు. మిసెస్ స్టూవర్ట్ పరిస్థితి గ్రహించింది.

"జాన్ అలిసిపోయి ఉన్నాడు. అతన్ని బాధపెట్టకండి. కొంచెం విశ్రాంతి తీసుకోనివ్వండి" అని మొగుణ్ణి బయటికి తీసుకుపోయింది.

"ఉన్న తెల్లవాళ్ళం నలుగురం. నలుగురిలోనూ పోట్లాట," అన్నారు వెనక కొందరు.

"జరిగింది తప్పేననుకో. అయితేమటుకు నల్లవాణ్ణి వెనకేసుకువచ్చి తెల్లవాళ్ళమీద విరుచుకుపడతారా?" అన్నారు ఇంకొందరు.

"మనలో మనం ఎంత కొట్లాడుకున్నా నల్లవాడి విషయం వచ్చినప్పుడయినా కలిసికట్టుగా ఉండాలి మరి" అన్నారు ఇంకా కొందరు.

మిసెస్ స్టూవర్ట్ మొగుణ్ని లౌంజ్‌లో ఒక మూల కూర్చోపెట్టి హితబోధ చేసింది.

"ఈ విషయం మరిచిపోడం ఉత్తమం" అంది.


"పేట్ మన అతిథి మేరీ," అన్నాడు మిస్టర్ స్టూవర్ట్ కష్టంగా.

"నీ బాధ నాకు తెలుసు. కాని చెయ్యగలిగిందేమీ లేదు."

"లేకపోవడమేమిటి?" కోపంగా లేచాడు మిస్టర్ స్టూవర్ట్.

"ఈ గున్నపోతులంతా పేట్‌కి క్షమాపణ చెప్పితేకాని ఊరుకోను."

ఆయుధ్రగళ్ల నుడికట్టు 13.



ఆధారాలు


అడ్డము

1. సదరు దోని రాయలసీమలో ఉంటుంది.
3. సంపాదకుడి భావన దక్షిణ.
5. అనువుగ వాగముట!
6. తొందరతనములో విలువైన నడి.
8. ఇంకొకలాగ ముక్కోణము.
11. పూలమాలికలో లక్షు నష్టమైనా అనర్థకం కాదు.
14. ఇది పాముతో రవ్వంత. లోపల విషమున్న గుంగి.
15 ఈ బిళ్ళ తీపిమందు కాదు.
16. ఇంకను దోయిలి ఘటించితే నడుమ కనుల జత సంప్రాప్తమౌను!
17. మేము గురుసుతనంలో గిడసబారుట.

నిలువు

1. పేకలో పెద్దముక్క పత్రికలో పెద్ద చెక్క కలిస్తే వైద్యశాల.
2 అల్లవాని రణము దుంప తెంపి ఎలాగో నివారించుట సాధించవచ్చు.
3. సంకరము కాగా అయిన యుద్ధము.
4. ఇది ఎంతమాత్రము లాభము కాదు.
7. బలిచక్రవర్తిని చివర సాయం తీసుకొని మనిషిని చంపడం.
9. నీకో నమస్కారం! తల కొట్టిశిక్షగా వ్రేలాడ తీయవచ్చు.
10. సగం చేయి - కొందరింగులో స్వర్గం చూపెడతారు.
12. మాబుషులు వీళ్ళని చెప్పేది.
13. శ్రీమంతులు స్వప్నంతో మొదలవుతారు.
14. పట్టాభిషేకం నోచుకొన్న పాంకోడు.

12-వ నుడికట్టుకు జవాబులు



"కుదరదు జాన్" అంది ఆవిడ.

"ఏం?"

"డంకన్ ఎంత ఆవేశంలో ఉన్నాడో చూశావా?"

"వాడికి బుద్ధి చెబుతాను."

"జాన్, నీ ఆదర్శాలు కట్టిపెట్టు. నీకు డంకన్ ముఖ్యమా, పేట్ ముఖ్యమా? పేట్ మంచి స్నేహితుడు, నేనూ ఒప్పుకుంటాను, కాని ఈ పరిస్థితుల్లో—"

మిస్టర్ స్టువర్ట్ ఏమీ మాట్లాడలేదు. మళ్ళీ ఆవిడే అంది.

"డంకన్ తాగుడు మైకంలో ఏదో చేశాడు తప్పే. దానికింత రాద్ధాంతం దేనికి? డంకన్‌కీ అతని రగ్గర్‌కీ మనవాళ్లల్లో ఉన్న స్థానం నీకు తెలుసుగదా. అతనితో విరోధం పెట్టుకోడం ఇక్కడ బ్రిటిష్ కమ్యూనిటీతో పెట్టుకోడం."

"రగ్గర్, డంకన్, రగ్గర్! ఇంతకంటే జీవితంలో కావలసింది లేదా?" మిస్టర్ స్టూవర్ట్ అరిచాడు.

"ఇంకొక విషయం జాన్.! పమీలా కోసమైనా నువ్వు మొండిపట్టు మానెయ్యాలి."

మిస్టర్ స్టూవర్ట్‌కి అర్థమయింది. పమీలా వాళ్ళ కూతురు. డంకన్ హార్వీమీద మనసు పెట్టుకుని కూచుంది. హార్వీకి ఇంకా పాతికేళ్ళు నిండలేదు. మంచి కంపెనీలో పెద్ద ఉద్యోగం వుంది. అందం ఉంది. రగ్గర్ ఆట మూలంగా బ్రిటిష్ కమ్యూనిటీలో పేరుప్రఖ్యాతు లున్నాయి. డంకన్ హార్వీ వంటి అల్లుడికంటే ఇక్కడి బ్రిటిషు దంపతులు కోరదగిన మంచిసంబంధం లేదు.

మిస్టర్ స్టూవర్ట్ గొంతు మూగపోయింది. తల వంచుకుని చేతిలోని విస్కీవైపు దృష్టి ప్రసరించాడు. గ్లాసు ఎత్తి ఒక్క గుటకలో నోట్లో పోసేసుకుని జేబురుమాలుతో మూతి తుడుచుకున్నాడు.

మిసెస్ స్టూవర్ట్ కళ్లల్లో చిరునవ్వు విజయసూచనగా తళుక్కుమంది. సోఫాలోంచి లేచి, ప్రేమతోనూ, సానుభూతితోనూ మిస్టర్ స్టూవర్ట్ భుజం తట్టి బుగ్గమీద అంటీ అంటనట్టు చిన్న ముద్దు పెట్టింది. తరవాత డ్రాయింగ్‌రూమ్‌లో యువకుల దగ్గరకి వెళ్లి అంది:

"జాన్‌కి కొంచెం తలనొప్పిగా ఉండి, ఇక్కడికి రాలేనందుకు క్షమాపణ చెప్పమన్నాడు. మిమ్మల్ని మిగిలిన డ్రింక్ తాగేసి మజా చేసుకోమన్నాడు."

అందరికీ సందేశం అర్థమయింది. వాళ్ళ మొహాలు కళకళలాడాయి.

"టు ది హెల్త్ ఆఫ్ మిస్టర్ అండ్ మిసెస్ స్టూవర్ట్?"

తృప్తిగా గ్లాసులు నింపుకుని అరిచారు.

ఎవరో గొంతెత్తి పాట ప్రారంభించారు.

"హి ఇయాజ్ ఎ జాలీ గుడ్ ఫె...ల్లో, హి ఇయాజ్ ఎ జాలీ గుడ్ ఫే—లో..."

అందరూ అందుకున్నారు.

బయట క్లబ్బు ఆవరణలో కారుకోసం వెతుక్కుంటున్న పేట్ రావుని దూరంగా వినిపిస్తున్న పాట కలత పెట్టింది. తన ఇంట్లో పార్టీలు ఇచ్చినప్పుడు ఇవే గొంతుకలు, ఇదే పాట తనగురించి ఎన్నో సార్లు పాడాయి. గబగబా అడుగులు వేసుకుంటూ సాగిపోయాడు. ఎప్పటి స్థానంలో నిలబడివున్న నల్లటి విలువైన జాగ్వార్ కారు చిక్కని చీకట్లో సరిగ్గా కనిపించలేదు. దానిమీద పడి చేతికి చిన్న గాయం తగిలించుకున్నాడు. నల్లని చీకటినీ, కారు రంగునీ, ముందు సీటులో గాఢంగా 'నిద్రపోతున్న' డ్రైవర్నీ తిట్టుకుంటూ కార్లో ఎక్కి హారన్ వాయించాడు. డ్రైవర్ తుళ్లిపడి లేచి, సీటులో పడి నలిగివున్న టోపీ తలకి తగిలించుకుని, కారు పోనిచ్చాడు. ★

ఒప్పున చెప్పుకోండి జవాబులు:
కీ; దేహం; బర్మా, బొంబాయి; తార, సినీనటి, రకం, కంగారు; నగలు; అక్బర్.

పుస్తక సమీక్ష

చైనాలో నా బాల్యం

ఆంగ్లమూలం: చియాంగ్ యీ

అనువాదం: నోరి రామశర్మ

దక్షిణ భాషా పుస్తక సంస్థ సహకారమున వెంకట్రామ అండ్ కో, విజయవాడ వారిచే ప్రకటితము. వెల రు. 2-0-0 పేజీలు 223.

మామూలు ధోరణిలో 'చైనా వారి సంస్కృతి మన సంస్కృతి ఒకటే, వారికీ మనకూ చాలా పోలికలు ఉన్నవి' అని అందరూ వుపన్యాసాల్లో చెప్పుతారు ఏకధాటీగా. కాని ఆ సంస్కృతి ఏమిటో చాలా మందికి తెలియదు. ఈ పుస్తకం ఆ విషయాలను తెలుపుతుంది.

చియాంగ్ యీ పెద్ద కుటుంబంలో పుట్టి పెరిగిన వాడు. 40,50 సంవత్సరాల క్రిందటి సంప్రదాయాలను సంసార పద్ధతులను విశదంగా వివరించారు. ఈ పుస్తకం చదివి మన పద్ధతులతో పోల్చుకుంటే మనకూ వారికి పోలిక ఎక్కడ వుందో తెలుస్తుంది. ఒక్క విషయం మటుకు మరిచి పోకూడదు. ఒక అర్ధశతాబ్దం క్రిందటి మన సంప్రదాయాలు ఎట్లా వుండేవో తెలుసుకోవాలి. ఈ రోజుల్లో యూరపు దేశాల నాగరికత వ్యాపించిన తరువాత అన్ని దేశాల్లోను ప్రత్యేకంగా తూర్పు దేశాల్లో దేశీయ సంప్రదాయాలు అన్నీ నశిస్తూ వచ్చినవి. ఈ విషయం పాఠకులు మనస్సులో వుంచుకోవాలె

చైనాలో వంశ వృక్షానికి, అందుకు సంబంధించిన గ్రంథాలకు ప్రాముఖ్యత జాస్తి. పూర్వీకుల స్మారక చిహ్నాలు ఉంచుకొని వాటికి మ్రొక్కడం దేశాచారం. ఇళ్ళను దీపాలతో చక్కగా అలంకరిస్తారు. అంత్యక్రియలకు శవపేటికలు వగైరా ముందరే ఏర్పాటు చేసుకుంటారు ముసలి, ముసలీ.

పుట్టువెంట్రుకలు మనం గిట ఏట తీయిస్తే చైనా వారు కొద్ది నెలలయిన తరువాత కత్తిరిస్తారు. మన కవుల్లాగానే చైనా కవులు పెద్ద జడకట్టును మెచ్చుకుంటారు.

ఇక పండుగలు: వారికీ మనలాగానే పండుగలున్నవి. కాని మనం మొత్తంమీద నేర్చుకోవలసినవి, ఆచరణలో పెట్టవలసినవి చాలావున్నవి పండుగ వస్తుందంటే వారం పదిరోజులనించి తయారయి ఆరోజున తీరికగా సంతోషంగా కాలం గడుపుతారు. కాని ఆడువారికి బాధ. క్షణంతీరిక వుండదు వంటఇంట్లోనే అయిపోతుంది ఆరోజంతా.

మన ఆంధ్రుల్లోలాగానే వాళ్లలోగూడ మేనమామకూతుర్ని వివాహమాడుతారు. కొత్త పెళ్ళికూతురుకు సిగ్గును అభినయించడం వాళ్లలోగూడా పరిపాటియే. సంవత్సరంలో ఒకసారి వంశపెద్దల సమాధులకు వెళ్ళి పూజించి జ్ఞప్తికి తెచ్చుకుంటారు వాళ్లను. పాతివ్రత్యానికి ఎంత విలువో జీవిత విశేషాలు తెలుసుకుంటే బోధపడుతుంది. మనకు మనపురాణాల్లో చెప్పినట్లుగావుంటుంది.

ఇందులో వున్న పాటలు నాలుగూ చక్కగా ఇంపుగా కూర్చారు. ఉదా: "అత్తవారింటిలో...యడిగి తెలిసికొను." ఈ పుస్తకంలో పుట్టుకదగ్గిర్నించి చావువరకు జరిగే కార్యకలాపాలు చక్కగా స్పష్టీకరించబడినవి. చైనా కుటుంబ వ్యవహారాలను గురించి తెలుసుకోవాలనుకునే వాళ్లకు ఈ పుస్తకం ఉపయోగపడుతుంది.

"రా. మూ."

పెళ్లయినవారికి మాత్రమే

ఫలితాలు

[49 వ పేజీలోని ప్రశ్నలకు మీరు ఇచ్చిన సమాధానాలనుబట్టి వచ్చిన మార్కులను కూడండి. మీ మార్కులనుబట్టి మీ స్వభావం ఇలా నిర్ణయమవుతుంది]

స్త్రీలకు

25 మార్కులలోపు:- మీరు మీ భర్తకంటే చురుకైనవారు. భర్తకు అనుకూలంగా ఉంటారు. మీకు ఓర్పుచాలా ఎక్కువ. ఏదైనా ఒక పని చేయకతప్పనప్పుడు చాలా తెలివిగా, తెలియకుండా చేసేయగలరు.

25-29 మార్కులమధ్య:-మిమ్మల్ని చెప్పినమాట వినేట్టు చెయ్యటం కష్టం. అలా చెయ్యగలిగితే, మీరిక చక్కగా గూట్లో గోరింకలా సంతృప్తిగా ఉంటారు. కాని అలా మిమ్మల్ని అదుపులో పెట్టవలసిన అవసరం మాటిమాటికీ కలిగేలా చేయకండి. అది మీకే మంచిది.

30-33 మార్కులమధ్య:- భార్యగా మీ ధర్మం మీరు చక్కగా నెరవేర్చుకుంటారు. అద్దంలా స్వచ్ఛమైన మీ ప్రవృత్తిలో ఎవరి ప్రతిబింబం వారికి కనిపిస్తుంది. మిమ్మల్ని చూస్తే ప్రతివారికీ తామెటువంటి వారో తెలిసొస్తుంది. మీభావాలను పురుషుడు ఇట్టే కనిపెట్టగలడు. సాధారణంగా మీరు నిర్మొహమాటంగా మాట్లాడేస్తారు. మీ సముఖంలోఉన్న వ్యక్తి పెంపుడు జంతువులా మచ్చికగా మసులుకుంటాడు.

33 కు పైన:- మిమ్మల్ని పెళ్లాడిన వాడు ఎప్పటికప్పుడు కొత్తగా మీ ప్రేమను సంపాదించుకోటానికి ప్రయత్నించాలి. ఇది కష్టమే గాని, ఆకష్టంభరిస్తే అనుభవించే సుఖం చాలా ఎక్కువ. కాని ఇలా మాటిమాటికీ ప్రయత్నించటం ఎప్పటికో అప్పటికి విసుగు పుట్టిస్తుందని మరిచిపోకండి. పైగా మీరు అజేయవ్యక్తులని భ్రమపడకండి.

పురుషులకు


23 మార్కులలోపు: మీ భార్యకు పూర్తిగా విరుద్ధమైన స్వభావంమీది. ముందుకు ఉత్సాహంగా చొచ్చుకుపోయే స్వభావం ఎక్కువ. ఏదోఒక మంచి వ్యాపకం పెట్టుకుని అది నెరవేరేదాకా కష్టపడి పని చేస్తారు. మీ గాంభీర్యం మీ గౌరవాన్ని ఇనుమడింపజేసి, ఆకర్షణ సంపాందిస్తుంది.

23-27 మార్కులమధ్య:—మీ వృత్తిలో మీరు కష్టపడి పని చేస్తారు. వృత్తి హోదాతోవచ్చే అధికారంమీద మీకు మమకారం ఎక్కువ. కాని పైకి పోవాలనే బలమైన కాంక్ష మీకు సహజంగా పుట్టింది కాదనీ, మీ భార్యను తృప్తిపరచడానికే వృత్తి విజయాన్ని కాంక్షిస్తూంటారనీ మీకు తెలుసు, మీరు పైకి మాత్రం మహా రసికుల్లా కనిపిస్తారు.

28-31 మార్కులమధ్య:-మీరు దాదాపు ఆదర్శభర్త అనదగినవారు. మీరు సంకల్పించినది చేసేస్తారు. ఇదే మీ దాంపత్య జీవితం, సుఖప్రదం కావటానికి కారణం. మీరు చాలా కష్టపడి పని చేస్తారు. ముందు కష్టపడి పనిచేస్తే, తరవాత హాయిగా విశ్రాంతిని అనుభవించ వచ్చుగదా అనే భావమే దీనికికారణం. ఆమె దగ్గర లేకపోతే మరింత హాయిగా విశ్రాంతి అనుభవిస్తారు.

31 మార్కులపైన:—కల్లోల తరంగాల మధ్య నిశ్చలంగాఉన్న గండశిల మాదిరిగా మీరు పనిచేస్తారు. మీ దగ్గరవుంటే మీ భార్య సురక్షితంగా, క్షేమంగా ఉన్నట్లు భావిస్తుంది. ఈ భావంకూడా మిమ్మల్ని గట్టిగా చలింపచేయలేదు. అంతేకాదు, చిన్నవి, పెద్దవి కోరికలు మిమ్మల్ని ముట్టడించినప్పుడు కూడా మీరు నిశ్చలశిలలాగానే నిలబడగలరు. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at



పెరదెనియా (లంక) లోని రాయల బొటానికల గార్డెన్సులో సస్పెన్షన్ బ్రిడ్జి